జగనన్న అమ్మ ఒడి
పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ.15,000 ఆర్థిక సాయం..
10 రోజులపాటు పండుగ వాతావరణంలో రాష్ట్రవ్యాప్తంగా 42,61,965 మంది తల్లుల ఖాతాల్లో రూ. 6,392.94 కోట్లు జమ..
తద్వారా 1 నుండి ఇంటర్ వరకు చదువుతున్న 83,15,341 మంది విద్యార్థులకు లబ్ధి..
నేడే పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం లో బటన్ నొక్కి జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

జగనన్న అమ్మ ఒడి
నేడు అందిస్తున్న రూ.6,392.94 కోట్లతో కలిపి ఇప్పటివరకు కేవలం "జగనన్న అమ్మఒడి" అనే ఈ పథకం క్రింద మాత్రమే జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి రూ.26,067.28 కోట్లు..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 148, పేజీలు : 10+6 వెల : 6.50

చదువులే పిల్లలకు మనం ఇవ్వగలిగే ఆస్తి..
చదువులకు చేసే ఖర్చంతా రాష్ట్రంలోని పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడే..
పిల్లలను మీరు బడులకు పంపండి.. వారిని చదివించే బాధ్యత నాది.. - మీ ముఖ్యమంత్రి

వరుసగా నాలుగో ఏడాది... 2022-23 విద్యా సంవత్సరానికి..

## జగనన్న అమ్మ ఒడి

...బతుకులు మార్చే గుడి

10 రోజులపాటు పండుగ వాతావరణంలో రాష్ట్రవ్యాప్తంగా 42,61,965 మంది తల్లుల ఖాతాల్లో రూ. 6,392.94 కోట్లు జమ..
తద్వారా1 నుండి ఇంటర్ వరకు చదువుతున్న 83,15,341 మంది విద్యార్థులకు లబ్ధి ..
నేడే పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం లో బటన్ నొక్కి జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..



1. పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ.15,000 ఆర్థిక సాయం.. 1 నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ..

2. నేడు అందిస్తున్న రూ.6,392.94 కోట్లతో కలిపి ఇప్పటివరకు కేవలం "జగనన్న అమ్మఒడి" అనే ఈ పథకం క్రింద మాత్రమే జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి రూ.26,067.28 కోట్లు..

3. పేదరికమే అర్హతగా కుల, మత, ప్రాంత, పార్టీ, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, ఏ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకైనా పారదర్శకంగా, లంచాలకు, వివక్షకు తావులేకుండా నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో లబ్ధి..

4. అదే రాష్ట్ర బడ్జెట్, అదే అధికార యంత్రాంగం.. మారిందల్లా పాలకుడే.. నాయకుడు చిత్తశుద్ధి కలవాడైతే పాలన ఎంత మెరుగ్గా ఉంటుందో నిరూపిస్తూ.. ఒక్క విద్యా రంగంలో కేవలం ఆ విద్యా సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో చేసిన వ్యయం అక్షరాలా రూ. 66,722.36 కోట్లు..

5. పాఠశాలల్లో డ్రాపౌట్స్ సంఖ్యను గణనీయంగా తగ్గించాలనే మంచి ఉద్దేశ్యంతో అమ్మ ఒడి పథకానికి కనీసం 75% అటెండెన్స్ ఉండేలా నిబంధన.. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపి, కనీసం 75% హాజరు ఉండేలా తల్లులు బాధ్యత తీసుకోవాలి.. అప్పుడే విద్యా రంగంలో మన ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాల లక్ష్యం నెరవేరుతుంది..

6. 2018లో ప్రాథమిక విద్యా స్థాయిలో జీఈఆర్ జాతీయ సగటు 99.21 శాతంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ లో ఇది 84.48 శాతానికి పరిమితమైన దుస్థితి.. అప్పుడు దేశంలోని 29 రాష్ట్రాలలో అట్టడుగు స్థానం మనది.. అయితే నాలుగేళ్లలో జగనన్న ప్రభుత్వం విద్యారంగంలో తెచ్చిన సంస్కరణల వల్ల 84.48 శాతంగా ఉన్న జీఈఆర్ 100.8 శాతానికి చేరింది. 10 -12వ తరగతిలో ఉత్తీర్ణత సాధించని వారు తిరిగి క్లాసులకు అటెండ్ అయ్యే అవకాశం కల్పిస్తూ వారికి సైతం అమ్మఒడి అందించేందుకు నిర్ణయం.. తద్వారా జీఈఆర్ మరింత మెరుగుపడే అవకాశం..

మన బడి "నాడు-నేడు" ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలు చిరకాలం విద్యార్థులకు అందాలన్న తపనతో... A stitch in time saves nine - అన్న సామెతను స్ఫూర్తిగా తీసుకొని ఏవైనా చిన్న రిపేర్లు సమయానికి వెంటనే పట్టించుకోకపోతే మరింత పెద్దవై కల్పించిన మంచి సౌకర్యాలు పనికిరాకుండా పోతాయని, ఆ పరిస్థితి రాకుండా అప్పటికప్పుడే సరిచేయాలనే సదుద్దేశ్యంతో అమ్మ ఒడి నిధుల నుండి నాడు-నేడులో అభివృద్ధి చెందిన ఆ తల్లుల పిల్లలు వెళ్లే స్కూళ్ల బాగుకోసం "స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్" (SMF) కు రూ.1,000 జమ చేస్తున్నాం..





స్కూళ్లలో మంచి టాయిలెట్స్ లేక ఆడపిల్లలు బడులు మానేసే దుస్థితి మారుస్తూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ "నాడు-నేడు" ద్వారా నిర్మించిన బాలికల ప్రత్యేక టాయిలెట్‌లు, ఇతర టాయిలెట్ల మెయింటెనెన్స్ కొరకు.. డ్రాపౌట్స్‌ను తగ్గించడంతో పాటు విద్యార్థినీ, విద్యార్థుల ఆత్మ గౌరవం నిలబెట్టాలనే మంచి ఉద్దేశ్యంతో అమ్మ ఒడి పథకం నిధుల నుండి మన పిల్లలు చదివే మన బడుల "టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్" (TMF) కు రూ.1,000 జమ చేస్తున్నాం.. ఈ టాయిలెట్లు ఎప్పుడూ ఇదే విధంగా మెయింటెన్ అయ్యేలా ఉండాలన్న తపనతో..

..నిర్వహణలో ఏవైనా లోపాలుంటే హక్కుగా అడిగే పరిస్థితులను తల్లులకు కల్పిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో జవాబుదారీతనం పెరిగేలా "స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్", "టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్"ల నిర్వహణ బాధ్యత కూడా హెడ్ మాస్టర్లు, పేరెంట్స్ కమిటీలకే అప్పగింత..

"జగనన్న అమ్మ ఒడి" లబ్ధి అందుకోవడంలో ఏమైనా ఇబ్బందులుంటే
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి →

దేశానికే దిక్సూచిగా విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం.. / శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాలుగో విడత " జగనన్న అమ్మ ఒడి" నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని 28 జూన్, 2023 ఉదయం 10 గంటలకు కురుపాంలో బటన్ నొక్కి ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

28-06Pg2exHMNWJQEBPR:Layout 1 6/28/23 1:09 AM Page 1



# దేశంలో ఎక్కడా లేని విధంగా, దేశానికే దిక్సూచిగా విద్యారంగంలో జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలు..



## కార్పొరేట్ స్కూళ్లే ప్రభుత్వ బడులతో పోటీపడేలా.. మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా..

### డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ..

**బైజూస్ కంటెంట్‌తో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (IFP), స్మార్ట్ టీవీలు..**



- డిజిటల్ విధానంలో బోధన దిశగా నాడు- నేడు ద్వారా ఇప్పటికే అభివృద్ధి చేసిన /చేస్తున్న పాఠశాలల్లో 6వ తరగతి, ఆపైన ప్రతి తరగతికి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లో కూడా పని చేసేలా, బైజూస్ కంటెంట్ తో కూడిన 62,000 పైచిలుకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ తో డిజిటల్ క్లాస్ రూమ్స్.. ఇంగ్లీష్ ల్యాబ్‌లు నిర్మిస్తూ, 1-5 తరగతులకు ప్రతి స్కూల్లో ఉండేలా 3 దశల్లో దాదాపు 45 వేల స్మార్ట్ టీవీలు కూడా ఏర్పాటు దిశగా అడుగులు..

**ఉచిత టాబ్‌లు, బైజూస్ కంటెంట్ తో..**



- పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో, డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు మరింత సులభంగా అర్థమయ్యేలా, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతిలో అడుగు పెట్టిన ప్రతి విద్యార్థికి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్ లైన్‌లో కూడా పని చేసేలా బైజూస్ కంటెంట్ తో కూడిన ఉచిత టాబ్ ల పంపిణీ.. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 4,59,564 మంది విద్యార్థులు, 59,176 మంది ఉపాధ్యాయులకు రూ. 685.87 కోట్ల ఖర్చుతో 5,18,740 టాబ్ ల పంపిణీ.. ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న..
- 4 నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా బైజూస్ కంటెంట్.. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా బైజూస్ కంటెంట్.. బీఎస్ఎన్ఎల్, ఏపీ ఫైబర్ నెట్ ద్వారా 45,000 పాఠశాలల్లో ఇంటర్‌నెట్ అందించేందుకు చర్యలు..

**టోఫెల్ సర్టిఫికెట్లు..**




- ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యం సాధించేలా ఈ ఏడాది నుండే ప్రతి స్కూల్లో దీన్ని ప్రవేశపెడుతూ తర్ఫీదు ఇస్తూ టోఫెల్ ప్రైమరీ, టోఫెల్ జూనియర్, ఇంటర్ లో టోఫెల్ సీనియర్ పరీక్షలు కూడా నిర్వహించి ఆ అమెరికన్ సర్టిఫికెట్ అందజేత.. ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఇచ్చేలా అమెరికన్ సంస్థ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసెస్ (ఈటీఎస్) తో ఒప్పందం..

### ఇంగ్లీషు మీడియం విద్య
**CBSE సిలబస్ తో అనుసంధానం**



పేద విద్యార్థులు కూడా ఉన్నత వర్గాల పిల్లలతో సమానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు, వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీషు మీడియంలో విద్యా బోధన.. సీబీఎస్ఈ తో సిలబస్ అనుసంధానం..
ఇంగ్లీష్ ల్యాబ్స్ ఏర్పాటు..
బైలింగువల్ టెక్ట్స్ బుక్స్ (ఒక పేజీలో తెలుగు, మరో పేజీలో ఇంగ్లీష్),
ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు - తెలుగు డిక్షనరీ..

### 3వ తరగతి నుండి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ ..

గతంలో 1 నుండి 5వ తరగతి వరకు 18 సబ్జెక్టులు ఒకే టీచర్ బోధించే దుస్థితి..
1 నుండి 5 తరగతుల వరకు చదివే అందరు పిల్లలని ఒకే దగ్గర కూర్చోబెట్టి పాఠాలు చెప్పే పరిస్థితి..
నేడు ఆ పరిస్థితిని సమూలంగా మారుస్తూ పిల్లల శారీరక, మానసిక వికాసం కోసం 3వ తరగతి నుండే ప్రతి సబ్జెక్టును ప్రత్యేక టీచర్ బోధించే విధంగా ఏర్పాటు..

# తేడా గమనించండి !!

| ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం ఈ 4 ఏళ్లలో చేసిన వ్యయం... | | | ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్లలో విద్యా రంగ దుస్థితి.. |
|---|---|---|---|
| **పథకం పేరు** | **లబ్ధిదారుల సంఖ్య** | **అందించిన మొత్తం రూ. కోట్లలో** | **పథకం వివరాలు** |
| **జగనన్న అమ్మ ఒడి**<br>పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 | 44,48,865 | 26,067.28 | లేదు |
| **జగనన్న విద్యా కానుక**<br>ఏటా రూ.1,080 కోట్ల ఖర్చుతో- ప్రతి విద్యార్థికి ఉచితంగా 3 జతల యూనిఫాం క్లాత్ కుట్టుకూలితో సహా, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, బైలింగువల్ టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ తో పాటు అదనంగా ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్- తెలుగు డిక్షనరీ కూడా బడులు తెరిచిన రోజు నుండే అందజేత. | 43,10,165 | 3,366.53 | స్కూల్స్ తెరిచిన 6-7 నెలలకు కూడా యూనిఫాం సంగతి దేవుడెరుగు కనీసం టెక్స్ట్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి.. అందించినవి కూడా అరకొరగా కొద్ది మందికే.. ఇతర వస్తువుల ఊసే లేదు.. |
| **జగనన్న గోరు ముద్ద** (ప్రతి రోజూ మెనూ మార్చి మెరుగైన, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం..)<br>సంవత్సరానికి దాదాపు రూ.1,800 కోట్ల ఖర్చుతో మొత్తం 15 రకాల ఐటమ్స్.. ప్రతి రోజూ గుడ్డు, వారానికి 3 రోజులు చిక్కీ మరో 3 రోజులు రాగి జావ | 43,26,782 | 3,590.00 | నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు, ఆయాల జీతాలు, సరకుల బిల్లులు సైతం 8-9 నెలలు పెండింగ్‌లోనే.. ఖర్చు చేసింది ఏటా సగటున కేవలం రూ. 450 కోట్లు మాత్రమే.. రాగి జావ, చిక్కీ ఊసే లేదు.. |
| **పాఠశాలల్లో "నాడు-నేడు" మొదటి దశ / రెండో దశ**<br>మూడు దశల్లో రూ.17,805 కోట్ల వ్యయంతో రక్షిత త్రాగునీరు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మంచి ఫర్నిచర్, పెయింటింగ్, మరమ్మతులు, ఫినిషింగ్, గ్రీన్ చాక్ బోర్డు, కిచెన్, ప్రహరీగోడలు, ఇంగ్లీష్ ల్యాబ్, అదనపు తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూం వంటి మౌలిక వసతుల కల్పన.. | 15,715 (స్కూల్స్)<br>22,344 (స్కూల్స్) | 3,669.00<br>8,000.00 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాల లేమి.. |
| **వైఎస్సార్ సంపూర్ణ పోషణ**<br>ఏటా రూ.1,800 కోట్ల వ్యయంతో గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. | 35,70,675 | 6,141.34 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం.. ఏటా సగటున ఖర్చు చేసింది కేవలం రూ. 500 కోట్లు మాత్రమే.. |
| **స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్)**<br>ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 7 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు బ్రాండెడ్ శానిటరీ నాప్ కిన్లు ఉచితంగా పంపిణీ.. | 10,01,860 | 32.00 | లేదు |
| **డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ...**<br>8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా బైజూస్ కంటెంట్ తో టాబ్‌లు.. | 5,18,740 | 685.87 | లేదు |
| పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం.. కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అందరికీ<br>**జగనన్న విద్యా దీవెన**<br>పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్.. ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే.. | 26,98,728 | 10,636.67 | ఇచ్చినవే అరకొర ఫీజులు - అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. గత ప్రభుత్వం పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.1,778 కోట్లు కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.. ఫీజు రీయింబర్స్‌మెంట్ దుస్థితి ఇదయితే ఇక వసతిదీవెన సంగతి దేవుడికెరుక.. |
| **జగనన్న వసతి దీవెన**<br>వసతి, భోజన ఖర్చుల కోసం ఏటా రూ. 20వేల వరకు..2 విడతల్లో .. | 25,17,245 | 4,275.76 | |
| **జగనన్న విదేశీ విద్యా దీవెన**<br>వరల్డ్ QS, TIMES ర్యాంకుల ప్రకారం 21 ఫ్యాకల్టీలలో టాప్ 50 ర్యాంక్‌లో ఉన్న 320కి పైగా కాలేజీల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు నూరు శాతం ఫీజు రీయింబర్స్ మెంట్.. | 1,858 | 132.41 | ఇచ్చింది అరకొర.. అదీ తమవారికే..! కాలేజీల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. ఫీజుల చెల్లింపులో పెద్ద ఎత్తున బకాయిలు.. 2016-17 నుండి పథకాన్ని రద్దు చేసి రూ. 318 కోట్ల ఫీజు బకాయిలు పెట్టిన దుస్థితి.. |
| **వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా**<br>చదువును ప్రోత్సహించేలా వధూవరులిద్దరికీ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి.. | 16,668 | 125.50 | ఇచ్చిందే తక్కువ.. వివిధ వర్గాలకు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో సగం కూడా లేదు.. బీసీలకు ఇచ్చింది కేవలం ఒక సంవత్సరమే.. అది కూడా 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి.. రూ. 68.68 కోట్ల వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.. |
| **మొత్తం** | **రూ. 66,722.36 కోట్లు** | | |

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

28-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 148, పేజీలు : 10+6 వెల : 6.50

ఢిల్లీ సిఎం భవనం ఖర్చుపై కాగ్ ప్రత్యేక దర్యాప్తు 11లో

దీపావళిని సెలవుదినంగా ప్రకటించిన న్యూయార్క్

# పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యం

## పసిపిల్లల్లో ప్రాణాంతక వ్యాధుల నియంత్రణకు కార్యాచరణ

## తొమ్మిది వ్యాక్సిన్‌లకు మరొకటి అదనం

## న్యుమోనియా నుండి రక్షణకు చర్యలు: సీఎం జగన్



**విజయవాడ,జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** చిన్న పిల్లల్లో ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టింది. విలేజీ క్లినిక్‌లనుంచి పిల్లలకు టీకా మందులు అందించేందుకు క్రమ పద్ధతులు పాటిస్తుంది. అప్పుడే పుట్టిన శిశువుకు సైతం రోగనిరోధకశక్తిని వృద్ధిత చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ కార్యక్రమం ఆరోగ్యకార్యకర్తలు, ఇతర నిర్దేశిత సిబ్బంది అంకితభావంతో నిర్వహించాలని సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. ముఖ్యంగా ఇటీవల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తున్న న్యూ మోనియా నియంత్రణపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ సమస్య తలెత్తకుండా పిల్లలకు నిర్దేశిత చార్ట్‌ను అందించేందుకు వ్యాక్సిన్ అందించాలని సీఎం జగన్ అధికారులకు సూచనలు జారీ చేసారు. పిల్లలకు పుట్టిన వెంటనే అందించే వ్యాక్సిన్ దగ్గర నుంచి క్రమ తప్పకుండా ఆయా ఆరోగ్య సమ స్యలు, జబ్బులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు ముందుస్తుగానే నియంత్రించే వ్యాక్సిషన్ ప్రక్రియను క్రమపద్ధతిలో నిర్వహించేందుకు ప్రణాళికను అమలు చేయాలని ఏపీ పభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి నిర్దిష్ట వయ స్సులోపలే తొమ్మిది వ్యాక్సిన్‌లు అందిస్తున్నారు. అయితే ఈ ప్రక్రియను పూర్తిస్థాయిలో పిల్లలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సీఎం వైద్యఆరోగ్య శాఖను ఆదేశించారు. వీటితో పాటుగా పిల్లల్లో న్యూమోనియా మరణాల నివారణకు 10వ వ్యాక్సినేషన్ అందజేయాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఆదేశించారు. పిల్లల్లో న్యుమోనియా నివారణకు ఇకపై న్యూమోకోకల్ కాంజ్యగట్ వ్యాక్సిన్‌ను (పిసివి) ఇవ్వనున్నట్లు అధికారులు గతంలో ఇచ్చిన నివేదికల అనంతర ప్రగతిని సీఎం అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇచ్చేందుకు తీసుకుంటున్న చర్యల శాస్త్రీయంగా అమలు చేయాలన్నారు. ఇప్పటి వరకు పిల్లలకు 9రకాల వ్యాక్సిన్లు అందిస్తున్న వాటికి కొత్తగా న్యూమోకోకల్‌తో కలిపి మొత్తంగా 10 రకాల వ్యాక్సిన్లు అందించాలన్నారు, కొత్తగా న్యూమోకోకల్‌తో కలిపి మొత్తంగా 10 రకాల వ్యాక్సిన్ కచ్చితంగా పిల్లలకు ఇవ్వాలన్నారు. వ్యాక్సినేషన్ కోసం గ్రామ, వార్డు సచివాలయాలను వినియోగించుకోవాల్సిందిగా సిఎం జగన్ సూచించారు. విలేజ్, వార్డు క్లీనిక్‌లు ఏర్పాటైన తర్వాత అక్కడి నుంచి పిల్లలకు సమర్ధవంతంగా వ్యాక్సినేషన్ అందించాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు, పీడియాట్రిక్ సింప్టమ్స్ (పిల్లల్లో కరోనా లక్షణాలు)ను గుర్తించడానికి ఆశావర్కర్లు. ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణను ఇవ్వాలన్నారు. ఇందుకు అనుగుణంగా తక్షణం చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రు(టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాధమిక, సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్నచోట పిల్లలకుచికిత్సను అందించాలన్నారు. పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో ఉపాధ్యాయులం ≫13



మంగళవారం మధ్యప్రదేశ్‌లోని రాణికమలాపతి రైల్వేస్టేషన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించి విద్యార్థులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

# రెండు చట్టాలతో ఒకదేశం నడవదు

## ఉమ్మడి శిక్షాస్మృతిపై ప్రధాని మోడీ 13లో

## ముస్లిందేశాలే ట్రిపుల్ తలాక్‌ను నిషేధించాయి



కృష్ణానదిలో ప్రయాణిస్తున్న మంత్రులు సురేష్, అంబటి రాంబాబు

# నల్లమల సాగర్‌కు త్వరలో నీళ్లు

## రాష్ట్ర జలవనరుల మంత్రి అంబటి

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమైనంత వరకు పూర్తి చేసి త్వరలోనే నల్లమల సాగర్‌కు నీళ్లు అందిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఇంజీనీరింగ్ చీఫ్ సి.నారాయణరెడ్డిలతో కలిసి సాహసోపేతంగా శ్రీశైలం డ్యాం కృష్ణానదిలో ప్రయాణించి కొల్లం వాగు ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా వెలిగొండ ప్రాజెక్టు హెడ్‌రెగ్యులేటర్ వద్ద మొదటి సొరంగంలోపల నుంచి పెద్దదోర్నాల మండలం కొత్తూరు మొదటి టన్నలన ఎగ్జిట్ పాయింట్ నుండి బయటకు వచ్చారు. దీంతో 18.8 కిలోమీటర్లు సొరంగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రాంబాబు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం పథకంలో వెలిగొండ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారని ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి ≫13

## 5 రోజుల పనిదినాలు

# యేడాది పొడిగింపు

## ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంత పరిధిలో రాష్ట్ర సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం మంచి కబురు తెలిపింది. వారికి ఇప్పుడు అమలవుతున్న పని దినాలు వారానికి ఐదు రోజులను మరో యేడాది పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు, అసెంబ్లీ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ఎప్పటి మాదిరిగానే విధుల సమయం ఉదయం 10గంట నుంచి సాయంత్రం 5,30గంటల వరకు ఉంటాయని ఈ ఉత్తర్వుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు. ఐదు రోజుల పనివిధానాన్ని యధావిధిగా కొనసాగించాలని ఉద్యోగుల సంఘం వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సిఎం జగన్‌ను ఆయన కార్యాలయానికి వెళ్ళి ఇటీవల అభ్యర్థించారు. అందుకు సీఎం సూత్రప్రాయంగా అంగీకరించారు. వాస్తవానికి ప్రస్తుతం అమలులో ఉన్న ఈ విధానం నేటి అంటే మంగళవారంతో ముగుస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వు లను అనుసరించి బుధవారం నుంచి మరోయేడాది వరకు ఉద్యోగులకు ≫13

# ఆలయ పాలనలో సంస్కరణలు

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఆలయాల పాలనా వ్యవహారాల్లో పలు కీలక సంస్కరణలను చేసినట్లు ఏపీ ఉప ముఖ్యమంత్రి(దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు. ప్రీ ఆడిట్ విధానం ద్వారా అవినీతి ఆరోపణలకి చెక్ పెట్టామన్నారు. మంగళవారం ఆయన ఏపీ పబ్లిసిటీ పాయింట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలయాల్లో ప్రతీ మూడు నెలలకు సిబ్బంది అంతర్గత బదిలీలు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఆలయాల్లో ఆభరణాలపై రూ.450 కోట్లు సీజీఎఫ్ నిధులతో గత నాలుగేళ్ళగా కొత్త ఆలయాల నిర్మాణాలకు, పురాతన ఆలయాల పునరుద్దరణ చేపట్టామన్నారు. తాను మంత్రిత్వ బాధ్యతలు స్వీకరించిన గత ఏడాది కాలంలో పురాతన ఆలయాల పునరుద్దరణ, కొత్త ఆలయాల నిర్మాణాల కోసం రూ.270 కట్ల సీజీఎఫ్ నిధులు విడుదల చేసామన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో 1917 ఆలయాలు మంజూరు చేసామన్నారు. దేవాదాయ శాఖకు సంబంధించి అధికారులతో కీలక సమీక్షను నిర్వహించా మన్నారు. ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను అనుసరించి విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీకనకదుర్గమ్మ ఆలయాభివృద్ధికి మంజూరు చేసిన రూ.70 కోట్లుతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రధాన కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా విజయవాడ ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రసాదం పోటు తయారీ, ప్రసాద కౌంటరు, స్టాక్ పాయింట్‌ను రూ.27 కోట్లుతో ఒకే భవనంగా నిర్మిస్తున్నా మన్నారు. రూ.30 కోట్లతో అన్నదాన భవనాన్ని నిర్మిస్తున్నా మన్నారు. రెండు ఫ్లోర్లుగా అన్నదాన భవనం, ఒకే సారి 1500 నుంచి 1800 మంది అన్న ప్రసాదం స్వీకరించే విధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీని తట్టుకునేలా రూ.20కోట్ల అంచనాలతో అదనంగా క్యూలైన్ల కాంప్లెక్స్ ఎక్టెన్షన్ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ వారంలో టెండర్లు పిలుస్తున్నామని రూ.28 కోట్లతో స్టెయిర్ కేస్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. తెలిపారు. రూ.120 కోట్లు ఆలయ నిధులతో విజయవాడ ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. శ్రీశైలంలో రూ.75కోట్లుతో క్యూకాంప్లెక్స్ నిర్మాణం, రూ.35 కోట్లుతో శ్రీశైలం మాడవీధులలో 750 మీటర్లు పొడువుతో సాల మండపాలు నిర్మాణం, శ్రీకృష్ణదేవరాయల కాలంలో సాల మండపాల నిర్మాణాలు జరిగాయన్నారు మళ్ళీ సీఎం జగన్ హాయంలో నిర్మించబోతున్నామన్నారు. కాణిపాకంలో రూ.3.60

## కొత్త ఆలయాల నిర్మాణం సిజిఎఫ్ నిధులతో

## ప్రిఆడిట్ విధానం ద్వారా అవినీతి ఆరోపణలకు చెక్

## మూడు నెలలకోసారి ఆలయ సిబ్బంది అంతర్గత బదలీలు

## రూ.120కోట్లతో ఇంద్రకీలాద్రి అభివృద్ధి

## డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



అమ్మవారికి కుంకుమ పూజ ప్రత్యేకంగా నిర్వహించడానికి వీలుగా రూ.6కోట్లతో పూజామండపం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందు కోసం జూలై రెండవ వారంలో టెండర్లు పిలుస్తున్నామన్నారు. విజయవాడలోనే అమ్మవారి దేవాలయంలో ఒక మెగా వాట్ సోలార్ ప్లాంట్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సీఎం జగన్ మంజూరు చేసిన రూ.70కోట్లలో ఇప్పటికే దాదాపు రూ.14.70కోట్ల పనులు పూర్తయినట్లు కోట్లతో అన్నదానం కాంప్లెక్స్, రూ.4 కోట్లుతో క్యూ కాంప్లెక్స్ నిర్మాణాలు, శ్రీవాణి ట్రస్టుపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ట్రస్టుపై వచ్చిన నిధులని ధర్మ ప్రచారం, ఆలయాల నిర్మాణానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు.

**పవన్ వైఖరి ఉన్మాదానికి ఎక్కువ, పిచ్చికి తక్కువ**

జనసేన నేత పవన్ కల్యాణ్ వైఖరి ఉన్మాదానికి ఎక్కువ, పిచ్చికి తక్కువగా ఉందని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారా ≫13

# హైకోర్టు విచారణకు హాజరైన ఉన్నత విద్యామండలి చైర్మన్

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** బీఈడీ కాలేజీల్లో ర్యాటిఫికేషన్ పెనాల్టీపై వివరణను ఇచ్చేందుకు ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి హైకోర్టుకు హాజరయ్యారు. న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా కోర్టు వచ్చిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బీఈడీ కాలేజీల్లో ర్యాటిఫికేషన్ పెనాల్టీపై వివరణ ఇచ్చారు. నిర్దిష్ట గడువులోగా బీఈడీ స్పాట్ అడ్మిషన్లను ర్యాటిఫికేషన్ చేయించుకుంటే ఒక్కోవిద్యార్థి రూ.రెండు వేలు చెల్లించాలనే అంశంపై స్పష్టతను ఇచ్చారు. బీఈడీ కాలేజీల యాజమాన్యాలలో క్రమశిక్షణ తీసుకొచ్చేందుకు ఈ నిబంధన తీసుకొచ్చామన్నారు. గడువులోగా ర్యాటిఫికేషన్ చేయించకుంటే ఒక్కో విద్యార్థి తరపున రూ.రెండు వేలు చెల్లించాలని సంబంధిత కాలేజీలకు స్పష్టం చేసామన్నారు. ఇందుకు హైకోర్టు న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు స్పందిస్తూ ఉన్నత విద్యామండలి ఇచ్చిన ప్రొసీడింగ్స్‌లో స్పష్టతలేదని వ్యాఖ్యానించారు. వీటిని పరిశీలిస్తే విద్యార్థులే జరిమానా చెల్లించాలనే అర్ధంవస్తుందన్నారు. దాంతో యాజమాన్యాలు విద్యార్థుల నుంచి పెనాల్టీ సొమ్ము వసూలు చేసే ప్రమాదం ఉందన్నారు. సంబంధిత ప్రొసీడింగ్స్‌ని సవరించాలని ఉన్నత విద్యామండలికి సూచించారు. బీఈడీ కాలేజీల్లో ర్యాటిఫికేషన్‌పై యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయని అభియోగిస్తూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈఅంశంపై ఏపీఉన్నత విద్యామండలి చైర్మన్ నేరుగా హైకోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

# వైఎస్సార్సీ సర్కార్‌కు చరమాంకం



మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మాలల ఆత్మీయ సమావేశంలో అచ్చెన్నాయుడును సత్కరించిన నేతలు, కార్యకర్తలు

## నాలుగేళ్లుగా మాలలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి..

## టిడిపితోనే బడుగు, బలహీన వర్గాలకు ఆత్మగౌరవం: అచ్చెన్నాయుడు

**గుంటూరు, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత ఎన్టీఆర్ తెదేపాను స్థాపించిన తర్వాతే బడుగు, బలహీనవర్గాలకు ఆత్మగౌరవం, మర్యాద దక్కిందని ఎపి తెదేపా అధక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు హక్కులను కల్పించారని, కానీ స్వాతంత్ర్య వచ్చాన 35 ఏళ్ల దేశంలో రాజ్యాంగం సరిగా అమలు కాలేదన్నారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌కు కూడ గతంలోగౌరవం దక్కని పరిస్థితి అన్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్నపుడు అంబేద్కర్‌కి భారతరత్న ఇచ్చి గౌరవించారని అన్నారు. మంగళవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ మాలల ఆత్మీయ సమావేశంలో అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రెండు గ్లాసుల సిద్ధాంతాన్ని వ్యతిరేకించి అంటరాని తనాన్ని నిర్మూలించిన ఘనత చంద్రబాబుడు నాయుడుకే దక్కిందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి 18 సిఫార్సులు అమలు చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుచ ఏసి దళితులకు విద్యనందించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. కాగా రాష్ట్రంలోని అన్నికులాలు, వర్గాలను గౌరవించే పార్టీ తెదేపా అని చెబుతూ, జనాభా ప్రాతిపదికన దళిత వర్గాలకు ఆర్థికంగా, సామాజికంగా , రాజకీయంగా సమాన అవకాశం కల్పించాలని చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామన్నారు. తెదేపా నిజాయితీని నిరూపించుకుంటామని అచ్చెన్నాయుడు తెలిపారు. గత ఎన్నికల్లో దళితులు గంపగుత్తగా జగన్‌కు ఓట్లు వేసి గెలిపించారని, ఇపుడు కూడ ఆవర్గాలు తనకే ఓట్లు వేస్తాయన్న భావనలో జగన్ ఉన్నారన్నారు. దళితుల్లో చైతన్యం పెరిగిం దని, జగన్‌ను ఎపుడు గద్దెదించుదామా? అని ఎదురుచూస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని ≫13

# ఆధ్యాత్మికనగరంలో సుందరంగా రేణిగుంట బిటిరోడ్డు 12లో



ఆసుపత్రిలో గాయపడిన వారిని పరామర్శిస్తున్న టిడిపి నేత మాలేపాటి

# కావలి ఉద్రిక్తం

## రెండు పార్టీల మధ్య ఘర్షణలు

## మారణాయుధాలతో దాడులు

## ఏడుగురికి తీవ్ర గాయాలు

## వెంగయ్యగారిపాలెంలో పోలీసు పికెట్

**కావలి(నెల్లూరు) జూన్27 ప్రభాతవార్త:** టిడిపి సానుభూతిపరులపై మారణాయుధాలతో వైసిపి నేతలు చేసిన దాడులు తీవ్రసంచలనం సృష్టించింది. ఈ దాడుల్లో పదమూడు మంది గాయాలపాలు కాగా ఏడుమందికి తలలు పగిలాయి. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కావలి మున్సిపాలిటి పరిధిలోని వెంగయ్యగారిపాలెంలో సోమవారంరాత్రి జరిగిన మారణాయుధాలతోదాడి కావలి ప్రాంతంలో భయానక వాతావరణంతోపాటు తీవ్ర సంచలనం సృష్టించింది. ఒక్కసారిగా వెంగయ్యగారిపాలెం బాధితుల ఆర్తనాదాలతో దద్దరిల్లింది. దాడుల్లో గాయపడ్డవారందరిని కావలి ఏరియా వైద్యశాలకు, నెల్లూరుకు తరలించారు. కావలి ఏరియా వైద్యశాల బాధితులతో వెంగయ్యగారిపాలెం జనంతో కిక్కిరిసి పోయింది. వెంగయ్యగారిపాలెంలో పోలీసు పికెట్‌నుఏర్పాటు చేశారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు ≫13

28-6Pg4 :Layout 1 6/28/23 11:40 PM Page 1



వార్త

మేధ అనేది నది వంటిది. నది ఎంత లోతుగా ఉంటే అది అంత గంభీరంగా సాగిపోతుంది.

-హాలిఫాక్స్

# సూత్రధారులే మూలం!

చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజం అనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పుచేస్తే చర్యల సంగతటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటు పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగంకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బందిఉంది. ఎన్నో నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ లాంటి విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. అయినా దేశంలోకి ఒకటి, రెండుకాదు వేలాది టన్నుల మాదక ద్రవ్యాలు తరలిరావడం ఆందోళన కలిగిస్తున్నాయి. మత్తుపదార్థాలు నిత్యం పట్టుబడుతున్నా, ఎంతో హడావుడి చేసి కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నా, అవేమీ ఆగడంలేదు. సరఫరా అవుతున్న దాంట్లో వందోవంతు కూడా పట్టుబడడం లేదనేది కాదనలేని వాస్తవం. తాజాగా హైదరాబాద్‌లో హాలివుడ్ నిర్మాత ఎస్‌కెపి చౌదరిపట్టుబడ్డాడు. ఈ నెల పధ్నాలుగున హైదరాబాద్ శివారులోని కిస్మత్‌పూర్ ప్రాంతంలో దాదాపు ఎనభైగ్రాములకుపైగా కొకైన్ తోసహా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఆయనవద్ద నుంచి రెండు లక్షల రూపాయల నగదు, నాలుగు సెల్‌ఫోన్లతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. సెల్‌ఫోన్ మొబైల్ డేటాలో లభ్యమైన సమాచారం ఆధారంగా సినీ, రాజకీయ క్రీడారంగానికి చెందిన పలువురితో ఉన్న సంబంధాలు దర్యాప్తులో వెలుగుచూసినట్లు సమాచారం. ఇప్పటివరకు ఆ టెలిఫోన్‌కు సంబంధించి 200 మందికిపైగా పేర్లు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూడగా డజన్ మందికిపైగా ఆయన డ్రగ్స్ అమ్మినట్లు దర్యాప్తు అధికారులు కనుగొన్నట్లు చెప్తున్నారు. ఈ సందర్భంగా కొందరు సినీ నటీనటుల పేర్లు వెల్లడికావడంతో వారు పత్రికాముఖంగా ఆ వార్తలను ఖండించారు. హైదరాబాద్‌లో ఇలా పట్టుబడడం ఇది మొదటిసారి కాదు. గతంలో ఎన్నోసార్లు పట్టుబడింది. ఒక్కసారి అయితే అప్పటి పోలీసు కమిషనర్ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి కొందరి ప్రముఖుల పేర్లున్నాయని, ఆధారాలు లభించగానే వెల్లడిస్తామని ప్రకటించారు. కానీ ఆ తర్వాత ఆకేసు ఏమైందో తెలియదు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రగ్‌కేసుకు సంబంధించి సినీ ప్రముఖులను తమ కార్యాలయాలకు పిలిపించి ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు చేశారు. పెద్దఎత్తున ప్రచారం జరిగింది. కానీ ఆకేసు కూడా ఏమైందో తెలియదు. ఒక్క తెలంగాణలోనే కాదు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా మాదక ద్రవ్యాలు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. గత యేడాది చెన్నై, ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు తదితర నగరాల్లోని విమానాశ్రయాల్లో పట్టుబడిన హెరాయిన్ విలువ దాదాపు ఏడెనిమిది వందల కోట్లు ఉండవచ్చునని అధికారవర్గాలే చెపుతున్నాయి. అంతకుముందు యేడాది ఏప్రిల్ నెలలో కేరళ సమీపంలోని అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనంచేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగు వేలకోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అంచనా వేశారు. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నదికాదు. నావికాదళానికి చెందిన అధికారులు చేస్తున్న తనిఖీల్లో బయటపడింది. అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నది కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో కనుగొన్నదే. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాల రవాణాపంపిణీ చేస్తున్న బాగోతం ఇటీవల అసోంలో వెలుగు చూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్‌లాంటి రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్న విషయం అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ముంబాయి వంటి మహానగరం కొకైన్‌కు కేంద్రంగా మారింది. ఇక అధికారుల కళ్లుగప్పి ఎన్నివందల టన్నుల మాదకద్రవ్యాలు తరలి వస్తున్నాయో అంచనాలకే అందవు. గంజాయి సాగులో దేశంలోనే తెలుగురాష్ట్రాలు అగ్రస్థానంలోఉన్నాయి. అప్పుడప్పుడు ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులుచేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు, మూడు నెలల్లో ముఖ్యంగా వర్షాకాలంలో విస్తృతంగా సాగు చేస్తున్నారు. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలోఉన్న అమాయక ముఖ్యంగా గిరిజన రైతు కూలీలపై కేసులు పెడుతున్నారు. ఇటు గంజాయి కానీ, అటు అత్యంతవిలువైన మాదకద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతున్నది కేవలం పాత్రధారులే. వారి వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. అందుకే పాత్రధారులు పట్టుబడి అరెస్టు అయినా సూత్రధారులు మాత్రం తమ వ్యాపారాన్ని యధాతథంగా కొనసాగించుకుంటున్నారు. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నది. స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. మత్తు వల్ల జరిగే కష్టనష్టాల గూర్చి మూడురోజులపాటు హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో విద్యార్థులు ఈవైపు మొగ్గ చూపుతున్నారని అందులో విద్యార్థినీలు అధికశాతం ఉన్నట్లు ఉన్నత పోలీసుఅధికారి ఈ సదస్సులో వెల్లడించడం మరింతగా ఆందోళన కలిగించే అంశం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. పాత్రధారులతోపాటు వారి వెనుక ఉన్న సూత్రధారులను పట్టుకోవాలి.

# విపక్షాల ఐక్యత సాధ్యమేనా?

**దేశవ్యాప్తంగా ప్రస్తుతం బిజెపి ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలోనే బలంగా కనిపిస్తుంది. మిగతా అన్నిరాష్ట్రాలలో బిజెపి విజయానికి విపక్షాలు అడ్డుకట్టవేయగలిగే స్థితిలోనే ఉన్నాయి. కాంగ్రెస్ వ్యవహారశైలిపైనే పట్టువిడుపులపైనే విపక్షాల ఐక్యత అంశం ఆధారపడిఉంది. 2024లోక్‌సభ ఎన్నికలు విపక్షాల ఐక్యతకేకాదు కాంగ్రెస్‌పార్టీ మనుగడకి కూడా పరీక్ష పెట్టబోతున్నాయి. అలాకాకుండా మరోకసారి నరేంద్రమోడీ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తే జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు గెలిచి భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండవ వ్యక్తిగా మోడీ రికార్డులకెక్కుతాడు.**



డాక్టర్ తిరుణహరిశేషు

మరో 11 నెలలో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరగబోతున్నాయి. వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించిన భారతీయ జనతాపార్టీని మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించకుండా అడ్డుకోడానికి యూపిఏ భాగస్వామ్య పక్షాల తోపాటు భావ సారూప్యత మరికొన్ని విపక్షాలు ఒక కూటమిగా ఏర్పడాలనే రాజకీయ వ్యూహాలను రూపొందిస్తున్నట్లుగా కనపడుతుంది. 2024 లోక్‌సభ ఎన్నికలలో బిజెపిని ఎదుర్కోవడానికి బలమైన జాతీయ ప్రత్యామ్నాయ కూటమిని ఏర్పాటు చేయడానికి గత కొంతకాలంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలలో భాగంగా నితీష్‌కుమార్ అధ్యక్షతన పాట్నాలో ఏర్పాటు చేసిన విపక్షాల సమావేశానికి ఆరుగురు ముఖ్యమంత్రులతోపాటు 17 పార్టీలకు చెందిన 32మంది నాయకులు హాజరై భవిష్యత్తు ప్రణాళికలపై బిజెపిని ఎదుర్కొనే రాజకీయ వ్యూహాలపై చర్చించారు. ఈ సమావేశంలో చిన్న చిన్న బేధాభిప్రాయాలు వ్యక్తమైనా బిజెపిని కలిసికట్టుగా ఎదుర్కొని ఓడించాలనే విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే విపక్షాల అస్తిత్వానికి ప్రమాదం ఉందనే విషయం విపక్ష పార్టీలకు కూడా తెలుసు. కాబట్టి ఎలాగైనా కలిసికట్టుగా మోడీని ఎదుర్కొని విజయం సాధించాలనే అంశంపై ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. మోడీ అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రసంగిస్తున్న సమయంలోనే దేశంలోని 17పార్టీలకు చెందిన విపక్ష నేతలు పాట్నాలో మోడీని ఓడించడానికి ఐక్యతారాగం వినిపించడం రాజకీయంగా పెద్ద దుమారాన్నే లేపింది అనిచెప్పాలి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ, మిజోరం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. కాబట్టి ఈ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీకి లోక్‌సభ ఎన్నికలలో రాజకీయంగా కలిసివస్తుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్, బిజెపిలు ముఖాముఖి తలపడుతుంటే తెలంగాణ మిజోరంలలో మాత్రం అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్ మిజో నేషనల్ ఫ్రంట్ లాంటి ప్రాంతీయ పార్టీలతో జాతీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ బలమైన పార్టీగా ఉన్నది కాబట్టి గతంలో గెలిచిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లను నిలబెట్టుకుని తెలంగాణలో గెలిస్తే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా బలపడి లోక్‌సభ ఎన్నికల నాటికి తన బలాన్ని పెంచుకోగలుగుతుంది. అదే సమయంలో బిజెపికి ఆ మేరకు నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. 2019 లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలలో 82 లోక్‌సభ స్థానాలు ఉంటే 65 లోక్‌సభ స్థానాలలో బిజెపినే విజయం సాధించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో 2019లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కానీ లోక్‌సభ ఎన్నికల నాటికి ఈ మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఘోరమైన ఓటమిని చవిచూసింది.

ఈ మూడు రాష్ట్రాలలో 65 లోక్‌సభ స్థానాలు ఉంటే బిజెపి 61 లోక్‌సభ స్థానాలు గెలిచింది. కాంగ్రెస్‌ఈ రాష్ట్రాలలో అధికారంలో ఉండి కూడా లోక్‌సభ ఎన్నికలలో దారుణమైన ఓటమిని చవిచూసింది. కాబట్టి ఈ రాష్ట్రాలలో రాబోయే శాసనసభ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ గెలిస్తే కాంగ్రెస్ బలపడి బిజెపి బలహీనపడుతుంది. 13 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే బలమైన పార్టీగా బిజెపి అత్యంత ప్రభావంతమైన వ్యక్తిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఓడించడం అంత తేలికైన విషయం కాదని బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలకు కూడా తెలుసు. కానీ గట్టిగా పోరాడితే బిజెపి అజేయ శక్తి ఏమీకాదని బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక శాసనసభ ఎన్నికలు నిరూపించాయి. బలమైన మోడీని బిజెపిని ఎదుర్కోవడానికి విపక్షాల ఐక్యత సాధ్యమేనా? ఒకవేళ సాధ్యమైతే విపక్ష కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారు అనే



చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. నూతన పార్లమెంటు భవనాన్ని రాష్ట్రపతికి బదులుగా ప్రధాని ప్రారంభించటాన్ని దేశంలోని 20 రాజకీయ పార్టీలు సంయుక్తంగా వ్యతిరేకించాయి. అలాగే రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసిన సందర్భంలో హిండెన్ బర్గ్ నివేదిక సందర్భంగా అదానీపై వచ్చిన ఆరోపణల సందర్భంగా పార్లమెంటులో జరిగిన పరిణామాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని కాదని ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా లెఫ్టినెంట్ గవర్నర్‌కి అధికారాలు దాఖలు చేసే ఆర్డినెన్స్‌ని కేంద్రం తీసుకురావడం లాంటి అంశాలు కూడా విపక్షాల ఐక్యతకు దారితీసాయి. బిజెపికి వ్యతిరేకంగా జాతీయ ప్రత్యామ్నాయ ఏర్పాటు విషయంలో మొదట తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చొరవ తీసుకున్నా పెద్దగా స్పందన రాలేదు. కానీ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఎన్డీయే నుండి వేరుపడి యుపిఏ పక్షాలతో జత కలిసిన తర్వాత విపక్షాల ఐక్యతకు నితీష్ చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తున్నట్లుగానే కనిపిస్తుంది. విపక్షాల ఐక్య కూటమికి నితీష్‌కుమార్‌ని కన్వీనర్‌గా నియమించడానికి అన్ని పక్షాలు అంగీకరించే అవకాశాలే కనిపిస్తున్నాయి. నితీష్ నాయకత్వం పట్ల కాంగ్రెస్ పార్టీకి కూడా పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. అందుకే పాట్నాలో నితీష్ అధ్యక్షతన నిర్వహించిన విపక్షాల కూటమి సమావేశానికి 17 పార్టీలు హాజరైనాయి. సిమ్లాలో జరగబోయే రెండవ సమావేశానికి విపక్షాల ఐక్యతపై అజెండాపై కొంతమేరకు స్పష్టత వచ్చే అవకాశంఉంది. నేషనల్ ఫ్రంట్ యునైటెడ్ ఫ్రంట్‌ల తర్వాత మరొకసారి జాతీయ రాజకీయాలలో బలమైన ఫ్రంట్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ లేకుండా కూటమి సాధ్యంకాదు. ఒకవేళ ఏర్పడినా అది బలహీనంగా కనిపిస్తుంది అని మమతా బెనర్జీ అఖిలేష్ యాదవ్, కేజ్రివాల్ లాంటి వాళ్లను ఒప్పించడంలో నితీష్ సఫలీకృతులైనారు. ఎన్నికల తర్వాత ఎన్ని కల నాటికి మరికొన్ని పార్టీలను విపక్ష కూటమికి చేర్చే రాజకీయ చాణిక్యం నితీష్‌కుమార్‌కి ఉంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల తర్వాతకూటమి భాగస్వామ్య పక్షాలపై కెసిఆర్ జాతీయ రాజకీయాలలో పోషించబోయే పాత్రపై మరింత స్పష్టత వచ్చే అవకా శం లేకపోలేదు. భారతీయ జనతాపార్టీ మూడోసారి గెలుపు కోసం మోడీ చరిష్మానే నమ్ముకున్నట్లుగా కనిపిస్తుంది. మోడీ బ్రాండ్ ఇమేజ్ బిజెపిని గెలుపు తీరాలకు చేరుస్తుందని ఆ పార్టీ నాయకులు విశ్వసిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై మోడీకి లభిస్తున్న ఆదరణ ఇటీవల మోడీ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా ఆదేశ ప్రధాని మోడీని ది బాస్ అనిపొగడ్తలతో ముంచెత్తటం, దేశంలో మోడీకి దీటైన నాయకుడు విపక్షాలకు లేకపోవడం, ఇప్పటికే దేశంలో 60 శాతానికిపైగా ప్రజలుమోడీ ప్రధానమంత్రిగా సరైనవ్యక్తి అని భావి స్తున్నారని సర్వేసంస్థలు చెప్పడం బిజెపి గెలుపునకు అనుకూలించే అంశాలే. ప్రపంచంలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో మోడీ మొదటిస్థానంలో ఉన్నారనిమార్నింగ్ కన్సల్ట్ లాంటి సంస్థలుచెప్తున్నాయి. గుజరాత్‌లో బిజెపిని గెలి పించిన మోడీ చరిష్మా కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో పనిచేయ లేదు. కర్ణాటక ఎన్నికలలో బిజెపి గెలుపుకోసం మోడీ విస్తృతంగా ప్రచారం చేసినా బిజెపి ఓటమిని అడ్డుకోలేకపోయారు. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడానికి నాకు మరొక అవకాశం ఇవ్వండి అని మోడీప్రజల మనసులు గెలవడానికి ప్రయత్నించే అవకాశాలే స్పష్టంగా కనపడుతున్నాయి. గత రెండు లోక్‌సభ ఎన్నికలలో సునాయాసంగా గెలిచిన బిజెపికి మూడోసారి గెలుపు అంత సులభం కాదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న 17నుండి20 పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి 450లోక్‌సభ స్థానాలలో ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టగలిగితే బిజెపి విజయాన్ని అడుకునే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ నితీష్‌కుమార్, మమతా బెనర్జీ స్టాలిన్ తేజస్వి యాదవ్ అఖిలేష్ యాదవ్ శరత్‌పవార్, ఉద్దథాకరేలు కలిసి 2024 లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొంటే బిజెపికి రాజకీయంగా ఇబ్బంది కరమైన పరిస్థితి ఏర్పడుతుంది. కాంగ్రెస్‌పార్టీ 100కిపైగా లోక్‌సభ స్థానాలు గెలవ గలిగితే అఖిలేష్ యాదవ్‌యూపిలో బిజెపి విజయాన్ని అడ్డుకోగలిగితే బిజెపి హ్యాట్రిక్ విజయానికి దూరం జరిగినట్లే. దేశవ్యాప్తంగా ప్రస్తుతం బిజెపి ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలోనే బలంగా కనిపిస్తుంది. మిగతా అన్ని రాష్ట్రాలలో బిజెపి విజయానికి విపక్షాలు అడ్డుకట్ట వేయగలిగే స్థితిలోనే ఉన్నాయి. కాంగ్రెస్ వ్యవహారశైలిపైనే పట్టు విడుపులపైనే విపక్షాల ఐక్యత అంశం ఆధార పడి ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికలు విపక్షాల ఐక్యతకే కాదు కాంగ్రెస్‌పార్టీ మనుగడకి కూడా పరీక్ష పెట్టబోతున్నాయి. అలా కాకుండా మరోకసారి నరేంద్రమోడీ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తే జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు గెలిచి భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండవ వ్యక్తిగా మోడీ రికార్డులకెక్కుతాడు. ●

మానవ మేధాశక్తి విజ్ఞానానికి సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించగలదు. కాని అది మానవతా విలువల విషయంలో ఎదుర్కొనే సమస్యలకు మాత్రం సమాధానం ఇవ్వలేదు.




జిడ్డు కృష్ణమూర్తి

శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాలపై ఎక్కువ మక్కువ చూపుతాడు.



హెర్మన్ మెల్‌విల్

# ప్రజావాక్కు



## ఉచిత సీట్లు కేటాయించాలి

ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో 20 శాతం ఉచిత సీట్లు ఎటువంటి రుసుము తీసుకోకుండా విద్యార్థులకు కేటాయించాలని విద్యాహక్కుచట్టం 2009చెప్తోంది. ఇందులో పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాలనే తారతమ్యం లేకుండా ఈ సీట్లు కేటాయించాలి. దాన్ని సమగ్రంగా అమలుపరిచి పిల్లలకు 20శాతంసీట్లు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తద్వారా చట్టంపరిరక్షించడం, పిల్లలకు విద్యను అందించినట్లు అవుతుంది. అయితే విద్యాచట్టాన్ని రాష్ట్రంలోని ఆయా ప్రైవేట్, కార్పొరేట్‌స్కూళ్లు ఏమాత్రం అమలు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. చట్టంలోని అంశాలు, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకునే అధికారం విద్యాశాఖకు ఉంది. అందులో భాగంగా చట్టాన్ని అమలుపరచని ఆయా స్కూళ్ల అనుమతులు రద్దు చేయాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## ఆల్ ఈజ్ వెల్

ఆల్ ఈజ్ వెల్ అనేది అందమైన అబద్ధం. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అందరూ ఆనందంగా ఉన్నారు అని ఇస్తున్న సర్వేల్లో నిజాయితీ నిబద్ధత ఉండదు. మాట తప్పను మడమ తిప్పను అన్నమాట ప్రకారం ఉద్యోగుల సిపిఎస్ బదులుగాజిపిఎస్ ప్రవేశపెట్టాలని ఆలోచన. హెచ్‌ఆర్‌ఏ తగ్గించడం, డిఎలు ఇవ్వకపోవడం రెగ్యులర్ పోస్టులలో రిటైర్మెంట్ వేకెన్సీలో ఉద్యోగులను నియమించకుండా త్రిశంకుస్వర్గంలాంటి విలేజ్‌వార్డ్ సెక్రటరీలు వలంటీర్‌వ్యవస్థ గందరగోళాన్ని అయోమయాన్ని తెచ్చిపెడుతూ ఉన్నది. భజనదారుల భజంత్రీల వల్ల నిజాలు పాలకులకు తెలియకుండాపోతాయా?. ముఖ్యంగా ఉద్యోగులు చాలా అసంతృప్తితో ఉన్నారు. విద్యావ్యవస్థ మరీ దారుణంగా ఉంది. వైయస్ రాజశేఖర్‌రెడ్డి గారు ఇచ్చిన హామీలను కూడా నిలబెట్టలేదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## దేశానికి సేవ చేయాలి

ఇటీవల కాలంలో మనదేశంలో యువతీయువకులు ఉన్నత చదువులు చదివి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకువెళ్లి ఉద్యోగాలు చేస్తూ అక్కడే ఉంటున్నారు. మనదేశంలో పుట్టి విదేశాలకు సేవ చేయడం సబబేనా? ఆరోజు స్వాతంత్య్ర పోరాటయోధులు బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి స్వాతంత్య్ర పోరాటం చేసి దేశం కోసం తన ధన, మానప్రాణాలు పోగొట్టుకున్నారు. దేశ పాలకులు ఈ విషయాన్ని గుర్తించి విచ్చలవిడిగా వీసాలు, పాస్‌పోర్టులు మంజూరు చేయడం ఆపివేయాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## ఉద్యోగాల విప్లవం ఎక్కడ?

2021జూన్ నెలలో ఉద్యోగాల విప్లవం పేరిట ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేసింది. ఇందుకోసం కోట్లు ఖర్చుపెట్టి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేయించింది. ప్రభుత్వంఎంతో ఆర్భాటంగా విడుదల చేసిన ఆ జాబ్ క్యాలెండర్ చూసిన నిరుద్యోగులు నిర్ఘాంతపోయారు. ఉద్యోగాలువేలల్లో ఉంటాయనుకున్నారు. కనీసం పదుల సంఖ్యలో కూడా ఆ జాబ్ ఉద్యోగాలులేవు. అది ఒక జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మిగిలిపోయింది. నేటికీ ఆ జాబ్ క్యాలెండర్‌లో ఉన్న ఉద్యోగాలు విడుదల చేయలేదు. గ్రూప్ 2 ఉద్యోగాలు 2021 సంవత్సరం ఆగస్టులోనే విడుదల కావాలి. కానీ ఇప్పటివరకు కూడా అవి విడుదలకాలేదు. కానీ ప్రభుత్వంమాత్రం ఆరు లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో ప్రకటించుకుంది.

-పాలేగార్ శ్రీరాములనాయుడు, కర్నూల్

## అన్నదాతకు నకిలీ విత్తనాల భయం

రాష్ట్రంలో వాతావరణం చల్లబడింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. వేసవిలోనే దుక్కులు దున్నివిత్తనాలు నాటేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నారు. అదునుచూసి నాటేవిత్తనాలు మొలకెత్తడం జరుగుతోంది. ఇప్పుడు అన్నదాతలకునకిలీ పత్తివిత్తనాల భయం మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పలు గ్రామాల్లో ఏజెంట్ల ద్వారా నకిలీ పత్తివిత్తనాలు అంటగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయనే విమర్శలు వస్తూఉన్నాయి. పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు యేటా నకిలీవిత్తనాల దందాపై నిఘా పెడుతున్నా అక్రమార్కులు పొరుగురాష్ట్రాల నుంచి వివిధ జిల్లాలోని గ్రామాలకు ఏజెంట్ల ద్వారా చేరుస్తూనే ఉన్నారనే ఆరోపణలున్నాయి. నకిలీ విత్తనాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సమస్యకు పరిష్కారమెప్పుడు?

అన్యాయానికి గురైనప్పుడు న్యాయంకోసం అభ్యర్థిస్తుంటే ఆ సమస్యను పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. అదే 2003 డియస్సీ అభ్యర్థులు ఫలితాలొచ్చినా రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండుసంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాత పెన్షన్‌కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈ మధ్య రాజకీయకారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైన వారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలా స్పష్టమైన తీర్పునిచ్చింది. ఇది న్యాయపరమైన అంశం. ఇట్టి విషయాన్ని ఎవరికి చెప్పాలోతెలిసినా చేతకానితనం వెంటాడుతుంది.

-సి.శేఖర్, పాలమూరు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మెరుగుపడుతున్న జీవన ప్రమాణాలు

బి.మధు

ప్రపంచవ్యాప్తంగా 173 దేశాల్లో నెలకొన్న ప్రజారోగ్య వసతులు, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక/వినోదాత్మక సంపదలు, విద్య, స్థిరత్వ ప్రజాపాలన, మౌలిక వనరుల కల్పన వంటి అంశాల్లో 173 దేశాల ప్రపంచ నగరాల నివాసయోగ్యత, దేశాల జీవన ప్రమాణాలను అధ్యయనం చేసిన 'ఎకానమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్, ఈఐయూ' సంస్థ గ్లోబల్ లివబిలిటీ ఇండెక్స్ లేదా ప్రపంచ నివాసయోగ్య సూచిక 2023' అనబడే నివేదికను ఇటీవల విడుదల చేసింది. కరోనా నిబంధనలు తొలగి, కల్లోల వాతావరణం సమసిపోవడంతో ప్రజాజీవితాలు పూర్వపు స్థితికిరావడం, విద్యాలయాలు వడివడిగా తెరుచుకోవడంతో ప్రజల జీవన ప్రమాణాలు, నివాస యోగ్యతలు కొంతమేరకు మెరుగుపడినట్లు నివేదిక స్పష్టం చేసింది. అత్యంత నివాసయోగ్యమైన 173 విశ్వనగరాల జాబితాలో వియన్నా (ఆస్ట్రియా) నగరం 'సిటీ ఆఫ్ డ్రీమ్స్'గా పిలువబడుతూ ప్రథమ స్థానం దక్కించుకోగా తరువాత 2,3 స్థానాలకు కోపెన్‌హాగన్ (డెన్మార్క్), మెల్బర్న్ (ఆస్ట్రేలియా), సిడ్నీ ( ఆస్ట్రేలియా) నగరాలు దక్కించుకున్నాయి. తొలి 10 నివాసయోగ్య నగరాల జాబితాలో కెనడాకు చెందిన మూడు నగరాలు (7వస్థానంలో కాల్గరీ, 5వస్థానంలో వాంకోవర్, 9వ స్థానంలో టొరంటో) స్విస్‌కు చెందిన 2 నగరాలు (6వస్థానంలో జూరిచ్, 7వస్థానంలో జెనీవా) ఒసాకా (జపాన్)తోపాటు అక్లాండ్ (న్యూజిలాండ్) నగరాలు 10వస్థానంలో నిలిచాయి. నివాసయోగ్య జాబితాలో చివరన డమాస్కస్ (సిరియా), ట్రిపోలీ (లిబియా), అల్జియర్స్ (అల్జీరియా) నగరాలు 173, 172, 171 వరుస స్థానాల్లో నిలిచాయి. ఈ నగరాల్లో ప్రజాసంక్షోభాలు, తీవ్రవాదం, అశాంతియుత వాతావరణాల కారణంగా జీవన ప్రమాణాలు, నివాసయోగ్యతలో చిట్టచివరగా నిలిచాయనిస్పష్టం అవుతున్నది. యుద్ధం కారణంగా ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్‌కు 165వ స్థానం, కరాచీ (పాకిస్థాన్)కు 169వ స్థానం, డాకా (బంగ్లాదేశ్)కు 166వస్థానం దక్కాయి. ప్రపంచవ్యాప్త 173 దేశాల నివాసయోగ్యత సూచిక జాబితాలో ఇండియా54వస్థానం దక్కించుకోవడం కొంత ఊరటనిస్తున్నప్పటికీ మనదేశంలోని ఐదు మహానగరాలైన న్యూఢిల్లీ (141 ర్యాంకు) ముంబాయి (141 ర్యాంకు), అహ్మదాబాదు (147 ర్యాంకు) చెన్నై (144 ర్యాంకు) బెంగళూరు (148 ర్యాంకు) జాబితాలో కొంతవరకు చివరి ర్యాంకులను పొందడం అసంతృప్తికి కారణం అవుతున్నది. మన మహానగరాల్లో నెలకొని ఉన్న గాలి కాలుష్యం, వాహన రద్దీ, రోడ్డు వసతులు, ప్రజారవాణా లాంటి అంశాలు మన స్థానాలను చివరికి చేర్చుతున్నాయని అర్థం అవుతున్నది. అత్యంత ఉత్తమ జీవన ప్రమాణాలు కలిగిన 84 దేశాల జాబితాలో నెదర్లాండ్, డెన్మార్క్, స్విస్, లాక్జెన్బర్గ్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్, ఆస్ట్రియా, ఓమెన్, ఆస్ట్రేలియా, నార్వేదేశాలు తొలి 10 స్థానాలను దక్కించుకున్నాయి. ఇదే జాబితాలో జపాన్ (13వస్థానం), యూఎస్ (17), కెనడా (25), సింగపూర్ (28), ఫ్రాన్స్ (30) స్థానాల్లో నిలిచి ఇతర దేశాలకు ఆదర్శంగా వెలుగుతున్నాయి. ఇండియాకు 54వ స్థానం దక్కగా చివరన 84వ స్థానంలో నైజీరియా, 83వ స్థానంలో బంగ్లాదేశ్, 81వస్థానంలో శ్రీలంక, 67వ స్థానంలో పాకిస్థాన్, 66వస్థానంలో రష్యా, 65వస్థానంలో చైనా, 59వస్థానంలో ఉక్రెయిన్ దేశాలు చోటు పొందాయి. ప్రపంచ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2023లో 42వ స్థానం, క్లైమేట్ ఛేంజ్ ఫెర్ఫార్మెన్స్ ఇండెక్స్‌లో 8వస్థానం, యూఏఈ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో 144వస్థానం, హెన్లీ ఇండెక్స్‌లో 84వస్థానం, వరల్డ్ హాపీనెస్ రిపోర్ట్‌లో 126వ స్థానం, ఎలక్టోరల్ డెమక్రసీ ఇండెక్స్‌లో 108వ స్థానం, గ్లోబల్ టెర్రరిజమ్ ఇండెక్స్‌లో 13వస్థానం, గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్‌లో 4వస్థానం, జీవన వ్యయ సూచికలో 138వస్థానం, ప్రపంచ క్రైమ్‌సూచికలో 77వస్థానం, హెల్త్‌కేర్ సూచికలో 45వస్థానం, కాలుష్య సూచికలో 31వస్థానం, స్థిరాస్తి సూచికలో 80వస్థానం, ట్రాఫిక్ ఇండెక్స్‌లో 8వస్థానం పొందాయని మనకు తెలుస్తున్నది. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారతంలో పేదరికం, నిరక్షరాస్యత, అసమానతలు, అవినీతి, కాలుష్యం, లింగ అసమానతలు, తీవ్రవాదం, కుల మత, విభేదాలు, ప్రాంతీయ భావనలు, నిరుద్యోగం, డ్రగ్స్, ఆల్కహాల్ దురలవాట్లు లాంటివి అనేకం ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వ ఆలోచనలకు గొడుగులు పట్టి ప్రపంచ దేశాల ముందు సగర్వంగానే నిలుస్తున్నట్లు విదితం అవుతున్నది. ●

# పర్యావరణంపై ఇ-వ్యర్థాల ప్రభావం

డి.జె.మోహనరావు

మానవుడు మొదటిసారిగా తయారు చేసిన గొడ్డలి నుండి తన మేధస్సుతో ఎన్నో ఆవిష్కరణలు చేసి పారిశ్రామిక యుగానికి రావడానికి చాలా ఏళ్లు పట్టింది. కానీ అప్పటి నుండి చాలా తక్కువ కాలంలోనే ఇప్పుడున్న కంప్యూటర్ యుగానికి వచ్చేశాడు. ఇంతవేగంగా రావడానికి కారణం ఎలక్ట్రానిక్స్ రంగంలో వచ్చిన అనేక నూతన ఆవిష్కరణలు. 1948 సంవత్సరంలో ట్రాన్సిస్టర్ అనే చిన్నఎలక్ట్రానిక్ పరికరాన్ని కొనుగొన్న తరువాత వెనక్కిచూడలేదు. ఇప్పుడు మనం ఉపయోగిస్తున్న ప్రతీ ఎలక్ట్రానిక్ పరికరంలో ప్రాసెసర్ ఉంటుంది. అందులో లక్షల సంఖ్యలో ట్రాన్సిస్టర్లు ఉంటాయి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఉపకరణాలు మానవ జీవన విధానాన్ని సుఖమయం చేశాయి. ఈ పరికరాలు, ఉపకరణాలు అన్నింటికీ కొంత జీవిత కాలం మాత్రమే ఉంటుంది. తరువాత వీటిని బయటపడేయవలసిందే. గృహవినోద పరికరాలు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌ఫోన్లు, డెస్క్‌టాప్ కంప్యూటర్లు, మెడికల్ యంత్రాలు, లాప్‌టాప్‌లు, స్మార్ట్ టి.విలు, జిరాక్స్ యంత్రాలు, డి.వి.డి.లు, బ్లూరేలు, రిమోట్‌లు, స్మార్ట్‌వాచీలు, చార్జర్లు, మొదలైన ఉపకరణాలు వాటి జీవితకాలం పూర్తి అయిపోయిన తరువాత బయటకు పారవేయవలసిందే. కాలం పూర్తయి మధ్యలో చెడిపోయిన, విరిగిపోయిన, పాడైపోయిన, పనిచేయకుండా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా ఉపకరణాలను ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు అంటారు. ఈ వ్యర్థాలలో మనకు హాని కలిగించని రాగి, బంగారం, వెండి, ప్లాటినం, పల్లాడియం వంటి లోహాలు, హాని కలిగించే సీసం, పాదరసం, కాడ్మియం, సెలీనియం, క్రోమియం వంటి అత్యంత విషపూరిత మూలకాలు ఉంటాయి. ఇ-వ్యర్థాలు సరైన యాజమాన్య నిర్వహణ పద్ధతిలో శుద్ధి చేయకపోతే మానవునికి, పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తాయి. ఐక్యరాజ్యసమితికి సంబంధించిన గ్లోబల్ ఇ-వేస్ట్ మానిటర్ 2020 నివేదిక ప్రకారం 2019 సంవత్సరంలో 53.6 మిలియన్ టన్నులు ఉన్న ఇ-వ్యర్థాలు 2030 నాటికి 74.7 మిలియన్ టన్నులు చేరుకుంటాయి. సగటున ప్రతీ సంవత్సరం 2.5 మిలియన్ టన్నులు పెరుగుతున్నాయి. ఈ నివేదిక ప్రకారం భారతదేశం 2019లో 3.2 మిలియన్ టన్నుల ఇ-వ్యర్థాలను ఉత్పత్తి చేసింది. చైనా (10.1 మిలియన్ టన్నులు) యునైటెడ్ స్టేట్స్ (6.9 మిలియన్ టన్నులు) ఉత్పత్తి చేసింది. 2018-19లో దేశంలో ఉత్పత్తి చేయబడిన ఇ-వ్యర్థాలలో కేవలం పది శాతం 2017-18లో ఉత్పత్తి చేయబడిన వాటిలో 3.5శాతం మాత్రమే భారతదేశం సేకరించిందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఇటీవలి



నివేదికలో పేర్కొంది. ఫ్రాస్ట్ అండ్ సులివన్ అంచనాల ప్రకారం భారతదేశంలో మొత్తం ఇ-వ్యర్థాల పరిమాణం 2025 నాటికి కనీసం 11.5 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. భారతదేశంలో దాదాపు 450 రిజిస్టర్డ్ ఇ-వేస్ట్ రీసైక్లర్‌లు ఉన్నాయి. ఇ-వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగం 2025వరకు ఆదాయంలో 14శాతం వరకు సమ్మేళనం వార్షిక వృద్ధిరేటుతో వృద్ధి చెందే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. యునైటెడ్ స్టేట్స్ చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-వేస్ట్ ఉత్పత్తిదారుగా ఉంది. సంవత్సరానికి 3.23 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తుంది. మనదేశంలో ఒక సంవత్సర కాలంలో సుమారుగా కంప్యూటర్ పరికరాల నుండి 70 శాతం, స్మార్ట్ ఫోన్లు, ఇతర టెలికాం పరికరాల నుండి 12శాతం, విద్యుత్ పరికరాల నుండి 7 శాతం, వైద్యపరికరాల నుండి 8 శాతం, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల నుండి 3శాతం ఇ-వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. 2020-2021లో భారతదేశం 3.4లక్షల టన్నుల ఇ-వ్యర్థాలను ఉత్పత్తి చేసింది. ఇ-వ్యర్థాలు 2018-19లో మొత్తం 7.1 లక్షల టన్నులు. 2019-20లో 10.14 లక్షల టన్నులు ఉత్పత్తి చేయబడ్డాయి. ప్రతి సంవత్సరంలో సుమారు 31శాతం పెరుగుదల నమోదవుతుంది. రాష్ట్రాలపరంగా చూస్తే మొదటి మూడు స్థానాలలో మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లున్నాయి. నగరాలలో ముంబాయి తొలిస్థానంలో ఉండగా ఢిల్లీ, బెంగళూరు తరువాత రెండు, మూడు స్థానాలలో నిలుస్తున్నాయి. ఇ-చెత్త వల్ల మానవ శరీరంపై దుష్ప్రభావాలు చూపుతాయి. లెడ్ (సీసం) మూత్రపిండాలు, నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. చిన్నారుల ఎదుగుదలను అడ్డుకుంటుంది. బేరియం మెదడువాపు వ్యాధికి దారితీస్తుంది. కణజాలాన్ని నాశనం చేస్తుంది. గుండె, కాలేయాన్ని దెబ్బతీస్తుంది. హెక్సావాలెంట్ క్రోమియం డి.ఎన్.ఎ వ్యవస్థను నాశనం చేస్తుంది. ఫాస్పరస్ జ్ఞాపకశక్తిని నశింపచేస్తుంది. బెరీలియం కేన్సర్ వ్యాధికి దారితీస్తుందని ఇటీవలి పరిశోధనల్లో వెల్లడైంది. మెర్క్యూరీ మెదడు, మూత్రపిండాలపై తీవ్రప్రభావం చూపిస్తుంది. మహిళల్లో పిల్లల్నికనే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇ-వ్యర్థాలు వేడెక్కినప్పుడు అందులో ఉండే విషపూరితరసాయనాలు వాతావరణంలోకి విడుదలవుతాయి. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలోకనిపించే సీసం, జింక్, బేరియం మొదలైనవి మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అలాగే ఇ-వ్యర్థాలు పల్లపు ప్రదేశాలను కలిసినప్పుడు విషపూరిత రసాయనాలు నేల, నీటిలోకి ప్రవేశిస్తాయి. ఇది భూగర్భ జల కాలుష్యానికి దారితీస్తుంది. కావున వీటిశుద్ధికి సాధారణ చెత్తకి పాటిస్తున్న పద్ధతులలో కాకుండా జాతీయ కాలుష్య నియంత్రణా మండలి సూచించే పద్ధతులని పాటించాలి. సాధారణ ప్రజలకు వీటి శుద్ధిగురించి పెద్దగా తెలియదు. కావున సంబంధిత అధికారులు తెలియచేయాలి. ప్రజలు కూడా వారికి సహకరించాలి. ●

## కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌తో విజయసాయిరెడ్డి భేటీ





9లో

## మా ఊరు ఆపద్బాంధవుడు మా అన్న



- మా బూడన్న...
:లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు, ఎంపీటీసీ గోపి

9లో

## కెజిహెచ్‌లో సోలార్ పవర్ ప్లాంట్

-సిఎస్ఆర్‌లో రూ.50 లక్షలతో నిర్మించనున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ఇండియా లిమిటెడ్

-జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని చేతుల మీదుగా ఎంఒయు



జగదాంబ, జూన్ 26, ప్రభాతవార్త

సిఎస్ఆర్ స్కీం కింద కింగ్‌జార్జి హాస్పిటల్ (కెజిహెచ్)లో రూ50 లక్షల విలువైన సోలార్ పవర్ ఏర్పాటు నిమిత్తం ఎంఒయు కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో జరిగింది. మంగళవారం ఉదయం గాజువాక మండలం, కణితి యుపిహెచ్సి ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎంఒయు కార్యక్రమం జరిగింది. కెజిహెచ్ ఆర్సెలార్ మిట్టల్ నిప ్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్‌తో కెజిహెచ్‌లోని సిఎస్ఆర్ బ్లాక్‌రూఫ్‌టాప్‌లో సౌరవిద్యుత్‌ను ఇన్‌స్టాలేషన్ చేయడానికి ఎంఒయుపై సంతకం జరిగింది. ఎంఒయుపై ఎఎంఎన్ఎస్ వైజాగ్ అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రవీంద్రనాథ్, కెజిహెచ్ సూపరింటెండెంట్ పి.శివానంద మంత్రి విడదల రజిని సమక్షంలో సంతకాలు చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సి ఎస్ ఆర్) కింద వైజాగ్ అసెట్‌కు చెందిన ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ చేపట్టిన ఈ సోలార్ పవర్ ఇన్‌స్టాలేషన్ ద్వారా కెజిహెచ్‌లో విద్యుత్ ఖర్చును తగ్గించడంలో సహాయపడుతుందని మంత్రి విడదల రజని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకట్‌కుమారి, జిల్లాకలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, డిఎస్.వర్మ, ఎఎంఎన్ఎస్ ఇండియా లిమిటెడ్ హెడ్-హెచ్ఆర్ అండ్ అడ్మిన్,వైజాగ్ అసెట్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బస్సు యాత్ర, విధానం చెడిన యాత్ర

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

తెదేపా నాయకులు మాడుగుల నియోజకవర్గంలో చేసిన బస్సు యాత్రపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని మాట్లాడుతూ అవాస్తవాలను ప్రచారం చేస్తూ వారు గతంలో చేసి అక్రమ, అన్యాయ పనులను వైసీపీ మిగతా 9లో

## 92వ వార్డులో పర్యటించిన జివిఎంసి కమిషనర్ సాయిశ్రీకాంత్‌వర్మ



జగదాంబ, జూన్ 27, ప్రభాతవార్త

జివిఎంసి 92వ వార్డులో జివిఎంసి కమిషనర్ సాయిశ్రీకాంత్‌వర్మ మంగళవారం 8వ జోన్ 92వ వార్డు పరిధిలోని గోపాలపట్నం ఆర్ఆర్.వెంకటాపురం, కరపపాలెం, నరవ మేఘాద్రి గెడ్డ మిగతా 9లో

## ఎన్నికలకు 9 నెలల ముందు ఏపీ అద్వితీయ ప్రగతి పరిపాలనా

## వికేంద్రీకరణతో ప్రజల ముంగిటకు ప్రభుత్వం



### ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభకు ఎన్నికలు జరగడానికి 9 నెలల ముందు రాష్ట్రం ప్రగతిపథంలో ఉరకలు పెడుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో నాలుగేళ్ల క్రితం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసిన కృషి అన్ని రంగాల్లో సత్ఫలితాలు ఇస్తోంది. సాధారణంగా ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయనగా ఏ రాష్ట్రంలోని పాలకపక్షమైనా విజయాలు, వైఫల్యాలు బేరీజు వేసుకుంటూ ఆందోళనతో ముందుకు నడుస్తుంది. ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూర్తి విశ్వాసంతో విజయోత్సాహంతో ముందుకు సాగుతున్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో 98.5 శాతం నెరవేర్చామని మూడున్నర నెలల క్రితం సీఎం జగన్మోహన్‌రెడ్డి చెప్పిన మాటలు ముమ్మాటికి మిగతా 6లో


## శ్రీరామ అవతారంలో జగన్నాథుడు



9లో

## నాలుగేళ్ళ వైసీపీ పాలనలో నరకం చూసిన ప్రజలు

### మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు





9లో

## తల్లిని తిట్టిన వారితో జతకట్టడానికి సిగ్గు లేదా పవన్...?

-పేదల కడుపు నింపుతుంటే..బటన్ నొక్కుడంటూ అవహేళన చేస్తావా..? - అవినీతి అని ఆరోపించడం కాదు.. నిరూపించు - ఇలాగే పిచ్చిగా మాట్లాడితే ప్రజలే బుద్ధి చెబుతారు - ముద్రగడను చిత్రహింసలు పెట్టినప్పుడు పవన్ ఏం చేశారు. - నన్ను చంపాలనుకున్నారు అన్న పార్టీతోనే తిరగడానికి పవన్‌కి సిగ్గుండాలి - జగన్‌కు ప్రజలకు మధ్య బంధాన్ని ఎవ్వరూ విడదీయలేరు - పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు



7లో

## గడప గడపకు ఆత్మీయ పలకరింపు


### 53, 54వ వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు



విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 53, 54 వార్డులలో శివనగర్ సచివాలయం పరిధిలో సాయినగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 53వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలి, 54వ వార్డు కార్పొరేటర్ చల్లా రజిని తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేప్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ మిగతా 7లో

## రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి



6లో

## వైభోగం వదర పాయసం ఉత్సవం

### వరుణుడు కరుణించాలని ఏటా నిర్వహణ



సింహాచలం, ప్రభాతవార్త

శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం వదర పాయసం ఉత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతిఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ మిగతా 6లో

## 9వ వరకు ఏయూ విద్యార్థులకు సెలవులు




విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం క్యాంపెస్ కళాశాల విద్యార్థులకు వేసవి సెలవులను జూలై 9వ తేదీ వరకు పొడిగించినట్లు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 10వ తేదీ నుంచి తరగతుల ప్రారంభమవుతాయని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల హాస్టల్స్ లో జరుగుతున్న మరమ్మత్తులు ఎలక్ట్రికల్ రిపేర్లు కారణంగా విద్యార్థులకు సెలవులను పొడిగించినట్లు రిజిస్టర్ తెలిపారు. వర్సిటీ బోధనా సిబ్బందికి సెలవులు పొడిగించడం జరగలేని వారు గతంలో సూచించిన విధంగా విధులకు హాజరు కావాలని రిజిస్ట్రార్ కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## దొండపర్తిలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్‌లో ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. మంగళవారం 27, 41వ వార్డు పరిధిలో దొండపర్తి లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఆయా సమస్యలపై మిగతా 7లో

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక డ్రైవ్



మాధవధార, జూన్ 27, (ప్రభాతవార్త)

కంచరపాలెం (ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం (ట్రాఫిక్ క్రమబద్ధీ కరణపై కంచర పాలెం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. కరాస నుంచి మర్రిపాలెం, 104 ఏరియా వరకు ఉన్న బిఆర్‌టిఎస్ రోడ్డుపై ఇరువైపుల నిత్యం వ్యాపారాలు జరుగుతుంటాయి. వ్యాపారులు తమ వ్యాపారాలను రోడ్డుపై పేయడం వల్ల ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో అనేకసార్లు ట్రాఫిక్ నిలిచిన సంఘటనలు కూడా ఈ ప్రాం తంలో ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు ఎవరూ కూడా రహదారిపైకి వచ్చి వ్యాపారాలు చేయకూడదని, వాహనాలను ఒక క్రమ పద్ధతిలోనే రోడ్డు పక్కన నిలపాలని ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డుపై ట్రాఫిక్‌కి అడ్డంగా ఉన్న వాటిని తొలగించారు. చిరు వ్యాపారాలు, తోపుడు బళ్ళు వర్తకులు తమ తమ వ్యాపారాలు రోడ్డుపై ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా చెయ్యాలని, అలాకాకుండా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అడ్డంకులు తొలగించి, వాహనాలను ఒక క్రమ పద్ధతిలో పార్కింగులు చేయించుట వలన ట్రాఫిక్ సమస్య తొలగి రహదారులు రాకపోకలకు ఇబ్బంది లేకపోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ రోడ్డు సేఫ్టీ మొబైల్ ఎస్ఐ కె.అప్పారావు, హెచ్‌సి సురేష్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకాలు



కోటవురట్ల, జూన్ 27, (ప్రభాతవార్త)

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే గొల్లబాబురావు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రెండవ రోజు మంగళవారం కె.వెంకటాపురంలో పర్యటించారు. సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టించి ఇస్తామని తెలిపారు. జలజీవన్ మిషన్ కింద గ్రామంలో 2 కోట్లకు పైగా నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామంలో నూతనంగా 12 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు.

## జగనన్న సురక్షపై సమీక్ష సమావేశం



కోటవురట్ల, జూన్ 27, (ప్రభాతవార్త)

మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్షపై ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇప్పటివరకు సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారితో దరఖాస్తు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యే ప్రధాన అంశంగా ఎంఎల్‌సి, ఎంఎల్ఎల బహిరంగ సభ వైసిపి నేత ముత్యాల శ్రీనివాసరావు



వి.ఆర్.పురం, జూన్ 27, (ప్రభాతవార్త)

పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కారణంగా నిర్వాసితులవు తున్న, ప్రజల సమస్యే ప్రధాన ఎజండాగా ఎంఎల్‌సి అనంత బాబు, ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి భారీ బహిరంగ సభ ఉండబోతుందని, వైసిపి సీనియర్ నాయకులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ముత్యాల శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. జులై మొదటి వారంలో వి.ఆర్. పురంలో జరుగనున్న వైసిపి బహిరంగ సభా సన్నాహక సమావేశం మండల వ్యవసాయ సలహా మండలి చిన్నమట్లపల్లి గ్రామంలో సర్పంచ్ పిట్టా రామారావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వైసిపి రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ ఎటపాక డివిజన్ నాయకులు చిట్టూరి బాబు, ఆ పార్టీ సీనియర్ నాయకులు మాది రెడ్డి సత్తిబాబులు మాట్లాడారు. బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు. బహిరంగ సభ విజయవంతం కోసం గ్రామస్థాయి నాయకులు ఇప్పటి నుండే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వారు సూచించారు. సమావేశంలో సచివాలయాల మండల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, నాయకులు కోలం జయ రాజు, ముత్యాల గౌతమ్, సుమన్, ఉప సర్పంచ్ గూటాల సీతయ్య, వార్డు సభ్యులు బాగుల మరిదయ్య, ముత్యాల ముత్యాలరావు, కోట్ల సత్యనారాయణ, గణేష్, చీమల కాంతారావు, మాచర్ల వెంగలరావు, వడ్డనపు చిన రాజారావు, కోట్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రను విజయవంతం చేయండి

### భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, జూన్ 27, (ప్రభాతవార్త)

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడు లో ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోపై రూపొందించిన భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథ (బస్సు) యాత్రను భీమిలి నియోజకవర్గంలో జూలై 1న నిర్వహించనుకు నియోజకవర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ రూపకల్పన చేసుకోవడం జరిగిందని తెలిపారు. జూలై 1న ఉదయం బస్సు యాత్ర ఋషికొండ, ఐ.టీ.సెజ్ నుండి మంగమారిపేట బీచ్ రోడ్డు మీదుగా భీమిలి 3వ వార్డు బోయి వీధి చేరుకుంటుందని ఇక్కడ నుండి అనిల్ ప్రసాద్ ఫామ్ హౌస్‌లో భోజనం విరామం ఉంటుందని తర్వాత చిల్లపేట చెరువు, చిట్టివలస జ్యూట్ మిల్, తగరపువలస జంక్షన్‌లో అన్న క్యాంటీన్ నుండి ఆనందపురం మార్కెట్ తరువాత సాయంత్రం 6గం.కు పద్మనాభం జంక్షన్‌లో యాత్ర ముగుస్తుందని రాజబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నియోజకవర్గ పరిశీలకులు కొల్లి బాబులు, విశాఖ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ పాసర్ల ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, భీమిలి మండల పార్టీ అధ్యక్షులు డివిఎన్ రాజు, ఏడవ వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మొల్లి లక్ష్మణరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనంద్ బాబు, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పిళ్ళ వెంకటావు, విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్ రావు సరగద అప్పలరావు విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మీసాల సత్యనారాయణ, వానరసి అప్పలరాజు, ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డాపు శ్రీనివాస్, జీవీఎంసీ ఒకటో వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, నాలుగవ వార్డ్ అధ్యక్షులు పాసి నర్సింగరావు, 8వ వార్డు అధ్యక్షులు చెల్లుబోయి గోపి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు మరుపిల్ల రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు యరబాల అనిల్ ప్రసాద్, కంటుబోతు ఎర్రి నాయుడు, ఎంపీటీసీలు పదాల అప్పల నాయుడు, ఎక్స్ ఎంపిటిసి లోడగల వెంకటావు, మామిడిలోవ సర్పంచ్ బల్లాడ మల్లికార్జునరావు, (వంటి) ఆరో వార్డు మహిళా అధ్యక్షురాలు పెంటకోట బబ్బులు రెండో వార్డ్ మహిళా అధ్యక్షురాలు మెయిల్ కనకరత్నం విశాఖ పార్లమెంట్ సెక్రెటరీ నాగోతి సూర్య ప్రకాష్, టిఎన్‌టియుసి సభ్యులు దేవుళ్ళు, చిలక నర్సింగరావు, కానూరు అచ్యుత్ రావు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ నిధులతో మండలంలో మంచినీటి బోర్లు : జడ్పీటిసి పోతురాజు బాలయ్య



చింతపల్లి, జూన్ 27, (ప్రభాతవార్త)

మండలంలోని మంచినీటి కొరత తీర్చడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నానని స్థానిక జడ్పీటిసి పోతురాజు బాలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని బెన్నవరం పంచాయితీ బొర్ర మామిడి గ్రామంలో తనకు కేటాయించిన జడ్పీ నిధులతో మంచినీటి బోరు ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు కేటాయించిన నిధులలో లోతుగెడ్డ గ్రామంలో రూ.2 లక్షలతో ఒకటి, చింతపల్లిలో రూ.3.80 లక్షలతో రెండు, పెల్ల మామిడి గ్రామంలో ఒక మంచి నీటి బోర్లు మంజూరు చేశామన్నారు. అన్నవరం పంచాయితీ సోమవరం గ్రామంలో అంగన్ వాడీ భవనము మరమ్మత్తుల కొరకు రూ.5 లక్షలు, మండల కేంద్రంలోని ప్రధాన రహదారి కిరువైపులనున్న మురుగు కాలువ మరమ్మత్తుల కొరకు రూ.4 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అరుకు ఎంపీ గొట్టేటి మాధవి నిధులతో ఏడు బోర్లు మంజూరు చేశారని, ఇంకా ఐదు బోర్లు అవసరమని ఎంపీని కోరగా దానికి ఆమె సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. నీటిపారుదల శాఖ జెఇ స్వర్ణలత, బెన్నవరం సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ, ఎంపిటిసి సోనీ, సచివాలయ కన్వీనర్ బచ్చల బొజ్జన్న దొర, శ్రీనివాస్, వైకాపా నాయకులు రమణ, లోతుగెడ్డ సచివాలయ కన్వీనర్ సాగిన శ్రీ రాములు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి



నక్కపల్లి, జూన్ 27, (ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినానికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు. 29వ తేదీ గురువారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్ కు తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆపై భక్తులందరికీ దర్శన సౌకర్యం కలిగిస్తున్నట్లు చెప్పారు. కొండ దిగువ గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి ఉపాలయంలో నిత్యార్చనలు పూర్తిచేసి భక్తులందరికీ రాత్రి 7గం.ల వరకు దర్శన సౌకర్యం కలిగిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనిలో భాగంగా గురువారం సాయంత్రం స్థానిక శ్రీనివాస భక్త సమాజం వారిచే హరినామ సంకీర్తనలతో గిరి ప్రదక్షిణ ఉత్సవము జరుగుతుందని ఆయన చెప్పారు. వీటికి సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు చేయాలి... ప్రజలను కాపాడాలని మెమోరాండం



హుకుంపేట, జూన్27, (ప్రభాతవార్త)

మారుమూల గ్రామాలకు నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనికి మెమోరండం సమర్పించామని అరుకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హుకుంపేట మండలం బూర్జ పంచాయితీ మజ్జివలస గ్రామానికి ఆరోగ్య కేంద్రం ఏర్పాటు తప్పక చేయాలన్నారు. ఎందుకు అనగా మంచి వలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే సుమారు 36 గ్రామాలకు సంబంధించిన ప్రజలకు వైద్య సదుపాయం పొందుతుందన్నారు. ప్రస్తుతం ఏ చిన్న పాటి జ్వరం వచ్చిన, ప్రసవ వేదనతో బాధపడుతున్న గర్భిణులను వైద్య సేవలకు తీసుకుని రావాలన్న సుమారు 28 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉప్పఆసుపత్రికి రావాలని లేదా మండల కేంద్రంలో ఆసుపత్రికి రావాలంటే సుమారు 45 కిలోమీ టర్లు రావలసి వస్తుందన్నారు. ఒకవేళ ఆరోగ్యంతో బాధపడుతున్న రోగులు పరిస్థితి విషమించినట్లయితే దారిలోనే ప్రాణాలు పోయే సందర్భాలు లేకపోలేదు. అధిక ప్రయాసలతో కూడి కొండ లోతుల నుండి ప్రయాణాలు చేస్తూ వైద్యం కోసం ఆసుపత్రికి రావాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదని వ్యక్తం చేశారు. మారుమూల గిరిజనులకు సత్వర వైద్యం అందే దిశగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరామన్నారు. అదే కాకుండా పెదబయలు మండలం పెదకొడపల్లి గ్రామంలో మరియు ముంచంగిపుట్టు మండలం బూసిపుట్టు వంటి మారుమూల ప్రాంతాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవసరమన్నారు. మారుమూల ప్రాంత గిరిజనలు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆస్పత్రికి చేరుకుంటున్నారు. తమ పర్యటనలో వారి బాధలను చెప్పుకున్నారని అదే కాక మేమే స్వయంగా కొన్ని సందర్భాల్లో వారి బాధలను చూసామని తెలిపారు. మారుమూల ప్రాంతాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవసర నిమిత్తం ఆయా ప్రాంతాలలో ఉన్న జనాభా ప్రాతిపదికన ప్రభుత్వానికి నివేదిక అందించడం జరిగిందని అలాగే జిల్లా కలెక్టర్‌కి కూడా నివేదించమన్నారు. ఈ మేరకు గిరిజన ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే వైద్యశాల మరింతగా చేరువ చేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మారుమూల ప్రజల ఆరోగ్య దృష్ట్యా వారిని కాపాడే బాధ్యత మన ప్రభుత్వానికి గుర్తు చేశారు.

## ఒకటి సంతృప్తి ... మరొకటి అసంతృప్తి

### జోలాపుట్ పంచాయితీ బొంద్రగూడ ఎంపీపీ స్కూల్ పనితీరుపై ప్రశంసలు జల్లు కురిపించిన జెడ్పీ చైర్మన్ -జిల్లా పరిషత్ హైస్కూల్ లో నాడు-నేడు పనుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సుభద్ర



ముంచంగిపుట్టు, జూన్ 27, (ప్రభాతవార్త)

ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మంగళవారం జోలాపుట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను, ఆ పంచాయితీ పరిధిలోని బోంద్రుగూడ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బోంద్రు గూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపు విషయంలో తీసు కుంటున్న నిర్ణయాలపై ప్రశంసల జల్లు కురిపించారు. జోలాపుట్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరుగు తున్న నాడు- నేడు పనుల తీరుపై సుభద్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులపై నిర్లక్ష్య ధోరణి కనిపిం చిందని ఆమె స్పష్టం చేశారు.

**బోంద్రుగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యా బోధన భేష్...**

జోలాపుట్ మండలం బోంద్రుగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధనపై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ప్రశంసలు కురిపించారు. ఆ పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన, పిల్లల విద్యా ప్రమా ణాలను సుభద్ర పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు అద్భుతంగా పనిచేస్తున్నారని కితాబ్ ఇచ్చారు. పిల్లలంతా కార్పొరేట్ స్థాయిలో విద్యను పొందుతున్నారని ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించడం అభినందనీయమని తెలి పారు. మండలంలో ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ఈ మాదిరిగా పనిచేస్తే ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కన్న కలలు కచ్చితంగా నిజమవుతాయన్నారు. విద్య ఒక్కటే మన భవిష్య త్తును మార్చేదని పదేపదే జగన్మోహన్ రెడ్డి చెబుతున్న విషయాన్ని ఈ స్కూల్లో పాటిస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పాఠశాల చిన్నదైనా ప్రభుత్వ విధి విధానాలకు తగ్గట్టుగా ఇక్కడ విద్యను బోధించడం శుభసూచకమన్నారు. అందుకే తన తనిఖీలలో అక్కడ బోధిస్తున్న ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజన విషయంలో గాని, పాఠశాలలో విద్యాబోధన గాని ఇలా... ప్రతి విషయంలో కూడా ఆ స్కూల్లో అనుసరిస్తున్న విధానం అభినందనీయంగా ఉందని తెలిపారు. ప్రతి ఏటా నవోదయ, గురుకులం, ఈఎంఆర్‌సీ వంటి ప్రవేశ పరీక్షల్లో ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులే ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. మండలంలోనే ఈ పాఠశాల ఉత్తమ పాఠశాలలు నిలిచిన విషయాన్ని సుభద్ర గుర్తు చేశారు.

**జోలాపుట్ జెడ్పీ హైస్కూల్లో నాడు -నేడు పనుల తీరుపై అసంతృప్తి..**

జోలాపుట్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు -నేడు పనులను జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం జరుగుతున్న పనులు తీరుపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను సమర్థవంతంగా నిర్వహించడంలో వైఫల్యం కనిపిస్తుందని పేర్కొ న్నారు. నాడు- నేడు ద్వారా పాఠశాలలో సమూల మార్పులు తీసుకురావాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ లక్ష్యంతో అయితే పని చేస్తుందో ఆ లక్ష్యాలను చేరుకోవడంలో ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్లు, విద్యాశాఖాధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. నాడు -నేడు పనుల్లో నాణ్యత ప్రమా ణాలు పాటించాలని ఆ విషయంలో రాజీ పడొద్దు అని అక్కడే ఉన్న ఎంఈఓ త్రినాథరావుకి ఆదేశిం చారు. ఆ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులపై పూర్తిస్థాయి పర్యవేక్షణ ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, స్థానిక సర్పంచ్ నీలకంఠం, స్థానిక ఎంపీటీసీ కమల, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, దారెల ఎంపీటీసీ పాంగి మల్లికార్జున్, వైఎస్ ఆర్‌సీపీ సీనియర్ నాయకులు జగబంధు, ఎండీ, సులేమాన్, జయ్‌దేవ్, సన్యాసి, తిరుపతి, జల్లిపల్లి మూర్తి బీసీ డైరెక్టర్ మణి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది నుండే మెడికల్ కళాశాల తరగతులు

### త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి : రాష్ట్ర మంత్రి విడదల రజని



పాడేరు, జూన్ 27,(ప్రభాతవార్త)

వచ్చే విద్యా సంవత్సరం నుండే మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభించ టానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి విడదల రజని స్పష్టం చేశారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రి పాడేరులో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల ప్రగతిని పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రజని మాట్లాడుదూ రూ.500 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించేందుకు వీలుగా లక్ష్యాలు నిర్దేశించుకుని త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలనారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నిరంతరం మెడికల్ కళాశాల నిర్మాణ ప్రగతిని సమీక్షిస్తున్నారని మంత్రి తెలిపారు. గతంలో వైద్య సేవలకు విశాఖపట్నం వెళ్ళవలసి వచ్చేదని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవని మంత్రి తెలిపారు. వైద్య సేవలకు ముఖ్యమంత్రి పెద్ద పీత వేసారని, వచ్చే విద్య సంవత్సరంలో ఐదు జిల్లాలలో కొత్తగా తరగతులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకున్నా రని వివరించారు. అదే విధంగా గతంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది కొరత ఉండేదని, ఇటీవల ముఖ్య మంత్రి 49 వేల పైగా ఖాళీలు భర్తీ చేశారని గుర్తు చేశారు. ఈ మెడికల్ కళాశాల పరిశీలనలో మంత్రితో పాటు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎంపి జి.మాధవి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ జే.సుభద్ర, శాశన సభ్యులు కె.భాగ్యలక్ష్మి, చెట్టి ఫాల్గుణ, జిసిసి, ట్రైకార్ చైర్పర్సన్లు డా.శోభ స్వాతిరాణి, ఎస్.బుల్లిబాబు, ఎపివివిపి కమిషనర్ డా.ఎస్. వెంకటే శ్వర్లు, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.బుచ్చిరాజు, జేసి శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్, సూరజ్ గనోరే, సహాయ కలక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథుడు

మాడుగుల, జూన్ 27, (ప్రభాతవార్త)

మాడుగుల జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా ఎనిమిదవ రోజేనా మంగళవారం స్వామివారు శ్రీ కృష్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పండా చిన్నారావు, నూకరాజు జరుగుబిల్లి శాస్త్రి తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈనెల 29వ తేదీతో ఉత్సవాలు ముగిస్తాయి. ఆరోజున పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## పూర్తయిన గ్రామ దేవత భూముల వేలం : ఈవో మురళీకృష్ణ



ఎస్.రాయవరం, జూన్27, (ప్రభాతవార్త)

మండలంలోని కొరుప్రోలు గ్రామదేవత శ్రీ నూకాలమ్మతల్లి ఆలయ భూముల కౌలు వేలం పూర్తయినట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధి కారి మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం ఉదయం అమ్మవారి ఆలయ ఆవరణలో జరిగిన వేలంపాటలో గ్రామస్థులు పాల్గొన్నారు. సర్వే నెంబరు 39/4లో నున్న ఎకరా ఇరవైఏడు సెంట్లు భూమి లో నున్న జీడితోట ఫలసాయం తీసుకునేందుకు సంవ త్సరానికి ఇరవైవేల ఐదువందల రూపాయలకు గ్రామ స్థుడు పోలవరపు శ్రీరాములు పాడుకున్నారు. సర్వే నెంబరు 304/2లో నున్న రెండు ఎకరాల పద్నా లుగు సెంట్ల పల్లం భూమి ఫలసాయం పొందుటకు సంవత్సరానికి పదహారువేల ఒక వంద చెల్లించు టకు పాడుకున్నారని ఆయన తెలిపారు. కౌలుదారుల కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుంద న్నారు. ప్రతి ఏటా కౌలుదారులు ఆ సంవత్సరానికి సంబంధించిన కౌలు చెల్లించాలని సూచించారు. శ్రీ సీతారామస్వామి ఆలయానికి చెందిన సర్వే నెంబరు 101/4లోని 4-86 సెంట్లు మెరక భూమికి పాట నిర్వహించగా పాటదారులు ఆసక్తి చూపకపోవడంతో వాయిదా పడినట్లు ఈవో తెలిపారు. ఈ వేలంపాట కార్యక్రమంలో తనిఖీ అధికారి వి.శ్రీనివాసరాజు గ్రామ ఇన్‌ఛార్జ్ సర్పంచ్ కొరపాటి గోపాలం, శ్రీసీతారామస్వామి ఆలయ చైర్మన్ యరమాటి సూరిబాబు, నూకాలమ్మ ఆలయ ట్రస్టీ కొంగర రాజు గ్రామ నాయకులు కోరా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

మాడుగుల, జూన్ 27, (ప్రభాతవార్త)

మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో రూ.21 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి వారి అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. దానిలో భాగంగానే రైతులకు ప్రత్యేక విభాగం ఉండాలని వారికి కావాల్సిన సహాయ సహకారాలు ఆ కేంద్రాల ద్వారా అందజేయాలన్న ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు సేవలను మరింత విస్తృతం చేస్తున్నట్టు చెప్పారు. ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, సహకార సంఘ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేష్, మాజీ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు టీవీ రాజారాం, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, స్థానిక నాయకులు చింతా వెంకటనారాయణమూర్తి, పడాల అప్పల నరసయ్య, చిట్టిబాబు, మండల వ్యవసాయ అధికారి ఎం వాసుదేవరావు, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ



నర్సీపట్నం, జూన్27 (ప్రభాతవార్త)

నర్సీపట్నం మండలం అమలాపురం గ్రామ సచివాలయ రైతు భరోసా కేంద్రంలో రైతులకు వరి విత్తనాలను ఎంపిపి సుర్ల రాజేశ్వరి చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వ్యవసాయా నికి సంబంధించి ఎటువంటి సమాచారాన్ని అయినా రైతులు రైతు భరోసా కేంద్రం ద్వారా తెలుసు కోవచ్చునన్నారు. రైతుల కోసం ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, వాటిని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి శ్రీను, వ్యవసాయాధికారి రామారావు, ఆర్బికే సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

## జోన్-2 కమిషనర్‌కి ప్రాతినిధ్య వినతిపత్రం



పీఎం పాలెం, జూన్ 27, (ప్రభాతవార్త)

జోన్-2 కమిషనర్‌కి ప్రాతినిధ్య వినతిపత్రం మంగళవారం అందజేయడం జరిగిందని రాజధాని పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రేమ్ తరంగ తెలిపారు. మధురవాడ ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతున్నటు వంటి ప్రాంతంలో క్రైస్తవుల సంఖ్య గణనీయంగా పెరిగింది కాబట్టి క్రైస్తవ నాయకులు పెద్దలు, పాస్టర్లు 30న కూడుకుని ప్రస్తుత సమస్యలపై చర్చించడం జరిగిందని ప్రధానంగా క్రైస్తవుల సమాధుల కొరకై మా ముందున్న సమస్యలు సవాళ్లు విషయంపై సుమారు 150 మంది పెద్ద పాస్టర్స్ నాయకులు ఈ సమావేశంలో క్రైస్తవ సమాధులు మాకు సరిపడగా లేవని ఉన్న వాటిని సరిగా నిర్వ హించలేని పరిస్థితి ఉందని గమనించడమైనదని తక్కువగా ఉన్న ఈ సమాధులు స్థలములు అన్యక్రాం తమైన విషయం చర్చించడం జరిగిందని చాలీచాలని సమాధులు కష్టంగా నిర్వహిస్తూ ఉన్న ఇబ్బం దులలో సర్దుకు వెళ్లే ఈ క్రమంలో చనిపోయిన వారికి పూడ్చి పెట్టేందుకు కొంతమంది వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తున్నా రని కొంతమంది పాస్టర్స్ వ్యక్తపరిచారు. ఈ విషయం పైన కూడా 150 మంది పాస్టర్లు సమక్షంలో చర్చ జరిపి క్రైస్తవ సమాధులపై చర్చా కార్యక్రమంలో కమిటీలు లేక, నియంత్రణ లేక కొంతమంది తెలియని వ్యక్తులు సమాధుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారన్న విషయాన్ని గుర్తిం చి 150 మంది క్రైస్తవ పెద్దల పాస్టర్లు సమక్షంలో ఉమ్మడిగా తీసుకున్న నిర్ణయం -ప్రాంతాలు వారీగా కమిటీలు ఏర్పాటు చేయాలని, ప్రాంతాలు వారిగా కమిటీలు నిర్మాణం జరుగుచున్న దని ఇప్పటివరకు మూడు కమిటీలు ఏర్పాటు అయినవి మరో మూడు కమిటీలు త్వరలో పూర్తి చేసే పని జరుగుచున్నదని క్రైస్తవ సమాధుల విషయమై మాకున్న సమస్యలు వాటి పరిష్కారములు ఏలిన వారైన కమిషనర్ వారి సమక్షంలో మధురవాడ జోన్-2 కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడానికి అందరి పాస్టర్ల సమక్షంలో నిర్ణయించామని రాజధాని పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రేమ్ తరంగ జోనల్ కమిషనర్‌కి వివరిం చారు. భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కమిషనర్‌కి క్రైస్తవ స్మశాన వాటికలపై అనేకమంది క్రైస్తవులు ఇబ్బంది పడుతున్నటువంటి అంశాలపై ఆయన జూన్-2 కమిషనర్ కె.కనక మాలక్ష్మికి వివరించడం జరిగిందని తెలిపారు. రెవరెండ్లు డా.ప్రకాష్, బర్ణబాస్ పట్నాయక్, ప్రభాకర రావు, డా.సంజీవయ్య, డా.జయరాజు, ఏపఫ్రా, మనశ్శే, సాల్మన్ రాజు, జాకబ్ డానియల్, కళ్యాణ్, విజయ్ భాస్కర్, జీలాని, సుందర్, బిషప్ పాల్ రాజు, సిస్టర్ నిస్సి, సిస్టర్ పద్మ పాల్గొన్నారు.

## ఇష్టంతో కష్టపడితే లక్ష్యాన్ని ఛేదించవచ్చు : శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ



అరకులోయ, జూన్ 27, (ప్రభాతవార్త)

సమాజంలో నెలకొన్న పోటీ ప్రపంచంలో యువత ఇష్టంతో కష్టపడితే లక్ష్యాన్ని సులభంగా ఛేదించ వచ్చునని అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళ వారం నెహ్రూ యువ కేంద్ర, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా జి.మహేశ్వరరావు అధ్యక్షతన జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో లక్ష్యాన్ని అధిగమించాలంటే ప్రతి పనిని ఇష్టంతో చేయాలన్నారు. అలా చేసిన నాడే లక్ష్యాన్ని అందుకోవడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా యువత తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్, సిహెచ్ రామకృష్ణలు మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలు ఏజెన్సీ ప్రాంతం అరకులో నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చెప్పారు. జిల్లా అధికారి జి.మహేశ్వరరావు మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను గూర్చి వివరించారు. యువజనోత్సవంలో భాగంగా పెయింటింగ్స్, ఫోటోగ్రఫీ, పోయమ్ రైటింగ్, ఫోక్ డాన్స్ తదితర పోటీలను నిర్వహించడం జరిగిందని, జిల్లాస్థాయిలో గెలుపొందిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన చెప్పారు. కాగా అరకులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గెలిపిందని విజేతలకు నిర్వాహకులు, ముఖ్య అతిథులు చేతులు మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, అరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్, వైస్ ఎంపీపీ కె.రామన్న, అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి యువజన విభాగ జిల్లా అధ్యక్షులు ఎల్‌బి కిరణ్ కుమార్, అల్లూరి జిల్లా చేనేత విభాగ జిల్లా అధ్యక్షులు గెద్దం నరసింగ రావు, ఎంపీటీసీ ఎల్‌బి భీమరాజు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె పద్మలత, ఎన్‌వైకె ఏపిఎస్ ఏ రాంప్రసాద్, జి గణేష్, ఆర్ లీల ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పిఓలు పి నాగబాబు, వై విజయలక్ష్మి, బి రమేష్ కుమార్, జి.గౌరీ శంకర్, అధ్యాపకులు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు 9 నెలల ముందు ఏపీ అద్వితీయ ప్రగతి పరిపాలనా వికేంద్రీకరణతో ప్రజల ముంగిటకు ప్రభుత్వం

5వ పేజీ తరువాయి

నిజం. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి అన్నిరంగాల్లో ప్రభుత్వం తెచ్చిన మార్పులు ఫలితంగా ఏపీ 11.23 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. వివిధ సంక్షేమ పథకాల కింద ప్రజలకు రూ. 1,97,473 కోట్ల సొమ్ము అందజేసి ఈ ఏడాది బడ్జెట్ నాటికి ఏపీ సర్కార్ నగదు బదిలీలో కొత్త రికార్డు సృష్టించింది. క్షేత్రస్థాయిలో ఐదున్నర కోట్ల ఆంధ్రులకు మేలు జరిగేలా 13 జిల్లాలను 26కు, 51రెవెన్యూ డివిజన్లను 76కు పెంచింది. అలాగే టీడీపీ హయాంలో వైద్య కళాశాలలు 11ఉండగా కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రమంలో వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి సమంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటోంది. తెలుగు రాష్ట్రంతో పోల్చితే చారిత్రక కారణాల వల్ల పారిశ్రామికరంగంలో అంత ముందు లేని ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మార్చేసే ప్రాజెక్టును వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోంది. రాష్ట్రంలో బంగాళాఖాతం తీరం వెంబడి 800 కిలోమీటర్ల పొడువున విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్ (వీసీఐసీ) నిర్మాణం పూర్తయితే నవ్యాంధ్ర దక్షిణాదిలో పారిశ్రామిక కేంద్రంగా మారుతుంది భారత దేశపు తొలి కోస్తా కారిడార్ అయిన తూర్పు తీర ఆర్థిక కారిడార్ (ఈసీఈసీ)లో అంతర్భాగంగా వీసీఐసీ ఏర్పాటవుతోంది ఈ ఆర్థిక కారిడార్‌ను ఉపయోగించుకుని ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఆర్థిక సంబంధాలు గణనీయంగా పెంచుకోవచ్చు మేకిన్ ఇండియా లక్ష్య సాధనకు వీసీఐసీ ఎంతగానో ఉపకరిస్తుంది ఈ కోస్తా కారిడార్ అభివృద్ధి ప్రణాళికలో కీలక భాగాలుగా విశాఖపటనం, మచిలీపట్నం, దొనకొండ యేర్పేడు-శ్రీకాళహస్తి పారిశ్రామిక కేంద్రాలు పనిచేస్తాయి 2019 నాటికి లక్షా పదివేలకు పైగా ఉన్న సూక్ష్మ చిన్న మధ్య తరహా వ్యాపార (ఎంఎస్ఎంఈ) యూనిట్ల సంఖ్య ఈ నాలుగేళ్ళలో దాదాపు లక్షా 56వేలకు పెరిగింది. అధికార వికేంద్రీకరణ, ప్రజా సేవల విస్తరణలో భాగంగా ఏర్పాటు చేసిన పదిహేను వేలకు పైగా గ్రామ వార్డు సచివాలయాలు దాదాపు 11వేల రైతు భరోసా కేంద్రాలు ప్రజలకు ఆరొందలకు పైగా పౌర సేవలు అందిస్తున్నాయి.వైఎస్సార్సీ సర్కార్ పేరును తెలుగునాట చిరస్థాయిగా నిలిపే వాలంటీర్ల వ్యవస్థ ఎంతో డైనమిక్ పాత్ర పోషిస్తోంది. మున్నెన్నడూ కనీవినీ ఎరగని రీతిలో 2,65,000 మంది వాలంటీర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వినూత్న రీతిలో సేవలందిస్తున్నారు. ప్రతి 50 ఇళ్లకు ఒకరు ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకు వచ్చినట్టయింది. అసెంబ్లీ ఎన్నికలకు సరిగ్గా 9నెలల ముందు ఇంత చలనశీలతతో ప్రగతిశీలంగా పనిచేస్తున్న పాలకపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ 2024ఏపీ శాసనసభ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధిస్తుందన్నది ఆంధ్రప్రజల నోట ఈ మధ్య పదేపదే వినిపిస్తున్న మాట.

## వైభోగం వదర పాయసం ఉత్సవం

5వ పేజీ తరువాయి

ఉత్సవాన్ని ఈ ఏడాది కూడా ఆలయ ఈవో త్రినాధ్‌రావు, ఈఈ శ్రీనివాసరాజు, ఏఈవో భ్రమరాంబ ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. ఉత్సవంలో భాగంగా తొలుత అప్పన్న ఆయలానికి ఉత్తరాన ఉన్న వైకుంఠవాసుడు మెట్ట పై శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వైకుంఠ నారాయుణుడు అమ్మవార్లును తొలుత అందంగా తీర్చిదిద్దారు. తదుపరి విశ్వక్సేన, పుణ్యాహవచనం, ఆరాధన పంచామృతాభిషేకం కలశారాధనతో పాటు విశేష పూజలు జరిపించారు. అనంతరం అక్కడే తయారు చేసిన పాయసం తీసుకువచ్చి స్వామి అమ్మవార్లుకు నివేదించారు. వేద పండితులు వేద మంత్రాలు వల్లిస్తుండగా, మృదు మధుర మంగళవాయిద్యాలు నడుమ ఉత్తరం బాగాన ఉన్న కోండపై నుంచి పాయసం బండల మీదుగా పారబోశారు. వరద పాయసం ఉత్సవము నిర్వహిస్తే ఆ వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని భక్తకోటి ప్రగాఢ విశ్వసం అందుకు తగ్గట్లుగానే ప్రతిఏటా వరద పాయసం ఉత్సవము నిర్వహించడం తరువాత వర్షాలు కురవడం అనవాచితిగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈఏడాది కూడా ఈ ఉత్సవం కూడా ఈ ఉత్సవం అత్యంత వైభవంగా జరిపించారు. స్థానాచార్యులు టిపిరాజగోపాల్ కర్రి. సీతారామాచార్యులు ఇన్‌చార్జ్ ప్రధానార్చకులు గోడవర్తి .శ్రీనివాసాచార్యులు , వేదపండితులు, అర్చకపరివారం పూజలు నిర్వహిచారు.

# పిఎల్‌పురం జగనన్న కాలనీలో సమస్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి

## అధికారులకు కలెక్టర్ రవిసుభాష్ పటాన్‌శెట్టి ఆదేశాలు

పాయకరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పిఎల్‌పురం మెగా లేఅవుట్‌లో జగనన్న గృహాలను జిల్లాకలెక్టర్ రవిసుభాష్ పటాన్‌శెట్టి పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. సుమారు 2వేలమంది లబ్ధిదారులకు ఈ కాలనీలో స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. వీళ్ళలో చాలామంది జగనన్న ఇల్లు కట్టుకుంటున్నారు. కొంతమంది కట్టుకుని గృహప్రవేశాలు కూడా చేసేశారు. ఈ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు లేకుండా ఇబ్బందిపడుతున్నామని డ్రైనేజీసౌకర్యం లేదని వాటర్‌సప్లై సక్రమంగా లేదని ఈ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ తక్షణమే లబ్ధిదారులు చెప్పిన సమస్యలపై ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విశాలంగావేసిన ఈ కాలనీ రోడ్ల ఇరువైపుల చెట్లు వేయాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది లబ్ధిదారులు తాము ఈకాలనీకి వచ్చినప్పటికీ పెన్షన్ రేషన్ ఇవ్వడం లేదని గతంలో తాము ఉన్న ఇళ్ళదగ్గరకు వెళ్ళి ఇవి తీసుకోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.



కలెక్టర్ ఈవిషయం సీరియస్‌గా తీసుకుని అధికారులు తక్షణం లబ్ధిదారులు రేషన్ పెన్షన్ జగనన్న కాలనీలో ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి విశాఖ, అనకాపల్లి జిల్లాల వ్యవసాయసలహామండలి చైర్మన్ చిక్కాలరామారావు, గ్రామసర్పంచ్ పరాలసోమన్నదొర, ఎండీఓ సాంబశివరావు, తహసిల్దార్ జయప్రకాష్, హౌసింగ్ డిఈ, ఇరిగేషన్, ఆర్అండ్‌బిశాఖ ఏఈలు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షపై అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లాకలెక్టర్ రవిసుభాష్ పటాన్‌శెట్టి



పాయకరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం వచ్చేనెల జులై1వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న జగనన్న సురక్షపథకంపై మండలస్థాయి అధికారులతో పిఎల్‌పురం గ్రామ సచివాలయం వద్ద కలెక్టర్ రవిసుభాష్ పటాన్‌శెట్టి రివ్యూనిర్వహించారు. ఈ పథకం కింద వచ్చే అన్ని సమస్యలు ప్రజల దగ్గరకు వెళ్లి పరిష్కరించాలని అందుకు అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారన్న అంశాలపై ఒక్కొక్కరినీ జిల్లాకలెక్టర్ రవిసుభాష్ పటాన్‌శెట్టి స్వయంగా సమీక్షద్వారా అడిగితెలుసుకున్నారు.

# గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణ భగవానుడే

నక్కపల్లి, జూన్ 27 ప్రభాతవార్త



ప్రస్తుత ఆషాడమాసంలో వస్తున్న గురుపౌర్ణమిని పురస్కరించుకుని అనకాపల్లిజిల్లా నక్కపల్లిమండలంలోని ఉద్దండపురంగ్రామంలో త్రైతసిద్ధాంత ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞానవేదిక రాజమండ్రి కమిటీవారి ఆధ్వర్యంలో త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. గురువు గుణాతీతమైన ఆలాగే రూపవర్ణమును గుణమును మలినం లేదని రూపంలేదుకాబట్టే గురువు అన్నారని ఇంకా గుండం అనే పదమునుండి పుట్టిన పదమే గురువు అని చెప్పవచ్చని తెలిపారు. ఆదిమధ్యాంతరహితుడు పరమాత్మ భూమిపైన భగవంతుడు శ్రీకృష్ణుడుగా జన్మిస్తే ఆయనను గురువు అని అంటారని పూర్వం గురువు గుండం లాంటివారని సామెతగా అనేవారన్నారు. అది అంతలేని గుండ్రాయి కూడా మొదలు చివర అనేవి ఉండవన్నారు. కావున అలాపోల్చారన్నారు. దేవుడే మనిషిగా జన్మిస్తే ఆయనను మాత్రమే గురువని అనాలన్నారు. ఆషాడమాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండటం వలన గురుపౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తూ శ్రీకృష్ణుడును జగద్గురువుగా భావించి గురుపూజ చెయ్యాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞానవేదిక రాజమండ్రి కమిటీ ఉపాధ్యక్షులు సభ్యులు శాంతరాజు, శ్రీనివాస్, వ్యాస్, సత్యవతి, రమాదేవి ప్రచారంలో పాల్గొన్నారు.

# ఉపమాక వెంకన్నకు రూలక్ష విరాళం



నక్కపల్లి, జూన్ 27 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాకగ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న కల్కివెంకటేశ్వరస్వామి వారికి సోమవారం ఉదయం రూ1లక్ష విరాళంగా వచ్చింది. తూర్పుగోదావరిజిల్లా పత్తిపాడు గ్రామానికి చెందిన గ్రంధికామేశ్వరి అనే భక్తురాలు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ విరాళం దేవస్థానం అధికారులకు అందజేశారు. దీనికి సంబందించి దేవస్థానం అధికారులు రసీదు అందచేసి స్వామివారి ప్రత్యేకదర్శనం తీర్థప్రసాదాలు స్వామివారి చిత్రపటాన్ని అందచేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధానఅర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, నక్కపల్లికి చెందిన సుభాష్, గ్రంధికమలాకర్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# చురుగ్గా నేతన్న నేస్తం సర్వే

నక్కపల్లి, జూన్ 27 ప్రభాతవార్త



నక్కపల్లిలో నేతన్న నేస్థం పథకంక్రింద ధరఖాస్తుచేసుకున్న మగ్గాలను ఏడి మురళీకృష్ణ డివో రమణమ్మతో కలిసి పరిశీలించారు. జిల్లాలో గతేడాది 250 మగ్గాలకు అర్హత కలిగిందని ఏడాది ఇప్పటివరకూ 270 ధరఖాస్తులు చేరాయని వాటిని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇందులో 20ధరఖాస్తులు వరకూ తిరస్కరించామని స్థానిక విలేఖరులకు తెలిపారు. అర్హులు అందరికీ ఒక్కొక్కరికీ రూ24వేలు చొప్పున సీఎం జగన్మోహన్‌రెడ్డి ఖాతాలకు డబ్బు జమచేస్తారని అన్నారు. సొసైటీ చైర్మన్ గిడుతూరి నాగబాబు సారధ్యంలో సర్వేనిర్వహించారు. ఆయనతోపాటు వార్డుసభ్యులు గొడుగుల బంగార్రాజు ఉన్నారు.

# జగనన్న సురక్షాపై గ్రామాల్లోకి అధికారులు



నక్కపల్లి, జూన్ 27 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్షా కార్యక్రమం విజయవంతంపై జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు పలుగ్రామాల్లో మండలఅధికారుల బృందం పర్యటించారు. ఎండీఓ దెందుకూరి సీతారామరాజు, తహసిల్దార్ అంబేద్కర్, ఉపతహసిల్దార్ నీరజ తదితర అధికారులు మండలంలోని కాగిత, వేంపాడు, ఉద్దండపురం గ్రామాల్లో జరుగుతున్న జగనన్న సురక్షా వాలంటీర్ల సర్వేకార్యక్రమం క్షుణ్ణంగా పరిశీలించి స్థానికులతో కార్యక్రమం ముఖ్యోద్దేశాన్ని తెలియచేసారు. గ్రామాలలో అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఎండీఓ సీతారామరాజు, తహసిల్దార్ అంబేద్కర్ కలిసి సచివాలయాలలో రికార్డులను పరిశీలించారు. జగనన్న సురక్షాసర్వేకు సంబంధించిన ధరఖాస్తులు అప్లోడ్ అవుతున్నాయా లేదా టోకెన్ ఇస్తున్నారా అనేది క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసర్వేలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాకవరపాలెం కంచెవాని చెరువు ప్రభుత్వ పోరంబోకు చెరువు-ఆర్‌డిఓ

మాకవరపాలెం జూన్ 27 ప్రభాతవార్త



మాకవరపాలెం కంచెవాని చెరువు ప్రభుత్వ పోరంబోకు చెరువు అని దీనిపై ఇతరులకు ఎటువంటి హక్కులు లేవని నర్సీపట్నం ఆర్‌డిఓ జయరామ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రం మాకవరపాలెం రాజారావుపాలెం అనుకొని ఉన్న కంచెవాని చెరువును ఆర్‌డిఓ జయరామ్ తహశీల్దార్ ప్రసాద్‌రావులు సిబ్బందితో కలిసి వచ్చి పరిశీలించారు. సర్వే సిబ్బందితో వచ్చిన ఆర్‌డిఓ చుట్టు కొలతలు పరిశీలించారు. కంచెవాని చెరువు మాకవరపాలెం చెందిన రుత్తల పెద్దిరాజులు చెందినది అని వారి కుటుంబ సభ్యులు, ఈ చెరువు ప్రభుత్వానిదని చెరువు ఆయుకట్టు రైతులు తరుపున పంచాయితీ సర్పంచ్ మాకవరపాలెం రైతుల మధ్య విచారణ జరుగుతుంది.



ఇరువర్గాలు వారి వాద వాదనలో ఉన్నప్పటికీ అధికారులు మాత్రం చెరువు తేల్చకుండా కాలయాపన చేస్తువచ్చారు. దీంతో ఆయుకట్టు రైతులు తరుపున చింతా శర్మ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు ఇరువర్గాల వాదన విన్నతదుపరి కంచెవాని చెరువు ప్రభుత్వ చెరువుగా తీర్పు ఇచ్చిందని రైతులు తెలుపుతున్నారు. ప్రభుత్వ చెరువులో పూడిక తీత పనులు చేపట్టాలని పంచాయతీలో సర్పంచ్ అల్లంపల్లి శిరీషా అధ్యక్షతన పంచాయితీ పాలక వర్గం కంచెవాని చెరువు అభివృద్ధిచేయాలని తీర్మానం చేశారు. పంచాయితీ పాలకవర్గ తీర్మానం చేసిన ఉపాధిహామీ పథకంలో అభివృద్ధిచేయాలని ఎంపిడిఓను కోరినట్లు రైతులు చెబుతున్నారు. రెవెన్యూ వారు దీనిపై స్పష్టత ఇస్తేనే పనులు చేపడతామని ఎంపిడిఓ చెప్పినట్లు చెబుతున్నారు. దీనిపై మండల పరిషత్ అధికారులు రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంతో గత సోమవారం జిల్లా కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం నర్సీపట్నం ఆర్‌డిఓ తన సిబ్బందితో కలిసి వచ్చి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్ కార్యాలయంలో ఇరువర్గాల వారితో మాట్లాడి కంచెవాని చెరువు పరిస్థితిని వివరించారు. ఆర్‌డిఓ మాట్లాడుతూ చెరువుగా పిలవబడుతుందంటే అది ప్రభుత్వ చెరువుగా అర్ధమవుతున్నారు. గతంలో రాజులు జమీందారులు చెందిన చెరువులు అయినప్పటికీ ప్రస్తుతం అవి ప్రభుత్వ పోరంబోకు చెరువులుగానే మిగిలినట్లు తెలిపారు. తమవద్ద ఉన్న రెవెన్యూ రికార్డులు ప్రకారం కంచెవాని చెరువు ప్రభుత్వ పోరంబోకు చెరువుగా ఆర్‌డిఓ తెలిపారు. చెరువులో రైతులు కోరినట్లు చెరువు అభివృద్ధిలో భాగంగా పూడిక తీయడానికి నీరు ఎక్కువగా ఉన్నకారణంగా అవకాశం లేదన్నారు. వేసవి ఎండి ఇదే చెరువులో ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా పూడికతీత పనులు చేపట్టాలని అక్కడే ఉన్న ఎంపిడిఓను ఆర్‌డిఓ ఆదేశించారు. కార్యక్రమంలో మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీషా వైసిపి మండల పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము గ్రామపెద్దలు అల్లంపల్లి వెంకటరమణ ఆయకట్టు రైతులు చింతాశర్మ తహశీల్దార్ ప్రసాద్‌రావు ఎపిఒ వరలక్ష్మి పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదుపై మాకవరపాలెం పంచాయితీలో విచారణ

మాకవరపాలెం జూన్ 27 ప్రభాతవార్త



మాకవరపాలెం పంచాయితీ 3 లక్షలు అక్రమంగా కాజేశారంటూ స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్సీపట్నం డిఎల్‌పిఓ విచారణ చేశారు. మంగళవారం మాకవరపాలెం పంచాయితీలో విచారణ డిఎల్‌పిఓ మూర్తి విచారణ చేశారు. మాకవరపాలెం పంచాయితీలో చెత్త తొలగించేందుకు పారిశుధ్య పనులు చేపట్టినందుకు రూ. 3 లక్షలు విత్‌డ్రా చేసారని స్పందన ఫిర్యాదులో పేర్కొన్నారు. మాకవరపాలెం పంచాయితీ వార్డు సభ్యులు బుజ్జి రుత్తల శ్రీనివాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేశారు. విచారణలో భాగంగా కార్యాలయంలో రికార్డులు పరిశీలించి, పనులు చేపట్టిన ప్రదేశాలను డిఎల్‌పిఓ మూర్తి ఇఓపిఆర్‌డి సీతారామలక్ష్మితో నేరుగా విచారణ చేశారు. ఈ సందర్భంగా రూ.3 లక్షలు అక్రమంగా విత్‌డ్రా చేసిన విషయమై డిఎల్‌పిఓ మాట్లాడుతూ స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేశామని నివేదిక ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. విచారణలో సర్పంచ్ అల్లంపల్లి శిరీషా రుత్తల శ్రీనివాసు ఇన్‌చార్జి పంచాయితీ కార్యదర్శి ఎస్.బాలదొర తదితరులు పాల్గొన్నారు.



గాజువాక టీడీపీ కార్యాలయం నుండి మంగళవారం ప్రారంభమయిన టీడీపీ ప్రజా చైతన్య బస్సు యాత్రను విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకు 72వ వార్డు సీనియర్ నాయకులు సాలాపు రామారావు సంఘీభావం తెలిపారు. (గాజువాక, ప్రభాతవార్త)

# గాజువాకలో ప్రారంభమయిన టీడీపీ ప్రజా చైతన్య యాత్ర

గాజువాక, జూన్27, ప్రభాతవార్త





విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం గాజువాక పార్టీ కార్యాలయం నుండి ప్రజా చైతన్య బస్సు యాత్రను ప్రారంభించారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు టీడీపీకే అనుకూలంగా ఉన్నాయని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎవరూ నమ్మే ప్రసక్తే లేదని అన్నారు. రానున్న రోజుల్లో టీడీపీకే ప్రజలు పట్టం కట్టనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి 65వ వార్డు నుండి రట్టి వాసు, వార్డు ఇంచార్జి బైపిల్లి గాంధీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నడుమ గాజువాక కార్యాలయానికి చేరుకొని ఇతర నాయకులతో కలిసి ర్యాలీని విజయవంతంగా కొనసాగించారు. కార్యక్రమంలో నాయకులు దాసల శ్రీనివాస్‌రాజు, యాదగిరి ప్రసాద్, పోతిన వెంకటేశ్వరరావు, కరణం సుజాత, సమ్మిడి ఉమా, ప్రభావతి, రట్టి జయమ్మ, వియ్యపు శేషు, రట్టి సంతోష్, కె.వి.ఎస్ ప్రసాద్, డి.విజయ్, బత్తుల ప్రమోద్, ఎర్రాయమ్మ, పార్టీ కార్యకర్తలు, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

# వడ్లపూడిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని

గాజువాక, జూన్27, ప్రభాతవార్త.





రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమంలో భాగంగా 1కోటి 75లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కణితి డా.వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని చేతుల మీదుగా మంగళవారం ప్రారంభమయింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రమంతటా చేపట్టిన నాడు నేడు కార్యక్రమంలో వైద్య రంగానికి ఎన్నో నిధులు వెచ్చించారని దానిలో భాగంగా శిధిలావస్థలో చేరిన హాస్పిటల్స్‌ను ఆధునీకరించి ప్రజలకు ఉపయోగపడాలనే సంకల్పంతో ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ మల్లికార్జున్‌రావు, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, స్థానిక నాయకులు బొడ్డ గోవింద్, కోమటి శ్రీనివాస్, దుగ్గపు దానప్పలు, చిత్రాడ వెంకటరమణ, ప్రగడ శ్రీనివాస్, ఎన్నెటి రమణ, బొండా గోవిందరాజులు, ఎస్.పాపారావు, వడ్లపూడి ఈశ్వరరావు, కె.పారేపల్లి, దాసరి అప్పడు, ఆదారి శ్రీను, వి.సన్యాసిరావు, సిహెచ్ గంగారాజు, ఎస్.అప్పలనాయుడు, ప్రగడ గోవిందరాజులు, దాకా సత్తిబాబు, కాండ్రేటి కనక, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర రహదారులకు ఎస్టిమేట్లు వేయడంలో అధికారులు జాప్యం

## సమస్యలపై సాగిన మండలపరిషత్ సమావేశం



రాజవొమ్మంగి, జూన్ 27,ప్రభాతవార్త

అత్యవసర రహదారులకు ఎస్టిమేట్లు వేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారంటూ సర్పంచులు కె.మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో వెల్లడించారు. మంగళవారం రాజవొమ్మంగి మండలపరిషత్ సర్వసభ్య సమావేశం యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈందర్భంగా జెడ్డంగి సర్పంచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ జెడ్డంగి..చిన్నయ్యపాలెం, చిన్నయ్యపాలెం..సింగంపల్లి గ్రామాలు మధ్య రోడ్డు అత్యవసరమని చెప్పినా అధికారులు ఎస్టిమేట్లు వేయలేదని అన్నారు. జెడ్డంగి..డి.భీమవరం బిటి రహదారి మధ్యలో గొబ్బిలమడుగు కొండపై 1100 మీటర్లు గతంలో రహదారిని పూర్తి చేయకుండా వదిలివేసారని, ఆరోడ్డు తమ శాఖ పరిధిలోకి రాదని ముగ్గురు అధికారులు అన్నారన్నారు. ట్రైబుల్ వెల్ఫేర్ ఏఇ వీరభద్రరావు మాట్లాడుతూ అత్యవసర రహదారులకు ఎస్టిమేట్లు వేయడం జరిగిందని, గొబ్బిలమడుగు కొండపై సిసి రోడ్డు డ్రైయిన్లతో వేయడానికి ఎస్టిమేట్లు వేసామని అన్నారు. అంగన్‌వాడీ భవనాలు పూర్తయి ప్రారంబించకపోవడంతో నిరుపయోగంగా మారాయని లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. అధికారులుతో చర్చించి నెలరోజుల్లో సమస్య పరిష్కరించేలా చూస్తామని యంపిపి వెంకటలక్ష్మి అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు మండలపరిషత్ సమావేశానికి రావడం లేదని రైతులు సమస్యలను పరిష్కరించేవారు ఎవరని దూసరపాము సర్పంచ్ చీడి శివ అన్నారు. దాన్యం నిమిత్తం హమాలీ చార్జీలు నేటికీ రాలేదని కొండపల్లి సర్పంచ్ జగన్నాధం అన్నారు. ప్రభుత్వ పథకంలో ఇళ్ళ నిర్మాణ ప్రగతిని హౌసింగ్ ఏఇ చలపతి వివరించారు. యంపిపి గోము వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు, వైస్‌యంపిపిలు జుర్రా రాజేశ్వరి, చప్పా సత్యచంద్రరాణి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, యంపిటిసిలు లోవలక్ష్మి, సత్యనారాయణ, సుబ్బారావు, సర్పంచులు లక్ష్మీదుర్గ, బూసరి సత్యనారాయణ, కుంజం జగన్నాధం, తొంటా ఆదిరాజు, గొల్లపూడి రమణి, మిరియాల సత్యవతి, గణిలక్ష్మి, ఆగూరి సుబ్బలక్ష్మి, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కూంద్రు కాంతం, ఏపిఓ సురేష్‌కుమార్, ఏపియం ఆదినారాయణ,ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ నారాయణరావు, విద్యుత్ ఏఇ సురేష్‌కుమార్, పశువైద్యాధికారి డా.తరుణ్, పంచాయతీ కార్యదర్శులు, ఎస్ఐ గోపి నరేంద్రప్రసాద్, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# కల్తీకల్లు తాగి చనిపోయిన ఐదు గిరిజన కుటుంబాలకు చెక్కుల పంపిణీ

రాజవొమ్మంగి, జూన్ 27, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో ఏడాది క్రితం కల్తీ జీలుగు కల్లు త్రాగి ఐదుగురు గిరిజనులు చనిపోయిన విషయం తెలిసిందే. ఈఐదు గిరిజన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఒక్కో కుటుంబానికి వచ్చిన రూ.3లక్షలు చెక్కులను ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలు అందించారు. 26తేదీన లోదొడ్డి నిర్వహించిన కార్యక్రమంలో చనిపోయిన గిరిజనుల కుటుంబీకులు అయిన బూసరి బోడమ్మ, కుడే గంగ, పోలిశెట్టి ఏసమ్మ, పొత్తూరి లోవ, వేమా మంగలకు చెక్కులను అందించారు. అనంతరం ఇదే గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్ళారు. ప్రతీ ఇంటా వైసిపి పాలనలో పొందిన ప్రభుత్వ లబ్ధి పత్రాలను అందించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్ యంపిపిలు జుర్రా రాజేశ్వరి, చప్పా సత్యచంద్రరాణి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కూంద్రు కాంతం, తొంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు,ఆగూరి శుభలక్ష్మి, చీడి శివ, మిరియాల గణిలక్ష్మి, బూసరి సత్యనారాయణ, సత్యవతి, కించు వెంకటలక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, యంపిటిసిలు నిర్మలాదేవి, కనిగిరి గంగదుర్గ, కోసూరి చిన్నాలమ్మ, వైసిపి నేతలు బూసరి దేవుడు, రుంజా మరియ్యమ్మ, చీడిపల్లి అప్పారావు, అంకం రవి, శింగిరెడ్డి రవి, బదిరెడ్డి శ్రీధర్, నాగులపల్లి కుశరాజు, బొడ్డు వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్, చీడిపల్లి శాంతకుమారి, యంపిడిఓ యాదగిరేశ్వరరావు, తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, విద్యుత్ ఏఇ సురేష్‌కుమార్, వెలుగు ఏపియం ఆదినారాయణ, ఏపిఓ సురేష్‌కుమార్, రవితేజ, వీరభద్రరావు, చలపతి, జెడ్డంగి డా.సుజి, ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ ఆద్వర్యంలో ఎస్ఐలు షరీఫ్, తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు విధులను నిర్వహించారు.

# ప్రొక్లైన్ మిషన్ సేల్స్‌రంగంలో టాటా అగ్రగామి

జగదాంబ,జూన్26,ప్రభాతవార్త

ప్రొక్లైన్ మిషన్ సేల్స్ రంగంలో టాటా అగ్రగామిగా నిలుస్తుందని సర్వీస్‌లో కూడా వినియోగదారులకు మంచి సేవలను అందిస్తున్నామని టాటా హిటాచి ఏరియా సేల్స్ మేనేజర్ బి.ఈశ్వర్ పేర్కొన్నారు.మంగళవారం టాటా హిటాచి ఆథరైజ్డ్ డీలర్ శ్రీధనలక్ష్మి ఆటోఏజెన్సీస్ సేవలను సేల్స్ మేనేజర్ బి.ఈశ్వర్ ప్రారంభించారు.మున్ముందు ఉత్తరాంధ్రలో టాటా అమ్మకాలను పెంచుకునేందుకు డీలర్స్‌తో కలసి కృషిచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వై.గురుప్రసాద్, ఎజిఎం కె.ఈశ్వర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు ఆత్మీయ పలకరింపు..

5వ పేజీ తరువాయి

సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రజల జీవన్ ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ఆయా పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్ ఎయిర్ పోర్టు అడ్వజర్ కమిటీ మెంబర్ అంబటి శైలేష్, నాయకులు చిరంజీవి షేక్ బాజ్జి, సదరం జ్ఞానేష్ హనుమంతు నాగరాజు,చల్లా వెంకటేశ్, హరినాధ్, మోహన్, చాంది పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశం నుంచి సల్లా రామకృష్ణకు దక్కిన సువర్ణఅవకాశం

## భారత ప్రధాని మోదీతో రామకృష్ణ ముఖాముఖి

పాడేరు,జూన్ 27,ప్రభాతవార్త



మధ్యప్రదేశ్ భోపాల్‌లో 'నా బూత్ శక్తివంతమైనబూత్' అనే కార్యక్రమం బిజెపి జాతీయ అధ్యక్షులు జెపినడ్డా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ బూత్‌ల బిజెపి కమిటీ సభ్యులు, బిజెపి ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భారత ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై బిజెపి బూత్ స్థాయి, ముఖ్యనాయకులకు ప్రధాని పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా తొమ్మిది సంవత్సరాల బిజెపి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అరకు పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా ప్రజలకు వివరించినందుకు గాను విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న బిజెపి అరకు పార్లమెంట్ జిల్లా ప్రధానకార్యదర్శి సల్లా రామకృష్ణతో ముఖాముఖి ప్రధాని మాట్లాడుతూ సల్లారామకృష్ణను ప్రధాని మోదీ అభినందించారు. పార్టీ కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ఏ విధంగా ప్రజల్లోకి తీసుకువెళుతున్నారని రామకృష్ణను ప్రధాని మోడీ అడిగితెలుసుకున్నారు. సుమారు 15 నిమిషాల పాటు సల్లారామకృష్ణతో ప్రధాని మోడీ మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉందని రామకృష్ణ పేర్కొన్నారు. ఈ ఉత్సాహంతో మరింత రెట్టింపుగా పార్టీ కోసం గిరిజన ప్రాంత ప్రజల కోసం తన వంతు పని చేస్తానని రామకృష్ణ తెలియజేసారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహ ఇన్‌చార్జి పురీల్‌డియోధర్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ సల్లారామకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేసారు. అల్లూరి జిల్లా మన్యం నుంచి ప్రధాని మోడీతో సల్లారామకృష్ణ మాట్లాడినందుకు అరకు పార్లమెంట్ బిజెపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసారు.

# నక్కలపుట్టు అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన

## వందలాదిగా హాజరైన భక్తులు



పాడేరు,జూన్ 27,ప్రభాతవార్త

పాడేరు మండలం కిండంగి పంచాయితీ నక్కలపుట్టు గ్రామంలో వెలసిన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం 4వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయ కమిటీ-నక్కలపుట్టు గ్రామస్తులు భారీ అన్నసమరాధన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ అన్నసమరాధనకు కిండంగి పంచాయితీ పరిధిలో ఉన్న గ్రామాల నుంచి పాడేరు,నక్కలపుట్టు గ్రామాల నుంచి వందలాది మంది అమ్మవారి భక్తులు హాజరై శ్రీ మోదకొండమ్మ తల్లి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే ఆలయం నాల్గవ వార్షికోత్సవం పురస్కరించుకుని అమ్మవారి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వంచారు.అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. భారీ అన్నసమరాధన ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు బొర్రా నాగరాజు, బొర్రా విజయరాణి, డాక్టర్ వంపూరు గంగులయ్య, స్థానిక సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి, దుంబేరి విశ్వనాధం, కర్రి రమణ, పాపారావు, జగదీష్, కొత్తెల అప్పారావు, దేముళ్లు, జనపరెడ్డి శ్రీను, వెంకట్, సాంబమూర్తి నక్కలపుట్టు, కిండంగి గ్రామపెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంటయ్యనగర్‌లో జగనన్న సురక్ష కార్యక్రమం

గాజువాక, జూన్27, ప్రభాతవార్త.



జీవీఎంసీ 67వ వార్డు సచివాలయం పెంటయ్యనగర్‌లో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి హాజరయ్యారు. 4సచివాలయాల కన్వీనర్ ఎస్ఎండీ గౌస్ పాల్గొని వార్డులో ప్రజలందరికీ, వాలంటీర్లతో పాటూ నాయకులు కలిసి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు అచ్చింనాయుడు, లక్ష్మి, కామునాయుడు, సూర్య, కన్వీనర్లు సాహిర, ప్రశాంత్, జ్యోతి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకులకు విమానాశ్రయంలో ఘనస్వాగతం

గాజువాక, జూన్27, ప్రభాతవార్త.

గోపాలరావు ఠాకూర్ స్మారక ఉపన్యాసానికి, స్వర్గీయ పీవీ చలపతిరావు జయంతి కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా విచ్చేసి బిజెపి స్టేట్ హెడ్ కోటర్ ఇంచార్జి వామరాజు సత్యమూర్తి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కపిలేశ్వరయ్యలకు విశాఖ విమానాశ్రయంలో నాయకులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో శ్రీకృష్ణభగవాన్ రాజమండ్రి జిల్లా ఇంచార్జి, సీనియర్ నాయకులు వేదుల దక్షిణామూర్తి, ఎన్ఎఫ్‌డీబీ మెంబర్ సిరసపల్లి నూకరాజు, మారిశెట్టి వెంకటరమణ, తూట సోమశేఖర్, సిరసపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

# దొండపర్తిలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే వాసుపల్లి

5వ పేజీ తరువాయి

స్పందించిన ఎమ్మెల్యే వెనువెంటనే సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యలు పరిస్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అందులో ముఖ్యంగా 33వ వార్డు అల్లిపురంలో నివసించే 6కుంటుంబాలకు మారికవలసలో జూన్‌రమ్ స్కీమ్ లో పక్కా గృహాలు లభించినప్పటికి బయోమెట్రిక్ కార్డ్స్ లేవని ఎమ్మెల్యే కి రాగానే వెంటనే జీవీఎంసీ యుసిడి పిడి తో మాట్లాడి మంజూరు చేయలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ కొరకు ఆర్జీలు వచ్చిన వెంటనే జిల్లా విద్యాశాఖాధికారిణి హెడ్ మాస్టర్స్‌తో మాట్లాడి అడ్మిషన్స అందించడం జరిగింది. 27వ వార్డు దొండపర్తి ఏరియాలో శిదిలావస్థలో వున్న బిల్డింగ్ ను గుర్తించి తొలగించాని జీవీఎంసీ నోటీసు ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని కార యకర్తలు చుట్టుప్రక్కల ప్రజలు కొరిన వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. చుట్టుపక్కల ప్రజలు ప్రజాదర్బార్ కు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ప్రభుత్వ ఉమెన్స్ కాలేజీలో సీట్స్ ఇచ్చింన వెంటనే కాలేజీ ప్రిన్సిపాల్ తో మాట్లాడి అడ్మిషన్స్ కల్పించుట ప్రైవేటు కాలేజ్ స్కూల్స్‌లలో చదివే పిల్లలకు రాయితీ కల్పించాలని సిఫార్సు చేశారు ఐదుగురు నిరుపేద కార్యకర్తలు పిల్లలు ఇంటర్ చదువులు చదివించలేని వారికి ఎమ్మెల్యే కాలేజ్ లు రామబానం లలో ఉచితంగా అడ్మిషన్స్ కల్పించిన ఎమ్మెల్యే పెన్షన్స్ మంజూరు చేయాలనీ ప్రైవేట్ కాలేజీ స్కూల్స్‌లలో కార్యకర్తల పిల్లల ఫీజులు తగ్గించాలని వినతులకు సిఫార్సు లెటర్స్ అందజేశారు. ఇల్లు స్థలలాలు రాని వారికి మూడవ దఫాలో మంజూరు చేయాలనీ కొంతమంది అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెడికల్ ట్రీట్మెంట్‌లో భాగంగా మెరుగైన వైద్యం అందించాలని హస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి చేపడుతున్న ప్రతి పథకం అట్టడుగు వారికి చేరాలని ఎప్పుడూ తమకు దిశా నిర్దేశం చేస్తారని చెప్పారు. తాను డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించడంతోపాటు పథకాలు అర్హులందరికి అందేలా జగనన్న బాటలో నడుస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు 27వ వార్డు ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వరరెడ్డి, 41వ వార్డు ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వరరెడ్డి 41వ వార్డు మైఖేల్ రాజు స్టేట్ కళింగ వైశ్యాస్ కార్పొరేషన్ డైరెక్ట ర్ సకాల భక్తుల ప్రసాద్ స్టేట్ రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అమ్మాజి వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిని తిట్టిన వారితో జతకట్టడానికి సిగ్గు లేదా పవన్...?

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

యువతను రెచ్చగొట్టడం తగదు జనసేన పార్టీ అధ్యక్షుడినంటూ వారాహీ యాత్ర చేస్తున్న పవన్‌కళ్యాణ్ తన ప్రసంగాల తీరును మార్చుకోవాలి ఆయన యువతను మంచి మార్గంలో నడిపించే ఒక సాంప్రదాయన్ని అలవాటు చేయాలి గానీ తాటతీస్తాను...తోలుతీస్తానంటూ మాట్లాడటం సబబుకాదు నాయకుడే ఆ విధంగా మాట్లాడితే ఆయన్ను అభిమానించే యువత ఎంతగా రెచ్చిపోతారనేది పవన్‌కళ్యాణ్ అర్థం చేసుకోవాలి ఇష్టాను సారంగా నోరుపారేసుకోవడంతో పాటు పూటకో మాట మాట్లాడటమనేది రాజకీయాల్లో సరైన పద్ధతికాదనేది ఆయన తెలుసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం విశాఖపట్నం వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాజకీయం అంటే సినిమా డైలాగులు కొడతామంటే ఆ ప్రయోగం వికటించకమానదని ఆయన పవన్‌కళ్యాణ్‌కి హితవు పలికారు. బాబుతో నీ ప్రేమ బాగోతం తెలియనిదెవరికి..రాజకీయాల్లోనే కాకుండా ఏ ఇతర రంగాల్లో ఉన్నవారిని అడిగినా చంద్రబాబుకు పవన్‌కళ్యాణ్‌కు మధ్య జరుగుతున్న ప్రేమ భాగోతాన్ని బెబుతారు కాసేపేమో ఇద్దరం కలిసే ఉన్నామంటూ పొత్తులపై మాట్లాడటం మరికాసేపేమో ఎవరికి వారు తామే ముఖ్యమంత్రుల మంటూ చెప్పుకోవడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు మరి ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నిస్తున్నా నువ్వు ప్రేమిస్తున్న చంద్రబాబు 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఈరాష్ట్రానికి ఏం చేశారు. ఆయన హాయాంలో ఏపి ప్రజలు అనుభవించిన కరువు కన్నీళ్లేంటి...? వీటిపై నువ్వు సమాధానం చెప్పగలవా...? అదే మన రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కేవలం నాలుగేళ్ల లోనే ఏపి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అన్నింటా ముందంజలో ఉంచారు. ఈ విషయం మేమే ప్రభుత్వంలో ఉండి చెప్పడం కాదు స్వయంగా నువ్వు ప్రేమించే బీజేపీ పెద్దలతో పాటు ప్రధాని మోదీ సైతం మెచ్చుకుంటూ అన్నమాటే ఈ విషయాన్ని నువ్వేందుకు పరిగణలోకి తీసుకోవు పవన్‌కళ్యాణ్..? యాత్రలో నువ్వు చేసే సుదీర్ఘ ప్రసంగాల్లో మా ప్రభుత్వ పనితీరుపై ఢిల్లీ పెద్దల అభిప్రాయం కూడా చెబితే బాగుంటుంది కదా..? అని గుర్తుచేశారు. ఇంగ్లీషు మీడియం వద్దని నాడు పోరాడింది బాబు పవన్‌లే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మా జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 4ఏళ్లలోనే ఆంధ్రరాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉందని అన్నివర్గాలు కితాబు ఇస్తున్నాయి. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్ని ఆధునీకరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఘనమైన ప్రభుత్వం మాది పేద విద్యార్థులకు సైతం ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన అవసరమని ముఖ్యమంత్రి ప్రవేశపెడితే ఇదే పవన్‌కళ్యాణ్ చంద్రబాబు అడ్డుకున్నారు. అపపట్లో ఏకంగా కోర్టులకు కూడా ఎక్కిన సంగతి ప్రజలకు గుర్తుండే ఉంటుంది కదా మరి ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీషు విద్యనేర్చుకున్న విద్యార్థులు ఆణిముత్యాల అవార్డులు సైతం తీసుకున్నారు. ఎవరికైనా మానవీయం విలువలుండాలి అయితే ఈ చంద్రబాబు కు పవన్‌కు మాత్రం ప్రభుత్వం చేసే మంచిని అంగీకరించలేని నిలువెల్లా విషం వీరిని ఆవరించింది. బాబు హయాంలో ఆరాచకాలపై నోరువిప్పవే...? వారాహీ యాత్ర మొత్తం కేవలం మా ప్రభుత్వంపై బురదజల్లేందుకు మాత్రమే సాగుతుంది ప్రజాక్షేత్రంలో ఓట్లు అవసరమైన నాయకుడు ఏ విధంగా ప్రజలతో మాట్లాడాలో అనేది పవన్‌కళ్యాణ్‌కు తెలియడం లేదని అన్నారు. నేటి ప్రభుత్వ పై నిందలు వేయడం తప్ప మరీ బాబు హయాంలో చోటుచేసుకున్న సంఘటనలపై నోరువిప్పకపోవడంలో అంతర్యమేంటి నిజానికి బాబు అధికారంలో ఉన్నప్పుడే రిషితేశ్వరి హత్యకు గురైతే విజయవాడలో కాల్‌మనీ సెక్స్‌రాకెట్ నడిస్తే విజయవాడలో 41గుడుల్ని కూల్చితే ఈ పవన్‌కళ్యాణ్ ఎందుకు నోరువిపపలేదు అని సూటిగా అడుగుతున్నాను ఇందుకు ఆయన సమాధానం చెప్పాలి. ఈరాష్ట్రంలో ఉన్న కాపు సామాజికవర్గం మొత్తం ముద్రగడ నాయకత్వానికి మద్దతు పలుకుతుంటే మరి ఈ పవన్‌మాత్రం ఆయన్ను పక్కనబెట్టి చంద్రబాబు చంకనెక్కి తిరగడమేంటి అనేది అర్థం కావటంలేదు వపన్ యాత్రను ఆపే అవసరం మాకేంటి..? తనకు ప్రాణహాని ఉందని సుపారీ మాట్లాడేసుకుంటున్నారంటూ పవన్ చెబుతున్నారు. అతన్ని చంపాలనుకున్న పార్టీతో జతకట్టడం ఏమిటి.?బటన్ నొక్కడాన్ని అవహేళన చేస్తావా..? ఈరోజు అర్హులైన ప్రజలకు లబ్దిదారు లందరికీ సంక్షేమ పథకాలను డీబీటీ ద్వారా నేరుగా వారి ఖాతాల్లో జమచేస్తుంది. ఇందులో అవినీతి జరిగినట్లు మీ దగ్గర ఆధారాలుంటే వచ్చి నిరూపించాలి అని అన్నారు. మచ్చ లేని నాయకుడు మా జగన్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలతో పాటు అగ్రవర్ణ పేదలకు ఆరాధ్యదైవంగా నిలిచారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతీ హామీల్ని నిలబెట్టిన మచ్చలేని నేత మా జగన్ అని వారి నాయకత్వంలో మేమంతా మంత్రులుగా పనిచేయడం మా అదృష్టం. రైతులకు అన్ని విషయాలలోను పెద్దపీట వేశాం రాజకీయపార్టీలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నీ అందిస్తున్నాం ఎక్కడా చిన్నపాటి అవినీతి మచ్చలేకుండా పరిపాలన చేస్తున్నాం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెరడ్డిని పేదోళ్లకు పెద్దబిడ్డగా విద్యాబుద్ధుల నేర్చుకుంటున్న చిన్నారులకు మామావయ్యగా ఉన్నారు. ఆ బంధాన్ని చంద్రబాబు గానీ పవన్ కళ్యాణ్‌గాని వేరెవ్వరూ విడదీయలేరని స్పషంగా చెబుతున్నాను. ఈరాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలతో పాటు అన్నివర్గాలు వైఎస్ఆర్‌సీపీ వెంటనే ఉన్నారని రాబోయే ఎన్నికల్లో 175స్థానాలకు 175స్థానాల్ని మేం కైవసం చేసుకుంటామని ధీమాగా బెబుతున్నారు.

# వైసిపి హయాంలో దౌర్జన్యాలు, దోపిడీలు అధికం

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దౌర్జన్యాలు, దోపిడీలు, అధికమయ్యాయని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజా ఏద సూర్యచంద్ర ఆరోపించారు. మంగళవారం నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామంలో జనం కోసం –జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసైనికులతో కలిసి సూర్యచంద్ర గ్రామంలోని ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. గ్రామస్థులు పలు సమస్యలను జనసేన నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామంలో కొండపై ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో ఒక్క ఇట్లు కూడా కట్టని పరిస్థితి ఉందన్నారు. ఎస్సీ కాలనీ ఎటువంటి అభివఅద్ధికి నోచుకోలేదన్నారు. ఇంటింటికి కుళాయిల పేరుతో రోడ్లను తవ్వేసి వదిలేశారు తప్పా నీరు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. శునకాలు అడవులను తలపించే విధంగా ఉన్నాయన్నారు. వైసిపి నాయకులు అంగన్వాడీ పోస్టులను అడ్డగోలుగా అమ్మనుకుంటున్నారని ఆరోపించారు. జగనన్న కాలనీలకు కేటాయించిన ఎస్సీల భూములను స్థానిక వైసిపి నాయకుడు అడ్డగోలుగా అన్యాయంగా దోపిడీ చేశారని ఎద్దేవా చేశారు. ఎస్సీల దగ్గర నుంచి తక్కువ ధరకు భూములు కొట్టేశాడన్నారు. ఎస్సీ కాలనీలో దశాబ్దాల క్రితం నుంచి నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ రాక, రేషన్ కార్డులు లేక పెన్షన్లు డినివేయడం వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంచాయతీ నిధులను అడ్డగోలుగా దోపిడీ చేస్తూ కనీసం సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఒక వైసిపి నాయకుడి హయాంలో గ్రామంలో అక్రమ కలప వ్యాపారానికి అడ్డాగా మారిందన్నారు. సచివాలయ సిబ్బంది. బందాలకు మరిగి ప్రభుత్వ పథకాల కోసం – వచ్చే వారి కాళ్లు అరిగేలా సచివాలయం చుట్టూ తిప్పుకుంటుంటున్నారన్నారు. కనీసం ఒక్క రోడ్డు కూడా చేయలేని దుస్థితిలో నాయకులు ఉన్నారన్నారు. అలాగే గ్రామంలో నాటు సారా ఏరువై పాడుతుందన్నారు. వైసీపీ నాయకులు అడ్డగోలుగా గ్రావెల్ ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారని. గ్రామస్థులు పేర్కొంటున్నారని తెలిపారు. వైసీపీ నాయకులకు దమ్ముంటే గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బంగారు నాయుడు, గుడివాడ వర్తిబాబు, నెల్లి మలదండ చిటికెల హరినాథ్, చిటికెల దీన్ని మామిడి నూకరాజు, సుర్గ మేమేష్, చిటికెల నానాజీ, అంకంరెడ్డి అమేష్ –తదితర జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్సు సస్పెండ్ చేసిన తర్వాత వాహనాన్ని నడిపితే పది వేల జరిమానా

మాధవధార, జూన్ 27, ప్రభాతవార్త

డ్రైవింగ్ లైసెన్సు సస్పెండ్ చేసిన తర్వాత కూడా వాహనాన్ని నడిపితే సెక్షన్ 182(1) ప్రకారం రూ.10వేలు జరిమానాతో పాటుగా వాహనాన్ని కూడా సీజు చేస్తామని డి.టి.సి రాజరత్నం తెలిపారు. అలాగే మోటారు వాహన చట్టం 1988 ప్రకారం లైసెన్సు లేని వ్యక్తికీ వాహనాన్ని నడపడానికి ఇచ్చినఎడల వాహన యజామానికి కూడా సెక్షన్ 180 ప్రకారం, రూ.5వేలు జరిమానా, 3 నెలల జైలు శిక్ష లేదా రెండును విధించబడునని అలాగే మోటారు వాహన చట్టం 1988 ప్రకారం లైసెన్సు లేని వ్యక్తికీ వాహనాన్ని నడిపినట్లైతే సెక్షన్ 181 ప్రకారం, రూ.5వేలు జరిమానా, 3 నెలల జైలు శిక్ష లేదా రెండును విధించబడునని మద్యం త్రాగి వాహనాన్ని నడిపి వ్యక్తికి మోటారు వాహన చట్టం 1988 ప్రకారం మొదటి నేరానికి గాను 6 నెలల వరకు జైలు శిక్ష, రూ.10వేలు జరిమానా లేదా రెండును విధించబడునని మరల రెండవ మారు నేరానికి పాల్పడితే రూ.15వేలు జరిమానా, 2సం.లు జైలు శిక్ష లేదా రెండును విధించబడునని మోటారు వాహన తనిఖీ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు.

# ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో వెంపాడకు చోటు

భీమునిపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

ప్రతిష్ఠాత్మక ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో విశాఖ జిల్లా తగరపువలసకి చెందిన వెంపాడ శ్రీనివాస రెడ్డికి స్థానం లభించింది. గత కొన్ని సంవత్సరాలుగా వెంపాడ శ్రీనివాసరెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకిగాను ఆయనకు ఈ గుర్తింపు లభించింది. రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చీఫ్ ఎడిటర్స్ జయిష్ భట్, మహిమా జైన్‌ల చేతుల మీదుగా దీనికి సంబంధించిన ప్రశంసాపత్రం, మెమొంటోలను వెంపాడ శ్రీనివాసరెడ్డికి అందజేశారు. భారతదేశంలో వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ ప్రదర్శించిన వ్యక్తులతో పాటు తనకు కూడా ఈ ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం కలిపించడం పట్ల వెంపాడ శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తన సేవలకు గుర్తింపుగా వచ్చిన ఈ అవార్డ్ తో బాధ్యత మరింత పెరిగిందని, తన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తానని ఆయన చెప్పారు. ఇక్కడకు వచ్చిన వివిధ రంగాల ప్రముఖులతో పరిచయం ఈ అవార్డ్ కన్నా ఎంతో విలువైనదని వెంపాడ అన్నారు. తన సేవలను గుర్తించి ఈ అవార్డ్ కు ఎంపిక చేసిన ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# 4న చలో విజయవాడ గోడ పత్రికల ఆవిష్కరణ

వి.ఆర్.పురం, జూన్ 27, ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం తలపెట్టిన పోరుయాత్ర, మహా పాదయాత్ర ముగింపును పురస్కరించుకొని, జూలై 4న విజయవాడలో జరిగే మహా ధర్న గోడ పత్రికల ను సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. మంగళవారం మండల కేంద్రం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరావు, జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబులు గోడపత్రికలను ఆవిష్కరించి, చలో విజయవాడకు పిలుపునిచ్చారు. మర్లపాటి నాగేశ్వరావు మాట్లాడారు. ఈ నెల 20న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, పాదయాత్ర రథ సారథి వి.శ్రీనివాస్‌రావు సారథ్యంలో ప్రారంభమైన పోలవరం పోరుకేక, పాదయాత్ర ఎటపాక, కూనవరం, చింతూరు, వి.ఆర్ పురం మండలాల్లోని అనేక ముంపు గ్రామాల మీదుగా సాగి 26న సోమవారం ఎస్ఆర్ జిల్లా దాటి పశ్చిమగోదావరి జిల్లాలోకి ప్రవేశించిందన్నారు. గ్రామ గ్రామాన పార్టీలకు అతీతంగా పాదయాత్ర బృందానికి సంఘీభావం తెలిపిన, స్వాగతం పలికిన, సహాయ సహకారాలు అందించి, సహకరించిన ప్రతీ ఒక్కరికీ నాగేశ్వరావు అభినందనలు తెలిపారు. అదే విధంగా జులై 4న విజయవాడలో పాదయాత్ర, మహా పోరుయాత్ర ముగింపును పురస్కరించుకొని జరిగే ధర్నాలో పాల్గొనటానికి ముంపు గ్రామాల నుండి ఇంటికో మనిషి, గ్రామానికో వాహనంతో తరలి వెళ్ళాలని కోరారు. కార్యక్రమంలో ఎ.రాము, సిపిఎం నాయకులు ఎ.రాము, మండల నాయకులు పంకు సత్తిబాబు సోడె మల్లయ్య, సరిహద్దు వెంకన్న, సోలా వినోద్, గోసుల ప్రవీణ్, పి.జీవ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సీనియర్ నాయకుడికి మాజీ మంత్రి కిడారి పరామర్శ

హుకుంపేట/పాడేరు, జూన్ 27, ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బిస్సి లక్ష్మణుడును మంగళవారం అరకు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మంగళవారం బోడవరం వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా మందులు వాడుతూ మీరు త్వరగా కోలుకోవాలని మీ వంతు సహకారం తెలుగుదేశం పార్టీకి ఎంతో అవసరమని ఆయన కోరారు. మీ ఆరోగ్య పరిస్థితులలో ఎటువంటి సహకారం కావాలన్నా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నారని గుర్తు చేస్తూ తప్పక మమ్మల్ని సంప్రదించాలని ఆయన కోరారు. దారుల సర్పంచ్ పాండురంగ స్వామి అరకు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.


# జగనన్న సురక్షపై డిఎల్ పురంలో అధికారులు పర్యటన

నక్కపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పలు గ్రామాల్లో మండల అధికారుల బృందం పర్యటించారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఉప తహశీల్దార్ నీరజ తదితర అధికారులు మండలంలోని డిఎల్ పురం, గునుపూడి గ్రామాల్లో జరుగుచున్న జగనన్న సురక్ష వాలంటీర్ల సర్వే కార్యక్రమం క్షుణ్ణంగా పరిశీలించి స్థానికులతో కార్యక్రమం ఉద్దేశాన్ని తెలియజేశారు. గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఎండిఓ సీతారామరాజు తహశీల్దార్ అంబేద్కర్ కలసి సచివాలయాలలో రికార్డులను పరిశీలించారు. జగనన్న సురక్ష సర్వేకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ అవుతున్నాయా లేదా టోకెన్ ఇస్తున్నారా అనేది క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సర్వేలో సర్పంచ్ కిల్లాడ కృష్ణ, కార్యదర్శి నరసింగరావు, ఇతర కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాపు కార్పొరేషన్ రాష్ట్ర స్థాయి సమావేశంలో డైరెక్టర్ వీసం

నక్కపల్లి, జూన్ 27, ప్రభాతవార్త



విజయవాడలోని రాష్ట్ర కాపు కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ డైరెక్టర్ల సమావేశానికి అనకాపల్లి జిల్లా నుంచి ఆ కార్పొరేషన్ డైరెక్టర్ పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ రాష్ట్ర డైరెక్టర్ వీసం రామకృష్ణ పాల్గొన్నారు. చైర్మన్ వేణుతో కలిసి పలు విషయాలపై చర్చించారు.

# ప్రమాద నివారణకు చర్యలు : ఎస్ఐ.ప్రసాదరావు

ఎస్.రాయవరం, జూన్ 27, ప్రభాతవార్త

నిత్యం వరుస ప్రమాదాలతో ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్న తిమ్మాపురం మేజర్ పంచాయితీ కోనవానిపాలెం జాతీయ రహదారి వద్ద గల కూడలిని జిరాక్ గ్రిల్స్‌తో మూసి వేయిస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ప్రసాద రావు తెలిపారు. నక్కపల్లి ఆసుపత్రి తర్వాత అడ్డరోడ్డు జంక్షన్ వరకు మధ్యలో ఎటువంటి యూ టర్న్ లేకపోవడంతో అప్పట్లో స్థానికుల అభ్యర్థన మేరకు కోనవాని పాలెం జంక్షన్ వద్ద యూ టర్న్ కోసం ఏర్పాటు చేసినప్పటికీ నిత్యం ఇక్కడ ప్రమాదాలు జరుగుతూ అధిక ప్రాణ నష్టం జరుగుతుందని అందువల్ల ప్రమాద నివారణ నిమిత్తం ఈ దారిని జిరాక్ గ్రిల్ తో మూసివేస్తున్నామని ఆయన తెలిపారు. ఇదే రోడ్డులో హెటిరో కంపెనీ ఉద్యోగస్తులు, ఇతరులు యూ టర్న్ లేకపోవడం వల్ల రాంగ్ రూట్ లో తమ వాహనాలతో వస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నివారిస్తామని, నిబంధనలు పాటించనివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# జర్మనీలో స్టాఫ్ నర్సు ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరణ

పాడేరు జూన్ 27,ప్రభాతవార్త

జర్మనీలో స్టాఫ్ నర్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి ఐటిడిఎ పి.వి.అభిషేక్ మంగళవారం తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం పూర్తి చేసిన వారికి జర్మనీలో స్టాఫ్ నర్సులుగా అవకాశం కల్పిస్తారని తెలిపారు. అభ్యర్థులు రెండు సంవత్సరాలు సాధారణ ఆసుపత్రుల్లో అనుభవం కలిగి జర్మన్ భాష నేర్చుకునేందుకు అసక్తి కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు విజయవాడలోని కెఎల్ యూనివర్శిటీలో నిర్వహించే బీ1 స్థాయి వరకు జర్మ యన్ భాష శిక్షణ కోసం ఆన్లైన్ తరగతులకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. విమాన చార్జీలు ఉచితం, వసతి, ఆహారం మొదటి ఆరు నెలలు ఉచితంగా అందజేస్తారు. నెలకు జీతం 1000 యూరోలు, ఇండియ స్క్రీన్ కరెన్సీలో రూ.89 వేలు ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు కాల్ సెంటర్ నంబర్ను 9949927899 సంప్రదించాలని కోరారు. 30వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు.

# లోపాలు లేకుండా భూములు రీసర్వే : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూన్ 27, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావులేకుండా భూముల రీ సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో పాడేరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలోని తహశీల్దార్లకు, మండల సర్వేయర్లకు భూమల రీసర్వేపై ఒక రోజు వర్కుషాపు నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. 9(2) నోటీసులు, 10(2), 11(1) నోటీసులు జారీ చేసి రైతుల నుండి అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. తప్పులు లేకుండా భూముల రీసర్వే ప్రక్రియను ఏవిధంగా చేయాలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయి నిజ నిర్ధారణలో సమర్థవంతగా నిర్వహించాలని చెప్పారు. షెడ్యూలు ప్రకారం సర్వే చేయడానికి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను వివరించారు. వివాదాలకు తావులేకుండా రీ సర్వే చేయాలన్నారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములను కచ్చితంగా గుర్తించాలని చెప్పారు. కొరిలేషన్ స్టేట్‌మెంట్ పక్కాగా సిద్ధం చేయాలని సూచించారు. విలేజ్ సర్వేయర్ లాగిన్, విఆర్ఓ లాగిన్ ఏవిధంగా చేయాలో వివరించారు. మండలంలో ఎంతమేరకు భూముల రీసర్వే జరిగిందో తహశీల్దారులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. రికార్డు ఆఫ్ రైట్సును తయారు చేసే బాధ్యత తహశీల్దారుల పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడం ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ, పి.అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, సర్వే ఇన్‌స్పెక్టర్ ఎస్.నాగేశ్వరరావు, పాడేరు, రంప చోడవరం డివిజన్ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 4న పట్టుబడిన పిడిఎఫ్ బియ్యం వేలం

నక్కపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో సిక్స్ ఏ ద్వారా పట్టుబడిన 665.90 క్వింటాల పిడిఎఫ్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాధికారి ఆధ్వర్యంలో జూలై 4న నక్కపల్లి పౌరసరఫరాల గోదాము వద్ద వేలం వేయుటకు నిర్ణయించమని తహశీల్దార్ అంబేద్కర్ తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన పిడిఎఫ్ బియ్యం వేలంపాటలో పాల్గొనేవారు ముందుగా వచ్చి పరిశీలించుకోవచ్చని, నక్కపల్లి గోదాం వద్ద భద్రపరచమని తెలిపారు. ఈ వేలంపాటకు సంబంధించి ఎండిఓ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, పలు సచివాలయాల్లో నోటీస్ బోర్డ్‌లో అంటించడం జరిగిందని, అవసరమైన వారు 9293508767 నెంబర్‌కు సంప్రదించగలరని పేర్కొన్నారు. ఆయనతోపాటు సిఎస్‌డిటి యాదవ్ ఉన్నారు.

# వర్షపు నీటితో వీధులు

యలమంచిలి, జూన్ 27, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పేట బయ్యారం పులపర్తి గ్రామాలలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షాలకు వీధులన్నీ వర్షపు నీటితో నిండిపోయాయి. వీధిలో సరైన కాలువలు లేకపోవడంతో వర్షము నీరు రోడ్లమీద ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.

# యలమంచిలి మున్సిపాలిటీకి అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఆర్ఎస్ఆర్ గణపతి

యలమంచిలి, జూన్ 27, ప్రభాతవార్త

యలమంచిలి మునిసిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్లను జీవీఎంసీకి బదిలీపై వెళ్లగా జీవీఎంసీ నుంచి అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ఎస్ఆర్ గణపతి రావు యలమంచిలి మున్సిపాలిటీకి నియమించినట్లు అధికారులు తెలియజేశారు. గణపతి రావు త్వరలో యలమంచిలి మున్సిపాలిటీలో విధుల్లో చేరినట్లు తెలిపారు

# సికిల్ సెల్ అనీమియా నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

## ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణ బాబు

అరకులోయ, జూన్ 27, ప్రభాతవార్త

సికిల్ సెల్ అనీమియా నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తిరుమల కృష్ణ బాబు తెలిపారు. మంగళవారం అల్లూరి జిల్లా పర్యటన భాగంగా అరకులోయకు విచ్చేసిన ఆయన ఏపీ వివిపి కమిషనర్ ఏ వెంకటేశ్వరరావు, పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అసుతోస్ శ్రీ వాస్తవ, విశాఖ డిఎం అండ్ హెచ్ వోతో కలిసి స్థానిక ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. దీనిలో భాగంగా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందుతుందా? లేదా? వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయా? వైద్యాధికారుల కొరత ఇతర సమస్యల గురించి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా లేకుండా చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. 2047 నాటికి సికిల్ సెల్ అనీమియాను పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలను తీసుకున్నట్లు చెప్పారు. సికిల్ సెల్ అనీమియా తల్లి, దండ్రుల నుండి వస్తుందని, వచ్చిన తర్వాత దీనిని నిర్మూలించే అవకాశం లేదని, అయితే రాకుండా మాత్రం చేయవచ్చునని ప్రిన్సిపల్ సెక్రెటరీ చెప్పారు. సికిల్ సెల్ అనీమియా ట్రైట్స్ ఉన్నవాళ్ళకి స్క్రీన్ చేసి కార్డులు ఇస్తున్నామని, వీటి ద్వారా సికిల్ సెల్ అనీమియాను రాకుండా అడ్డుకోవచ్చునని తెలిపారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తే భవిష్యత్ తరాల్లో ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. 40 ఏళ్లు లోపు ఉన్న ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా దీర్ఘ కాలిక వ్యాధులను నిర్మించడంలో భాగంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని తెలియజేశారు. ఇది ఇలా ఉండగా ఆసుపత్రులలో వైద్యాధికారులు సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమేనని, వాటిని భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. రిమోట్ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న వైద్య అధికారుల పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఇదివరకు పలుమార్లు నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ, వైద్యాధికారులు మొగ్గు చూపడం లేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని వైద్యాధికారులకు ఇచ్చే వేతనాలు ప్రతినెలా రెండున్నర లక్షలుగా ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇది ఇలా ఉండగా పాడేరులో వచ్చే ఏడాది మెడికల్ కాలేజీ ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కాలేజీలో 750 మంది సిబ్బందిని, 250 మందికి పైగా వైద్యాధికారులను నియమించాల్సి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో మందులు కొడత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలియజేశారు. అనంతరం మండలంలోని లోతేరు విహెచ్‌సి, సుంకరమెట్ట పిహెచ్‌సి, ఇరగాయి సబ్ సెంటర్ లను ప్రిన్సిపల్ సెక్రెటరీ సందర్శించారు. అలాగే పెద్దవలస గ్రామంలో గ్రామస్తులు ఆశ వర్కర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్ రమేష్, పాడేరు డిఎం అండ్ హెచ్ఓ భాష, స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

అరకులోయ జూన్ 27 ప్రభాతవార్త

ఐసిడిఎస్ పరిరక్షించాలని, అంగన్వాడీలు భద్రత కల్పించాలని, కనీస వేతనం ఇవ్వాలని, గ్రాడ్ డ్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 10, 11 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ ముందు చేపట్టబోయే 36 గంటలు ధర్నా కార్యక్రమంను జయప్రదం చేయాలని సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు జన్ని భగత్ రాం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక అంగన్వాడి టీచర్ల వద్దకు వెళ్లి కరపత్రాన్ని పంపిణీ చేస్తూ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాత్రి, పగలు 36 గంటలు కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9సం.లు గడిచినా, అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయలేదని, ఐసిడిఎస్ బడ్జెట్ కుదిస్తున్నారని తెలిపారు. ఐసిడిఎస్ ను నీరు గార్చాలని ఆలోచన బిజెపి ప్రభుత్వానికి ఉందని తెలిపారు. తక్షణమే అంగన్వాడి టీచర్లు హెల్పర్లు, మినీల సమస్యలును పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సుశీల బుద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపలో సమస్యలపై ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆరా

## గడప గడపకు మన ప్రభుత్వంకు ఘన స్వాగతం

అరకులోయ, జూన్ 27, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమును చేపట్టారు. దీనిలో భాగంగా ప్రతి గడపను సందర్శించిన ఎమ్మెల్యే వారి సమస్యలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే కార్యక్రమంలో భాగంగా 380 గడపలను సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఉపయోగాన్ని వివరిస్తూ, సమస్యలపై ఆరా తీశారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా పురవీధులను సందర్శించిన ఎమ్మెల్యేకు అక్కడి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రంజపల్లి ఉషారాణి, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, అరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజరమేష్ బోస్, స్థానిక ఎంపీటీసీ సభ్యులు, ఎల్బి భీమరాజు, అల్లూరి సీతారామరాజు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎల్‌బి కిరణ్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీ సేల్ అధ్యక్షుడు గెద్దం నరసింగరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కడలి నాని, అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి, నగేష్, వార్డు సభ్యులు శివ, దివ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్కవరపుపేటలో జగనన్న సురక్ష కార్యక్రమం

## ప్రభుత్వం ఉచితంగా అందించే 11 సర్వీసులపై అవగాహన కల్పించిన ప్రజా ప్రతినిధులు

గూడెంకొత్తవీధి, జూన్ 28, ప్రభాతవార్త



మండలంలో లక్కవరపుపేట పంచాయితీ కేంద్రంగా స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గృహసారధులతో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 11 సేవల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ బోయిన కుమారి హాజరై ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ పంచాయితీలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలాగా సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు కృషి చేయాలని ఆమె అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ 11 సర్వీసులకు గాను ప్రజలెవరు ఎటువంటి రుసుము చెల్లించక్కర్లేదని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండేలాగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్‌ఓ లోవరాజు మండల కన్వీనర్ కృష్ణమూర్తి, వైఎస్సార్సీపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మామిడికాయల లోడుతో బొలెరో వాహనం బోల్తా.. పలువురికి గాయాలు

## తృటిలో తప్పిన ప్రాణాపాయం.. గాయాలు పాలైన వారికి ఆస్పత్రికి తరలింపు

గూడెంకొత్తవీధి, జూన్ 28, ప్రభాతవార్త

మండలంలోని దామనపల్లి పంచాయితీ కట్టుపల్లి సమీపంలో ఘాట్ వద్ద మామిడి కాయల లోడుతో వెళ్తున్న బొలెరో వ్యాను బోల్తా పడింది. ఈ ఘటనలో తీములబంధ గ్రామానికి చెందిన వడేలి దార ఈశ్వరి తలపై తీవ్ర గాయలవడంతో చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దామనపల్లి, మాడెం గ్రామాల నుండి అమ్మకానికి సేకరించిన మామిడికాయల లోడుతో వస్తూ ఘాటిలో బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపు తప్పి బోల్తా పడడంతో వాహనంలో ప్రయాణిస్తున్న తీములబంధకీ చెందిన 9 మంది కూలీలకు ప్రాణాపాయం తప్పింది. ఒకరికి తీవ్రలు కాగా కాగా మిగతా వారికి చిన్నపాటి గాయాలు ఉండడంతో చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స కోసం తరలించారు. ఘటనలో గాయపడ్డ అర్జున్, చిన్నారావు, రాజమ్మ, హాసిని, సావిత్రి చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# క్రమం తప్పకుండా పిల్లలను పాఠశాలకు పంపించండి

అరకులోయ, జూన్ 27, ప్రభాతవార్త

విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.బాలాజీ అన్నారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హెచ్ఎం బాలాజీ మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని తెలియజేశారు. అలాగే పిల్లలను టీవీ లు, సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలన్నారు. యూనిఫామ్ తప్పకుండా, వేసుకుని రావాలని నిరంతరం తప్పకుండా స్కూల్‌కి వచ్చిన వాళ్ళకే అమ్మ ఒడి పడుతుందని, చెప్పారు. కాగా సమావేశంలో సీఎం సందేశంను చదివి వినిపించారు. ఈ సమావేశంలో పెద్దన్న, అప్పల రాజు, రోజా రమని, మీనా, మాణిక్యం, వ్యాయమ ఉపాధ్యాయులు, పిడి సూరిబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉంది టిడిపి బస్సు యాత్ర : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మాడుగుల, జూన్ 27, ప్రభాతవార్త

తెదేపా నాయకులు మాడుగుల నియోజకవర్గంలో చేసిన బస్సు యాత్ర దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చేశారు. మంగళవారం సాయంత్రం అయన మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో టిడిపి నిర్వహిస్తున్న బస్సు యాత్ర విధానంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల నుంచి అసలు స్పందనయ్యేలేని ఈ యాత్రలో చేసిన చేయకపోయినా ఒకటేనని విమర్శించారు. జనం లేక అద్దె మనుషులను రప్పించుకొని యాత్రలు చేస్తున్నారని విమర్శించారు. యాత్రల పేరుతో అవాస్తవాలను ప్రచారం చేస్తూ వారు గతంలో చేసిన అక్రమ, అన్యాయ పనులను వైసీపీ ప్రభుత్వానికి ఆపాదించడం విడ్డూరంగా ఉందని. టిడిపి వారి దుష్ప్రచారాలు ప్రజల నమ్మే పరిస్థితులు లేరని అందుకే యాత్రలకు స్పందన కరువవుతుందని చెప్పారు. అసలు ఇసుక దోపిడీచేసి, మట్టిని అమ్ముకున్న చరిత్రకు చిరునామా చింతమనేని ప్రభాకర్. గతంలో మహిళా అధికారినిపై ప్రవర్తించిన తీరే సాక్ష్యమన్నారు. తెలుగుదేశం పాలనకు ఇదొక నిదర్శనం అన్నారు. సొంత మీడియాను ఉపయోగించి అవాస్తవాలను వాస్తవాలుగా చూపించడం మీకే చెల్లిందన్నారు. ఎంత గగ్గోలు పెట్టి గ్రామాల్లో తిరిగిన ఒక్క మనిషి కూడా మీ సభకు రావడం లేదు. రాష్ట్రంలో రాజకీయ భవిష్యత్తు లేని పార్టీ టిడిపి అని ప్రజలు గ్రహించారన్నారు మండలాల్లో చేసిన యాత్ర చూసి దేశం పార్టీ కార్యకర్తలు సిగ్గుతో తలదించుకున్నారనీ వ్యాఖ్యానించారు. సొంత పార్టీ నేతలే బస్సు యాత్రలో ప్రయాణిస్తూ మాడుగుల రోడ్లు అభివృద్ధిని చూసి నివ్వెరపోయారనీ చెబుతూ సంవత్సరాల తరబడి పరిపాలన చేసి తారక రామ రిజర్వాయర్ పూర్తి చేయకుండా ఏం చేశారని ప్రశ్నించారు. రోల్డ్ గోల్డ్ డ్రామానాయుడు ఇకనైనా అవాస్తవాలు మాట్లాడటం మానుకోవాలని సూచన చేశారు. ఎక్కడికక్కడ అసంపూర్ణ కట్టడాలతో మచ్చుకైనా అభివృద్ధి చేయని గత పాలకులు చేసిన పనులు గుర్తు చేసుకుని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మాడుగుల నియోజకవర్గంలో సుమారు రూ.190 కోట్లు ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేశామని తెలిపారు. అంగన్వాడి పిల్లలు, పాఠశాల విద్యార్థులు సీఎం జగన్ విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులను స్వాగతిస్తున్నారని చెప్పారు. ప్రతిక్షణం ప్రజలకు మరింత మంచి చేయాలని ఆలోచనతో నేటి కన్నా రేపు మరింత బాగుండాలని ఆలోచన చేసే నిత్య కృషివలుడు సీఎం జగన్ అని కొనియాడారు. సురక్ష పథకం ద్వారా గ్రామంలోని సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు ఎంతో సేవ చేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి అధికారం విషయానికి వస్తే నక్కకు నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందని మంత్రి తెలిపారు. 2024లో మళ్లీ సీఎం జగన్ రావాలని ప్రజల ఆకాంక్షిస్తున్నారని, ప్రతిగడపలోను ఆనందం, ముఖాల్లో సంతోషం జగన్ వల్లే సాధ్యమని, ఇచ్చిన హామీలు మాట తప్పకుండా నెరవేర్చిన ప్రభుత్వం వైసిపి కాబట్టే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి గతంలో వచ్చిన సీట్లు కూడా రావని, ఆ పార్టీ నామ రూపాలు లేకుండా పోతుంది అని వ్యాఖ్యానించారు. నిజంగా జగన్ ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత ఉంటే టిడిపి చేపట్టియాత్రలకు స్వచ్ఛందంగా తరలివస్తారని, కానీ తెలుగుదేశం వారు పిలిచిన జనం రాలేదంటే ప్రభుత్వంపై ఎంత నమ్మకం ఉందో ఊహించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులుటి వి రాజారాం, గ్రామ సర్పంచ్ కళావతి, ఎం కోడూరు సర్పంచ్ గోల్లవిల్లి సంజీవ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తాచెరు పాపం టిడిపిదే


## 14 ఏళ్ల పాలనలో ఏం చేశారు -దేశం నేతలు తీరుపై మండిపడ్డ బూడి

మాడుగుల, జూన్ 27, ప్రభాతవార్త

మాడుగుల ప్రాంత భూములకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో మాడుగుల మండలం తాటిపర్తి వద్ద ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు చేపట్టిన తాచెరు అనబడే తారకరామ రిజర్వాయర్ పనులు నేటికీ ముందుకు సాగలేదని ఇందుకు తెలుగుదేశం పార్టీ బాధ్యత వహించాలని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. బస్సు యాత్ర పేరుతో జలాశయం సందర్శించి వైసిపి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న దేశం నాయకులు తమ అధినాయకుని పేరుమీద నిర్మించుకుంటున్న జలాశయాన్ని గాలికి వదిలిపెట్టి ఆంధ్రుల ముద్దుబిడ్డగా పిలుచుకునే ఎన్.టి.రామారావు ఆత్మకు క్షోబా పెట్టారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఈ జలాశయం పూర్తి చేసేందుకు 21 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని చెప్పినాయన, 14 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఈ జలాశయం కోసం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. బస్సు యాత్రలో పాల్గొన్న నాయకులు గతంలో మంత్రులుగా ఎమ్మెల్యేలుగా పనిచేశారని మరి ఆనాడు ఈ తెలివి ఎక్కడికి వెళ్లిందని ప్రశ్నించారు. నిజంగా మాడుగుల రైతుల మీద, తమ నాయకుని పేరు మీద నిర్మిస్తున్న జలాశయంపై అభిమానం ఉంటే ఈపాటికి పూర్తి చేసి ఉండేవారిని మరి ఎందుకు చేయలేదో ఆత్మ వంచన చేసుకోవాలని సలహా ఇచ్చారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ఈ జలాశయాన్ని తాము పూర్తి చేస్తామని దేశం నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడే ఏమి చేయలేని వారు రేపు తమ పార్టీ అధికారంలోకి వస్తుందని కలలుగంటున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే జలాశయం పూర్తి చేస్తామని చెప్పడంలో అర్థం లేదని ఈ విధంగా రైతులను మరోసారి మోసం చేయాలని మభ్య పెట్టాలని చూస్తున్నారని మంత్రి అన్నారు. ఈ జలాశయం పూర్తి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. ఇకనైనా ప్రజలను మభ్యపెట్టే మాటలు కట్టపెట్టాలని దేశం నాయకులకు హితవు పలికారు.

# రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన డిప్యూటీ సీఎం

నక్కపల్లి, జూన్ 27, ప్రభాతవార్త



రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు తూ చా తప్పకుండా పాటించాలని, మంత్రి ముత్యాల నాయుడు అధికారులకు నియోజకవర్గ పరిధిలో చీడికాడ నుండి కొండవీధి వరకు రూ.2.20 కోట్లతో నిర్మిస్తున్న మూడున్నర కిలోమీటర్ల పొడవైన తారు రోడ్డు నిర్మాణ పనులను పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి మంగళూరు పరిశీలించారు. ప్రజలకు అందించే మౌలిక సదుపా యాలలో రోడ్ల నిర్మాణం ద్వారా వారికి అనువుగా ఉండాలని, ప్రజలకు సులువైన మార్గాలను నాణ్యంగా అందించాలని అధికారులకు సూచన చేశారు. సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.

# ఎం.కోడూరులో తల్లిదండ్రుల సమావేశం

మాడుగుల, జూన్ 27, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం.కోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ఇస్తున్న పథకాల గురించి పాఠశాల చైర్మన్ కే.అన్నపూర్ణ వివరించారు. చదువులలోనే కాదు ఆటపాటలలో కూడా విద్యార్థిని విద్యార్థులు రాణించాలని ప్రతి ఒక్కరికి ఏదో ఒక టాలెంట్ ఉంటుంది వాటిని ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు స్కూల్ చైర్మన్ వివరించారు. మన స్కూల్ పిల్లలు ఆడుకునేందుకు ఆటస్థలం లేదు మాకు ఆటస్థలం కావాలని స్కూలు పిల్లలు అందరూ అడుగుతున్నారు కాబట్టి స్కూల్ పక్కన ఉన్న చెరువులో ఒక 100 సెంట్లు కావాలని అడిగితే దానికోసం ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నారని పిల్లలందరి భవిష్యత్తుతో ఆటలు ఆడుకోవద్దని ఆమె చెప్పారు. మాకు ఆట స్థలం ఇవ్వకపోతే ధర్నా చేయడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నాము ప్రతిపక్షాలు అడ్డుపడితే చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని ఆమె చెప్పారు. మన బడి పిల్లలకు న్యాయం జరగాలి. మాకు ఆట స్థలం కావాలనీ ఇందుకు గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు సహకరించాల కోరారు.

## గాజువాకలో ప్రారంభమైన టీడీపీ బస్సు యాత్ర

### మాజీ మంత్రి గంటా శ్రీనివాస్, బండారు,



విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

గాజువాకలో టీడీపీ బస్సు యాత్ర మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. అనంతరం గాజువాక బహిరంగ సభలో మాజీ మంత్రులు బండారు సత్యనారాయణ మూర్తి, గంటా శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, పీలా గోవింద్ తదితరులు బస్సు యాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజల కోసం టోల్‌గేట్ తీయించాను. మామూళ్ల కోసం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మళ్లీ టోల్ గేట్ లు పెట్టించారని తెలిపారు. హౌస్ కమిటీకి సంబంధించి టీడీపీ హయాంలో బాధితులకు పట్టాలు ఇచ్చాం అని వివరించారు. వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత వాటిని ప్రక్కన బెట్టి నాలుగేళ్ళ తర్వాత వైసీపీ వాళ్ళు పట్టాలిచ్చారు అని విమర్శించారు. గంగవరం నిర్వాసితుల సమస్య పరిష్కరించకపోవడంతో బాధితులు ప్రతి రోజూ ఆందోళన చేస్తున్నారని అన్నారు. అనంతరం మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఒక్క చాన్స్ అంటే ప్రజలు నమ్మి మోసపోయారు అని నాలుగేళ్ల జగన్ పాలనలో ప్రజలు నరకం చవి చూసారు. జగన్‌కు ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్స్ అయిపోయిందన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించారు అని వివరించారు. టీడీపీ మానిఫెస్టోతో వైసీపీకి వణుకుపుడుతుందన్నారు. టీడీపీ మానిఫెస్టో ప్రజల గుండె చప్పుడు అని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పల్లా శ్రీనివాస్ ప్రాణ త్యాగానికి సిద్ధమయ్యారు. తొమ్మిది రోజుల పాటు పల్లా ఆమరణ నిరాహారదీక్ష చేశారు అని గుర్తు చేశారు. చంద్రబాబు కోరికపై దీక్ష విరమించారు అని గాజువాకలో పల్లా శ్రీనివాస్ ని ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారు అని ధీమా వ్యక్తం చేశారు.



## గురుపౌర్ణమి వేడుకలకు ఆహ్వాన పత్రాలు అందజేసిన శిరిడి సాయి మందిర సభ్యులు



అగనంపూడి, జూన్ 27, ప్రభాతవార్త

జూలై మూడో తేదీ నాడు గురుపౌర్ణమి వేడుకలు పురస్కరించుకొని జిల్లాలో ఉన్న ప్రముఖ నాయకులకు వ్యాపారవేత్తలకు అగనంపూడి శిరిడి సాయి మందిర అధ్యక్షులు కొయ్య వెంకటరమణారెడ్డి కార్యదర్శి ధర్మాల వ్యాస శర్మ సభ్యులు పిఎస్ రాజు పి సత్యనారాయణ కలిసి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు స్వగృహంలో సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి సాదరంగా రమ్మని ఆహ్వాన పత్రం అందజేశారు ప్రముఖ వ్యాపారవేత్త ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు వారి కార్యాలయంలో వారి తనయుడు ముత్యాల సతీష్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. జూలై మూడో తేదీ నాడు ఉదయం స్వామివారికి సుప్రభాతంతో మేలుకొలుపు అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలియజేశారు అలాగే మధ్యాహ్నం 12గంటలకు ఆలయ ప్రాంగణంలో సుమారు ఆరు వేలమందికి అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## జగన్నాథ స్వామి కృష్ణావతారంలో భక్తులకు దర్శనం


అగనంపూడి , జూన్ 27, ప్రభాతవార్త



శ్రీ జగన్నాథ స్వామి రథోత్సవ సందర్భంగా అగనంపూడి లో కొలువై ఉన్న శ్రీస్వామి వారు కృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళల విష్ణు సహస్ర పారాయణం, సీతారామాంజనేయ భజన మండలి దానబోయినపాలెం వారిచే భజన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ జేదిపోతుల సోమునాయుడు ఆలయ ధర్మకర్తల గెద్దాడ సత్యవతి వంతల దేవరాజు, పొడియం సనా ప్రసన్నమ్మ గొర్ల శ్రీనుబాబు, విశిష్ఠ ప్రజలు పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గురుమోహన్, త్రినాథ్, మాజీ చైర్మన్ వెంకటరావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో బస్సు యాత్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

### మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



అనకాపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహానాడులో విడుదల చేసిన మినీ మేనిఫెస్టో ప్రజల చెంతకు చేరడానికి అనకాపల్లి జిల్లాలో బస్సు యాత్రను నేడు ప్రవేశం , పాయకరావుపేట,యలమంచిలి, చోడవరం, మాడుగుల నియోజకవర్గాలలో పాదయాత్ర స్ట్రీట్ మీటింగులు బహిరంగ సభలు నిర్వహించిన సమావేశాలకు ప్రజల నుంచి విశేషమైన ఆదరణ లభించిందని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీష్ మంగళవారం పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆనందాన్ని వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పంచభూతాల్ని సైతం వదిలిపెట్టకుండా అధికారులు అండదండలతో అధికార మదంతో ఇసుక గ్రావెల్, కంకర, ప్రకృతివనరులను అన్ని విధాల దోచుకు తింటున్నారని ఈ దోపి దందాలతో వైసీపీ వర్గ పోరు పెరిగిపోయి వారు పార్టీ సమావేశంలో కౌన్సిల్ కార్పొరేషన్ మండల, పంచాయతీ సమావేశంలో కొంతమంది అభివృద్ధి కోసం కొంతమంది దోపిడీల్లో వాటాల కోసం బహిరంగంగా విమర్శించుకోవడం ప్రజలు హర్షించు పట్టి ప్రతి గ్రామంలోనూ స్వాగతించారని ప్రభుత్వ వ్యతిరేక విధానాలు పెరిగిన కరెంటు చార్జీలు ఆర్టీసీ బస్సు రేట్లు పెట్రోల్, డీజిల్ గా గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు కొనుగోలు చేయలేకపోతున్నామని ఆర్జించారు ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఇచ్చిన గౌరవం పన్నుల రూపంలో మా నుండి లాగేది కొండంతని అసలు సంక్షేమ కార్యక్రమాలు అమలు కాని కుటుంబాలు మాకేంటి ఈ పన్నులు బాధలు ఏంటని ప్రశ్నిస్తున్నారని ఈ వ్యవస్థతో వ్యవసాయం మానుకోవడమే మంచిది అని రైతుల దీనస్థితిలో ఉన్నామని ఇటువంటి పరిస్థితి ఏ ప్రభుత్వంలో చూడలేదని బస్సు యాత్రలో అనేక చోట్ల వ్యక్త పరిచారని తెలిపారు. ఏ గ్రామం చూసిన రోడ్లు లేక గోతులతో కాలువలో నీరు లేక నిరంతరం కరెంట్ లేకపోవడం గృహ నిర్మాణం పక్కా బిల్లులు పెట్టారు. ఇన్ని నిబంధనలు పెట్టి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారని ఏ గ్రామం చూసిన ఏమండి గర్వకారణం ఆర్తనాదాలు వైసీపీకి శాపనార్థాలు పెడుతూ చంద్రబాబు రాకకోసం గంపెడు ఆశతో ఆటు సంక్షేమం ఇటు అభివృద్ధి చేస్తారని నమ్మకంతో ప్రజలు ఎదురుచూస్తున్నారని నాగజగదీష్ అన్నారు. బస్సు యాత్రను విజయవంతం చేసిన నియోజకవర్గం ఇన్‌చార్జులకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు అభినందనలు తెలియజేశారు.

## శ్రావ్యంగా ఆలపించిన సినీ గీతాలు

జగదాంబ,జూన్26,ప్రభాతవార్త



'పాటే మీ-మా ప్రాణం' సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో గాయకులు ఎస్పీబాలు,సంగీత దర్శకులు జెవిరాఘవులుచిత్రగీతాలతో ప్రత్యేక సినీ సంగీత విభావరి నిర్వహించారు. గాయకులు వాగులపల్లి వెంకటేశ్వరరావు, మనువల్లి, వెంకటేష్‌మాస్టర్, వర్మపూర్ణచంద్రరావు, బొమ్మిడిసత్యనారాయణ,మాధురి, జగదీశ్‌కుమార్, గౌరి, జయరావ్,జాన్సీన్,వివిఎన్ మూర్తి, పూర్ణ, పార్థసారధి, సూర్యకుమారి తదితరులు పలు సినీ గీతాలు శ్రావ్యంగా ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ముందుగా విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి చెన్నాప్రగడమలరావు జ్యోతిప్రజ్వలన చేసారు.కార్యక్రమంలో నాటక కళాపరిషత్ కార్యదర్శి వర్రె నాంచారయ్య, రంగస్థల నటదర్శకుడు పి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిప్రదక్షిణ రోడ్డు అభివృద్ధి పనులు పర్యవేక్షించిన గంకల కవితఅప్పారావు

జగదాంబ,జూన్26,ప్రభాతవార్త



వచ్చేనెల 2వ తేదీన సింహాచలం గిరిప్రదక్షిణసందర్భంగా శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామి గిరి ప్రదక్షిణ వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా 48వ వార్డులో గల లాల్ బహదూర్‌నగర్, శ్రీనివాస్‌నగర్ ప్రాంతాలను కలుపుకొని ఉన్న రోడ్డులో అభివృద్ధి చేస్తున్న నూతన రోడ్డుపనులు, పారిశుధ్య పనులు, చెట్లకొమ్మలు తొలగింపు పనులలో 48వ వార్డుకార్పొరేటర్, జీవిఎంసి భారతీయ జనతాపార్టీ ఫ్లోర్‌లీడర్ గంకలకవిత అప్పారావు మంగళవారం నాడు నేరుగా పనులలో పాల్గొని అభివృద్ధి పనులలో భాగస్వామి అయి జీవిఎంసి సిబ్బందితో కలిసి గిరి ప్రదక్షిణ ప్రధాన రహదారిలో జీవిఎంసి హార్టికల్చర్ సిబ్బందితో పాల్గొని చెట్టుకొమ్మలు తొలగింపు చర్యలు చేపట్టి తొలగించిన చెట్టుకొమ్మలను లారీల్లో తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంకల అప్పారావుకవిత మాట్లాడుతూ శ్రీవరాహలక్ష్మీనరసింహస్వామి గిరిప్రదక్షిణకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చేభక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జీవిఎంసి నిధుల నుండి సుమారు 448.43 లక్షల వ్యయంతో గిరి ప్రదక్షిణ రోడ్డును అభివృద్ధిపరిచేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. భక్తులకు ఇబ్బంది కల్గకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు వంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా సేవలందించే నగర అభివృద్ధికి సహకరించాలనిపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జీవిఎంసి సిబ్బంది, గంకల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 30న గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చైతన్య రథయాత్ర ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త



మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మంగళవారం భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈనెల 30వ తారీఖున నిర్వహించుటకు మంగళవారం సాయంత్రం విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సు యాత్ర రూట్ కార్యక్రమం నిర్వహించుటకు ఏర్పాట్లు గూర్చి చర్చించారు. ఈసందర్భంగా శాషనసభ్యులు గంటా శ్రీనివాసరావుమాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు నియోజకవర్గం ఇన్సార్జి విజయబాబు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ పెక్రటరీ కొయిలాడ వెంకటేష్, అక్కిరెడ్డి జగదీష్ బర్ల బాలకృష్ణ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి బొడ్డుపల్లి లలిత, జాన్ శెట్టి మోహన్‌దాస్, పార్లమెంటరీ పార్టీ తెలుగు మహిళా కార్యదర్శి సౌజన్య నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు తొట శ్రీదేవి , నియోజకవర్గం బిసిసెల్ ప్రెసిడెంట్ కోలా రారామారావు తదితరులు పాల్గొన్నారు.

## మెషిన్ లెర్నింగ్‌పై గీతం ఎఫ్‌డిపి

రుషికొండ, జూన్ 27, ప్రభాతవార్త

మెషిన్ లెర్నింగ్‌పై అధ్యాపకులకు పరిశోధకులకు అవగాహన కల్పించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంగళవారం ప్రారంభంమైంది. ఐఐటి గౌహతితో కలిసి నిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణా కర్ణాటక రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐఐటీ గౌహతి ప్రొఫెసర్ డాక్టర్ గౌరవ త్రివేధి విఎల్‌ఎస్ఐ కంప్యూటర్ రంగాలలో మెషిన్ లెర్నింగ్ కు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. ఇంజనీరింగ్ డీన్ ప్రొపెసర్ సి విజయశేఖర్ మాట్లాడుతై ఇమేజ్ ప్రొసెసింగ్‌లో మెషిన్ లెర్నింగ్ ప్రాధాన్యత పెరుగుతోందని తెలిపారు. ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జె బి సెవెన్త్‌లైన్, కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## బైపాస్ సర్జరీ రోగికి రూ.30వేలు సిఎం సహాయనిధి అందచేసిన ఎమ్మెల్యే వాసుపల్లి



జగదాంబ,జూన్26,ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో గల 27వ వార్డు అశోక్‌నగర్, ఆశీలుమెట్ట ఏరియాలో నివసించే ఈతలపాక ప్రసాద్ గత కొన్ని నెలల క్రితం గుండెకు బైపాస్ సర్జరీ ప్రైవేట్ హాస్పిటల్‌లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం పొందినప్పటికి కొన్ని రోజులతర్వాత ఇన్‌ఫెక్షన్ అవ్వడం వలన వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో లేకపోవడం వల్ల డబ్బులు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్నామని ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు తెలియచేయడంతో వెంటనే స్పందించిన వాసుపల్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి సిఎం సహాయనిధి ద్వారా ఖర్చు పెట్టిన డబ్బులకు సిఎం రిలీఫ్ ఫండ్ రూ.30,000 మంజూరుచేయించి మంగళవారం వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి సిఎం సహాయనిధి చెక్కును అందచేసారు. రెండు నెలల క్రితం కూడా మందులకోసం డబ్బులు అవసరం అని కోరగానే తన సొంత నిధుల నుండి రూ3 వేలు ఆర్థిక సహాయం అందచేసారు. ఈ సందర్భంగా సిఎం సహాయనిది నుండి ఆర్థికంగా లబ్ధిపొందినవారుసిఎం జగన్‌కు, ఎమ్మెల్యే వాసుపల్లికి రుణపడి ఉంటామని వైసిపి పార్టీ అభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 27వవార్డు ప్రెసిడెంట్ నీలాపు స్వేవ్వరరెడ్డి,చ జెసిఎస్ ఇన్‌చార్జ్ కర్రి నీలకంఠం, బొడ్డేటి ప్రసాద్, ఈతలపాక విజయ్, మధు, అనీల్, అజయ్ రెడ్డి, రామరాజు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రద్దుచేసిన ఎస్సీల పథకాలు పునరుద్దరించాలని సిఎంకు చెప్పండి

జగదాంబ,జూన్ 26,ప్రభాతవార్త



రద్దుచేసిన ఎస్సీల ఫథకాలను పునరుద్దరించాలనే మా గోడును ముఖ్యమంత్రికి చెప్పాలని కోరుతూ పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌ను విదసం ఐక్యవేదిక నాయకులు విజ్ఞప్తిచేసారు. గతంనుండి అమలులో ఉన్న 20కిపైగా ఎస్సీ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దుచేసిందని వాటినిపునరుద్దరించాలన్న ఎస్సీల గోడును ముఖ్యమంత్రి వినిపించాలని విదసం ఐక్యవేదిక నాయకులు ఎమ్మెల్యే అదీప్ రాజును కోరారు. గడప గడపకు ప్రభుత్వం క్యాక్రమంలో భాగంగా ఈ రోజు దేవపాత్రుని పాలెం సాయినగర్‌కాలనీ వచ్చిన ఎమ్మెల్యేని ఐక్యవేదిక కనీ వ్వనర్ బూసి వెంకట్రావు నేతృత్వంలో కలిసి ఆయన రద్దయిన పథకాలు జాబితా అందచేసారు. ఈ సందర్భంగా బూసి వెంకటరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మీ ఎస్సీ వారి తలుపుతట్టి ఎస్సీ కార్పొరేషన్ నుండి మీకు ఏమైనా రుణాలు అందాయా, పిజి చదివే విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌ఎంట్ మంజూరు అయ్యిందా అని అడిగితే ప్రభుత్వంపైఎస్సీల మనోగతం మీకు తెలుస్తుందని, బెస్ట్ ఎవైలబుల్ స్కూల్ను ఎత్తివేసారని, కేంద్రం ఇచ్చే ఎన్ఎస్ఎఫ్‌డిసి రుణాలు సైతం మాకు దక్కని దుస్థితి ఎలకొందని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే అదీప్‌రాజు స్పందిస్తూ మీ సమస్యలు ఎమ్మెల్యే లెటర్‌హెడ్‌పై త్రాపూర్వకంగా సిఎం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాలా భాస్కరరావు, కాట్రు జన్‌కెనడి, బూసి పరమేశ్వరి, ఎమ.రాధాకృష్ణ, మూరమహేష్, డి.నరేష్, తొట్లనాగరాజు,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చేతివృత్తి, చేనేత కళాకారులకు ప్రజలు చేయూతనివ్వాలి



### నాబార్డ్ ఛీఫ్ జనరల్ మేనేజర్ గోపాల్

జగదాంబ,జూన్ 26,ప్రభాతవార్త


చేతివృత్తి,చేనేత కళాకారులకుప్రజలు చేయూత ఇవ్వాలని నాబార్డు ఆంధ్రప్రదేశ్ ఛీఫ్‌జనరల్ మేనేజర్ ఎం.ఆర్ గోపాల్ కోరారు. ఈ మేరకునగరంలోని ఒకషాపింగ్‌మాల్‌లో నాబార్డు సహకారంతో నేస్తం సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నేస్తం చేతివృత్తుల, చేనేతలు ప్రదర్శనను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ ప్రదర్శన, అమ్మకాలు జూలై 12 వరకు ఉంటుందని తెలిపారు. ప్రజలు చేతి వృత్తి ఉత్పత్తులు,చేనేతలు కొనుగోలుచేయడం ద్వారా కళాకారులకు చేయూత ఇచ్చినట్టు అవుతుందన్నారు. ఇక్కడి వ్యాపారులు కూడా ఈ ప్రదర్శనలో స్టాళ్ళు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇకక్కడిస్టాల్స్‌లో అందుబాటులో ఉంచిన పలు రకాల చేతివృత్తి ఉత్పత్తులు, చేనేతలు ఇట్టే ఆకట్టుకుంటాయన్నారు. పలు స్టాల్స్ వద్దకొనుగోలుదారుల సందడి నెలకొంది.ఈ కార క్రమంలో నాబార్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ కెవిఎస్.ప్రసాదవు, ఎడిఎం సమంతకుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీళ్ళు మారరు...

### 23 మంది మందుబాబులకు జైలు -మత్తులో వాహనాలు నడిపి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు: సీపీ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)






తాగి వాహనాలు నడపొద్దురా బాబూ అంటు చెవిన ఇల్లు కట్టుకుని పోరుతున్నా మందుబాబులు మాత్రం ఎంతమాత్రం వినటంలేదు. రోజు చెక్కింగ్‌లలో పట్టుబడటం. ఫైన్ కట్టటం మళ్లీ అదేపని. కానీ విశాఖ నగర పోలీసులు వారిని అంతటితో వదలటం లేదు. మందు కొట్టి బండి నడిపిన వారికి జైలు శిక్ష ఖరారు చేసి ఊచలు లెక్కబెట్టిస్తున్నారు. విశాఖ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసులు అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నారు. జరుగుతున్న ప్రమాదాల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వలనే అధికంగా జరుగుతున్నట్టు గుర్తించడంతో పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు పోలీసులు గ్రంక్ అండ్ డ్రైవ్‌లను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ తాగి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై క్రమం తప్పకుండా కేసులు నమోదు చేస్తున్న విషయం కూడా విధితమే. తాజాగా డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరిచారు. ఈ నేపథ్యంలో విశాఖ సెకండ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ 23మంది మందుబాబులకు రెండు రోజులు జైలు శిక్ష విధించారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడినచో జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని, కావునా డ్రంకెన్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని విశాఖ ప్రజలకు ఈ సందర్భంగా పోలీసులు విజ్ఞప్తి చేశారు. కావున తాగి డ్రైవ్ చేయడం వలన ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తుందని, కుటుంబ సభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందన్నారు. వాహనములు నడిపేటప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ జైలు శిక్షల ద్వారా భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నగర పోలీసులు విజ్ఞప్తి చేసారు.

## కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌తో విజయసాయిరెడ్డి భేటీ

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈమేరకు రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. అనంతరం కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిమను ఆమెకు అందజేశారు.

## మా ఊరు ఆపద్బాంధవుడు మా అన్న- మా బూడన్న...

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

గ్రామ సమస్యలు చెప్పడమే తరువాయి స్పందన కన్నా వేగంగా స్పందించడం.. లంకవానిపాలెం గ్రామంలో ఉన్న ఇండ్ల భూములకు ఎల్‌పిలు ఇప్పించమని లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ అయినటువంటి వేచలపు దొరబాబు ఎంపీటీసీ లెక్కల గోపి, మన రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. వెంటనే మంత్రి స్పందించి లంకవానిపాలెం గ్రామంలో ఉన్నటువంటి ఇండ్ల స్థల భూములకు ఎల్‌పిలు జారీ చేయవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా లంకవానిపాలెం గ్రామంలో ఉన్నటువంటి ఇండ్ల స్థల భూములకు ఎల్‌పిలు జారీ చేయవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు ఎంపీటీసీ గోపి మాట్లాడుతూ గ్రామసమస్యలు చెప్పడమే తరువాయి స్పందించి వాటికి వెంటనే పరిష్కారం చూపే నాయకుడు మనకు దొరకడం మన అదృష్టమని ఇలాంటి నాయకుడు మన నియోజకవర్గానికి మన రాష్ట్రానికి చాలా అవసరమని దొరబాబు అన్నారు. గ్రామ ప్రజలు కూడా మిస్టర్‌కి చాలా రుణపడి ఉంటామని మా గ్రామానికి ఏ సమస్య వచ్చిన వెంటనే మినిస్టర్ స్పందించి అపద భ్రంవుడు లా ఆదుకుంటారని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు అలాగే మన గ్రామ సర్పంచ్‌తో పాటు మన ఎంపీటీసీ నెక్కల గోపి, ఇతర నాయకులు, మనకు దొరకడం మన అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు.

## టిడిపి బస్సు యాత్ర, విధానం చెడిన యాత్ర

5వ పేజీ తరువాయి

ప్రభుత్వానికి ఆపాదిచడం విడ్డూరంగా ఉందని ఇసుక దోపిడీచేసి, మట్టిని అమ్ముకున్న చరిత్రకు చిరునామా చింతమనేని ప్రభాకర్ అని అది గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. గతంలో మహిళా అధికారిని పై నీచ ప్రవర్తించిన తీరే సాక్ష్యం అని మీడియాకు వివరించారు. సొంత మీడియాను ఉపయోగించి అవాస్తవాలను వాస్తవాలుగా చూపించడం టీడీపీ నాయకులకే చెల్లుతుందన్నారు. ఎంత గగ్గోలు పెట్టిన గ్రామాల్లో తిరిగిన ఒక్క మనిషి కూడా మీ సభకు రావడంలేదని తెలిపారు. రాష్ట్రంలో రాజకీయ భవిష్యత్తు లేని పార్టీ ఏదైన వుంటంటే అది తెలుగుదేశం పార్టీ అని అన్నారు.మండలాల్లో చేసిన యాత్ర చూసి దేశం పార్టీ కార్యకర్తలు సిగ్గుతో తలదించుకున్నారు. సొంత పార్టీ నేతలే బస్సు యాత్రలో ప్రయాణిస్తూ మాడుగల రోడ్లు అభివృద్ధిని చూసి నివ్వెరపోయారు. సంవత్సరాలు తరబడి పరిపాలన చేసి తారక రామ రిజర్వాయర్ పూర్తి చేయకుండా గాడిదలు కాసారా అని ఎద్దేవా చేశారు. రోల్డ్ గోల్డ్ నాయుడు ఇకనైనా అవాస్తవాలు మాట్లడటం మానుకోవాలని సూచన చేశారు ఎక్కడికక్కడ అసంపూర్ణ కట్టడాలతో మచ్చుకైనా అభివృద్ధ చేయని గత పాలకులు చేసిన పనులు గుర్తు చేసుకుని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మాడుగుల నియోజకవర్గంలో సుమారు 190 కోట్ల రూపాయలు ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేశామని తెలిపారు. అంగన్వాడీ పిల్లలు, పాఠశాల విద్యార్థులు సీఎం జగన్ విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులను స్వాగతిస్తున్నారని ప్రతిక్షణం ప్రజలకు మరింత మంచి చేయాలని ఆలోచనలతో నేటి కన్నా రేపు మరింత బాగుండాలని ఆలోచన చేసే నిత్య కృషి వలుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. సురక్ష పథకం ద్వారా గ్రామంలోని సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కరం కొరకు ఎంతో సేవ చేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశ పార్టీకి అధికారం విషయానికి వస్తే నక్కకు నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందని మంత్రి తెలిపారు. 2024లో మళ్ళీ సీఎం జగన్మోహన్‌రెడ్డి రావాలని ప్రజల ఆకాంక్షిస్తున్నారని ప్రతిగడపలోనూ ఆనందం ముఖాల్లో సంతోషం జగన్ వల్లే సాధ్యమని ఇచ్చిన హామీలు మాట తప్పకుండా నెరవేర్చిన ప్రభుత్వం వైసీపీ కాబట్టే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మండలం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు రాజారాం, నాయకులు, గొల్లివిల్లి సంజీవ్, కళావతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ అవతారంలో జగన్నాథుడు

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

స్థానిక టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాథస్వామి వారి రథయాత్ర మహోత్సవాలలో భాగంగా మంగళవారం జగన్నాథస్వామి శ్రీరాముని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా స్వామికి నాద స్వరం, నిత్య పూజ, లలిత సహస్ర నామార్చన మేలుకోలుపు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీరామచంద్ర స్వామి దేవస్థానం రామతీర్థం ఈఓ బిహెచ్ విఎస్ఎన్ కిశోర్ కుమార్ స్థానాచార్యులు నరసింహాచార్యులు రామావతరం గావించిన జగన్నాథునికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఫెస్టివల్ ఆఫీసర్ కె శిరీష పర్యవేక్షణలో జగన్నాథ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి రాజగోపాలరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ప్రధాన అర్చకుడు జగన్నాదాచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరుగుతున్నాయి బుధవారం స్వామి వారు శ్రీకృష్ణ అవతారంలో దర్శనమిస్తారు.

## 92వ వార్డులో పర్యటించిన జివిఎంసి కమిషనర్ సాయిశ్రీకాంత్ వర్మ

5వ పేజీ తరువాయి

రిజర్వాయర్ తదితర ప్రాంతాలలో కో-ఆప్షన్ సభ్యులు బెహరాభాస్కర్‌రావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వెంకటాపురం, కరపపాలెంలో పారిశుద్య పనులు సరిగా నిర్వహించడం లేదని శానిటరీ ఇన్స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతిరోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ జరుగుతున్న తీరును ఆరా తీశారు. నిర్ణీత సమయానికే క్లాప్ వాహనాలు నిర్ధేశించిన పాయింట్లలో ఉండాలని ఆదేశించారు. వెంకటాపురంలో కాలువలలో వ్యర్థాలు అధికంగా ఉన్నాయని మధ్యాహ్నం పారిశుద్య కార్మికులచే వాటిని తీయించాలని ఆదేశించారు. గోపాలపట్నం నుండి సింహాచలం వెళ్ళే ప్రధానరహదారి, అలాగే ఇందిరానగర్,జ్యోతినగర్ కాలనీలోని రహదారి కూడా వెడల్పు చేయాలని, కరపపాలెం పార్కు అభివృద్ధి చేయాలని కరఫఫాలెం ఫార్కు అభివృద్ధి పరచాలని, వెంకటాపురం నుండి కొత్తపాలెం మీదుగా నరవకు వెళ్లే రహదారులు ఆధునీకరించాలని, వెంకటాపురం బరియల్ గ్రౌండ్‌ను ఆధునీకరించాలని, నరవ గెడ్డ ఆధునీకరణ తదితర పనులు చేపట్టాలని కమిషనర్ దృష్టికి కో-ఆప్షన్ సభ్యులు తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ కొన్ని పనులకు అంచనాలు తయారుచేయాలని, మరికొన్ని పనులు అంచలంచెలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్‌కమిషనర్ మల్లయ్య నాయుడు, పర్యవేక్షణ ఇంజనీర్ రామ్మోహనరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ సంతోషి, ఎఎంఒహెచ్ రాజు, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ళ వైసీపీ పాలనలో నరకం చూసిన ప్రజలు

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త

నాలుగేళ్ళలో పాలనలో నరకం చూసిన ప్రజలు అని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గాజువాక కూడలిలో బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మం త్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒక్క చాన్స్ అయిపోయింది అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించారు టీడీపీ మానిఫెస్టోతో వైసీపీకి వణుకుపుడుతుంది టీడీపీ మానిఫెస్టో ప్రజల గుండె చప్పుడు అని అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పల్లా శ్రీనివాసరావు ప్రాణ త్యాగానికి సిద్ధమయ్యారు. తొమ్మిది రోజుల పాటు పల్లా ఆమరణ నిరాహారదీక్ష చేశారు అని చెప్పారు. చంద్రబాబు కోరికపై దీక్ష విరమించారు. గాజువాకలో పల్లా శ్రీనివాస్‌ని ప్రజలు భారీ మోజారిటీతో గెలిపిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా వున్నప్పుడు ప్రజల కోసం టోల్ గేట్ తీయించాను అని చెప్పారు. మామూళ్ల కోసం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మళ్ళీ టోల్ గేట్ పెట్టించాలని ఆరోపించారు. హౌస్ కమిటీకి సంబంధించి టీడీపీ హాయాంలో బాధితులకు పట్టాలు ఇచ్చాం వైసీపీ అధికారంలోకి వచ్చిన వాటిని పక్కన బెట్టి నాలుగేళ్ళ తర్వాత వైసీపీ వాళ్ళు పట్టాలిచ్చారు. గంగవరం నిర్వాసితుల సమస్య పరిష్కరించకపోవడంతో బాధితులు ప్రతిరోజూ ఆందోళన చేస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ భూ కబ్జాలకు పాల్పడుతున్న వారికి ఇసుక దోపిడీ దారులకు గంజాయి, స్మగ్లర్లకు కిడ్నాప్‌లు చేసే వారికి బ్లాక్ టికెట్ అమ్మే వారికి గంగవరం పోర్టు తక్కువ ధరకు కొట్టేసిన ఆధాని లాంటి వారికి జగనన్నే భవిష్యత్తు అని అన్నారు. అంతేగాని వైసీపీ పాలనలో ప్రజలకు భవిష్యత్తు లేదు విశాఖ రాజధాని అని చెప్పిన జగన్ ఏం చేశాడు అని ఎద్దేవా చేశారు. మేం కట్టిన ఎన్ఏడి కొత్త రోడ్డు ఫ్లయి ఓవర్ ను ప్రారంభించారు. మేం శంకుస్థాపన చేసిన భోగాపురం ఎయిర్పోర్టుకు మళ్ళీ శంకుస్థాపన చేశారు. రాజధాని అని చెప్పి జగన్ విశాఖలో దసపల్లా , హాయగ్రీవ సిబిసిఎన్‌సి కార్తీకవనం, బే పార్కు భూములు రామానాయుడు భూములు కొట్టేశారు అని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు భవిష్యత్తు అని చెప్పారు. విశాఖ ప్రభుత్వ మాజీ విప్ కూనా రవికుమార్ మాట్లాడుతూ ఏపీలో శాంతిభద్రతలు దిగజారిపోయాయి. ముఖ్యంగా విశాఖలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ ప్రమాణాలు దిగజారిపోయాయి అని చెప్పారు. అందుకే అధికార పార్టీ ఎంపీ కుటుంబం కిడ్నాప్‌కు గురయ్యిందని అన్నారు. చంద్రబాబు సంపద సృష్టిస్తే జగన్ రాష్ట్రంలో సంపద అంతా దోచుకుంటున్నారని ఆరోపించారు. పదవ తరగతి చదివిన వ్యక్తికి పిహెచ్‌డి చేసిన వ్యక్తికి తేడా లేదా అని అన్నారు. మంత్రి అమర్నాథ్‌ను చూస్తుంటే జాలేస్తుంది చంద్రబాబు, లోకేష్, టీడీపీ నేతలను తిట్టడానికి అమర్నాథ్‌ను పరిమితం చేశారన్నారు. ఆయన శాఖలపై మంత్రి అమర్నాథ్‌కు పట్టులేదు అని తప్పులు మీద తప్పులు చేస్తున్నారు కాబట్టే అధికారంలో ఉన్న వారు గన్‌లు కావాలనుకుంటున్నారు. ప్రజల మద్దతున్న టీడీపీకి గన్‌లు అవసరంలేదని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే జగన్ ని ఇంటికి పంపించాలి ప్రజలకు భవిష్యత్తు ఉండాలంటే చంద్రబాబు మళ్ళీ అధికారంలోకి రావాలి అని అన్నారు. తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ విశాఖలో పరిస్థితులు మారిపోయాయి శాంతిభద్రతలు లోపించడం వల్లే వైసీపీ నేతలు గన్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకుంటున్న పరిస్థితులు ఏర్పడ్డయిని అన్నారు. అధికార పార్టీలో పూర్తి ప్రభుత్వ రక్షణలో ఉన్న మంత్రి అమర్నాథ్ ఎంపీ ఎంవివి సత్యనారాయణలకు గన్‌లు ఎందుకు అని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాస్తవానికి ప్రజలకు ప్రతిపక్ష నేతలకు రక్షణలేదు వైసీపీ గూండాల నుంచి ముప్పు ఉన్న వారికివ్వాలని అన్నారు. అనంతరం బస్సు యాత్ర గాజువాక కూడలి నుంచి బయలుదేరి స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మనపాలెం స్టీల్‌ప్లాంట్ ముఖద్వారం దగ్గర 816 రోజులుగా కొనసాగుతున్న దీక్షా శిబిరంకు చేరుకొని సంఘీభావం ప్రకటించారు అనంతరం అగనంపూడి టోల్‌గేట్ దగ్గరకి చేరుకొని టోల్‌గేట్ ఎత్తివేయాలని నిరసన తెలియజేసి అక్కడినుంచి షీలానగర్‌కి చేరుకొని టీడీపీ హయాంలో శంకుస్థాపన చేసిన ఐఎస్ఐ హస్పిటల్‌కి ఇటీవల వైసీపీప్రభుత్వం మళ్లీ శంకుస్థాపన చేయడం పట్ల వచ్చి నిరసన తెలియజేశారు. అనకాపల్లి టీడీపీ అధ ్యక్షులు బుద్ధ నాగజగదీష్‌రరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవిరావు, దక్షిణ నియోజకవర్గం ఇంచార్జిగండి బాబ్జి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జి పీల గోవిందసత్యనారాయణమూర్తి, ఎస్ కోట నియోజకవర్గం ఇంచార్జి కోళ్ల లలితకుమారి, మాడుగుల నియోజకవర్గం ఇంచార్జ్ పీవీజీ కుమార్ యలమంచిలి నియోజకవర్గం ఇంచార్జి ప్రగాఢ నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ నాయకులు బొండా జగన్, కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పళ్ళ శ్రీనివాస్, గొలిగని వీరరావ్ బుజ్జి, మొల్లి ముత్యాలు, రావు, ప్రసాదులు శ్రీని వాస రావు రాజమం డ్రి నారాయణ శంకర్రావు పాల్గొ న్నారు.




## రోటరీక్లబ్‌కు అవార్డుల పంట




ఇచ్ఛాపురం, జూన్ 27 ప్రభాతవార్త

స్థానిక రోటరీక్లబ్‌కు నాలుగు అవార్డులు లభించాయి. విజయనగరంలో నిర్వహించిన అంబరం జిల్లా అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా నాలుగు అవార్డులను అందజేశారు. వాటర్ అండ్ శానిటేషన్ యూత్ సర్వీసెస్ ప్లాటినం రిటర్న్స్ ఆఫ్ రోటరీ, ఐజిన్ అవార్డులను అందజేశారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దక్కత కృష్ణమూర్తిరెడ్డిని అభినందించారు. రోటరీ అధ్యక్షులు ఎం.నవీన్, దినేష్, ఎస్.సిరావు, రోహిత్ పాల్గొన్నారు. మాజీ గవర్నర్ రాజగోపాల్‌రెడ్డి, రామారావులు పాల్గొన్నారు. అవార్డు కమిటీ చైర్మన్ ఎం.పద్మకుమారి చేతుల మీదుగా ఈ అవార్డులను అందజేశారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక చేయూత

ఇచ్ఛాపురం, జూన్ 27 ప్రభాతవార్త



సోంపేట మండలం కర్తలిపాలెం పంచాయతీ సందికొత్తూరునకు చెందిన ధర్మాపు సోమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. సందికొత్తూరు యువత విలేజ్ సమాచారం సంఘం సంయుక్తంగా మృతుని కుమార్తె పేరు మీద 56వేల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అందజేశారు.

## బెల్లుపడలో 12 మందికి ఇళ్లపట్టాలు



ఇచ్ఛాపురం, జూన్ 27 ప్రభాతవార్త

నవరత్నాలు అందరికీ ఇళ్లు కార్యక్రమంలో బాగంగా 90 రోజుల్లో ధరఖాస్తు చేసుకున్న ఇళ్లు లేని నిరుపేదలకు పట్టాలిచ్చే కార్యక్రమంలో భాగంగా బెల్లుపడ 12, 13 వార్డుల పరిధిలో 12 మందికి ఇళ్లపట్టాలను అందజేశారు. రత్తకన్న లేఅవుట్ వద్ద స్థలం కేటాయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకరాజ్యలక్ష్మి చేతుల మీదుగా వీటిని అందజేశారు. 20వ వార్డు కౌన్సిలర్ తాడి ఆదిరెడ్డి, కౌన్సిలర్ ప్రతినిది బుడ్డెపు త్రినాథ్ పాల్గొన్నారు. అంతకు ముందు సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వాలంటీర్లు,సచివాలయం సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి 11 రకాల ధృవపత్రాలను ప్రజలకు ఉచితంగా అందజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సాలిన ఢిల్లీ, మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ, ఎమ్మెల్వో సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## శేషపాన్పుపై జగన్నాథుడు

ఇచ్ఛాపురం, జూన్ 27 ప్రభాతవార్త



ఉత్కళాంధ్రుల ఆరాధ్యదైవం జగన్నాథస్వామి రథోత్సవాల్లో భాగంగా ఇంద్రజిమ్నంలో కొలువుదీరిన జగన్నాథస్వామి శేషపాన్పుపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆది శేషునిగా బలభద్రస్వామి ఇంజరమ సేవ చేశారు. బుధవారం మారురథాయాత్ర జరగనుంది. అంతకు ముందు శ్రీకృష్ణ అవతారంలో, వెంకటేశ్వరస్వామి అవతారంలో కాలియమర్ధన శ్రీకృష్ణ అవతారంలో, నర్సింహస్వామి అవతారంలో, వామన అవతారంలో, రామలక్ష్మణులుగా, వరహా అవతారం, పరశురాముని అవతారం, కూర్మావతారంలో భక్తులకు జగన్నాథస్వామి దర్శనం ఇచ్చారు. మత్స్య అవతారంలో దర్శనమిచ్చారు. ఎండోమెంట్ అధికారులు ఉత్సవాలను పరిశీలించి పూజలందుకున్నారు. తిప్పన ధనుంజయరెడ్డి, సిహెచ్ వినోద్, చాణక్యల సంగీత కచేరి అలరించింది. చిన్నా గురుస్వామి కళాబృందం నాట్యప్రదర్శన అలరించింది. ఏ.మణికుమారి, పరపటి మూర్తి, నిత్యానంద బాడిత్య, యలమంచిలి వీరయ్య, ఎస్‌పిడి విశ్వనాథ్ శ్రీవారి కీర్తనలు ఆలపించారు.

## ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా పల్లంటి చిరంజీవి దొర



ప్రభాతవార్త – ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా పల్లంటి చిరంజీవి దొరను ఎన్నుకున్నారు. స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ఆవరణలో నూతన కార్యవర్గ ఎన్నిక వీడియో జర్నలిస్ట్ మురళీ పండా ఆధ్వర్యంలో జరిగింది. గౌరవ అధ్యక్షునిగా పొట్నూరి శంకర్, ఉపాధ్యక్షునిగా కొండాడ శంకర్, కార్యదర్శిగా పాలేపు దివాకర్, సహాయ కార్యదర్శిగా నందికి నవీన్‌కుమార్, సలహాదారునిగా మురళీపండాలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా పిలక కృష్ణతేజారెడ్డి, పొట్నూరు శ్రీను, మణికుమార్ సాహు, ఎ.వి.శ్రీను, సంతోష్‌కుమార్, శ్యామ్‌కుమార్, మాధవరావులు పాల్గొన్నారు.


## కౌలు రైతులు భూసాగు హక్కుపత్రాలు కొరకు ధరఖాస్తు చేసుకోవాలి : తహశీల్దార్

మెళియాపుట్టి, జూన్ 27 ప్రభాతవార్త



గొడ్డ రైతు భరోసాకేంద్రంలో భూమిలేని, ఇతర రైతులు భూమి సాగు చేస్తున్న కౌలు రైతులకు భూసాగు హక్కుపత్రాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహశీల్దార్ సరోజిని మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు పాల్గొని ప్రసంగించారు. భూమి లేని, ఇతర కౌలు రైతులు తాము సాగు చేస్తున్న భూమి కొరకు భూసాగుహక్కు పత్రాలు పొందేందుకు మీ దగ్గరలో ఉండే రైతు భరోసా కేంద్రం అధికారిని లేదా రెవెన్యూ అధికారుల్ని సంప్రదించి భూసాగుహక్కు పత్రాలు రైతుహక్కుపత్రం పొందవచ్చని తహశీల్దార్ సరోజిని తెలిపారు. భూసాగుహక్కుపత్రం ద్వారా వైఎస్సార్ రైతు భరోసా, ఈపంట నమోదు, ఇన్సురెన్స్ ఇన్‌ఫుట్ సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు తెలిపారు. భూయజమానులు భూసాగుహక్కు పత్రాలకు కౌలు రైతులకు సహకరించగలరని దీని వలన ఎటువంటి నష్టం యజమానులకు ఉండదని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కౌలు రైతులకు సాగుహక్కుపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పెదబొంతు అప్పారావు, గ్రామ రెవెన్యూ అధికారి శామ్యూల్, గ్రామ వ్యవసాయాధికారి షన్ముఖరావు, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో ఉత్తీర్ణత సాధించిన మీనాకుమారికి నగదు ప్రోత్సాహకం



టెక్కలి, జూన్ 27 ప్రభాతవార్త

టెక్కలిలో మాజీ కేంద్ర మంత్రి క్యాంప్ కార్యాలయంలో మొదుగువలస గ్రామానికి చెందిన కొర్లాపు మీనాకుమారి ఇంటర్మీడియెట్‌లో రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా అదే గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు మొదలవలస గణపతిరావు, వారి కుటుంబసభ్యులు కలిసి లక్ష రూపాయలు నగదును కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేడాడ తిలక్, జెడ్పీటీసీ దువ్వాడ వాణి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం విద్యార్థిని నీట్ క్వాలిఫై అయితే ఎంబీబీఎస్ పూర్తి ఖర్చును తమ కుటుంబమే ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, ఎంపీటీసీ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి అందరి కృషి అవసరం

కవిటి, జూన్ 27 ప్రభాతవార్త



విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరి కృషి సహకారం అవసరమంటూ స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు పిలుపునిచ్చారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటిలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం స్థానిక ఇన్‌చార్జ్ హెచ్‌ఎం డి.మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ పూడి లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగనన్న వినూత్న పథకాలతో ప్రతి పేదవాడికి అత్యున్నత విద్యే ధ్యేయంగా ముందుకు దూసుకుపోతున్నారని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉపాధ్యాయులతో పాటు మీరు కంటికి రెప్పలా కాపాడుతూ వారి విద్యాభివృద్ధే ధ్యేయంగా పని చేయాలన్నారు. మండల కోఆప్షన్ పాండవ చంద్రశేఖర్, వైసీపీ నేతలు పిన్నింటి జయరాం, ఎంపీటీసీ పూడి నీలాచలంతో పాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ పథకాలు చేర్చడమే లక్ష్యం

నందిగాం, జూన్ 27 ప్రభాతవార్త

అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు చేర్చడమే జగనన్న సురక్ష పథకం ఉద్దేశమని జగనన్న సచివాలయ కన్వీనర్ల మండల చైర్మన్ జడ్యాడ జయరాం అన్నారు. మండలంలోని రథజన బొడ్డపాడు, కాపు తెంబూరు సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులతో అవగాహన సదస్సు సోమవారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవడంతో పాటు అర్హత ఉండి పథకాల లబ్ధి పొందనట్లయితే వారికి సంక్షేమ పథకాలు అందజేయడమే జగనన్న సురక్ష లక్ష్యమన్నారు. నెల రోజుల పాటు జరిగే కార్యక్రమంలో వివిధ కారణాలతో నిలిచిపోయిన పథకాల లబ్ధిదారులకు పథకాలు మంజూరు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఓ గోవిందరావు, సర్పంచ్ పోలాకి మోహనరావు, నాయకులు తిరుపతిరావు, బలరాం, తిర్లంగి వెంకటరావు, పోలాకి చిరంజీవులు, జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలల బిక్షాటనను నిర్మూలించడం సామాజిక బాధ్యత

సోంపేట, జూన్ 27 ప్రభాతవార

రైళ్లలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల బాలలు బిక్షాటనను నిర్మూలించవల్సిన సామాజిక బాధ్యత రైల్వే అధికారులపై ఉందని ప్రముఖ సంఘసేవకురాలు, అఖిల భారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా ప్రచార కమిటీ కన్వీనర్ డాక్టర్ సీపాన గుణవతి అన్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం మీడియా ప్రతినిధులకిచ్చిన ప్రకనటలో ఈ విషయం తెలిపారు. రైళ్లలో ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, శ్రీకాకుళం రైల్వేస్టేషన్ల మధ్య బాలల బిక్షాటన అధికంగా జరుగుతుందని, రైళ్లు తుడవడం, పాటలుపాడి మొగ్గలు వేయడం వంటి విన్యాసాలు చేసి ప్రయాణీకులను ఆకట్టుకుంటున్నారని ఆమె చెప్పారు. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ఆశయాలను రైల్వే అధికారులు గౌరవించవల్సిన బాధ్యతను ఆమె గుర్తు చేశారు. రైళ్లను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులు విఫలమవ్వడం వలనే బాలలు ఆ బాటను బిక్షాటనకు ఎంచుకున్నారని డాక్టర్ గుణవతి అన్నారు. ఈ బాలలు రైళ్లలో కనిపించిన వెంటనే వారిని బీసీ హాస్టళ్లకు తరలించాలని తెలిపారు. టిక్కెట్ లేకుండా రైళ్లలో బాలల ప్రయాణాన్ని అధికారులు ఎలా అనుమతిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. భవిష్యత్‌లో ఈ చర్యలు పునరావృతమైతే, రైల్వే అధికారులపై బీసీ బాలల హక్కుల ఉల్లంఘన చట్టం కింద తగు చర్యలు తీసుకోవాలని డాక్టర్ గుణవతి ప్రభుత్వాన్ని కోరారు.



## సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ

నందిగాం, జూన్ 27 ప్రభాతవార్త

నందిగాం మండలం కవిటిఅగ్రహారం సచివాలయం పరిధిలో రైతులకు ప్రభుత్వ సబ్సిడీపై వరి విత్తనాలు స్థానిక సర్పంచ్ బొమ్మాళి గున్నయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ కొల్లి నవీన్‌కుమార్, గ్రామపెద్దలు పిట్ట మల్లేసు, దవళ అప్పలస్వామి, పిట్ట విశ్వనాథం, దాసరి తిరుపతి, పిట్ట అర్జున తదితరులు పంపిణీ చేశారు.

## ఉప విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ

మందస, జూన్ 27 ప్రభాతవార్త



మందస మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను ఉపవిద్యాశాఖాధికారిణి పగడాలమ్మ ఆకస్మిక సందర్శన చేశారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచనలిస్తూ విద్యాప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టినవిద్యా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కవిద్యార్థికి అందేలా కృషి చేయాలని ప్రతి ఒక్క విద్యార్థి జగనన్న ఆణిముత్యంలా తయారవ్వాలని కోరారు. అనంతరం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ విద్యను క్రమశిక్షణతో అభ్యసించి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని పిలుపు నిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగిరి తారకేశ్వరరావు ప్రథమ సహాయకులు సోమనాథ్, సవర జగన్నాథం, సింహాచలపతి, ఢిల్లీరావు, నారాయణరావు, రమణారావు,బాబూరావు, తనుజ, శశి, ఈశ్వర రావు, వైకుంఠరావు, కామేశ్వరరావు,వేణుగోపాలరావు, మురళి, హరిత రాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో మెరుగైన విద్యా ప్రమాణాలకై కృషి



నరసన్నపేట, జూన్ 27 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం చోడవరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి తల్లిదండ్రుల సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజాపు దమయంతి ఆధ్వర్యం లో జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని, తద్వారా విద్యాప్రమాణాలను మెరుగుపరుస్తుందని రాజాపు దమయంతి అన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు ఈ ప్రభుత్వం అందజేస్తున్న అనేక కానుకల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలపోలమ్మ తల్లిని దర్శించుకున్న సభాపతి దంపతులు

ఆముదాలవలస, జూన్ 27 ప్రభాతవార్త



ఆముదాలవలసలో కొలువైయున్న పాలపోలమ్మ అమ్మవారిని సభాపతి తమ్మినేని సీతారాం దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారికి కుటుంబం సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిమ గల తల్లిని నియోజకవర్గ ప్రజలను, సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుటుంబాన్ని చల్లగా చూడాలని ప్రార్థించుకున్నట్టు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా చూడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా ఆలయం నూతన కమిటీ ఎన్నిక కాగా ప్రమాణ స్వీకారం కూడా పూర్తయ్యింది. ఆలయ అభివృద్ధి నూతన కమిటీ సభ్యులు, స్పీకర్ దంపతులకు దేవాలయం ఆవరణలో ఘనంగా సత్కరించారు. భక్తుల పాలిన కల్పవల్లిగా నిలిచే పాలపోలమ్మతల్లి ఆలయ అభివృద్ధికి దశాబ్దాల కాలంగా స్పీకర్ తమ్మినేని అందించిన సేవలను కొనియాడారు. దేవాలయాన్ని కూడా ప్రతిపక్ష పార్టీ నేత రాజకీయ వేదిక వాడాలనుకోవడం సరి కాదన్నారు. పాలపోలమ్మ తల్లిని రాజకీయ ఆట వస్తువుగా భావిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ కోణంలో చేసే ఆరోపణల్లో చివరికి పాలపోలమ్మ తల్లిని కూడా విడిచిపెట్టకపోవడం ఆరోపనలు చేసిన వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో భారీ అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో స్పీకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, మాజీఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ, దేవాలయ కమిటీ సభ్యులు కోన కార్తీక్‌రాజు, పైడి అయ్యప్ప, అబ్బాయిరెడ్డి, సనపల మధు పాల్గొన్నారు.

## రహదారి పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు చెల్లించేది లేదు : మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు



పలాస, జూన్ 27 ప్రభాతవార్త

రహదారి పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు చెల్లించేది లేదని పలాస, కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధికారులు,కాంట్రాక్టర్‌లకు హెచ్చరించారు. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలోని స్థానిక 12వ వార్డులో దళిత వీధి నుంచి స్మశానవాటిక వరకు వెళ్లే రహదారిలో చేపడుతున్న సిసి రహదారి పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ నాగేంద్రతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పనులు జరపాలని అధికారులకు ఆదేశించారు. రహదారి పనులు వేగవంతం చేయాలని, పనుల్లో ఎలాంటి అలసత్వం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ రహదారి ఎన్నో వార్డుల ప్రజలకు అవసరమని, ప్రజా అవసరాలు దృష్టిలో పెట్టుకుని రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మీసాల సురేష్, కౌన్సిలర్లు పోతనపల్లి, ఉమాకుమారి, పప్పల ప్రసాద్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డి.భవానీశంకర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నేతాజీ, వైసీపీ నాయకులు పి.హరి, ఎస్.రవి, బి.శ్రీను, అంబటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్వరాజ్యమే లక్ష్యంగా పాలన : ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, జూన్ 27 ప్రభాతవార్త



గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యమే లక్ష్యంగా గ్రామ సచివాలయాలను స్థాపించి దానికి అనుబంధంగా వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి అవినీతికి వివక్షకు తావు లేకుండా పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి నేడు దేశమంతా కీర్తిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం నెల్లిపర్తి పంచాయతీలో సుమారు 280 గడపలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ అధికారులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పిఎసిఎస్ గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం, మానుకొండ రాజేశ్వరి, స్థానిక నాయకులు మానుకొండ వెంకటరమణ, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## ఘనంగా ముగిసిన గ్రామదేవత సంబరాలు



సంతబొమ్మాళి, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలో నౌపడ గ్రామంలో ఆదివారం నుంచి జరుగుతున్న పాలపోలమ్మ తల్లి గ్రామదేవత బల్లోల సంబరాలు మంగళవారం వైభవంగా ముగిసాయి. ఆలయానికి వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. మహిళలు గుంపులుగా ముగ్రాటలు, ప్రసాదాలతో ఊరేగింపుగా వెళ్లి మమ్మేలు మాయమ్మ నౌపడ పోలమ్మ అని మొక్కులుచెల్లించుకున్నారు. మంగళవారం సంబరాలకు ఆఖరి రోజు కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. గ్రామంలో యువకులంతా కలిసి సంబరాలు కొరకు ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సేకరించిన విరాళాలతో పాటు లేబర్ యూనియన్ ప్రోత్సాహంతో, గ్రామ పెద్దల సహకారంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సంవత్సరం ముఖ్యంగా యువకులు సంబర మహోత్సవానికి అధిక ప్రోత్సాహంతో లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించడం వలన అనేక కార్యక్రమాలు చేపట్టడంతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామస్తులంతా అధికసంఖ్యలో రావడంతో నౌపడలో సందడి నెలకొంది. మూడురోజులుగా బుర్రకథ, పగటి వేషాలు, తోలుబొమ్మలాట ముగ్గులు పోటీలు, మెగా డ్యాన్సులు, డీజే డ్యాన్సులతో మూడు రోజులు గ్రామంలో భక్తులంతా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే పసుపుకుంకుమ, మొక్కుబడులు చెల్లించడం ముగ్రాటలతో ఊరేగింపు, తీర్థప్రసాదం స్వీకరించారు. భారీగా బాణాసంచా కాల్చారు. ప్రతిసంవత్సరం వ్యవసాయ పనులు మొదలైన తర్వాత ఈ సంబరం నిర్వహించి వ్యవసాయం లాభసాటిగా ఉండాలని అమ్మవారికి రైతులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సబంరాల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొని భక్తులకు ఉదయం నుంచే పులిహోర, ప్రసాదం అందజేశారు. సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో ఉండేందుకు పోలమ్మ దీవించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. సాయంత్రం యువకులు డీజేతో డ్యాన్సులు వేసి హోరెత్తించారు. ఎగ్జిబిషన్ చిన్నారులకు కనువిందు చేసింది.

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సోంపేట, జూన్ 27 ప్రభాతవార్త



సోంపేట పట్టణంలో గల ఏపీ మోడల్ స్కూల్, బిఆర్‌సిపురం సచివాలయం, పాలవలస సచివాలయంలను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ సందర్శించారు. సచివాలయంలో ఉన్న ఉద్యోగస్తుల యొక్కపనితీరును అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌తో పాటు సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు.

## యాదవ కులస్తులకు అండగా టీడీపీ : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష



పలాస, జూన్ 27 ప్రభాతవార్త

టీడీపీపార్టీ యాదవ కులస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక స్థానం కల్పిస్తామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. పలాస టీడీపీ కార్యాలయంలో మంగళవారం రాత్రి జిల్లా టీడీపీ యాదవ సాధికార సమితి ఆధ్వర్యంలో యాదవ కులస్తుల నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయాల్లో వైసీపీ ప్రభుత్వం కుల ప్రస్తావన తీసుకువచ్చి విభజించి పాలించే విధంగా రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితి దృష్ట్యా ప్రతి ఒక్కరు ఒకే తాటిపైకి వచ్చి గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు టీడీపీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గౌతు శిరీషకు యాదవ కుల సంఘం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ సాధికారత కమిటీ ఎన్నుకున్నారు. నియోజకవర్గం కమిటీ కన్వీనర్‌గా దాసరి తాతారావు, పలాస మండల కన్వీనర్‌గా వంకల కూర్మారావు, కార్యదర్శిగా రాపాక పురుషోత్తం, వజ్రపుకొత్తూరు కన్వీనర్‌గా ఉంగ భుజంగరావు, కార్యదర్శిగా కోనారి కిరణ్, మందసమండలం కన్వీనర్‌గా సాలిన మాధవరావు, కార్యదర్శిగా పత్రి లక్ష్మణరావు, జిల్లా కమిటీ సభ్యులుగా మామిడి తాతారావు, అంబటి కృష్ణమూర్తిగా నియమించారు. కార్యక్రమంలో జిల్లా యాదవ సాధికార కమిటీ అధ్యక్షుడు ఇప్పిలి జగదీష్, రాష్ట్ర బిసిసెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, కొర్రాయి వాసు, ఎస్.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలలను కార్మికులుగా పనిలో చేర్చుకోవద్దు

ఆమదాలవలస, జూన్ 27 ప్రభాతవార్త



బాలలను దుఖాణాల్లోనూ, ఇంటి పనులకు గాను బాలకార్మికులను పనిలో చేర్చుకోవద్దని ఆముదాలవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి ఆదేశించారు. మంగళవారం ఆముదాలవలస పట్టణంలో కిరాణాషాపు లు, పాన్‌షాపులు, డిపార్ట్‌మెంట్ స్టోర్లులలో బాల కార్మికులను గుర్తించడానికి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలహక్కులను హరించరాదని,బాల కార్మిక నిర్మూలన చట్టం అమలు పర్చడానికి షాపు యజమానులు సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మిభాయ్, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వరాలయాన్ని దర్శించుకున్న ధర్మాన, సిరిపురం



పాతపట్నం, జూన్ 27 ప్రభాతవార్త

జలుమూరు మండలం రానా గ్రామంలో ఉన్న శ్రీముఖలింగేశ్వర ఆలయాన్ని మాజీ మంత్రి, నరసన్నపేట ఎమ్మెల్యే, శ్రీకాకుళం వైఎస్సార్‌సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌తో కలిసి విద్యావేత్త,పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు దర్శించుకున్నారు. అనంతరం శ్రీముఖలింగేశ్వర ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఆత్మీయ సమావేశానికి హాజరైన దళితనాయకులు

కోటబొమ్మాళి, జూన్ 27 ప్రభాతవార్త



మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన మాలల ఆత్మీయ సమావేశానికి టెక్కలి నియోజకవర్గం టీడీపీ దళిత నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాద పూర్వకంగా కలుసుకుని దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో దువ్వారపు సింహాచలం, బసవల అప్పలస్వామి, మట్ట పురుషోత్తం తదితర నాయకులు ఉన్నారు.

## వ్యాధి నివారణ టీకాలు



కోటబొమ్మాళి, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలోని చీపుర్లుపాడు రైతు భరోసా కేంద్రం పరిధిలోని ఊడిగలపాడు, దుర్గంపేట, వరహాలమ్మపేట గ్రామాల్లో గొంతువాపు మరియు జబ్బువాపు నివారణ టీకాలు 98 పశువులకు ఉచితంగా వేసినట్లు కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. వర్షాకాలం ప్రారంభమవ్వడంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఈవ్యాధి నివారణ టీకాలు మండలంలో వేయడం జరుగుతుందని రైతులందరూ ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి నేతింటి అప్పలస్వామి, ఎంపీటీసీ మరియు మండల విప్ బొడ్డు అప్పన్న, పశుసంవర్ధక సహాయకులు కె.ముకుందరావు, రైతులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# దీపావళిని సెలవు దినంగా ప్రకటించిన న్యూయార్క్



**వాషింగ్టన్, జూన్ 26:** దీపావళి అంటే వెలుగుల పండుగ. మనదేశంలో గొప్ప పండుగలలో ఇది ఒకటి. ఈ పండుగను అగ్రరాజ్యం అమెరికాలోనూ ఘనంగా నిర్వహిస్తారు. దీంతో న్యూయార్క్ ప్రభుత్వం దీపావళిని సెలవు దినంగా ప్రకటించి మన దేశ సంస్కృతికి మరిన్ని వెలుగులు నింపింది. దీపావళి పండుగను అమెరికాలో సెలవు దినంగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ గతంలో ఆ దేశ కాంగ్రెస్‌లో ఓ బిల్లును తీసుకొచ్చిన విషయం విదితమే. ఇప్పుడు దానిని న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీ ఆమోదించింది. పాఠశాల సెలవుల క్యాలెండర్‌లోని 'బ్రూక్లిన్-క్వీన్స్ డే' స్థానంలో దీపావళిని చేర్చినట్లు న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్ సోమవారం ప్రకటించారు. చీకటిపై వెలుగు సాధించిన విజయాన్ని గుర్తు చేసుకోవడానికి వేలాది మంది న్యూయార్క్ వాసులు ప్రతి సంవత్సరం దీపావళిని నిర్వహించుకుంటారు. చట్టసభ్యులు ఇటీవల దీపావళి యాక్ట్ డే బిల్లును రూపొందించారు. ఇప్పుడు దీనికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మేయర్ ఎరిక్ ఆడమ్స్ ఇది అందరి విజయమని పేర్కొన్నారు. ఇది అందరికీ ముందుగా వచ్చిన శుభ్ దీపావళి అని మేయర్ ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. బిల్లుపై గవర్నర్ కాథీ హెచుల్ సంతకం చేస్తారన్న నమ్మకం ఉందని మేయర్ తెలిపారు. దీనిని గవర్నర్ చట్టంగా రూపొందించాల్సి ఉంది.

# 'దేశద్రోహ'చట్టం కొనసాగాల్సిందే!

## లా కమిషన్‌చైర్మన్ రితురాజ్ అవస్థి



**న్యూఢిల్లీ,జూన్ 27:** ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితులను పరిగణన లోనికి తీసుకుంటే దేశద్రోహ చట్టం కొనసాగించాల్సిందేనని లాకమిషన్ చైర్మన్ జస్టిస్ రితురాజ్ అవస్థి వెల్లడించారు. విద్రోహ చట్టాలను రద్దు చేయాల్సిందేనన్న డిమాండ్లపై ఆయన స్పందించారు. జమ్ముకాశ్మీర్‌నుంచి కేరళవరకూ, పంజాబ్‌నుంచి ఈశాన్యం వరకూ కూడా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను చూస్తే దేశద్రోహ చట్టం కొనసాగించాల్సిన అవసరం ఉందని లాకమిషన్‌చైర్మన్ పేర్కొన్నారు. ప్యానెల్ ఇచ్చిన సిఫారసులను ఆయన సమర్థించారు. సుప్రీంకోర్టు గత ఏడాది ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఈ చట్టం దుర్వినియోగం కాకుండా మరిన్ని నిబంధనలు రూపొందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రత్యేక చట్టాలు అంటే ఉపిఎ చట్టం, ఎన్ఎస్ఎ చట్టం వంటివి ఇప్పటికే ఉన్నప్పటికీ విద్రోహక చట్టంతరహాలో లేవని, అందువల్లనే స్పష్టమైన దేశద్రోహచట్టం కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతల పరిరక్షణకు ఈ చట్టం అవసరమవుతుందని ఆయన అన్నారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి అనేక దేశాలు ఈ బ్రిటిష్‌కాలం నాటి చట్టాన్ని రద్దుచేసాయన్న అంశంపై స్పందిస్తూ అందుకు అనుగుణంగా ఆదేశాలు కొత్తచట్టాలు రూపొందించుకున్నాయన్నారు. ఐపిసిలోని 124ఎఅధికరణం దేశద్రోహ కార్యకలాపాల నిరోధక సెక్షన్‌గా రూపొందించారు. అయితే ఈ చట్టాన్ని ప్రస్తుతపరిస్థితుల దృష్ట్యా కొనసాగించడమే మేలని అన్నారు. అసమ్మతిని అణగదొక్కేందుకు ఈచట్టాన్ని దుర్వినియోగంచేస్తున్నారని విపక్షాలు ఆరోపించాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు ఇదొక ప్రధాన అస్త్రంగాకూడా మారే అవకాశం ఉందని అధికారపక్ష నేతలు ముందుగానే కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈచట్టం ఇన్‌స్పెక్టర్ ఆ పైస్థాయి అధికారి మాత్రమే ప్రాథమిక దర్యాప్తు చేయాలనినిర్దేశిస్తోందని అవస్థిచెప్పారు. విచారణకూడా ఏడురోజుల్లోపే పూర్తిచేయాలి. సంబంధిత పై అధికారికి నివేదిక అందచేయాలని, ఆ తర్వాత ఎఫ్ఐఆర్‌నమోదుకు అనుమతులు వస్తాయని లాకమిషన్ సూచించింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం సాక్ష్యాధారాలు ఉన్నాయని గుర్తిస్తే దేశద్రోహచట్టంకింద ఎఫ్ఐఆర్‌నమోదుచేస్తారు. అప్పుడే ఐపిసి సెక్షన్ 124ఎకింద కేసునమోదవుతుందని లాకమిషన్‌చైర్మన్ చెప్పారు. అయితే ఇందుకు అనేక మార్గదర్శకాలను కూడా కేంద్రానికి అందచేసినట్లు తెలిపారు. ఏపరిస్థితుల్లో ఈ నేరం జరిగిందన్నదికూడ ఆముఖ్యమని గుర్తించాలని కర్ణాటక మాజీ చీఫ్‌జస్టిస్ చేసిన సూచనలనుకూడా పరిగణనలోనికి తసీఉకున్నట్లు వివరించారు. అలాగే శిక్ష పొడిగింపును లాకమిషన్ సూచించలేదన్నారు. ఈ చట్టంపరిదిలో మూడేళ్ల వరకూ జైలుశిక్ష ఉంటుంది. జరిమానాతోకానీ లేకుండా కాని మూడేళ్లవరకూ మాత్రమే ఉంటుంది. అయితే అవసరమైతే శిక్షను జీవితఖైదుకు పొడిగించే అవకాశం ఉంటుంది. జరిమానా కూడా విధించే అవకాశం ఉందని సూచిస్తోంది. అయితే తాము ఈశిక్షా విధానంలో చాలా తేడా ఉన్నందున ప్రస్తుతం ఉన్న మూడేళ్లనుంచి ఏడేళ్లవరకూ మాత్రమే సిఫారసుచేసామని లాకమిషన్ చైర్మన్‌చెప్పారు. బ్రిటిష్‌కాలం నాటి చట్టం అని ఈ చట్టాన్ని రద్దుచేసేపరిస్థితులు ఇపుడు లేవని, కొనసాగాల్సిన అవసరం ఉందని చెప్పారు. బ్రిటన్‌లో ఈచట్టాన్ని రద్దుచేయాలని యుకె లాకమిషన్ 1977లోనే సిఫారసుచేసింది. అయితే 2009లో మాత్రమే రద్దుచేసింది.

# బెంగాల్ సిఎం మమత హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్!



**కోల్‌కతా, జూన్27:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. ఉత్తర బెంగాల్ సిలిగురిలోని సెవోక్ ఎయిర్‌బేస్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే వాతావరణం అను కూలించక పోవ డంతోనే మమ తా హెలికాప్టర్ అత్యవసరంగా దిగినట్లు తెలుస్తోంది. జల్పాయగురి జిల్లా కేంద్రంతో పాటు అక్కడి క్రాంతి గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మమతా బెనర్జీ పాల్గొ న్నారు. అనంతరం మరో సభలో పాల్గొ నేందుకు బయలు దేరారు. అదే సమయంలో అక్కడ ప్రతి కూల వాతావరణం ఏర్పడింది. దీంతో ఆమె ప్రయాణిస్తున్న సెవోక్ ఎయిర్‌బేస్‌లో అత్యవసరంగా దిగింది.

అయితే ముఖ్య మంత్రి మమతా బెనర్జీ బెనర్జీకి స్వల్ప గాయాలయ్యాయి. ఆమె సురక్షితంగా ఉన్నట్లు టిఎంసి నేత రాజీవ్ బెనర్జీ వెల్లడించారు.



# గంగానది ఒడ్డున సిద్ధూ కుమారుడి నిశ్చితార్థం

**న్యూఢిల్లీ, జూన్27:** సీనియర్ నేత, పంజాబ్ పిసిసి మాజీ అధ్యక్షుడు నవజ్యోత్ సింగ్ సిద్ధూ ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. అతడి కుమారుడు కరణ్‌సిద్ధూ పాటియాలాకు చెందిన ఇనాయత్ రంధావాను వివాహం చేసుకొన్నాడు. తాజాగా వీరి నిశ్చితార్థం గంగానది ఒడ్డున కుటుంబసభ్యుల సమక్షంలో నిరాడంబరంగా జరిగింది. ఇందుకు సంబంధించిన ఫొటోను సిద్ధూ తన ట్విటర్ ఖాతాలో షేర్ చేస్తూ కాబోయే కోడలిని పరిచయం చేశారు. నా కుమారుడు తన తల్లి కోరికను నెరవేర్చాడు. పవిత్ర దుర్గా అష్టమి ప్రతి తిథి నాడు గంగామాత ఒడిలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాడు. మా కాబోయే కోడలు ఇనాయత్ రంధావా. వీరిద్దరు ఉంగరాలు మార్చుకున్నారు అంటూ సిద్ధూ ట్విటర్‌లో రాసుకొచ్చారు. ఈ నిశ్చితార్థ వేడుకకు సంబంధించిన ఫొటోలను షేర్ చేశారు. అందులో సిద్ధూ, ఆయన సతీమణి నవజ్యోత్ కౌర్, సిద్ధూ కుమార్తె రబియా సిద్ధూ కూడా ఉన్నారు. పాటియాలాకు చెందిన మనీందర్ రంధావా కుమార్తెనే ఇనాయత్. గతంలో ఆయన ఆర్మీలో పనిచేశారు. ప్రస్తుతం పంజాబ్ డిఫెన్స్ సర్వీస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. కాగా 34 యేళ్ల క్రితం జరిగిన ఓ ఘర్షణకు సంబంధించిన కేసులో సిద్ధూ గతేడాది దోషిగా తేలి జైలుకెళ్లిన సంగతి తెలిసిందే. 10 నెలల జైలు శిక్షను ముగించుకుని ఈ యేడాది ఏప్రిల్‌లో పాటియాలా సెంట్రల్ జైలు నుంచి విడులయ్యారు. అప్పటి నుంచి ఆయన కుటుంబంతోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. గత నెల ఆయన తన కుటుంబంతో కలిసి రిషికేశ్‌ను సందర్శించారు. ఇక సిద్ధూ సతీమణి క్యాన్సర్‌తో బాధపడుతున్నారు.

# కుల్గాంలో మరో మిలిటెంట్ హతం

**శ్రీనగర్,జూన్ 27:** జమ్ముకాశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరో మిలిటెంట్ హతమయ్యాడు. జమ్ముకాశ్మీర్‌లోని కులగామ్ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఈ మిలిటెంట్ చనిపోయాడని, మరో సెక్యూరిటీ సిబ్బంది కూడా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. మిలిటెంట్ ఎక్కడి వాడనే గుర్తింపుకోసం కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి ఉగ్రవాద సాహిత్యం, భారీ ఎత్తున ఆయుధాలు, ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసు కున్నామని, మరింతగా గాలింపుచర్యలు చేపట్టినట్లు కాశ్మీర్‌జోన్ పోలీసులు తెలిపారు. సరిహద్దులమీదుగా ఇటీవలి కాలంలోడ్రోన్లద్వారా డ్రగ్స్ జారవిడవడం, ఆయుధాలను చేరవేయడం వంటివి విరివిగా జరుగుతున్న సంగతి తెలిసిందే. కాశ్మీర్ వైపు అయితే గస్తీ కట్టుదిట్టంగా ఉందని, భద్రతా బలగాలను ఏ మార్చేందుకు పంజాబ్‌సరిహద్దులను మిలి టెంట్లు, స్మగ్లర్లు ఎంచుకుంటున్నారు. తాజాగా జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి, కుల్గాం వంటి ప్రాంతాల్లో అంతర్జాతీయ సరిహద్దు వైపు నుంచి మిలిటెంట్లు జొరబాట్లకు ప్రయత్నాలుచేస్తున్నట్లు తెలుస్తోంది. దీనితోభద్రతా బలగాలుకూడా ముమ్మర స్థాయిలో గాలింపుచేస్తుండటంతో ఎక్కడికక్కడ మిలిటెంట్ల ఏరివేత సులువవుతోంది.

# వచ్చే ఎన్నికల కోసం ఇద్దరు అగ్రజుల భేటీ

## పాక్ మాజీలు నవాజ్ షరీఫ్, ఆసిఫ్‌ఆలీ జర్దారీల చర్చలు



**ఇస్లామాబాద్, జూన్ 27:** పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి నవాజ్‌షరీఫ్, మాజీ అధ్యక్షుడు ఆసిఫ్ ఆలీ జర్దారీలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో భేటీ కావడం పాక్‌రాజకీయాలనుప్రభావితంచేసింది. దేశంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల తేదీలు ఖరారుచేయడం, సీట్ల పంపకం వంటి వాటిపై వీరు సమావేశం అయ్యారు. పాకిస్థాన్ డెమక్రటిక్ మూవ్‌మెంట్ సంకీర్ణ కూటమిలో ఈ రెండుపార్టీలుకూడా భాగస్వాములుగా ఉన్నాయి. పిఎం నవాజ్ పిఎంఎల్ ఎన్‌కు ప్రాతినిధ్యం వహిస్తుంటే జర్దారీ బేనజీర్‌భుట్టో స్థాపించిన పాకిస్తాన్ పీపుల్స్ పార్టీకి నాయకత్వం వహిస్తున్నారు. దుబాయిలో 26వ తేదీ ఈ ఇద్దరునేతలుసమావేశం అయి భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయించనున్నట్లు తేలింది. అలాగే ఎన్నికలకు వెళితే ఆపద్ధర్మ ప్రభుత్వంలో ఎవరు ఉంటారు అన్న అశంపైనా చర్చలుజరిపారు. కీలక అంశాలపై ఇద్దరునేతలు ఏకాభిప్రాయంతోఉన్నట్లుతేలింది. ఆపద్ధర్మ ప్రభుత్వం అంటూ వస్తే అందుకు సంబంధించిన పేర్లను కూడా నిర్ణయించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలపై నెలకొన్న అనిశ్చితికి ముగింపు పలకాలని ఈఇద్దరునేతలునిర్ణయించారు. ఇటు ఆర్థికసంక్షోభంలోను, రాజకీయ అనిశ్చితిలోను ఉన్న పాకిస్థాన్ వచ్చే సార్వత్రికెన్నికలకోసం కసరత్తులుప్రారంభించింది. ఎన్నికలసంఘం ఈమేరకు సమావేశం కూడా నిర్వహించింది. మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్ విసిరిన సవాల్‌కు ధీటుగా సంకీర్ణకూటమి అత్యధి స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటువైపు దృష్టిసారించింది. వచ్చే ఆగస్టు 12వ తేదీతో ప్రస్తుత నేషనల్ అసెంబ్లీ కాలపరిమితి ముగుస్తుంది. 60 రోజులలోపు తాజాగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని పాకిస్తాన్ రాజ్యాంగం నిర్దేశించింది. వచ్చే అక్టోబరు లేదా నవంబరు మాసాల్లోనే నేషనల్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలన్న లక్ష్యంతో నవాజ్, జర్దారీలున్నట్లు సమాచారం. ఎన్నికలకంటూ వస్తే ఆపద్దరమ్మ ప్రతినిధిగా మౌలానా ఫజ్లుర్ రెహమాన్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు రెండుపార్టీలు ఏకాభిప్రాయంతో ఉన్నాయి. షరీఫ్ కుమార్తె మర్యం, జర్దారి కుమారుడు బిలావల్‌లు ఇప్పటికే దుబాయిలో ఉన్నారు. ప్రధానమంత్రి షెహబాజ్‌షరీఫ్‌కూడా దుబాయ్‌కు రానున్నారని సమాచారం. మరోసారి భేటీ అయి ఎన్నికలపై ఒక తుది ప్రణాళికను రూపొందిస్తారని చెపుతున్నారు. ప్రస్తుతం పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు, నేషనల్ డేటాబేస్ రిజిస్ట్రేషన్ అథారిటీలకు చేసిన నియామకాలపై కూడా వెల్లువెత్తిన నిరసనపైనా ఈ ఇద్దరునేతలు చర్చించినట్లు తేలింది.

# లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ 'యానిమేషన్ వీడియో'



## ఎన్నికల ఆన్‌లైన్ ప్రచారం షురూచేసిన 'హస్తం'

**న్యూఢిల్లీ, జూన్ 27:** దేశంలో వచ్చే ఏడాది రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఇప్పటినుంచే ప్రచారం ప్రారంబించింది. ఇందుకోసం పార్టీ ఇప్పటికే ఆన్‌లైన్ ప్రచారం ప్రారంబించింది. మరోపక్క బిజెపిసైతం ఆన్‌లైన్‌ప్రచారం ఇప్పటికే షురూచేయడంతో బిజెపి విభజన రాజకీయాలు చేస్తున్నదన్న ప్రచారాన్ని విమర్శిస్తూ మొహబ్బత్‌కి దుకాన్ పేరిట ఈ ఆన్‌లైన్ యానిమేషన్ విడియో ఇపుడు ప్రచారంలోకి వచ్చింది.

ఈ విడియోలు రాహుల్‌గాంధీని దేశాన్ని ఐకమత్యంతో ఉంచేందుకు కృషిచేస్తున్నారని, చెపుతూ భారత్‌జోడోయాత్రను ఉదాహరణగా చూపించింది. 1.43 నిమిషాల విడియోను కాంగ్రెస్ తన అధికారిక ట్విట్టర్‌లో విడుదలచేసింది. ఈ విడియోలో గాంధీ అన్ని జాతులను ఏకీకృతంచేసేందుకు కృషి చేస్తున్నారని, అందుకోసమే భారత్‌జోడో యాత్రను నిర్వహించారని చెపుతూ ఇందుకోసం ఒక కీలకమైన పాటను కూడా జోడించింది. కిసీకి ముస్కుహాతోంపే హో నిసార్ అనే రాజ్‌కపూర్ సినిమా ఆనారిలోని పాటను తెర వెనుక వినిపించింది. ఈ పాట చివరిలోనే ఈ విడియోలో సబ్‌కే వాస్తేహో జిస్కే దిల్‌మే ప్యార్ గాంధీ ఉసీకానామ్‌హై అని ముగించింది. అయితే బిజెపి అప్పటికే తన తొమ్మిదేళ్ల పాలనపై ఒక విడియోను విడుదల చేసింది. ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దేక్రమంలో భారత్ ప్రధాని మోడీ విశేషకృషి చేస్తున్నారంటూ తొమ్మిదేళ్ల కార్యాచరణను ఈ విడియోలో వివరించింది. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన యానిమేటెడ్ విడియోలో ప్రధాని మోడీ ఒక రథాన్ని నడుపుతున్నట్లు చూపించారు. ఆ రథంపై ప్రజాస్వామ్యం, మీడియా, అధికార యంత్రాంగం ఈ మూడింటినీ వాహనపైభాగంలో ప్రముఖంగా చూపించారు. అలాగే హోం మంత్రి అమిత్‌షా ఒక హిందూ ముస్లిం వ్యక్తుల మధ్య చిచ్చుపెడుతున్నట్లు కనిపిస్తే మధ్యలోకి రాహుల్‌గాంధీ వచ్చి వారిద్దరినీ ఏకంచేసే ప్రయత్నం చేస్తున్నట్లు విడియోలో చూపించారు. అలాగే మోడీ నడుపుతున్న రథంపై ఉన్న ప్రజాస్వామ్యం, మీడియా, అధికార యంత్రాంగాలను గొలుసులతో కట్టిపడేసినట్లు చూపించారు. రాహుల్‌గాంధీ ఒక ట్రక్కులో ప్రయాణిస్తూ నఫ్రత్‌కా బజార్ బోర్డుఉన్న ప్రాంతం మీదుగా వెళుతున్నట్లు కనిపించింది.

అది దాటుకువెళ్లిన వెను వెంటనే కాంగ్రెస్ మొహబ్బత్‌కి దుకాన్ అన్న బ్యానర్‌తో కనిపించింది. రాహుల్‌గాంధీ తన భారత్‌జోడో యాత్రలో విద్వేష బాజార్‌ల నుంచి ఇపుడు భారత్‌లో ప్రేమాభిమానాల దుకాణాలు తెరుచుకున్నాయని చేసిన వ్యాఖ్యలకు అర్థం వచ్చేలా ఈ ఆన్‌లైన్ యానిమేషన్ విడియోను రూపొందించారు.



# హిమాచల్ జలదిగ్బంధంలో 300 రోడ్లు

## నిలిచిన చార్‌ధామ్ యాత్ర

**న్యూఢిల్లీ, జూన్ 27:** నైరుతి రుతుపవనాల రాకతో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. వర్షాలు, వరదల కారణంగా 300కుపైగా రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయని స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది.' కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న 350 సున్నిత ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది' అని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు, వరదల కారణగా ఆరు మరణాలు సంభవించాయి. అదేవిధంగా కేదార్‌నాథ్, బద్రీనాథ్‌కు వెళ్లే మార్గంలో ప్రతికూల వాతావరణం కారణంగా చార్‌ధామ్ యాత్ర నిలిచిపోయింది. 'వేర్వేరు ప్రాంతాల్లో హిమపాతం, వర్షాలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలు చోటు చేసుకున్నాయి. దాంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాతావరణ శాఖ అనుమతించిన తర్వాత పర్యాటకులు తమ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరుతున్నాం' అని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మీడియాకు వెల్లడించారు. అలాగే ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ, చమోలీ, పితోరాగఢ్, రుద్రప్రయాగ, బాగేశ్వర్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక దేశ రాజధాని నగరం ఢిల్లీకి వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పుణెకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది.

# ఢిల్లీ సిఎం వసతి భవనం నిర్మాణంపై కాగ్ ప్రత్యేక దర్యాప్తు

## ఎల్జీ సిఫారసులపై కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ



**న్యూఢిల్లీ,జూన్ 27:** ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ బంగ్లాకు నిర్వహించిన మరమ్మతులకు అయిన వ్యయంపై కేంద్ర టాప్ ఆడిటర్‌తో దర్యాప్తుజరిపించాలని కేంద్రం నిర్ణయించింది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఈమేరకు ఆదేశాలు జారీచేసింది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా ఈ మరమ్మతుల వ్యయంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నట్లు కేంద్రానికి లేఖరాసారు. కాగ్ దర్యాప్తుచేయాలని జారీచేసిన ఆదేశంపై ఆప్ తీవ్రంగాధ్వజమెత్తింది. ముఖ్యమంత్రి నివాసానికి జరిపిన మరమ్మతులపై కాగ్ ఆడిట్, దర్యాప్తునకు ఆదేశించడం బిజెపి కుట్రపూరిత రాజకీయాలకు నిదర్శనమని, నియంతృత్వానికి ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. బిజెపి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను అప్రతిష్ట పాలుచేయాలనే ఈ కుట్రకు పాల్పడిందని, తెరవెనుక రాజకీయాలతో అధికారంలాక్కోవాలన్న కుట్రలుచేస్తోందని ఆప్ ప్రతినిధి విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో చోటుచేసుకున్న కుంభకోణాలపై ముందు దృష్టిసారించాలనికోరారు. సీఎం నివాసం ఆధునీకరణ వ్యయంపై తలెత్తిన అవకతవకలు, లోపాలపై కాగ్ ప్రత్యేక దర్యాప్తుచేస్తుందని హోంశాఖ ఆదేశించింది.

ఈ భవనం పునర్నిర్మాణంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఉత్తరఢిల్లీ సివిల్‌లైన్స్‌లో ఉన్న ఈ భవనం నిర్మాణంలో అవకతవకలు లోపాలున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ కేంద్రానికి లేఖరాస్తూ ఆడిట్‌జరిపించాలనిసూచించారు. ఆధునీకరణ అంటే కొన్ని మార్పులు లేదా కొంత అదనపు జోడింపులు మాత్రమే ఉంటాయని, అలా కాకుండా పూర్తిస్థాయిలో పునరిర్మాణం జరిగిందని ప్రజాపనులశాఖ ఈభవనం నిర్మించిందన్నారు. ఈశాఖ ముందుగా ఈ పనిచేపట్టేందుకు అనుమతులు పొందలేదని, ప్రస్తుతభవనాన్ని కూల్చివేసేందుకు కూడా అనుమతులు లేవని గవర్నర్‌కు ఫిర్యాదులు అందాయి. 15-20 కోట్లు అయ్యే ఈ భవనం రానురాను 53కోట్లకుపెరిగిందని ఎల్జీ తన లేఖలోపేర్కొన్నారు. ఎల్జీలేఖపై ఆప్ ప్రతినిధి ఎంపి సంజయ్‌సింగ్‌మాట్లాడుతూ ప్రధానిమోడీ తాను ఒక సన్యాసినని చెప్పుకుంటూ 500 కోట్లతోకూడిన భవనం నిర్మించుకున్నారని, ఇపుడు ఆయన నివసిస్తున్న భవనం ఆధునీకరణపై 90 కోట్లు వ్యయంచేసారని సంజయ్‌సింగ్ గుర్తుచేసారు. కేంద్ర దర్యాప్తుసంస్థలు మధ్యప్రదేశ్‌లోని వ్యాపమ్ కుంభకోణం, అయోధ్యరామ్ మందిర్‌లోని చందా కుంభకోణం, అస్సాం ముఖ్యమంత్రి కుంభకోణం వంటి వాటిని ముందు దర్యాప్తుచేయాలని ఆప్ డిమాండ్‌చేసింది.

# 20 లక్షల కోట్ల కుంభకోణం గ్యారెంటీ ప్రతిపక్షాల భేటీపై ప్రధాని వ్యంగ్యాస్త్రాలు

**న్యూఢిల్లీ, జూన్27:** బీహార్‌లోని పాట్నాలో ఇటీవల జరిగిన ప్రతిపక్షాల భేటీపై ప్రధాని నరేంద్రమోడీ సెటైర్లు వేశారు. ఈ మధ్య గ్యారెంటీ అనే మాట ఎక్కువగా వినిపిస్తోంది. ఈ గ్యారంటీ అనేది అవినీతి గురించేనని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఇప్పుడు బిజెపి కార్యకర్తలపై పడింది. ఇది లక్షల కోట్ల కుంభకోణానికి సంబంధించిన హామీ అని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ కొన్ని రోజుల కిందట వాళ్లు ఫొటో షూట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అందులో పాల్గొన్న వాళ్లను ఒకసారి గమనిస్తే ప్రతి ఒక్కరూ రూ.20 లక్షల కోట్ల కుంభకోణానికి గ్యారెంటీనే అని మీకు అర్థమైపోతుంది అని ఎద్దేవా చేశారు. ఒక్క కాంగ్రెస్ మాత్రమే లక్షల కోట్ల కుంభకోణాలు చేసిందని విమర్శించారు. కొంతమంది తమ పార్టీ కోసమే బతుకుతున్నారు. తమ పార్టీకి మాత్రమే లబ్ధి చేకూర్చాలని చూస్తారు. వారికి అవినీతిలో వాటా, కమిషన్ వస్తుంది. కష్టపడాల్సిన అవసరం ఉండదనే ఈ దారిని ఎంచుకున్నారు అని మోడీ ఆరోపించారు. ఈ పార్టీలకు స్కామ్‌ల అనుభవం మాత్రమే ఉందని మోడీ ఎద్దేవా చేశారు. అందుకే స్కామ్‌లకు సంబంధించిన హామీలే ఆ పార్టీలు ఇవ్వగలవన్నారు.

ఈ విషయాన్ని దేశం గుర్తించాలని కోరారు. మరోవైపు కుంభకోణం చేసిన ప్రతిఒక్కరిపై చర్యలు తీసుకుంటామనే మోడీ గ్యారెంటీ కూడా ఉందని వివరించారు.

# లిథియం అయాన్ బ్యాటరీ ఆద్యుడు గుడినెఫ్ కన్నుమూత

**న్యూఢిల్లీ, జూన్ 27:** ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ లేనిదే ఓ గంట గడవని పరిస్థితి. స్మార్ట్‌ఫోన్ నుంచే నిజ జీవితంలో ఎన్నో ముఖ్యమైన పనులను చక్కబెట్టుకుంటున్నాం. మరి స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరణలో కీలకమైన లిథియం అయాన్ బ్యాటరీకి ఆద్యుడు, నోబెల్ పురస్కార గ్రహీత జాన్ బి గుడినెఫ్ తుది శ్వాస విడిచారు. నూరేళ్లు నిండిన ఆయన టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో ఆదివారం మరణించినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. నేడు స్మార్ట్ ఫోన్లనే కాదు, ల్యాప్ టాప్‌లు, టాబ్లెట్లు, ఎలక్ట్రిక్ వాహనాలకు లిథియం అయాన్ బ్యాటరీయే ఆధారంగా ఉండడం విదితమే. 1980లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో పనిచేసే సమయంలో గుడినెఫ్, లిథియం కోబాల్ట్ ఆక్సైడ్ క్యాథోడ్ బ్యాటరీని అభివృద్ధి చేశారు. బ్రిటిష్ కెమిస్ట్ డాక్టర్ విట్టింగ్ హమ్ అభివృద్ధి చేసిన డిజైన్‌ను ఈయన మరింత మెరుగుపరిచారు. అధిక ఇంధన నిల్వ సామర్థ్యం, భద్రతను మెరుగు పరిచారు. లిథియం అయాన్ బ్యాటరీ ఆవిష్కరణలో ముఖ్యపాత్ర పోషించినప్పటికీ తర్వాతి కాలంలో ఆయన రాయల్టీని పొందలేదు. బ్రిటిష్ ఆటోమిక్ ఎనర్జీ రీసెర్చ్ అసోసియేషన్‌తో బ్యాటరీ పరిశోధనపై హక్కులకు సంబంధించి సంతకం పెట్టేశారు. లిథియం అయాన్ బ్యాటరీ సామర్థ్యాలను గుర్తించిన స్విట్జర్లాండ్, జపాన్ శాస్త్రవేత్తలు వాటి పనితీరు పెంచడంపై దృష్టిపెట్టారు. లిథియంను గ్రాఫిటిక్ కార్బన్ లేయర్‌తో రూపొందించడం వల్ల వాటి పనితీరు మెరుగుపడుతుందని, సామర్థ్యం, భద్రత పెరుగుతుందని గుర్తించారు. చివరికి 1991లో సోనీ సంస్థ గుడినెఫ్ రూపొందించిన క్యాథోడ్, కార్బన్ అనోడ్‌తో కలిపి ప్రపంచంలో తొలి భద్రమైన లిథియం అయాన్ రీచార్జబుల్ బ్యాటరీ రూపొందించింది. 2019లో 97యేళ్ల వయసులో డాక్టర్ గుడినెఫ్ నోబెల్ పురస్కారం అందుకున్నారు.

# మణిపూర్ అల్లర్లకు మయన్మార్ నుంచి ఆయుధాలు

**ఇంఫాల్, జూన్ 27:** మణిపుర్‌లో దాదాపు 50 రోజులుగా జరుగుతున్న అల్లర్లకు మయన్మార్ నుంచి ఆజ్యం పోస్తున్నారు. పొరుగునే ఉన్న మయన్మార్ నుంచి మణిపుర్‌లోని అల్లరి మూకలకు ఆయుధ సరఫరా జరుగుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. తాజాగా అక్రమ ఆయుధ సరఫరా చేస్తున్న నలుగురు వ్యక్తులను భద్రతా దళాలు అరెస్టు చేశాయి. దీనిలో ఐఆర్‌బి దళానికి చెందిన సిబ్బంది ఒకరు ఉండడం విశేషం. ఇంఫాల్ తూర్పు జిల్లాలో ఆయుధ స్మగ్లింగ్ గ్యాంగ్ గురించి భద్రతా దళాలకు సమాచారం అందింది.

Vi!

## మాతో చెప్పండి

మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi కేర్**

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయిల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.

- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం**

- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు**

Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శ్రీ.ప్రసాద్ నాయర్, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు, ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమేయిల్ చేసి లేదా శ్రీ.ప్రసాద్ నాయర్, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN – L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్– 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరింపబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.

**రిజిస్టర్డ్ కార్యాలయం**

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమణ్ టవర్,
ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్– 382011, గుజరాత్
ఫో: +91 796671 4000/ఫ్యా: +91 79 2323 2251
Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345

28-06Pg6exHMNWJQE:Layout 1 6/28/23 11:40 PM Page 1



# తిరుపతిలో రేపటినుంచి చతుర్వేద హవనం

## 35మంది రుత్విక్కులు వారంరోజులు కార్యక్రమం

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** లోక శ్రేయస్సు కాంక్షిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం మైదానంలో 29వతేదీ గురువారంనుండి శ్రీనివాస చతుర్వేద హవనం నిర్వహిస్తోంది. ధార్మికసంస్థ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. వారంరోజులు పాటు జరిగే ఈ చతుర్వేద హవనం సదస్సుకు దాదాపు 35మంది రుత్వికులు పాల్గొంటున్నారు.

ఈ వారంరోజుల కార్యక్ర మానికి హాజరవుతున్న 35మంది రుత్వికులకు వసతి, భోజన సదూపాయాలు ఎస్వీ వేదవిశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేయాలని సూచించారు. హోమం నిర్వహణకు అవసరమైన ద్రవ్యాలు ముం దుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. సాయంత్రంవేళ భక్తుల కోసం వేదప్రవచనాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# జులై 3న శ్రీమద్‌భాగవతం ప్రవచనం



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమల క్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన పారాయణ యజ్ఞంలో జులై 3వతేదీ తిరుమల నాదనీరాజన వేదికపై శ్రీమద్‌భాగవతం ప్రవచన కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రస్తుతం పారాయణం చేస్తున్న గరుడపురాణ పారాయణం జులై 2వతేదీతో ముగియనుంది. లోకక్షేమం కోరుతూ ఈ ఏడాది జనవరి 2న ప్రారంభమైన గరుడపురాణ పారా యణం ఎస్వీబిసి ద్వారా ప్రత్యక్షప్రసారం అవుతుంది. నాదనీరాజన వేదికపై సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకు శ్రీమద్ భాగవతం పారాయణాన్ని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కుప్పా విశ్వనాధశర్మ ప్రవచనం చేస్తారు.

# అలిపిరి ఘాట్‌లో గోడను ఆపై చెట్టును ఢీకొన్న కారు



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహనాల డ్రైవర్లు తప్పిదం...నిర్లక్ష్యం....క్షణకాలం అజాగ్రత్త వెరసి వాహనాలు కొండలను, పిట్టగోడలను, రైలింగ్‌లను ఢీ కొని ప్రమాదాలకు గురవుతున్నాయి. వెరసి వాహనాల డ్రైవర్లు అజాగ్రత్త ప్రమాదాలకు కారణంగా మారాయి. తాజాగా మంగళవారం సాయంత్రం కర్నాటక బెంగుళూరుకు చెందిన వినయ్ యాత్రికుల కుటుంబం కారులో తిరుమలకు వచ్చారు. ఏడుకొండల వెంకన్న దర్శనానంతరం తిరుగుప్రయాణమయ్యారు. కారు మొదటిఘాట్‌లో చివర అలిపిరి వద్దకు చేరుకునే ముందు కారుడ్రైవర్ల అజాగ్రత్త నిద్రపోవడంతో అదుపుతప్పి రక్షణగోడను ఢీ కొని ముందు చెట్టుకు గుద్దింది. దీంతో కారులో ఎయిర్‌బ్యాగ్స్ తెరచుకోవడంతో ఉన్న నలుగురు ప్రాణాలతో బయటపడ్డారు. ఇద్దరు క్షతగాత్రులయ్యారు. ప్రమాదం జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్ఓ అల్లం సురేంద్ర సంఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను రుయాకు తరలించారు. వాహనాన్ని పక్కకు తప్పించారు. కారు డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతోనే అదుపుతప్పి ప్రమాదం జరిగిందని భక్తులు తెలిపారు.



# సిఎం జగన్‌ను కలుసుకున్న బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ షెల్లి సలేహిన్

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్( చెన్నయి,సౌత ఇండియా) షెల్లి సలేహిన్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయంలో ఆయనను కలుసుకున్న బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్ షెల్లి సలేహిన్ కొద్ది సేపు ఆయనతో బేటీ అయ్యారు. ఏపీలో వ్యవసాయం. విద్య,వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన, టెక్నాలాజీ వంటి కీలకాంశాలపై సీఎం జగన్‌తో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్ షెల్లి సలేహిన్ చర్చించారు.ఆయా రంగాల్లో ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ముఖ్యం, విద్య,వైద్యం, వ్యవసాయం రంగాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలు బాగున్నాయని బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ షెల్లి సలేహిన్ సీఎం జగన్‌తో వ్యాఖ్యా నించారు.ఇవన్ని స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు.పేదరిక నిరూ ్మలన దిశలో ఏపీ వేస్తున్న అడుగులు ఆదర్శనీయమన్నారు.పేదలకు చదువు అత్యావసరమని గ్రహించి, ప్రభుత్వ పాఠశాల్లోనే ప్రపంచ స్ధాయి విద్యను అందించడం దూర దృష్టితో తీసుకున్న నిర్ణయమన్నారు.తమ ప్రభుత్వం సైతం ఈ విధానాలపై అధ్యయనం చేస్తోందన్నారు.బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్ షెల్లి సలేహిన్ సీఎం జగన్ బేటీ అనంతరం ఘనంగా సత్కరించారు.ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జ్ఞాపికను అందజేసారు.ఈ సమావేశంలో సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య,బంగ్లాదేశ్ డిప్యూటి హైకమిషనర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకు అత్యుత్తమ సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలు!

## దేశంలోనే పలురకాల జబ్బులకు అత్యాధునిక వైద్యం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో అధునాతనంగా నిర్మితమవుతున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి దేశంలోనే అత్యుత్తమ ఆస్పత్రిగా వైద్యసేవలందించేలా తయారవుతుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. సుమారు 300కోట్ల రూపాయల అంచనాతో కొత్తగా నిర్మిస్తున్న ఆస్పత్రిలో చిన్నపిల్లలకు సంబంధించి గుండె చికిత్సలతోబాటు న్యూరో, న్యూరోసర్జరీ, పల్మనాలజీ, యూరాలజీ తదితర సూపర్‌స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈఏడాది డిసెంబర్ ఆఖరుకు పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించేలా ప్రణాళికలు తయారుచేసి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. మంగళవారం తిరుపతిలో నిర్మాణంలో ఉన్న పద్మావతి సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి భవన నిర్మాణ పనులును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఒ సదా భార్గవి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఎస్టేట్ అధికారి లక్ష్మణమూర్తి, చిన్నపిల్లల గుండె చికిత్సల ఆస్పత్రి ఆర్ఎంఒ డాక్టర్ భరత్, ఇఇ కృష్ణారెడ్డి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు తదితరులతో కలసి పరిశీలించారు. ఇక్కడ ఆస్పత్రి నిర్మాణం కోసం సేకరించిన భూమిలో ఉన్న రుయా ఆస్పత్రి క్షయ,ఊపిరితిత్తుల వ్యాధుల చికిత్స వార్డును పరిశీలించారు. ఈ వార్డును తాత్కాలికంగా మరోచోటుకు తరలించాలని ఆదేశించారు. స్థలం గుర్తించి కొత్తభవనం నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే తిరుపతిలోని చిన్నపిల్లల హృదయాలయం గుండె మార్పిడి, గుండె శస్త్రచికిత్సల సేవల్లో ప్రపంచంలోని ఉత్తమ ఆస్పత్రుల సరసన చేరిందని ఇఒ ధర్మారెడ్డి వివరించారు. ఆస్పత్రిలో ఇప్పటివరకు 1,450 గుండె ఆపరేషన్లు నిర్వహించి,పిల్లలకు కొత్త జీవితం ప్రసాదించినట్లు తెలిపారు. జీవన్‌దాన్ క్రింద నాలుగుగుండె మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారని తెలిపారు.



# నడకమార్గంలో ఫెన్సింగ్ సాధ్యంకాదు

## 7వమైలు అడవిలో తల్లిచిరుత సంచారం అపోహ, శేషాచలం కొండల్లో పెద్దపులి సంచారం లేదు, భక్తుల భద్రతకు టిటిడితో సమన్వయం

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కాలినడక మార్గాల్లో తిరుమలకొండకు వచ్చే భక్తుల భద్రతకు అనేక చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర అటవీశాఖ ప్రధాన ముఖ్యసంరక్షణ అధికారి వై.మధుసూదన్‌రెడ్డి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. కాలినడక మార్గాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలిపిరి కాలినడక మార్గంలో ఇటీవల చిరుతపులి పిల్ల మూడేళ్ళ కౌశిక్‌ను నోటకరుచుకెళ్ళి దాడిచేసి ఆపై వదలిపెట్టిన ఘటన విదితమే. ఆ భగవంతుని దయ, కృపతోనే బాబు పునర్జన్మపొందాడని విశ్వాసం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన 24గంటల వ్యవధిలోనే చిరుతపిల్లను బంధించగలిగామన్నారు. అదే ప్రాంతంలో తల్లి చిరుత సంచారం ఉందనే విషయం అపోహామాత్రమేనని అన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా సిసికెమెరాలతో నిఘా ఉంచామని, తల్లి చిరుత కోసం ఆపరేషన్ కొనసాగుతుందని తెలిపారు. నగకమార్గంలో చిరుతల సంచారం ఉంటే వాటిని ట్రాఫ్ చేసి ఇతరప్రాంతాలలో వదలిపెడతామన్నారు. శేషాచలం కొండల్లో ప్రస్తుతం పెద్దపులి సంచారం లేదన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలో ఉన్న పెద్దపులుల కోసం బద్వేలు మీదుగా శేషాచలకొండలకు కారిడార్ ఏర్పాటుచేస్తున్నామన్నారు. చిరుతల గణాంకాలు చేపట్టామని, వాటి సంఖ్యనిర్ధిష్టంగా చెప్పలేమన్నారు. భక్తులు ఆహారపదార్థాలను అటవీప్రాంతంలో పడవేయకుంటే చిరుతల సంచారాన్ని నివారించవచ్చన్నారు. గతంతో పోలిస్తే శేషాచలం అటవీప్రాంతం అడవి దట్టంగా పెరిగిందని, నడకదారుల్లో వన్యప్రాణుల సంచారం ఉంటుందన్నారు. రాత్రి సమయంలో భక్తులు గుంపులుగుంపులుగా వెళ్ళాలని మధుసూదన్‌రెడ్డి కోరారు. అటవీచట్టం ప్రకారం నడకమార్గంలో ఫెన్సింగ్ వేయడం కుదరదన్నారు. టిటిడితో సమన్వయం చేసుకుని సమస్య పరిష్కారం కోసం చూస్తామన్నారు. ఏనుగుల సంచారం విషయంలో ఎలాంటి ఆస్తి,ప్రాణనష్టం జరగకుండా పొరుగు రాష్ట్రాలతో కలసి సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టుబడిన ఎర్రచందనం అమ్మకాలు చేపడతామని, గత ఫిబ్రవరిలో 372టన్నులు అమ్మగా 272కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. రెండవ విడత అమ్మకాలకు కేంద్రం అనుమతినిచ్చిందని, టాస్క్‌ఫోర్స్, అటవీసిబ్బంది సమన్వయంతో కలసి పనిచేస్తున్నామని మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మీడియా సమావేశంలో తిరుపతి అటవీసర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ నాగేశ్వరరావు, డిఎఫ్ఒ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న రాష్ట్ర అటవీశాఖ ప్రధాన ముఖ్యసంరక్షణ అధికారి వై.మధుసూదన్‌రెడ్డి విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఆధ్యాత్మిక నగరంలో సుందరంగా రేణిగుంట బిటిరోడ్డు!

## రూ.5.61కోట్లతో పనులకు టెండర్లు, తిరుచానూరు రైల్వేస్టేషన్‌కు మరింత సులభంగా రవాణా




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రఖ్యాతి గాంచిన యాత్రాస్థలం...ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఎంతో ప్రాధాన్యత ఉన్న.. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే రేణిగుంట రోడ్డును సుందరంగా నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. సుమారు ఎనిమిదికిలోమీటర్ల వరకు ఉన్న ఈ రోడ్డును పూర్తిగా తారురోడ్డుగా తీర్చిదిద్దేందుకు టెండర్లు పిలిచి పనులు చేపట్టే ప్రక్రియకు ధర్మకర్తలమండలి ఆమోదం తెలిపింది. ఈ మార్గంలో ప్రస్తుతం రామానుజ విగ్రహం కూడలి మీదుగా హీరోహోండాషోరూమ్ వరకు శ్రీనివాససేతు ఫ్లైఓవర్ పనులు పూర్తయ్యాయి. రామానుజకూడలిలో మూడుమార్గాలు కలిసే అద్భుతమైన రింగురోడ్డుతరహాలో వాహనాలు కలసి ఎటువెళ్ళాలో ఆ దారిలో సులభంగా దారిమళ్ళి రాకపోకలు సాగేలా సేతు నిర్మాణం పూర్తికావస్తోంది. ఈ వలయాకారంలో తిరుచానూరు, ఆర్టీసి బస్టాండు,తిరుమలవైపు వెళ్లే వాహనాలతోబాటు రేణిగుంట వైపు ఏకంగా విమానాశ్రయంకు చేరుకునేందుకు ట్రాఫిక్ సమస్య లేకుండా సాఫీగా వాహనాలు కదలిపోనున్నాయి.

**రూ.5.61కోట్లతో బిటిరోడ్డు పనులు:** తిరుపతి-రేణిగుంటవరకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ఈ రోడ్డునుతిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధిని చేపడుతోంది. తారురోడ్డు నిర్మాణం పూర్తయిన తరువాత పూర్తిగా డివైడర్లు అభివృద్ధిచేసి, పచ్చని మొక్కలు, పూల మొక్కలతో బాటు భూగర్భ విద్యుత్ కేబుళ్ళ వ్యవస్థతో విద్యుత్‌దీపాలు వెలుగులు విరాజిల్లేలా ఏర్పాటుకానున్నాయి.ఇవన్నీ పూర్తయితే రామానుజకూడలి నుంచి రేణిగుంట వరకు ఉన్న రోడ్డు సుందరంగా తయారుకానుంది. నగరం స్మార్టుసిటీగా రూపుదిద్దుకోవడం దీనితోబాటు రేణిగుంట మార్గంలో శెట్టిపల్లి వద్ద తిరుచానూరు రైల్వేస్టేషన్ ఏర్పాటు కానుండటం తిరుపతి నగరం శివారు ప్రాంతాలు రియల్‌ఎస్టేట్ పరంగా అపార్టుమెంట్లు నిర్మితమవడం....అనేక రకాల పరిశ్రమలకు నిలయంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఉండటం వంటి ప్రధాన కారణాలతో రేణిగుంట మార్గానికి ప్రాముఖ్యత సంతరించుకుంది. అంతేగాక కలియుగవైకుంఠం తిరుమలకు వచ్చే దేశవిదేశాల్లో నలుమూలల నుంచి భక్తులు రైళ్ళలో, విమానాల్లో రేణిగుంటలో దిగుతారు. అక్కడ నుంచి నేరుగా తిరుమలకు ప్రైవేట్ ట్యాక్సీల్లోనో, ఆర్టీసి బస్సుల్లోనూ చేరుకుంటున్నారు. ఇలా వస్తున్న వారిలో మహారాష్ట్ర, బీహార్, ఒరిస్సా, ఢిల్లీ, పాండిచ్చేరి, ముంబై వంటి రాష్ట్రాలకు చెందిన భక్తులు ఉన్నారు. రేణిగుంటరైల్వేజంక్షన్ కావడంతో అర్ధరాత్రి రైళ్ళు దిగిన యాత్రికులు తిరుమలకు తిరుపతి మీదుగా చేరుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో యాత్రికులకు రవాణా కష్టాలు లేకుండా, వాహనాలు సాఫీగా ప్రయాణించేందుకు వీలుగా తిరుపతి రామానుజకూడలి నుండి రేణిగుంట జంక్షన్ వరకు నూతనంగా 5.61కోట్ల రూపాయల వ్యయంతో తారురోడ్డు నిర్మాణం కానుంది. ఈ పనులు రానున్న మూడునాలుగునెలల్లో ప్రారంభంకానున్నాయనేది తెలుస్తోంది. తిరుమలకు వస్తున్న లక్షమందిపైగా భక్తుల్లో సుమారు 10వేల మంది వరకు రేణిగుంట నుండి ప్రయాణిస్తున్నారనేది అంచనా. భక్తుల సౌలభ్యంకోసం, యాత్రికుల సాఫీ ప్రయాణం కోసం రేణిగుంటరోడ్డు సుందరంగా తయారుకానుందనేది తిరుపతి వాసులేగాక యాత్రికులు ఆశిస్తున్నారు.

# మోడేకుర్రులో జూనియర్ ఎన్టీఆర్ అభిమాని ఆత్మహత్య

**కొత్తపేట, జూన్ 27 ప్రభాతవార్త:** కొత్తపేట మండలం మోడేకుర్రు శివారు కడలి వారి పాలెంలో మేడిశెట్టి శ్యామ్ మణికంఠ (21) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మణికంఠ జూనియర్ ఎన్టీఆర్ అభిమానిగా గుర్తింపు తెచ్చుకోవడంతో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రెకెత్తించింది. ఆత్మహత్యకు పాల్పడే ముందు సెల్ఫీ వీడియో తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చి వైరల్‌గా మారింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. ఇతని స్వగ్రామం కాట్రేనికోన మండలం కుప్పిగుంట కాగా తల్లిదండ్రులు కొన్ని సంవత్సరాల క్రితమే బ్రతుకు తెరువు కోసం తిరుపతి పట్టణానికి వలస వెళ్లారు. ఇదిలా ఉంటే పది రోజుల కిందట శ్యామ్ మణికంఠ తన తల్లి గారి ఊరైన కొత్తపేట మండలం మోడేకుర్రు వచ్చి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీ శనివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వారి బంధువులు అందరూ కూడా తిరుపతిలో ఉండటంతో అతను ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. శ్యామ్ మణికంఠ ప్రముఖ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్‌కు వీరాభిమాని. అయితే అతను ఉరి వేసుకుని ఉన్నట్టు కనిపిస్తున్నా అతని మృతిపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కాళ్ళు నేలకు తాకుతూ ఉండటం, ఒంటిపై గాయాలు ఉండటంతో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**యువకుడి మృతిపై సందేహాలు ఉంటే చెప్పిండి: కొత్తపేట డిఎస్పీ కెవి రమణ:** ఎన్టీఆర్ వీరాభిమాని మేడిశెట్టి శ్యామ్ మణికంఠ మృతిపై, సందేహాలు, సమాచారం ఉంటే తమను సంప్రదించాలని కొత్తపేట డిఎస్పి కెవి రమణ సూచించారు. కొత్తపేట మండలం మోడేకుర్రు శివారు కడలివారి పాలెంలో ఈనెల 25వ తేదీ ఉదయం మేడిశెట్టి శ్యామ్ మణికంఠ అనే యువకుడు ఉరి వేసుకుని చనిపోయి ఉండగా తమ సిబ్బంది గుర్తించారని డిఎస్పి రమణ విలేఖరులకు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలిస్తే జేబులో బ్లేడు, ఫోను ఉన్నాయన్నారు. బ్లేడుతో చేయి మణికట్టును కోసుకున్నట్లుగా ఉందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించామన్నారు. మృతుని వివరాలు సేకరిస్తే కాట్రేనికోన మండలం కుప్పిగుంటకు చెందిన వాడిగా తెలిసిందన్నారు.పదేళ్లుగా అతడి తల్లి దండ్రులు మేడిశెట్టి శ్రీనివాస్ దంపతులు కుటుంబంతో సహా ఉపాధి నిమిత్తం తిరుపతిలో ఉంటూ కూలీ పని చేసుకుంటున్నారని చెప్పారు.



మృతుడు మేడి శెట్టి శ్యామ్ మణికంఠ(ఫైల్)

అయితే యువకుడి మృతిపై ఎవరికైనా సందేహాలు ఉన్నా, సమాచారం ఉన్న తమకు తెలియజేయాలన్నారు. ఏదైనా సమాచారం ఇస్తే నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

**శ్యామ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి: -సినిహీరో జూనియర్ ఎన్టీఆర్:** తన అభిమాని శ్యామ్ మృతిపై జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ప్రెస్‌నోట్ విడుదలచేశారు. శ్యామ్ మరణం అత్యంత బాధాకరమైన సంఘటన అని అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో ఎలా చనిపోయి ఉంటాడో తెలియకపోవడం మనసును కలచివేస్తుందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ప్రభుత్వ అధికారులు ఈవిషయంపై తక్షణమే దర్యాప్తు జరపాలని కోరారు.గతంలో శ్యామ్ జూనియర్ ఎన్టీఆర్‌పై అభిమానంతో ఓ కార్యక్రమంలో సెక్యూరిటీని దాటుకుని ఎన్టీఆర్ వద్దకు వెళ్ళి ఫోటో దిగిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సమయంలో సెక్యూరిటీ అతడిని అడ్డుకుంటుంటే ఎన్టీఆర్‌శ్యామ్‌ను పిలిచి ఆలింగనం చేసుకుని ఫోటోదిగారు.శ్యామ్ స్నేహితులు ఆఘటననను గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతం అవుతున్నారు.

**కంటతడి పెట్టిస్తున్న సెల్ఫీ వీడియో:** చనిపోయే ముందు శ్యామ్ తీసుకున్న సెల్ఫీ వీడియో అందర్నీ కంటతడి పెట్టిస్తోంది. తల్లిదండ్రులకు ఐలవ్‌యు మమ్మీ డాడి అని పదే పదే చెప్పిన శ్యామ్ తనకు జాబ్ ఇంట్రెస్ట్ లేదని, తన వల్ల కాని జాబ్ చేయలేనని చెప్పాడు. మళ్లీ జన్మంటూ ఉంటే మీ కొడుకుగా పుడతానని ఆఖరి మాటలు చెప్పాడు.



# కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆమె కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి. అనంతరం జ్ఞాపికను ఆమెకు అందజేశారు.

# వర్షాకాలంలో రైల్వే ముందస్తు జాగ్రత్త చర్యలు

## ఇంజినీరింగ్ విభాగం భద్రతా సదస్సులో డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, జూన్ 27 ప్రభాతవార్త:**.ప్రస్తుతం నైరుతీ రుతుపవనాల ప్రవేశంతో వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున, రైలు మార్గాల నిర్వహణ విభాగం నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. వర్షాకాలంలో రైల్వే ముందస్తు జాగ్రత్తలు.. అంశంపై గుంతకల్లు ఇంజినీరింగ్ విభాగం మంగళవారం స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో ప్రత్యేకంగా భద్రతా సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో డిఆర్ఎం రమణారెడ్డితోపాటు అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, యు.సుధాకర్, సీనియర్ డిఇఎన్-సమన్వయం ఉన్న అక్కిరెడ్డిలు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో ప్రభావిత మయ్యే విభాగాలు, వంతెనలు, సొరంగాల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర పరికరాల లభ్యత, ఇసుక బస్తాలను, బండరాళ్ల, పైపులు వంటి అతి ముఖ్యమైన ఈ సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో ప్రమాదాలకు గురయ్యే వంతెనలు, ట్యాంక్ బండ్‌ల వద్ద నిత్యం రేయింబవళ్లూ 24 గంటలు ప్రత్యేక మాన్‌సూన్ ప్యాట్రోలింగ్ సిబ్బందిచే పర్యవేక్షించాలన్నారు. భారీ వర్షాల, వరదనీరు రైలు మార్గాలపై ప్రవహించకుండా తగు చర్యలు తీసుకుంటూ రైళ్ల సాఫీగా తిరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైలు మార్గాల నిర్వహణకు సంబంధించి వ్యక్తిగత కౌన్సిలింగ్, గ్రూప్ సమావేశాలు నిర్వహిస్తూ, క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సదస్సులో ఇంజి నీరింగ్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు సంజీవ్‌కుమార్, కౌశల్ ఫొండే, రామస్వామి, డివిజన్ పరిధిలోని ఎడిఇఎన్‌లు, ఎస్ఎస్ఈలు, అధిక సంఖ్యలో రైల్వే కీమెన్‌లు, ట్రాక్‌మెన్‌లు, సీనియర్ డిఇఎన్- కోఆర్డినేషన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డిఆర్ఎం రమణారెడ్డి

# పరిశ్రమల స్థాపనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి: ఎంఎస్ఎఇడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్

**విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అధికారులతో పాటు డైరెక్టర్లు అంతా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్‌ప్రైజెస్ డెవప్మెంట్ కార్పొరే షన్ (ఏపి ఎంఎస్ఎంఇడిసి) చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. ఏపి ఎంఎస్ఎంఇడిసి సమీక్ష సమావేశం మంగళవారం ముత్యాలంపాడులోని కార్యాలయంలో జరిగింది. దీనికి సిఇఒ ప్రవీణ్‌కుమార్ ఆన్‌లైన్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధి కారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో ఉద్యో గుల కొరత ఉందనే విషయాన్ని అధికారులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ప్రభుత్వానికి నివే దిక తయారు చేయాలని పేర్కొన్నారు. బ్యాంకులు ద్వారా రాయితీతో కూడిన చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రతిజిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించాలని చెప్పారు. అనంతరం సమావేశ అజెండాలోని అంశాలను కులంకుశంగా పరిశీలించి అధికారులు, డైరెక్టర్లతో చర్చించి ఆమోదించారు. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతం అవ్వడంతో అందరికి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి సమ్మిట్ బహుమ తులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఇడి గోపాలకృష్ణ, ఎస్ఇడి అనిల్ కుమార్, ఎడి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎపిఎంఎస్ఎం ఇడిసి ఆయా జిల్లాల డైరెక్టర్లు పాల్గొన్నారు.





మంగళవారం జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌తో భేటీ అయిన ఒమన్ విదేశాంగమంత్రి అల్బుసైది

# పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యం

≫ దరికి వ్యాక్సినేషన్ జరిగిందా!,లేదా అనే అంశంపై పర్యవేక్షణ జరగాలన్నారు.పాఠశాలలు తెరిచినందున అక్కడ కోవిడ్ నిబంధనలు సమర్థంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య,ఆరోగ్యశాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ఏయే వ్యాధులు ప్రాణాంతకమో ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తించింది.వీటిని నియంత్రించేందుకు పిల్లలకు వ్యాక్సిన్‌లను క్రమ పద్ధతిలో అందజేస్తోంది.ఇందులో భాగంగా పిల్లల్లో న్యూమోనియా ప్రాణాంతక సమస్య మారుతున్నట్లు గుర్తించారు.అందుకే ఈ సమస్యను చిన్న వ్యాధిగానే నియంత్రణ చేయుకు 10 వ్యాక్సిన్‌గా న్యూమోకోకల్ కాంజ్యుగెట్ వ్యాక్సిన్‌ను అందిస్తోంది. ప్రభుత్వం వద్ద ఔషధ కంపెనీల రిజిస్ట్రేషన్ అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. సమర్థవంతమైన ఔషధ నియంత్రణ, పరిపాలన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్ నిర్వాహణపై సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని సీఎం సూచించారు.పాఠశాలల్లో కరోనా నిర్ధరణ పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రుల్లో సమర్థవంతమైన ఔషధ నియంత్రణ కోసం,పరిపాలన కోసం రెండు కొత్త వెబ్‌సైట్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉండాలన్నారు. పట్టణప్రాంతాల్లో వినియోగించే మందుల నాణ్యత ప్రమాణాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పారదర్శకతను విధానాలను అవలంభిస్తోంది.నాణ్యత కలిగిన ఔషధాలే ప్రజలకు అందుబాటులో ఉండాలని పలు చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో భాగంగానే క్షేత్ర స్థాయి నుంచి ఆస్పత్రులపై తరచూగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించింది.ఈ విషయంలో అవినీతి,అవకతవకలకు అవకాశం లేకుండా తనిఖీ అధికారులు వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆ మేరకు ఆయన విలేజ్‌క్లినిక్కులు,ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,సీహెచ్‌సీలు,ఏరియాహాస్పిటల్స్,జిల్లాహాస్పిటల్స్,టీచింగ్ హాస్పిటళ్లకు ఆదేశాలు జారీ చేసారు.ఎప్పటికప్పుడు మందుల ప్రామాణికత,నాణ్యతపై నివేదికలందాలని అధికారులను సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు.శిశు మరణాలు నియంత్రణ ఏపీకి ఒక కీలక లక్ష్యం కావాలన్నారు.పౌష్టికాహారలోపంతో పుట్టిన బిడ్డలకు ఈ దిశలో వైద్యసేవలు,అవసరమైన విటమిన్లు, ఇతర మందులు అందించాలన్నారు.

# ఆలయ పాలనలో సంస్కరణలు

≫ రయణ వ్యాఖ్యానించారు.వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ "వారాహి" యాత్రకు స్పందన లేదన్నారు.దీంతో పవన్ ఏం మాట్లాడాలో తెలియని స్థితిలో యువతను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు.చంద్రబాబు డైరెక్షన్‌లో నటిస్తున్న పవన్ ఆయన రాసిన డైలాగులు చదువుతున్నాయన్నారు.పవన్ మానసిక స్థితి బాగోలేదన్నారు.ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదన్నారు. ద్వారంపూడి తనపై పోటీ చేయాలని సవాల్ చేస్తే పవన్ తోక ముడి చారన్నారు.పవన్ కల్యాణ్ ద్వారా గోదావరి జిల్లాల్లో కాపుల ఓట్లు చీల్చాలనుకున్న చంద్రబాబు పాచికలు పారలేదన్నారు.

# రెండు చట్టాలతో ఒకదేశం నడవదు

**న్యూఢిల్లీ,జూన్ 27:** ఉమ్మడిపౌరస్మృతిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ ఒకదేశం రెండుచట్టాలతో నడవలేదని, ఒక కుటుంబంలోని విభిన్న వ్యక్తులకు విభిన్న నిబంధనలు అమలుచేయడం వీలుకాదని ఆయన అన్నారు. అందుకే ఉమ్మడి శిక్షాస్మృతిని అమలుకు తీసుకురావాలన్న నిర్ణయంతో బిజెపి ఉందని ప్రధాని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో బిజెపి కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ ఏడాది డిసెంబరులో రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ ప్రచారాన్ని మోడీ ప్రారంభించారు. మోడీ మాట్లాడుతూ ఎవరైతే ఉమ్మడి శిక్షాస్మృతిని వ్యతిరేకిస్తున్నారో వారే దేశంలో వారి స్వార్థ ప్రయోజనాలకోసం పోరాడుతున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులకోసం ప్రవచిస్తోందని, ఉమ్మడిశిక్షాస్మృతిని అమలుచేయాలని సుప్రీంకోర్టుకూడా కోరిందని ప్రధాని అన్నారు. బిజెపిపై నిందలు వేసేవారు నిజంగా ముస్లిం శ్రేయోభిలాషులైతే సమాజంలోని చాలా కుటుంబాలు విద్య, ఉపాధిలో వెనుకబడి ఉండేవి కావని, కష్టాలతో జీవితాన్ని గడపాల్సిన దుస్థిత ఉండేది కాదని మోడీ ధ్వజమెత్తారు. ఇదే సమయంలో పాట్నాలో ఇటీవలజరిగిన విపక్ష పార్టీల సమావేశంపైకూడా మోడీ విరుచుకుపడ్డారు. అలాగే ట్రిపుల్ తలాక్‌పై మాట్లాడుతూ ఇస్లాం నుంచి ఈ వ్యవస్థను విడదీయలేనిది అయితే ఈజిప్టు, ఇండోనేసియా, ఖతార్ జోర్డాన్, సిరియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ వంటిముస్లిం మెజార్టీ దేశాల్లో ఎందుకు పాటించడంలేదని మోడీ ప్రశ్నించారు. ఉమ్మడి శిక్షాస్మృతికి సంబంధించి ఒకే కుటుంబంలోనిసభ్యులకు వేరువేరు నిబంధనలు అవసరమా అని ఒకదేశం రెండుచట్టాలపై నడవదని అన్నారు. 90శాతం సున్నీ ముస్లింలు ఉన్న ఈజిప్టు దాదాపు 90 ఏళ్లక్రితమే ట్రిపుల్ తలాక్‌ను రద్దుచేసిందని ఆయన గుర్తుచేసారు. ట్రిపుల్‌తలాక్‌ను సమర్థించేవారు ఓటుబ్యాంకు కోసం ఆకలితో ఉన్నవాళ్లు ముస్లిం మహిలలకు తీవ్ర అన్యాయంచేస్తున్నారని ప్రధాని విమర్శించారు. ట్రిపుల్‌తలాక్‌కేవలం మహిళలకు సంబంధించినది కాదని, మొత్తం కుటుంబాలను నాశనం చేస్తుందని అన్నారు. ఓ కుటుంబంలోని వ్యక్తిని ఎన్నో ఆశలతో పెళ్లిచేసుకున్న మహిళను ట్రిపుల్ తలాక్‌చెప్పి వెనక్కిపంపించడం వల్ల ఆమె తల్లితండ్రులు,సోదరులు ఆమెభవిష్యత్తుపై ఆందోళనకు గురవుతారని మోడీ అన్నారు. ట్రిపుల్ తలాక్‌తో ముస్లిం కుమార్తెల స్వేచ్ఛను అణిచివేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందుకే ముస్లిం సోదరీమణులు, కుమార్తెలు తాను ఎక్కడికివెళ్లినా బిజెపికి, మోడీకి అండగా నిలుస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపి గెలుస్తుంది కాబట్టి విపక్షాలు సమావేశాలతో కలిసివస్తున్నారని, కాంగ్రెస్ కేవలం కోట్లరూపాయలు అవినీతిమాత్రమేచేస్తే ఆర్జేడీ, టిఎంసి, ఎన్సీపిల కుంభకోణాల జాబితా చాలా ఉందని మోడీ విమర్శించారు. ఉమ్మడిశిక్షాస్మృతిపై ఇటీవలే లాకమిషన్ సంప్రదింపుల పత్రం విడుదలచేసింది. వివిధ వర్గాలనుంచి ప్రజల నుంచి గుర్తింపు పొందిన విభిన్న మత సంస్థల నుంచి అభిప్రాయాలు కోరింది. ఉమ్మడిశిక్షాస్మృతి అంటేనే దేశంలోని అన్ని కులాలు అన్ని మతాల ప్రజలకు ఒకే చట్టం ఉండేవిధంగా రూపొందించే వ్యవస్థ. మతాల ఆధారంగా కాకుండా సమానత్వంతో కూడిన ఒకే చట్టం ఉండాలనిసూచిస్తోంది. ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు తమ ప్రాంతంలో వారి ఏకీకృత శిక్షాస్మృతిని రూపొందిస్తున్నాయి. ఉమ్మడి శిక్షాస్మృతి అంటేనే దేశ ప్రజలందరికీ ఒకే నిబంధనలు, ఒకే చట్టం అని రాజ్యాంగం సూచిస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం తమ ఓటుబ్యాంకు కోసం భూతద్దంలో చూపిస్తున్నాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కూడా విమర్శలు చేసారు.

# యేడాది పొడిగింపు

≫ ఐదు రోజుల వని విధానాలు వర్తిస్థాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కుడా ముఖ్యమంత్రి నిర్ణయంతో హర్షం వ్యక్తం చేసారు.ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన చేసారు.ఇదే సందర్భంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి నెలా మూడో శుక్రవారం ఫిర్యాదుల పరిష్కారం దినం(గ్రీవెన్స్) డే నిర్వహించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసారు.జిల్లా కలెక్టర్లు,ఆయా విభాగాధినతులు(హెచ్‌వోడిలు), ఉద్యోగులు ఇచ్చే పిర్యాదులు,వినతులను "జగనన్నకు చెబుదాం" పోర్టల్‌లో నమోదు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు.

# కెసిఆర్ కుమార్తె కోసం బిఆర్ఎస్‌కు ప్రజలు బాగు కోసం బిజెపికి ఓటువేయండి

## 'మేరాబూత్ సబ్‌సే మజ్‌బూత్'లో ప్రధాని మోడీ

**భోపాల్,జూన్ 27:** తెలంగాణముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె బాగుండాలంటే బిఆర్ఎస్‌కు ఓటువేయాలని, ప్రజలు బాగుండాలంటే మాత్రం బిజెపికి ఓటువేయాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లోనిర్వహించిన మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ కార్యక్రమంలో ప్రధానిమోడీ పాల్గొన్ని దేశవ్యాప్తంగా ఎంపికచేసిన పార్టీ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. కుటుంబ పార్టీలపై మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ కుటుంబంపై విమర్శలు గుప్పించారు. అలాగే విపక్షాల భేటీపైనా ధ్వజమెత్తారు. అవినీతిపై చర్యలు తీసుకోవడంతోపాటు 2024 ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందన్న భయంతోనే ప్రతిపక్షాలన్నీ ఒకచోటకు చేరాయని, ఆపార్టీలన్నీ అవినీతి కుంభకోణాలకు హామీ ఇస్తాయన్నారు. తాను మాత్రం అవినీతిపరులను వదిలిపెట్టేప్రశ్నేలేదని హామీ ఇస్తున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. బిజెపికి కార్యకర్తలే అతిపెద్ద బలమని మోడీ అన్నారు. తాము ఎసి గదుల్లో కూర్చుని ఆదేశాలు జారీచేయబోమని, ప్రజలతో మమేకం అయ్యేందుకు కఠిన వాతావరణపరిస్థితులను ఎదుర్కొంటామని తెలిపారు. బుజ్జగింపులు, ఓటుబ్యాంకు రాజకీయాలు చేయకూడదని బిజెపి నిర్ణయించిందని మోడీ అన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:27/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 527136
2nd Prize Rs.7000/- 56734
3rd Prize Rs.3500/-
08770 09659 24861 34212 36014
49542 52602 66329 71728 90822
4th Prize Rs.200/-
1072 1353 1646 1962 4623 5178 6632
7155 8460 9086
5th Prize Rs.100/-
1061 1377 1470 1638 2895 4915 5030
6021 6246 8559
6th Prize Rs.50/-
0103 2234 3272 4476 6020 7492 8432
0164 2250 3310 4642 6081 7560 8569
0246 2367 3354 4774 6203 7604 8738
0339 2430 3445 4942 6250 7614 8840
0354 2462 3482 5062 6307 7733 9319
0380 2551 3559 5064 6579 7750 9393
0716 2639 3582 5116 6641 7973 9416
0781 2875 3642 5159 6671 7991 9565
0827 2962 3645 5169 6731 8021 9569
1045 2999 3678 5200 7183 8028 9611
1099 3053 3886 5310 7198 8056
1154 3087 4057 5710 7248 8105
1349 3162 4301 5713 7266 8134
1726 3243 4321 5725 7388 8215
1920 3252 4469 5904 7403 8404

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 126245
2nd Prize Rs.7000/- 62012
3rd Prize Rs.3500/-
12838 24086 24825 32052 35183
41595 53197 77456 85556 87876
4th Prize Rs.200/-
0284 2315 3054 3283 5485 5970 7144
8328 8718 8846
5th Prize Rs.100/-
0786 2121 2345 3943 4456 5037 5432
9157 9214 9613
6th Prize Rs.50/-
0058 2529 3862 5489 6771 7931 8774
0159 2536 3923 5729 6781 7961 8921
0396 2702 4163 5747 7045 7963 9064
0417 2758 4409 5830 7145 8078 9499
0595 2773 4450 5968 7160 8081 9555
0819 2857 4547 5976 7196 8106 9773
0915 3090 4551 6000 7312 8189 9824
1004 3169 4691 6081 7404 8326 9882
1061 3260 4694 6165 7428 8424 9912
1104 3308 4967 6186 7445 8536 9990
1335 3355 5018 6273 7481 8560
1386 3404 5127 6283 7670 8568
1795 3592 5150 6442 7706 8606
1881 3744 5293 6601 7788 8661
2503 3764 5309 6622 7900 8675

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:27/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 687255
2nd Prize Rs.7000/- 45003
3rd Prize Rs.3500/-
03283 18765 21586 22614 29499
31417 55738 71397 79699 82110
4th Prize Rs.200/-
0304 2550 3483 6335 6411 6709 6976
8288 8304 9708
5th Prize Rs.100/-
0222 0246 0655 2981 4219 6341 6440
6583 8902 9773
6th Prize Rs.50/-
0034 1809 3149 4858 6616 7561 8689
0104 1845 3250 4929 6649 7602 8706
0400 1944 3373 5262 6809 7690 9029
0404 2074 3431 5274 6834 7759 9046
0566 2215 3750 5558 6919 7784 9309
0585 2329 3773 5712 6953 7853 9435
0667 2495 3910 5728 7091 7855 9492
0959 2508 3930 5780 7096 7882 9543
0992 2526 3993 5801 7153 7901 9611
1042 2576 4036 5808 7191 7923 9674
1084 2725 4078 6004 7230 7985
1640 2814 4100 6095 7266 8147
1667 2835 4184 6163 7303 8440
1732 2883 4491 6372 7310 8584
1736 2918 4685 6458 7423 8672

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 256471
2nd Prize Rs.7000/- 08667
3rd Prize Rs.3500/-
05083 06647 07326 08059 08390
30993 51877 58338 93381 95169
4th Prize Rs.200/-
0896 1544 4093 4375 4428 5191 5350
5857 6188 6753
5th Prize Rs.100/-
0205 0267 0752 1039 2996 3781 5117
5450 6041 9211
6th Prize Rs.50/-
0112 1520 2833 4538 5650 7614 9285
0258 1690 2896 4581 5784 7713 9336
0289 1710 2900 4711 5938 7745 9339
0404 1724 2990 4839 5954 7818 9505
0623 2011 3298 4889 6151 7991 9512
0657 2035 3315 4905 6268 8024 9725
0658 2089 3515 4907 6417 8105 9788
0659 2174 3621 4983 6670 8165 9795
0834 2178 3789 5011 6921 8172 9947
0886 2265 3847 5014 6933 8384 9954
1023 2276 3893 5039 6957 8489
1073 2459 4018 5172 7042 8705
1177 2644 4124 5400 7060 8915
1230 2764 4444 5465 7361 9006
1470 2824 4537 5613 7556 9089

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:27/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 764283
2nd Prize Rs.7000/- 15413
3rd Prize Rs.3500/-
03967 24749 41625 47337 54284
64122 77604 84484 97128 97988
4th Prize Rs.200/-
1339 1791 2606 3414 5028 5079 5966
7065 8624 9880
5th Prize Rs.100/-
1753 1970 2486 3106 4205 5447 7430
7702 7883 9047
6th Prize Rs.50/-
0067 1754 2978 4055 5626 7296 9337
0243 1810 3042 4061 5657 7346 9463
0413 1842 3101 4329 5952 7598 9542
0463 2102 3125 4337 5953 7650 9663
0621 2128 3181 4423 6064 7719 9786
0769 2195 3211 4540 6152 7723 9813
0774 2205 3286 4609 6185 7760 9893
0833 2227 3295 4646 6226 7930 9911
0989 2232 3393 4701 6298 7949 9959
0991 2334 3486 4707 6380 8264 9989
1253 2567 3517 4715 6508 8702
1278 2694 3523 4732 6958 8868
1536 2716 3794 5029 6997 8992
1700 2767 3915 5036 7287 9258
1711 2800 4006 5197 7291 9328

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 728859
2nd Prize Rs.7000/- 38337
3rd Prize Rs.3500/-
16880 34382 35624 40774 41378
57886 65121 76455 78480 83641
4th Prize Rs.200/-
1696 2066 2836 4078 4472 5310 7970
8112 8517 9849
5th Prize Rs.100/-
1159 2398 2492 3828 3935 4955 6226
7312 8428 8873
6th Prize Rs.50/-
0038 1557 2953 4337 5963 8100 9284
0244 1565 3154 4440 6078 8137 9301
0248 1613 3181 4750 6170 8271 9367
0286 1713 3204 4752 6276 8287 9435
0331 1729 3273 4791 6583 8348 9447
0442 1781 3470 4796 6629 8409 9494
0694 1953 3646 4877 6816 8438 9524
0981 2110 3724 5044 7037 8474 9629
0985 2189 3738 5161 7256 8597 9632
0993 2494 3756 5295 7405 8700 9936
1026 2678 3825 5406 7483 8775
1125 2732 3831 5424 7717 9006
1164 2786 3837 5584 7842 9012
1196 2800 4010 5663 7866 9127
1415 2917 4038 5781 7955 9237

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:27/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 638892
2nd Prize Rs.7000/- 46476
3rd Prize Rs.3500/-
12647 15349 18076 57793 60260
69177 69675 72719 73785 87862
4th Prize Rs.200/-
0857 0897 1261 1611 6941 8433 8521
8532 9221 9893
5th Prize Rs.100/-
0573 1358 2616 3070 5023 6007 7387
8602 9181 9882
6th Prize Rs.50/-
0188 1873 3174 4578 5990 7491 9099
0296 2137 3277 4596 6063 7497 9241
0362 2139 3296 4597 6224 7889 9257
0369 2151 3370 4665 6327 8139 9318
0500 2369 3500 4722 6422 8299 9479
0501 2423 3502 4755 6644 8301 9542
0630 2561 3618 5009 6650 8303 9757
0700 2646 3666 5156 6830 8548 9878
0729 2703 3672 5243 6857 8553 9909
0886 2716 3959 5334 6872 8624 9956
0946 2915 4006 5342 6878 8751
1086 3020 4047 5448 7168 8914
1267 3045 4240 5756 7305 8968
1357 3056 4530 5819 7380 9024
1463 3104 4561 5913 7456 9067

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 847645
2nd Prize Rs.7000/- 69391
3rd Prize Rs.3500/-
00260 03374 03748 03800 07153
08857 24723 26308 68900 73607
4th Prize Rs.200/-
0302 0925 4164 5338 6265 6532 7263
8008 9347 9954
5th Prize Rs.100/-
3898 4414 5738 5840 6542 6658 6941
7884 8659 8821
6th Prize Rs.50/-
0005 1836 2432 3526 4907 6871 9040
0052 1856 2442 3584 4933 7276 9045
0113 1887 2625 3726 5033 7418 9127
0303 1979 2627 3730 5059 7530 9387
0530 2064 2704 3776 5216 7589 9483
0594 2124 2717 3941 5601 7610 9506
0624 2190 2834 4054 5698 7638 9542
0961 2200 2939 4069 5822 7676 9607
0971 2219 3021 4264 6053 7703 9771
0972 2249 3116 4310 6101 7856 9924
1268 2346 3199 4383 6195 8056
1336 2358 3232 4609 6325 8161
1492 2359 3368 4709 6454 8265
1599 2370 3370 4748 6643 8507
1697 2372 3380 4848 6827 8768

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:27/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 483303
2nd Prize Rs.7000/- 77409
3rd Prize Rs.3500/-
21987 49220 50236 55917 63243
65810 68572 79782 83501 90821
4th Prize Rs.200/-
0998 1180 3508 4698 4875 5136 6031
6976 7380 9374
5th Prize Rs.100/-
0587 0785 1650 3172 3221 3621 3647
5930 6401 9248
6th Prize Rs.50/-
0036 1209 2672 4491 5692 7459 8737
0041 1485 2796 4506 5857 7566 8787
0059 1563 2876 4548 6028 7614 8863
0146 1718 2977 4669 6346 7719 9285
0200 1860 3007 4763 6416 7780 9437
0336 1926 3198 4847 6530 7904 9501
0389 2035 3257 4899 6568 8046 9607
0443 2043 3678 4914 6767 8115 9692
0453 2128 3763 5184 6861 8374 9826
0460 2221 3796 5248 7051 8384 9865
0493 2245 3880 5256 7167 8390
0779 2330 4073 5297 7272 8418
0827 2500 4133 5554 7304 8631
0918 2510 4460 5670 7342 8653
1021 2577 4486 5681 7420 8735

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 936301
2nd Prize Rs.7000/- 42465
3rd Prize Rs.3500/-
06607 14290 34128 37476 79240
83217 83256 86520 91658 91779
4th Prize Rs.200/-
0759 3184 3568 4071 4276 4805 4912
6508 6580 8152
5th Prize Rs.100/-
2626 2697 3486 4891 5311 6202 6231
6572 7177 9287
6th Prize Rs.50/-
0038 1274 2702 4272 6293 7446 8943
0056 1278 2744 4460 6389 7629 9068
0135 1375 2776 4474 6499 7670 9096
0153 1540 2790 4633 6525 7806 9198
0224 1565 2998 4649 6573 7957 9383
0238 1595 3078 4862 6581 8260 9394
0331 1765 3302 5034 6647 8295 9423
0334 1849 3376 5039 6651 8318 9525
0555 1853 3383 5211 6715 8431 9739
0739 1943 3637 5419 6757 8510 9830
0949 2073 3864 5500 6811 8555
0977 2360 3991 5636 6864 8628
1097 2482 4006 5884 6917 8727
1156 2501 4088 5976 7207 8873
1196 2616 4188 6015 7317 8932

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:27/06/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 546718
2nd Prize Rs.7000/- 81106
3rd Prize Rs.3500/-
13723 24135 24857 35901 46235
57688 68377 79502 81911 92496
4th Prize Rs.200/-
0625 1373 2684 3067 3688 4352 7440
7751 8072 9850
5th Prize Rs.100/-
0655 0686 1049 1172 2599 4106 5070
8564 9053 9318
6th Prize Rs.50/-
0224 1672 3354 4697 6016 7126 8912
0290 1828 3424 4809 6062 7628 8924
0363 2016 3426 5062 6068 7671 8965
0370 2025 3572 5104 6113 7842 9054
0514 2308 3715 5366 6151 7933 9215
0674 2314 3761 5392 6189 7979 9306
0680 2576 3777 5414 6232 8022 9447
0993 2658 4036 5499 6275 8062 9630
1071 2759 4221 5504 6512 8095 9795
1176 2778 4249 5571 6532 8168 9852
1224 2934 4377 5641 6562 8196
1277 2989 4562 5750 6622 8264
1354 3068 4611 5844 6956 8579
1426 3118 4648 5898 6983 8699
1612 3260 4667 5972 6985 8869

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 434531
2nd Prize Rs.7000/- 45966
3rd Prize Rs.3500/-
12249 23541 34924 45480 56448
67236 78342 89459 91521 91818
4th Prize Rs.200/-
2462 4056 4255 4641 5025 6101 6104
7554 7644 7991
5th Prize Rs.100/-
1111 1429 1532 4082 4925 5325 5752
6129 6178 6374
6th Prize Rs.50/-
0115 1746 3077 4438 5703 7655 8722
0121 1758 3097 4471 6052 7670 8797
0182 1785 3223 4532 6282 7687 8832
0361 1793 3305 4768 6290 7697 8886
0580 1822 3503 4821 6327 7715 8887
0818 1936 3601 4891 6567 7718 9027
0864 1942 3639 4941 6651 7729 9241
1038 1993 3821 4950 6747 7749 9441
1058 2247 3837 4956 6823 7802 9571
1061 2402 4049 5096 7036 8015 9781
1125 2473 4103 5287 7159 8068
1308 2639 4164 5292 7163 8104
1522 2915 4320 5338 7303 8244
1535 2941 4329 5497 7348 8464
1626 3040 4435 5561 7615 8566



మంగళవారం నోయిడాలో రైతులతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించిన టికాయత్

# నల్లమల సాగర్‌కు త్వరలో నీళ్లు

≫ వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసి సాధ్యమైనంత త్వరలో నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు జలాశయం నింపేందుకు కృషిచేస్తున్నారని అన్నారు. నాలుగు లక్షల 50 ఎకరాలకు సాగునీరు అందుతుందని, అందుకే ఈ ప్రాజెక్టు ఎంతో ప్రతిష్ఠాత్మకమైందని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కల, ఆయన ఆశయం నెరవేర్చేందుకు వైకాపా ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సాధ్యమైనంత త్వరలో నల్లమల సాగర్‌కు నీళ్ల అందించుటు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. మొదటి సొరంగం పూర్తి చేసుకుందని, రెండో సొరంగం 1.3 కిలోమీటర్లు మాత్రమే మిగిలి ఉందని, రెండో సొరంగం కూడా మూడు నాలుగు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. తద్వారా రెండు టన్నల్ నుంచి కృష్ణానది నుండి నిరభ్యంతరంగా నీరు నల్లమల సాగర్ జలాశయంకు నింపేందుకు అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి రైతు కలలు సాకారం చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. వీలైనంత తొందరలో పూర్తి చేయుటకు సొరంగాలను తాము కూడా స్వయంగా పరిశీలించటం జరుగుతుందన్నారు. ఫీడర్ ఛానల్‌కు సంబంధించి చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉంటే వాటిని కూడా త్వరగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నిర్వాసితులకు ఇవ్వాల్సిన కాంపెన్సేషన్ ఇచ్చాకనే నల్లమల సాగర్‌కు నీళ్లు నింపడం జరుగుతుందన్నారు. నిత్యం కరువు కాటకాలతో ఉన్న ప్రకాశం నెల్లూరు, కడప జిల్లాల దుర్భిక్ష ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. రూ.4లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు వెలుగొండ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం ఉంటుందన్నారు. సాధ్యమైనంత త్వరలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. మంత్రి సురేష్ కొన్ని సమస్యలు తమ దృష్టికి తెచ్చారని సాధ్యమైనంత త్వరలో వాటిని పరిష్కరించి వెలిగొండ ప్రాజెక్టు సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి అంబటి రాంబాబుతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆయన తనయుడు ఆదిమూలపు విశాల్, ఈఈ అబు తాలిం, ఇంజనీరింగ్ అధికారులు, మెగా సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు ఉన్నారు.

# వైఎస్సార్సీ సర్కార్‌కు చరమాంకం

≫ చేసి రాష్ట్రానికి పట్టిన శనిని వదిలిద్దామని అన్నారు. యుగగళం పాదయాత్రకు జగన్ ఎన్నిఅడ్డంకులు సృష్టించినా లోకేష్ 1800 కిమి.ఈ విజయవంతంగా పూర్తిచేశారన్నారు.. దీనికి కారణం దళిత యువతే అన్నారు. జాతిలో ఎవరికి అన్యాయం జరిగినా జాతి అంతా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.. కానీ సాటి వ్యక్తికి అన్యాయం జరిగితే దళిత సంఘాలు, మేధావులు నోరుమెదపకపోవటం బాధాకరమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను జగన్ నిర్వీర్యం చేశారని అన్నారు. నాలుగేళ్లపై దళితులపై జరిగిన దమనకాండ గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు దళిత యువకుడికి శిరోముండనం చేశారని విమర్శించారు. మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ని పిచ్చోడిని చేసి హతమార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కానీ వీటిపై తెదేపా నేతలు తప్ప ఎవరైనా మాట్లాడారా? అని అన్నారు. దళితులకు జరుగుతున్న అన్యాయం మంత్రులకు కన్పించటం లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రం ఏమైనా జగన్ జాగీరా? అని ప్రశ్నించారు. వైకాపా పాలన పట్ల అన్నివర్గాల్లో వ్యతిరేకత ఉందన్నారు. వైకాపాను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలోని మాలపల్లెలన్నీ తిరిగి మన జాతిని చైతన్యం చేయాలన్నారు. మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ, జగన్ అధికారం చేపట్టిన తర్వాత అనిన కులాలు దగాపడ్డాయన్నారు. అందులో మాలలు ఎక్కువగా దగాపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో 80లక్షలమంది దళిత ఓటర్లు ఉన్నారని, దళితుల్లో మాలలు 58శాతం ఉన్నారని తెలిపారు. దళితుల్లో సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీగా మాల సామాజిక వర్గం ఉందన్నారు.14శాతం ఎస్సీ రిజర్వేషన్లను 15శాతంకు పెంచిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. జగన్‌రెడ్డి దళిత అధికారుల భుజాలపై తుపాకీలు పెట్టి రాజకీయ ప్రత్యర్థులను అణచివేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో శాసన సభ మాజీ స్పీకర్ ప్రతిభాభారతి, ఎమెల్యే డోల బాల వీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యే, గుంటూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్, మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, కొండ్రు మురళీ,పీతల సుజాత, పరసా రత్నం,మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం పార్లమెంట్ పార్టీ ఇన్‌చార్జి గంటి హరీష్ బాలయోగి, సంతనూతలపాడు తెదేపా ఇన్‌చార్జి విజయ్‌కుమార్, పూతలపట్టు ఇన్‌చార్జి కలికిరి మురళీమోహన్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ, పార్టీ అధికార ప్రతినిధి మహాసేన రాజేష్, పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పంతంగాని నరసింహప్రసాద్, జడ్పీమాజీ చైర్మన్ జయరాజ్, క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని తదితరులు ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున మాలలు, పార్టీనేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

**28-6-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
దశమి రా.10-44; చిత్త మ.12-20
వర్జ్యం సా.06-06 ల 07-45
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# ఎమ్మెల్యే ఈటలకు కేంద్ర వై కేటగిరీ భద్రత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్27:** హుజురాబాద్ ఎమ్మెల్యే,బిజెపి నేత ఈటల రాజేందర్‌కు కేంద్ర భద్రత కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు కేంద్ర హోం శాఖ వై కేటగిరీ భద్రతను కల్పించనున్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు ప్రతిపాదనలు కేంద్రానికి చేరాయని సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈటల రాజేందర్ హత్యకు కుట్ర జరుగుతోందని ఆయన భార్య జమున మంగళవారం సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. రూ.20 కోట్లు ఇచ్చి ఈటలను చంపిస్తానంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అన్నట్లు తెలిసిందని ఆమె మీడియాకు వెల్లడించారు.

# కావలి ఉద్రిక్తం

≫ జిల్లాలో తీవ్రసంచలనం సృష్టించిన ఈ దాడుల వివరాలు ఇలా ఉన్నాయి. కావలి మున్సిపాలిటి పరిధిలోని వెంగయ్యగారిపాలెంలో బెల్ట్‌షాపులు అమ్మకాలకు అభ్యంతరాలు చెప్పిన టిడిపి అనుయాయులపై వైసిపి నేతలు కళ్లల్లో కారంకొట్టి కత్తులు, రాడ్లు, సుత్తులతో దాడులు చేశారు. ఈ దాడుల్లో ఎక్కువ మందికి తలకాయలు పగిలాయి. బాధితుల కథనం మేరకు అధికారపార్టీకి చెందిన మాతిన నాగరాజు, ఆయన కుమారుడు మల్లికార్జున్ ప్రతి నిత్యం అర్ధరాత్రి వరకు వెంగయ్యగారిపాలెంలో బెల్ట్‌షాపులు నిర్వహించడంతో ఈ ప్రాంతంలో ప్రశాంతత కరువైందన్నారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు వెంగయ్యగారిపాలెంలో రాములోరి తిరునాళ్ల జరిగింది. తిరునాళ్లలో మద్యం అమ్మకాలు చేస్తామని, ఆలయానికి డబ్బులు ఇస్తామని అధికారపార్టీకి చెందిన బెల్ట్‌షాపు నిర్వాహకులు చెప్పడం, టిడిపి అనుయాయులు అందుకు ఒప్పుకోకపోవడం జరిగింది. దీంతో బెల్ట్‌షాపు నిర్వాహకులు మండిపడుతూ దాడులకు పథకం పన్నారు. సోమవారం రాత్రి పోలేరమ్మ అరుగువద్దకు టిడిపి అనుయాయులను పిలిపించారు. దీంతో మాతిన పెద్దవెంకయ్య, జంపాని ముసలయ్య, మాతిన సుజాత, జంపాని అరుణ మరికొంతమంది పోలేరమ్మ అరుగువద్దకు వెళ్లారు. పథకం ప్రకారం మాతిన నాగరాజు తదితరులు టిడిపి అనుయాయులపై ఉన్నపళంగా కళ్లల్లో కారంచల్లారు. ఈ ఆకస్మిక పరిణామానికి టిడిపి అనుయాయులు ఖంగుతిన్నారు. వైసిపికి చెందిన మాతిన నాగరాజు ఆయన కుమారుడు మల్లికార్జున్, శీనయ్య, శ్రీహరి, రామసుబ్బయ్య తదితరులు రాడ్లు, సుత్తులు, కత్తులతో దాడులు చేసినట్లు బాధితులు తెలిపారు. గాయపడ్డవారందరిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ జంపాని ముసలయ్య, మాతిన సుజాతలను మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. ఈ దాడుల్లో వైసిపికి చెందిన నాగరాజు, శీనయ్య, రామసుబ్బయ్యలు కూడా గాయపడ్డారు. అయితే వారే తప్పుడు కేసులు పెట్టేందుకు వారికి వారే గాయపర్చుకున్నారని టిడిపి అనుయాయులు ఆరోపించారు. కావలి ఏరియా వైద్యశాలలో గాయపడ్డ వారిని కావలి వన్‌టౌన్ సిఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి నేతలతో హుటాహుటిన కావలి ఏరియా వైద్యశాలు వెళ్లారు. ఒక్కసారిగా ఇంతమంది తీవ్రంగా గాయపడడంతో మాలేపాటి స్పందించారు. బాధితులకు అండగా ఉంటూ మెరుగైన వైద్యసహాయాన్ని అందించారు. ఈ దాడుల సంఘటనకు కావలి ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు శుభ యోగం.

**మిథునం:** ఉద్యోగులకు స్థాన చలనం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు సమస్యలు.

**తుల:** ప్రయత్నాలు ఫలిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ఆకస్మిక ధన లాభం.

**ధనస్సు:** వృత్తి వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

**మకరం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** క్రయ-విక్రయాలు యథాతథం. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# డిఫరెంట్ థ్రిల్లర్ 'సర్కిల్' ట్రైలర్

నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ నీలకంఠ రూపొందించిన కొత్త సినిమా సర్కిల్ , సాయిరోనక్, బాబాభాస్కర్ ఆర్షిణ్ మెహతా, రొచాపన్నై, నైనా కీలకపాత్రల్లో నటించారు.. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎంవి శరత్‌చంద్ర, టి.సుమలత, అన్నిత్‌రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మించారు. సరికొత్త థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈసినిమా జూలై 7న విడుదల కానుంది. తాజాగా హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు నీలకంఠ మాట్లాడుతూ, నా సినిఆమల్లో నాయిక పాత్రలకు మంచి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈసినిమాలో అరుంధతి పాత్రలోరిచా పనై కన్పిస్తుందన్నారు.. తనకు



నచ్చిన లైఫ్ స్టైల్‌లో జీవించే అమ్మాయి పాత్ర అన్నారు. స్వతంత్ర భావాలు గల యువతి పాత్రలో నటించిందన్నారు.. ఇందులో ఆమె కొత్తగా ఉంటుందన్నారు. సాయిరోనక్ తన కెరీర్‌లో బెస్ట్ పెర్ఫా మెన్స్ ఇచ్చాడని అన్నారు. ఈచిత్రం థ్రిల్లర్ జానర్‌లోఓమంచి అనుభూతిని పంచే సినిమా అవుతుం దన్నారు. కార్యక్రమంలో నటుడు బాబా భాస్కర్, హీరో సాయిరోనక్, హీరోయిన్లు రిచా పనై, అర్షణ్ మెహతా, నిర్మాత శరత చంద్ర తదితరులు మాట్లాడారు..

# రమేష్ ప్రసాద్‌చే 'ఎస్-99' మోషన్ టైటిల్

టెంపుల్ మీడియా పతాకంపై దర్శకుడు సి.జగన్మోహన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఎస్-99.. యాక్షన్‌అండ్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని యతీష్ అండ్ నందిని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తునానరు.. తాజాగా ఈచిత్రంమోషన్ టైటిల్‌ను రమేష్ ప్రసాద్ ఆవిష్క రించారు.. అనంతరం యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ ప్రసాద్‌మాట్లాడుతూ, మా నాన్న



గారు సినిమాను చాలా ఇష్టపడేవారని అన్నారు. సినిమాల కోసం మా నాన్నగారు చాలా కష్టపడ్డారని అన్నారు. అదేనన్ను ఉత్సాహపరిచిందన్నారు.సినిమా కోసం పనిచేయాలని అనుకున్నా నని, అందుకే నేను మెకానికల్ ఇంజనీరింగ్ చదివినా, ప్రపంచ వ్యాప్తంగా ప్రసాద్ ల్యాబ్స్‌ను నిర్మించానని అన్నారు. సినిమా అంటే ఒక అద్భుతం కానీ ఇపుడు సినిమాలు థియేటర్లలో సరిగా ఆడటం లేదని అన్నారు.కానీ సినిమాల కోసం చాలా మంది కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. ఈచిత్రం టైటిల్ చాలా కొత్తగా అన్పిస్తోందని అన్నారు.ఈచిత్రాన్ని నిర్మించిన జగన్‌గారికి, ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అనానరు. త్వరలో ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోతెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# నాగశౌర్య 'రంగబలి' ట్రైలర్ రిలీజ్

యంగ్ డైనమిక్ హీరో నాగశౌర్య, కొత్త ద్యకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహిస్తున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్ రంగబలి..తో వస్తున్నారు. ఎస్ఎల్‌విసినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న చిత్రమిది. ఈచిత్రంలో యుక్తి తరేజ కథానాయకిగా నటిస్తోంది..ఈసినిమా టీజర్‌తోపాటు మొదటి రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది..మంగళవారం ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. హీరో తన ఊరుపై తనకున్న అభిమానానికి గల కారణాలను చెప్పటంతో ట్రైలర్ ఆసక్తికరంగా ప్రారంభమవుతుంది. నాగశౌర్య మరోసారిఅద్భుతమైన నటన కనబర్చి కథను భుజానె



కత్తుకున్నారని అన్నారు. తన ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌కు పేరుపొందినశౌర్య మరోసారి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా నాగశౌర్య మాట్లాడారు. ఈసినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నామన్నారు. దర్శకుడు చెప్పింది చెప్పినట్టుగా తీశారన్నారు. యుక్తితరేజ చాలా బ్యూటిఫుల్‌గా ఉందన్నారు. తనకి చాలా మంచి భవిష్యత్ ఉంటుందనానరు. ఈసినిమా అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు పవన్, యుక్తి తరేజ మాట్లాడారు.

# ఇంద్ర ఫిలిమ్స్ 'ఉద్యమ కెరటాలు'



ఇంద్ర ఫిలిమ్స్ బ్యానర్ పిడమర్తి రవీంద్ర దర్శకత్వం వహిస్తూ నిర్మిస్తున్నచిత్రం ఉద్యమ కెర టాలు. ఈచిత్రంలో హీరోగా చందు, హీరోయిన్‌గా హాసిని, ప్రీతిసుందర్ నటిస్తున్నారు.. ఈచిత్రం పూజాకార్యక్రమం ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది.. ముఖ్యఅతిథిగా కాసర్ల శ్యామ్, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. బోలే షావలి సంగీతం అందిస్తున్నారు. కాసర్ల శ్యామ్, గోరేటి వెంకన్న పాటలు రాశారు. కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ,గోరేటి వెంకన్న గారితో కలిసి పాటలు రాయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమలో హీరో చందు, దర్శకుడు పిడమర్తి రవీంద్ర మాట్లాడుతూ,ఈ జనరేషన్ యువతకు తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని తెలియజేయటానికి ఈసినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు.

# కెరీర్‌లో 31 వసంతాలు కంప్లీట్

ఈఏడాది ప్రారంభంలో పఠాన్‌వంటి బ్లాక్ బస్టర్‌తో బాక్సా ఫీసు రికార్డులను కొల్లగొట్టి తన సత్తా చాటారు. బాలీవుడ్ బాద్‌షా షారూక్ ఖాన్.. సెప్టెంబర్ 7న మరోసారి పాన్‌ఇండియా స్థాయిలో సందడి చేయటానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఆసక్తిక రమైన విషయం ఏంటంటే.. ఈఏడాదితో ఆయన సినీ జర్నీతో 31 వసంతాలు పూర్తిచేసుకున్నారు.. ఈసందర్భంగా ఆయన తన అభిమానులు, ఫాలోవర్స్‌తో 'ఆస్క్ ఎస్ఆర్‌కె' కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కవల పిల్లలకు పేరు:**

ఓ మహిళా అభిమాని మాట్లాడుతూ, నేనిపుడు ప్రెగ్నెంట్‌గా ఉన్నాను. డాక్టర్ కవల పిల్లలని చెప్పారు. వారికి పఠాన్, జవాన్ అనే పేర్లు పెట్టాలనుకుంటున్నానని అన్నారు. దానికి షారూక్ స్పందిస్తూ ఇంకా మంచి పేర్లు పెట్టాలని షారూక్ సూచించారు.

**అలా కుదరదు:**

ఓ అభిమాని తన స్నేహితుడు కోసం జవాన్‌లో పాత్రను ఇవ్వాలని కోరాడు. దానికి షారూక్ బదులిస్తూ అలా చేయటం కుదరదని, ప్రేమతో మీ స్నేహితుడికి అర్థమయ్యేలా చెప్పండని అన్నారు

**థియేటర్‌లో ఎంజాయ్ చేయండి::**

జవాన్ సినిమాకు సంబంధించిన ఓప్రశ్నకు షారూక్ ఖాన్ బదులిస్తూ లేదు. బిడ్డా స్నేహితులతోకలిసి థియేటర్‌లో ఎంజాయ్ చేయాల్సిందే అని అన్నారు.


**'జవాన్' టీజర్ రెడీ:**

జవాన్ టీజర్ గురించి ఓఅభిమాని అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. టీజర్ సిద్ధమవు తోంది.. అందరూ ఎంజాయ్ చేసేలా సిద్ధం చేసి చూపిస్తానని అన్నారు.

**జీవితంలో ఉపయోగపడింది:**

గ్రాడ్యుయేషన్ పూర్తయిందని చెప్పిన కొందరు నెటిజన్స్‌కు షారూక్‌సమాధానం ఇస్తూ ఆల్ ది బెస్ట్.. జీవితంలో మీరు నేర్చుకుంది ఉపయోగ పడుతుంది కొన్నిసార్లు అని సమాధానం ఇచ్చారు.





న్యూ ఫోటో షూట్
నిఖిత శర్మ

**యంగ్ ప్రామిసింగ్ హీరో శ్రీవిష్ణు, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సామజవరగమన.. మూవీతో రాబోతున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు. అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం టీజర్ పాటలకు మంచి స్పందన వచ్చింది.. జూన్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో రాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరో శ్రీవిష్ణు ఈచిత్రం విశేషాలను తెలిపారు.**

# నాన్‌స్టాప్‌గా నవ్వుతూనే ఉంటారు



**ప్రివ్యూస్‌కి ఎలాంటి స్పందన వచ్చింది?**

చాలా పాజిటివ్ స్పందన వస్తోంది.. కేవలం నవ్వించాలనే ఉద్దేశ్యంతో తీసిన చిత్రమిది.. ఫ్యామిలీ, యూత్‌కు చాలా నచ్చు తుంది.. ప్రివ్యూస్ చూసిన ప్రేక్షకులు నాన్‌స్టాప్‌గా నవ్వుతూనే ఉన్నారు. ఇది అవుట్ అండ్ అవుట్ క్లీన్ ఎంటర్‌టైనర్.. కడు పుబ్బా నవ్విస్తుంది.. చాలా రిలీఫ్‌గా ఉంటుంది.. ఇందులో మాటలు కూడ కొత్తగా ఉంటాయి.

**'సామజవరగమన' పాయింట్ ఏంటి?**

పాయింట్ విషయానికొస్తే తెలుగు సినిమాల్లో ఇప్పటి వరకూ రాని పాయింట్ చెబుతున్నాం.. చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. కొన్ని ఊహించని మలుపులు కూడ ఉంటాయి.. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది.

**ఫ్యామిలీస్‌కి మూడు రోజుల ముందే చూపించారు కదా.. ఈ ఆలోచన ఎవరిది?**

టీం అంతా కలిసి చేసిన ఆలోచన.. ఈసినిమాకోసం ఆహ్వానయాత్ర చేశాం.. ఆ సమయంలో ఫ్యామిలీస్‌ని కలిసినపుడు వారి కోసం ముందుగానే వేయాలని భావించాం...

**టీషర్ట్‌పై చిరంజీవి ఆటోగ్రాఫ్ తీసుకోవటం ఎలా అన్పించింది?**

చిరంజీవిగారిని ఇంతకుముందు దూరంగా చూశాను.. దగ్గర నుంచి చూడటం అదే మొదటిసారి.. బ్రోచేవారెవరురా.. రాజరాజ చోరచిత్రాలు ఆయన చూశారు. రాజరాజ చోర చూసి పిలిపించినపుడు కోవిడ్ కేసుల వలన కుదరలేదు.. అపుడు మిస్ అయ్యింది ఇపుడు కుదిరింది.

**హాస్య మూవీస్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌తోకలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**

చాలా కంఫర్ట్‌బుల్‌గా పనిచేశాం.. చాలాక్రియేటివ్‌ఫ్రీడమ్ ఇస్తారు. అలాగే అనుకున్న దాని కంటే భారీగా తీశారు. నిర్మాతలు రాజీపడకుండా మస్కట్ తీసుకెళ్లి పాటలు షూట్ చేశారు.

**కొత్త ప్రాజెక్టులు?**

హుషారు' ఫేం హర్షతో యూవీలో ఒక సినిమా చేస్తున్నా.. రాజరాజ చోరకి సీక్వెల్ చేస్తున్నా.

# 'నారాయణ అండ్ కో' కంటెంట్ చాలా బావుంది: అనిల్ రావిపూడి

యంగ్ హీరో సుధాకర్ కోమాకుల హిలేరియస్ ఫ్యామిలీఎంటర్‌టైనర్ నారాయణ అండ్ కో.. చిన్నా పాపిశెట్టి దర్శకత్వం వహించారు. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ కూడ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్, పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం జూన్ 30న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి, విజయ్ కనకమేడల, హీరో తిరువీర్, నిర్మాత రాజ్ కందుకూరి, ఆర్పీ పట్నాయన్ అతిథులుగా పాల్గొన్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి మాట్లాడుతూ, టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. ఫన్ సినిమాలు ఎక్కువగాచేశాను కాబట్టి నాకు జడ్జిమెంట్



బావుందని అన్పించిందన్నారు. ఆడియెన్స్‌కి కూడ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. టైటిల్ రోల్ చేస్తున్న దేవీ రపసాద్‌గారు, ఆమనీగారు, ఆర్తి, పూజా, టీం అందరికీ బెస్ట్ విషెస్ అన్నారు. హీరో సుధాకర్ కోమాకుల మాట్లాడుతూ, దర్శకుడు చెప్పినపుడు చాలా ఎంజాయ్ చేశానని అనానరు. చాలా మంచి ఫన్‌ఎంటర్‌టైనర్ అన్పించి మొదలు పెట్టామన్నారు. ఈసినిమా చేస్తున్న సమయంలో కొడుకు పుట్టాడని అన్నారు. నాన్నగారి ఆశీస్సులు ఉంటాయన్నారు. ఆర్పీపట్నాయక్ మాట్లాడుతూ, ఈ సినిమా పెద్ద విజయం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. రాజ్ కందుకూరి మాట్లాడుతూ, సుధాకర్ మంచి నటుడిని అన్నారు. అతని బ్రేక్ వస్తుందనే నమ్మకం ఉందన్నారు. పూజాకిరణ్, అర్తపొడి, విజయ్ కనకమేడల, సప్తగిరి, తిరువీర్, దర్శక,నిర్మాత చిన్నా,ఆమని, దేవి ప్రసాద్ మాట్లాడారు.

# 'లవ్ యు రామ్' డిఫరెంట్ లవ్‌స్టోరీ

దర్శకుడు కె.దశరధ్ నిర్మాతగా వ్యవహరిస్తూ కథ అందించిన చిత్రం లవ్‌యు రామ్.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహించటంతోపాటు నిర్మాతగా కూడ వ్యవహరించారు. రోహిత్ బెహల్, అపర్ణ జనారధనన్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. జూన్ 30న ఈచిత్రం విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో డివై చౌదరి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. ఇప్పటి దాకా చూసిన ప్రేమ కథలకు లవ్‌యు రామ్ చాలా భిన్నంగా ఉంటుంది. ప్రేమించటమే జీవితం అనే నమ్మే ఒక అమ్మాయి, నమ్మించటమే జీవితం అనుకునే అబ్బాయి మధ్యలో జరిగే అందమైన ప్రేమకథ.. ఈసినిమాలో నిజమైన ప్రేమను చెప్పాం.. ప్రతి ఒక్కరూ ఏదో ఒకటి ఆశించి, కొన్ని అంచనాలతో ప్రేమిస్తారు. ఈక్రమంలో నుంచే మొదటి కన్నిుఉంది.. అయితే ఒకసారి ప్రయాణం మొదలైన తర్వాత తనలోని ఒకో ్కక్క లేయర్ బయటికి వస్తే.. ప్రేమించిన అమ్మాయి ఎలా ఫీలవుతుంది.. అమ్మాయి ఆ ప్రేమని వదులుకుందా? లేదా అతనిలో మార్పుని తెచ్చిందా? అనేది చాలా అందంగా చూపించాం. నేను దశరథ్ చిన్నప్పటి నుంచి స్నేహితులం.. ఒకే ఊరు, స్కూల్. తను సినిమాల్లోకి వచ్చారు. నేను టివి సీరియల్స్ చేశాను.. గతంలో 16డేస్ అనే సినిమ కూడ చూశాం.. ఒక క్లీన్ ఎంటర్‌టైనర్ చేయాలని అనుకు న్నాం.. అపు డు ఈ కథ చెప్పారు.. చాలానచ్చింది.. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ఎన్నారైలకు బాగా నచ్చు తుంది. నాకు ప్రేమకథలు, ఫ్యామిలీ డ్రామాలు ఇష్టం.. ఇద్దరం బాగా ట్యూన్ అయ్యాం.. ఇందులో కచ్చితంగా దశరథ్ బ్రాండ్ ఉంటుంది.. ఇందులో



చిన్న బిట్స్‌గా నాలుగు ఇంగ్లీషు సాంగ్స్ వస్తాయి.. అలాగే ఒక హిందీ పాట కూడ ఉంది. పాటల పరంగా చాలా పెద్ద హిట్ అయ్యింది. వేద, దశరథ్ సొంత తమ్ముడు.. ఇంతకుముందు కొన్ని సినిమాలు చేశారు.. ఈచిత్రానికి చాలా అద్భుతమైన సంగీతం ఇచ్చారు. ఇందులో కథే హీరో.. ఈ కథకు ప్రేక్షకులు కనెక్ట్ కావాలంటే కొత్తవాళ్ళతో చేయటమే కరెక్ట్ అన్పించింది..యుఎస్‌లో ప్రీమియర్ వేశాం. అద్భుతమైన స్పందన వచ్చింది. హరీష్‌శంకర్‌గారు, సినిమా చూసి చాలా ఇంప్రెస్ అయ్యారు.. రోహిత్ నాట్యం సినిమాఅలో చేశాడు.. తను మంచి డ్యాన్సర్. చాలా యీజ్ ఉంది.. ఈ పాత్రకు తను చక్కగా సరిపోయాడు.. హీరోయిన్ పక్కింటి అమ్మాయిలా ఉండాలి.. ఈ కథలో ఆమె పాత్ర చాలా కీలకం.. ఆ పాత్రలో అపర్ణ చాలా బాగా చేసింది.. హీరో,హీరోయిన్లు తెరపై చూడటానికి ముచ్చటగా ఉంటారు. కొత్త ప్రాజెక్టుల విషయానికొస్తే మూడు వెబ్‌సిరీస్‌లు రెడీ అవుతున్నాయి.. అలాగే దశరథ్ పెద్ద ప్రాజెక్టు చేయబోతున్నారు. త్వరలోనే అనౌన్స్ చేస్తారు.

# అది బస్సు యాత్ర కాదు, తుస్ యాత్ర!

## - మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబంపై నిప్పులు చెరిగిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జూన్ 27 ప్రభాతవార్త బ్యూరో** మైనింగ్ దొంగలు మీరే.. ఉపాధిహామీ దొంగలు మీరే.. నీరు-చెట్టు దొంగలు మీరే. ప్రాజెక్టుల దొంగలు మీరే. రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ భూములను ఆక్ర మించింది మీరే. మాజీ సైనికుల పేరుతో ప్రభుత్వ భూములు దోచుకుంది మీరే అంటూ మాజీ మంత్రి పరిటాల సునీతపై రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి



ప్రకాష్‌రెడ్డి నిప్పులు చెరిగారు. మంగళవారం అనంతపురంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడారు. మేము ఎక్కడా ఆశ పడకుండా, స్వార్థం లేకుండా, గొప్పగా బతకాలనే ఆలోచించకుండా, నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తున్నాం. ఈ రోజు కూడా అద్దె ఇంట్లో ఉంటున్నాం. కోట్ల రూపాయలు సంపాదించింది.. దాతలు ఇచ్చింది ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. మా చిత్తశుద్ధిని శంకించాలని చూస్తే భగవంతుడే మీకు శిక్ష వేస్తాడు అని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. జగనన్న సురక్ష అనేటువంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ప్రతి ఇంటికీ వాలెంటీర్లను పంపించి సమస్యలు తెలుసుకుని టోకెన్లు కేటాయించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. జులై 1 నుంచి 30 వరకు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నుంచిజిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు క్యాంపు నిర్వహించి అక్కడికక్కడే టోకెన్ల వారీగా పిలిపించి సమస్యలను బట్టి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు అని ఆయన తెలిపారు. మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన బస్సు యాత్ర పేరూరుకు వెళ్లిన సందర్భంలో వీధిలైట్లు వెలగడం లేదు. మేము వీధిలైట్లు వేయిస్తామని చెప్పారు. వీధిలైట్లు వేయించడం కాదు.. బస్సు యాత్రలో ముందు మీ బస్సుకు డీజిల్ పట్టించుకోండి, అది బస్సు యాత్ర కాదు తుస్ యాత్ర అని ఎమ్మెల్యే వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలోనూ సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికీ సంపదను అందజేస్తోంది. సంపద సృష్టించడం ప్రజలకు పంపడం మా విధానం. తినుకో దోచుకో పంచుకో అనేది మీ విధానం అని ఎమ్మెల్యే విమర్శించారు. బండమీద పల్లికి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాలువ తీసుకొచ్చామని చెబుతున్నారు. ఆ కాలువకు కోటి రూపాయలు కూడా ఖర్చు కాదు. అలాంటి కాలవను మేము 80 కిలోమీటర్ల తవ్వి పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చాం. ప్రభుత్వం నుంచి రూపాయి తీసుకోలేదు. గంగలకుంట, లింగనపల్లి, గొందిరెడ్డిపల్లి గ్రామాల చెరువులకు పిఏబిఆర్ కుడికాలువ నుంచి లింకు కెనాల్‌ను తీసుకొచ్చి నీటిని ఇచ్చాం. చెర్లోపల్లి ప్రాంతంలో ఆరు చెరువులకు సంబంధించి కాలువను తవ్వించాం. హంద్రీనీవా నుంచి 7 కిలోమీటర్ల కాలువను తీసుకొచ్చి బోగినేపల్లి డ్యాం నీళ్లిచ్చి దాదాపు 3700 ఎకరాల ఆయకట్టును సాగులోకి తెచ్చాం. వీటికి ప్రభుత్వం నుంచి రూపాయి తీసుకోలేదు అని ఆయన చెప్పారు. మీ తమ్ముళ్లకు చెరువులు, కొండలు అప్పగించారు. సిద్దార్థ కన్‌స్ట్రక్షన్స్ చేసిన రైల్వే పనుల కోసం జంగాలపల్లి చెరువు మొత్తం గుంతలు పెట్టారు. అక్కడి మట్టినంతా తోలుకున్నారు. గొందిరెడ్డిపల్లి గుట్టకు గుండు చేసింది మీరు.. సిద్దార్థ కన్‌స్ట్రక్షన్స్ నడుపుతున్న నీ కొడుకులు ఇక్కడి నుంచి మట్టిని తీసుకుపోయి 80 కోట్ల రూపాయలు బిల్లులు పెట్టుకున్నారు. ఆలమూరు కొండను మరో తమ్ముడికి అప్పగించావు అని ఎమ్మెల్యే వెల్లడించారు. మేము ఏమి చేశామనేది చెప్పుకోవాల్సిన పనిలేదు. అయితే మీరు చేసిన దోపిడిని ప్రజలు మరిచిపోలేదు. మీ తమ్ముళ్లతో ఖూనీలు చేయిస్తావ్. నిన్ను అడమనిషిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తారు. మీ హయాంలో జరిగిన నాలుగు ఖూనీల కేసులు ట్రయల్స్ నడుస్తున్నాయి. తాళిబొట్టు తెంపిన కుటుంబం మీది. మీ వద్దకు ఎవరూ పెళ్లిళ్ల చేయమని రారు. హైదరాబాద్ నుంచి 10 బస్సుల్లో జూనియర్ ఆర్టిస్టులను పిలిపించి పెళ్లిళ్ల చేసినట్లు డ్రామాచేశారు. ఇందుకోసం ధర్మవరం, ఇతర ప్రాంతాల్లో భారీగా ఫండ్ వసూళ్ల చేశారు. ఆ అలవాటు మీకుంది కాబట్టే.. మేమేదో డెయిరీ కోసం డబ్బులు వసూలు చేశామని చెబుతున్నారు. ఒక్క రూపాయి ఎవరివద్దనైనా పనులు చేశామో చెప్పమనండి.

20 కోట్ల రూపాయల విలువైన ఆస్తిని ప్రజలకు అప్పగించాం అని ఎమ్మెల్యే వెల్లడించారు. మేము ప్రజలతో ఉన్నాం. వారికి అండగా నిలబడి దాదాపు 4 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. మీ హయాంలో నియోజకవర్గమంతా కూడా 1200 ఇళ్ల తీసుకొచ్చావు. మేము ఇప్పటికే 17 వేల ఇళ్లను తీసుకొచ్చాం. మరో 10వేల ఇళ్లను ప్రభుత్వాన్ని కోరాం అని ఎమ్మెల్యే వెల్లడించారు. విలేకరుల సమావేశంలో వైసీపీ అధ్యక్షులు పైలా నరసింహయ్య, రామాంజినేయులు, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా ద్రౌపదీదేవి కళ్యాణం

**శ్రీకాళహస్తి, జూన్ 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో అంగరంగ



ధర్మరాజుల స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న కళ్యాణ దృశ్యం

వైభవంగా ద్రౌపదమ్మ కళ్యాణం నిర్వహించారు. ఆలయ ఆవరణను ఓ కళ్యాణ వేదికగా ముస్తాబు చేశారు. మామిడి తోరణాలు, అరటి చెట్లుతో చక్కగా తీర్చి దిద్దారు. హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా మన సంప్రదాయాన్ని అద్దం పట్టే విధంగా ముస్తాబు చేశారు. వేదపండితులు వేద మంత్రాల్ని ఘోషిస్తుండగా సంప్రదాయ బద్దంగా కళ్యాణ తంతుమ ప్రారంభించారు. ఆలయ పూజారి దయానందం సూచనలతో జూనియర్ పూజారులు పురుషోత్తం కార్యక్రమాల్ని నిర్వహించారు. ద్రౌపదీ దేవిని వధువుగా ముస్తాబు చేశారు. అర్జునిని వరుడుగా ముస్తాబు చేసి కళ్యాణ మండపం వద్దకు వేదమంత్రాలతో మేళ తాళాలు మంగళవాయిద్యాలతో చేర్చారు. ఇక్కడ హోమాలు, కళ్యాణ మంత్రాలు, సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీ రాలయ దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య ఉత్సవాల ఇన్‌చార్జి వెంకటస్వామి పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వహించారు. కళ్యణోత్సం కమనీయంగా నిర్వహించారు. వేదపండితుడు అర్ధగిరి వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఉభయదారులు హాజరు కాగా కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. తరువాత గ్రామోత్సవం జరిపారు.

ఉత్సవాల పట్ల ప్రత్యేక శ్రద్ధ: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న దేవాలయాల్లో నిర్వహిస్తున్న ఉత్సవాల పట్ల ప్రస్తుతం శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ద వహించారు. పట్టణంలో నిర్వహించే ఉత్సవాల్లో ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాలు, ఆడికృత్తిక ఉత్సవాలు,

దుర్గమ్మ ఆలయంలో ఉత్సవాలు, ముత్యాలమ్మగుడిలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బయటి నుంచి వచ్చే జనాలతోముడిపడి ఉన్న ఉత్సవాలు కాబట్టి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరునాళ్ళుకు ఇక నాలుగు రోజులు బారీ ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే జనంతో కిట కిట లాడుతుంది. కాబట్టి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా శుక్రవారం అర్జున్ తపస్సు, ఆదివారం అగ్ని గుండ ప్రవేశం ఎంతో ప్రాశస్త్యం కల్గి ఉంది. వేలాది మంది హాజరయ్యే ఉత్సవాలకు పక్కాగా ప్రణాళికలు రూపొందించారు. పోలీసులతో సమాలోచనలు చేస్తున్నారు. ఈ ఏడాది ప్రతి ఏడాది వసూలు చేసే కంకణాల రుసుం కూడా రద్దు చేసారు. ఉత్సవాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.



# కాపు యువశక్తిని బలోపేతం చేస్తా

## -కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పోటుగూరి ఆనంద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కాపు యువశక్తిని బలోపేతం చేసి, కాపులను రాజ్యాధికారి దిశగా వారిని ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా బలోపేతం చేసే విధంగా తాను కృషి చేస్తానని కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పోగుటూరి ఆనంద్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఈ గురుతర బాధ్యత అప్పగించిన కాపు సంక్షేమసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్నాని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కాపు, బలిజ, ఒంటరి, తెలకలు అత్యధికంగా ఉన్న విషయం విధితమేనన్నారు. అయితే ఈ జాతులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నాయన్న విషయం గ్రహించాలన్నారు. ఈ వెనుకబాటు తనాన్ని తొలగించే విధంగా కాపు యువసేన రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వారిని అభివృద్ధి ఫలాలను అందించే దిశగా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విభజించి పాలించు అన్న రీతిలో కాపుల మధ్య చిచ్చు పెట్టడానికే నేడు ముద్రగడ పద్మనాభాన్ని ముందుకు తీసుకొచ్చి, పవన్‌కళ్యాణ్‌పై అవాకులు, చవాకులు పేలే విధంగా ఉత్తరాలు రాయిస్తున్నారని మండిపడ్డారు. రాబోవు 2024 ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్‌ను సిఎం చేయడానికి తమ యువసేన అహర్నిశలు ఒక సైనికుల్లా పని చేస్తామని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో కాపు నాయకులు కృష్ణయ్య, హేమంత్, పురుషోత్తం, వెంకట్ రాయల్, పార్థసారథి, కొండా రాజమోహన్ రాయల్, గోపాల్, కిరన్‌రాయల్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ రూరల్ సిఐకి ఎసిబి కోర్టు రిమాండ్

విజయవాడ, జూన్27, ప్రభాతవార్తప్రతినిది . గుడివాడలో లంచం తీసుకుంటూ పట్టుబడిన సర్కిల్‌ఇన్‌స్పెక్టరు కెఎన్‌వి జయకుమార్, అతిని సహకరించిన హోంగార్డు సనావుల్లాకు విజయివాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. వీరిద్దరు సోమవారం గుడివాడ గ్రామీణ పోలీసు సర్కిల్ పరిధిలో ఒక కేసులో కందుల్లల రవికమార్‌ను ఒక కేసులో అరెస్ట్ చేయకుండా ఉండేందుకు రూ2లక్షలు డిమాండ్ చేసారు. సర్కిల్‌ఇన్‌స్పెక్టరు కెఎన్‌వి జయకుమార్ దాంతో గత్యంతరం లేక అవినీతి అధికారులపై ప్రజల ఫిర్యాదు కోసం ఉద్దేశించిన 14400 నెంబరుకు బాధితుడు ఫోన్ చేసాడు. దాంతో వారు రంగంలో దిగి సోమవారం సర్కిల్‌ఇన్‌స్పెక్టరు కెఎన్‌వి జయకుమార్, అతని సహకరించి హోంగార్డు సనావుల్లాను ఏసీబీ అధికారులు రెడ్‌బ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

విజయవాడ ఏసీబీ కోర్టు హాజరుపరిచారు. నిందితులకు రెండు వారాలు రిమాండ్ విధించింది ఏసీబీ కోర్టు. డీజీపీ రాజేంద్రనాథ్ పర్యవేక్షణలో నిందితులను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# జులై మొదటి వారంలో పులివెందులలో సిఎం జగన్ పర్యటన

**పులివెందుల, జూన్ 27, ప్రభాతవార్త :** జులై నెల మొదటి వారంలో పులివెందులలో ముఖ్యమంత్రి పర్యటన ఖరారైందని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయరామరాజు అధికారులకు సూచించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, తదితరులతో కలిసి మంగళవారం కలెక్టరు పులివెందులలో పర్యటించారు. ఇందులో భాగంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన కౌన్సిల్ సమావేశ భవనం, శీతలగిడ్డంగులు, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, మార్కెట్‌యార్డులో పూర్తయిన రైతుబజారు, తదితర ప్రాంతాలను వారు పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నాటికి ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సర్వం సిద్ధం చేయాలని గుత్తేదారులకు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసీల్దారు మాధవక్రిష్ణారెడ్డి, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కోరమండల్ సంఘటనతో తూర్పు వెళ్లే రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, జూన్ 27 ప్రభాతవార్త** పశ్చిమ బెంగాల్‌లోని పాలిమార్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లే కోరమాండల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం జరిగి నెల కావస్తున్నప్పటికీ, దాని ప్రభావం వల్ల ఇటు ప్రయాణికులకు, రైల్వే ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఈ నెల 28 బుధవారం నుంచి 30 వరకు వరుసగా రైళ్లను రద్దు చేశారు. షాలిమార్ నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం వెళ్లే నెంబర్ 22831 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు. అలాగే షాలిమార్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 22849, 12773 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, తాంబరం నుంచి శాంత్రగచ్చి వెళ్లే నెంబర్ 22842 అంత్యోదయ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, హైదరాబాద్ నుంచి షాలిమార్ వెళ్లే నెంబర్ 18046 ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, బెంగుళూరు నుంచి హౌరా వెళ్లే నెంబర్ 22864 ఎసి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, చెన్నై సెంట్రల్ నుంచి షాలీమార్ వెళ్లే నెంబర్ 22826 వెళ్లే సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్‌ను, బెంగుళూరు నుంచి హౌరా వెళ్లే నెంబర్ 22888 హం సఫర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, కుండల్‌నగర్ నుంచి శంకర్ రైలు గూడ్స్ టెర్మినల్ యార్డుకు వెళ్లే రైళ్లను ఈ నెల 28న బుధవారం రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే ఈ నెల 29న గురువారం బెంగుళూరు నుంచి హౌరాకు బయల్దేరాల్సిన నెంబర్ 22888 హం సఫర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ఈ నెల 30న గురువారం సికింద్రాబాద్ నుంచి షాలిమార్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 22850 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, సత్యసాయి ప్రశాంతి నిలయం నుంచి హౌరాకు ఈ నెల 30న గురువారం బయల్దేరాల్సిన నెంబర్ 22832 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసినట్లురైల్వే శాఖ తెలిపింది.

# నెల్లూరు టిడిపి రూరల్ బాధ్యతలు కోటంరెడ్డికి

## ప్రకటించిన పార్టీ సీనియర్ నేతలు సోమిరెడ్డి, అమరనాధ్‌రెడ్డి

**నెల్లూరు జూన్ 27, ప్రభాతవార్త, వైద్యం** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో జరుగుతున్న యువగళం పాదయాత్ర జూలై నెల 2వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కాకుపల్లికి చేరుకుంటుందని యువగళం పాదయాత్రను భారీగా విజయవంతం



చేయడమే లక్ష్యంగా అబ్దుల్‌అజీజ్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కలిసి పనిచేసేందుకు సిద్ధం కావడం, వారి మధ్య ఉన్న చిన్న చిన్న మనస్పర్థలను దూరం చేసుకుని ఒక్కటి కావడం ఎంతో శుభపరిణామమని మాజీమంత్రులు సోమిరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు అజీజ్ మధ్య సయోధ్య కుదిర్చి అబ్దుల్‌అజీజ్ అంగీకారంతో రూరల్ నియోజకవర్గ బాధ్యతలను కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి మంగళవారం ఉదయం జిల్లా ముఖ్యనేతల సమక్షంలో అప్పగించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన రూరల్ నియోజకవర్గ ప్రధాన నేతలు కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సోమిరెడ్డి, ఆనం, బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరని, పార్టీలు మారడం కొన్ని సందర్భాల్లో ఆయా పరిస్థితుల దృష్ట్యా అనివార్యం అవుతుందని, అలాంటప్పుడు కొద్దిరోజులు పాత, కొత్త వర్గాల మధ్య కొన్ని మనస్పర్థలు ఉండడం సహజమన్నారు. వీటన్నింటిని పోగొట్టుకోకుండా ఆయనతో ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా కలిసి పనిచేస్తానని హామీ ఇచ్చినందుకు అబ్దుల్‌ను అభినందిస్తున్నానన్నారు. అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ మన పార్టీలో ఉత్సాహాన్ని తీసుకొచ్చాడని ఆనం రామనారాయణరెడ్డిని కొనియాడారు. ఒక కొత్త అధ్యాయాన్ని నాంధి నేడు పలికామన్నారు. బాధ్యత లేకుండా పాలన చేస్తున్న వైసీపీలోని ముగ్గురు ఎమ్మెల్యేలు టీడీపీలోకి రావడం జరిగిందన్నారు. రూరల్ నియోజకవర్గంతోపాటు మిగతా 9 నియోజకవర్గాలలో టీడీపీని గెలిపించడమే మన ధ్యేయమన్నారు. రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబునాయుడుని సీఎం చేసుకుంటేనే బాగుంటుందని దానికోసమే ఈ నూతన చేరికల ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అందులో భాగంగా పార్టీలో మార్పులు చేర్పులు సహజమని అజీజ్ పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడుగా ఉంటానని, మీ అందరికి అందుబాటులో ఉంటూ మనందరం కలిసి ఏకంగా ఉండి పార్టీ అధికారంలోకి తీసుకొద్దామని పిలుపునిచ్చారు. ఈ రాక్షస పాలనకు చరమగీతం పాడొచ్చని కొత్తగా పార్టీలో చేరిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్నామన్నారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీకి దూరమైన తరువాత నన్ను టీడీపీలోకి ఆహ్వానించిన సోమిరెడ్డి, నారాయణ, బీద రవిచంద్ర అబ్దుల్ అజీజ్‌లు యువగళం పాదయాత్రను విజయవంతం చేయమని తనను భాగస్వామిగా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నేడు అజీజ్, నేను వేరు వేరు కాదని... మా ఇద్దరి దేహాలు ఒక్కటేనన్నారు. చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు, వనజారెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, అల్లాబక్షు, ఊరందూరు సురేంద్రబాబు, తాటి వెంకటేశ్వర్లు, మన్నెం పెంచలనాయుడు, వడ్లమూడి రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు చేయడం హేయమైన చర్య

## వారిపై కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలి

## బిషప్స్ కౌన్సిల్ చైర్మన్ డా॥వై.ప్రవీణ్ డిమాండ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 27 ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్రంలో రెండు వర్గాల మధ్య జరిగిన చిన్న గొడవ చిలికి చిలికి గాలివానలా మారి దళితులు, క్రైస్తవులపై దాడి చేయడం హేయమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ చైర్మన్ డా॥యలమంచిలి ప్రవీణ్ అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దళితులపై దాడులు చేయడం, చర్చిలను తగలబెట్టడం, పడగొట్టడం లాంటి దుశ్చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒకరిని చంపినప్పుడే రెండవ వారు చనిపోకుండా చేయాల్సిన భాధ్యత ఆ ప్రభుత్వానిదన్నారు. అనేక మంది చనిపోయేంత వరకు వేడుక చూడటం సరైన విధానం కాదన్నారు. ఇప్పటి వరకు 250 చర్చిలను కూలగొట్టి, తగులబెట్టడంతో అక్కడున్న ప్రజలు భయభ్రాంతులకు గురయ్యి ఎక్కడో అడవుల్లోకి వెళ్లి ప్రార్థనలు నిర్వహిస్తున్నారని వాపోయారు.

ఈ సమావేశంలో ఏపి బిషప్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి బిషప్ వానాల డేవిడ్ రాజు, వైసిపి జోన్ కో-ఆర్డినేటర్ ఎన్‌పి. దేవదానం, సహాయ కార్యదర్శి బిషప్ సిహెచ్. మోజెస్, కోశాధికారి బిషప్ విక్టర్‌పాల్, ఈసి మెంబరు బిషప్ నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి ఒక సిద్ధాంతం అంటూ లేదు

## రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త** ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి ఒక సిద్ధాంతం అంటూ ఏమిలేదని మాట పట్టింపు అంతకన్నా లేదని, దోచుకుతినాలన్న దురాశ ఏమాత్రమూ తగ్గలేదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ వారు ప్రతి ఒక్కరిని ఒక స్పెసల పర్పస్ వెహికల్ లా వాడుకుంటారని, కులాల మధ్య, కుటుంబాల మధ్య కుంపట్లు పెడతారని గద్దె ఎక్కెందుకే ఇటువంటి అరాచకాలకు పాల్పడటం వారికినిత్య కృత్యమని అన్నారు. అసలు తీర్పరులైన ప్రజలకు ఇటువంటి వారికి ఎక్కడ వాతలు పెట్టాలో ప్రజలకు బాగా తెలుసన్నారు. 99 శాతం హామీలను నెరవేర్చిన ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? ఇంకా ఏమైనా సమస్యలున్నాయా? అంటూ గడప గడపను పలుకరిస్తున్న నాయకులను చూడటం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇదే తొలిసారని అది జగన్మోహన్ ప్రభుత్వంలో సాధ్యపడిందని విజయసాయిరెడ్డి అన్నారు. ఇప్పటి వరకు 83,83,908 గృహాలను సందర్శించిన ఎమె మ్మెల్యేలకు గడప గడపలో ఘనస్వాగతం లభించిందన్నారు. ఈమేరకు ఎమ్మెల్యేలు సిఎం జగన్ లేఖను అందిస్తూ ప్రజలతో మమేకం అవుతున్నారని అన్నారు. ఇప్పటి వకు 9,316 సచివాలయాల సందర్శన పూర్తయ్యిందని, ఒక్కో సచివాలయం పరిధిలో రూ.20 లక్షల విలువైన పనులు గుర్తించారని తెలిపారు. అలాగే ఇప్పటికి 6,554 పనులు పూర్తవ్వగా, మరో 37,725 పనులు అప్లోడ్ అయినట్టు తెలిపారు. రాష్ట్రంలో న్యాయవాదులకు సామాజిక భద్రతకోసం వారి కెరీర్ ప్రారంభంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జూనియర్ లాయర్లకు వారి కెరీర్ ప్రారంభంలో 3 సంవత్సరాలపాటు న్యాయవాదులకు మద్దతుగా నెలకు రూ.5,000లు లా నేస్తమ్ పథకం కింద ఆర్థిక సహాయాన్ని జమ చేస్తారని ఇది దేశంలోనే విన్నూత్న పథకమన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం పౌర విమానయాన శాఖ మంత్రి జెఎం సింధియాను కలిసి పౌరవిమానయానానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించినట్టు విజయసాయిరెడ్డి తెలిపారు. రానున్న 10 సంవత్సరాల్లో భారత్ బలమైన 7 ట్రిలియన్ల ఆర్థికశక్తిగా ఎదుగుతుందని హెచ్‌ఎస్‌బిసి తాజా నివేదిక వెల్లడించిందని విజయసాయిరెడ్డి అన్నారు. దేశంలోనిఅపార మానవ వనరులు, ఎదగాలనే తపన ఉన్న మధ్యతరగతి, వాణిజ్య, పారిశ్రామికీకరణ పురోగతి కోసం భారత ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకృత విధానాల కారణంగా దేశం గణనీయమైనవృద్ధి దిశగా అడుగులు వేసు ్తందని ఆ నివేదిక తెలిపిందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడికి ఈజిప్టు అత్యున్నత గౌరవ పురస్కారం ఆర్డర్ ఆఫ్ ది నైల్ (కిల్దత్ ఎల్ నిల్) లభించడం భారతీయులందరికి గర్వకారణమని అన్నారు. ఇంతకుముందు కూడా పపువా న్యూగినియా, ఫిజి, భూటాన్, మాల్దీవులు, సౌదీ అరేబియా సహా 12 దేశాలు ప్రధాని నరేంద్రమోడీని ఇలాగే సత్కరించాయని అన్నారు. ప్రపంచ స్థాయిలో మన ప్రధానికి ఉన్న ఆదరణకు ఇది నిదర్శనమని అన్నారు. భారతదేశం విడిపోయే అవకాశం ఉందని ఒబామా చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ముఖ్యంగా ఇప్పుడు అత్యున్నతమైన జీవన శైలిని కొనసాగించడానికి ఫెయిర్ ఇంటర్వ్యూలు మరియు చర్చలపై ఆధారపడుతున్నట్టు అనిపిస్తోందని ఆయన అన్నారు.

# 29న పాలంక వీరభద్రస్వామి తిరునాళ్లు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ప్రకాశం జిల్లా య ర్రగొండపాలెం నియోజకవర్గంలో నల్లమల అడవిలో కృష్ణానది ఒడ్డున పాలకం వీరభద్రస్వామి కొలువై ఉన్నాడు. స్వామి కరుణ కోసం వేలాది మంది భక్తులు కాలినడకన, ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్తారు. ఈ తిరునాళ్లలను విక్షేందుకు ప్రకాశం జిల్లాతో పాటు గుంటూరు, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి



భక్తులు పాలంకకు చేరుకుంటారు. ముఖ్యంగా సంతాన ప్రాప్తి కోసం భక్తులు నల్లమల అడవుల్లోని పాలంక వీరభద్రస్వామి ఆలయాన్ని దర్శిస్తారు. ఇక్కడి పెద్దకొండచరియపై నుంచి పంచలింగాలపై జాలువారే నీటి బిందువుల కోసం సంతానం లేని దంపతులు దోసిళ్లు పడతారు. అలా దోసిళ్లపై నీటీ బిందువులు పడిన దంపతులకు సంతాన భాగ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. పచ్చటి వృక్షాలతో దట్టమైన అడవి, పెద్దకొండ చరియ పై నుంచి జాలువారే జలపాతం, ప్రకృతి రమణీయతకు అలవాలంగా నిలుస్తుంది. పాలంక క్షేత్రం, ఇక్కడ ఆదిశేషుని అకారంలో సహజ స్దింగా ఏర్పడిన కొండచరియ కింద మూలవిరాట్ పాలంకేశ్వరుడితో పాటు వీరభద్రుడు, గణపతి, పంచముఖ బ్రహ్మ, పోతురాజుల ఆలయాలు, పది అడుగుల ఎత్తున నాగమయ్య పుట్ట కొలువై ఉన్నాయి. య ర్రగొండపాలెం నుండి 40కిలో మీట్ల దూరంలో ఈ తిరునాల జరుగుతుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చే భక్తుల కోసం 28వ తేదిన ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. నల్లమల అందాలకుపరమశివుడు ముగ్దుడై పూజలందుకునేందుకు ఇక్కడ వెలిశాడని భక్తుల విశ్వాసం, స్వామివారిని ఇక్కడ పాలంకేశ్వరుడిగా పిలుస్తారు. ఏటా ఆషాడం శుద్ద తొలిఏకాదశి పర్వదినం సందర్భంగా పాలంక ఉత్సవం నిర్వహిస్తారు.

# బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను సత్వరమే భర్తీ చేయాలి

## మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మికి వినతిపత్రం

## అక్రమ కట్టడాల నిర్మూలనకు ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేయాలని వినతి

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్త** ఖాళీగా ఉన్న బిల్డింగ్ ఇనస్పెక్టర్ పోస్టులను సత్వరమే భర్తీ చేయాలని పట్టణ ప్రణాళికా సంఘ ఉద్యోగ



సంఘాల నాయకులు పురపాలక సంఘ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మికి మంగళవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఉద్యోగుల సమస్యలను సత్వరంగా పరిష్కరించే చర్యల్లో భాగంగా ఈ రోజున పురపాలక ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శ్రీలక్ష్మి అధ్యక్షతన సచివాలయంలో ఉద్యోగ సంఘాల నాయకుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పట్టణ ప్రణాళికా విభాగం ఉద్యోగ సంఘ ప్రతినిథులు హాజరై తమ సమస్యలను వివరించారు. ప్రణాళికా విభాగంలో అక్రమ కట్టడాల ప్రత్యేక నిర్మూళనా ప్రత్యేక దళం, ఆధునిక యంత్ర సామాగ్రి ఆవశ్యకతను వివరించారు. ఖాళీగా ఉన్న బిల్డింగ్ ఇనస్పెక్టర్ పోస్టులను సత్వరమే భర్తీ చేయాలని కోరారు. వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలను బిల్డింగ్ ఇనస్పెక్టరుగా ఎడ్‌హాక్ పదోన్నతి కల్పించాలని, ఉద్యోగస్థులపై వివిధ కేసులను సత్వరమే విచారించి తగు చర్యలు తీసుకోవాలని, పట్టణ, నగరపాలక సంస్థలలో తనిఖీలు జరిగినపుడు ఏదైనా తేడాలుంటే దానికి సంబంధించిన అధికారిపై మాత్రమే విచారణ జరపాలని విన్నవించారు. అంతేకాక పట్టణాభివృధ్ధ సంస్థలల్లో పోస్టులను సత్వరమే మంజూరు చేయాలని, లేకపోతే అక్కడ పనిచేసే సిబ్బంది జీతభత్యాలకు ఆటంకం కల్గుతోందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు 151, 218, 223లను అనుసరించి ఉద్యోగుల నియామకాలను వివిధ పురపాలక, నగరపాలక సంస్థలందు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. సమావేశంలో డిటిసిపి విద్యుల్లత, అదనపు డైరెక్టర్ శ్రీనివాసులు, ఎఓ మునిరెడ్డి, ఉద్యోగ సంఘ ప్రతినిథులైన అధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి. మోహనబాబు, జోనల్ ప్రెసిడెంట్ వసీం బేగ్, ట్రెజరర్ వెంకట కృష్ణలు పాల్గొన్నారు.

# ఐసిసి వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ విడుదల!

**దుబాయి:** క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న ప్రపంచకప్ వన్డే షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. అక్టోబరు ఐదవ తేదీనుంచి 19వరకూ ఈ మ్యాచ్‌లు జరగుతాయి. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో భారత్ తన తొలిమ్యాచ్ ఆడుతుంది. దేశంలోని పది స్టేడియాల్లో ఈమ్యాచ్‌లు జరుగుతాయి.
మొత్తం 46 రోజులుపాటు మెగా టోర్నీ క్రికెట్ ఫ్యాన్స్‌కు మజా ఇస్తుంది. టోర్నీ మొత్తంభారత్‌లోనే జరుగుతుంది. ప్రపంచకప్‌కు తొలిసారి భారత్ పూర్తిస్థాయిలో ఆతిథ్యం ఇస్తోంది. వరల్డ్‌కప్ షెడ్యూలును బిసిసిఐ తొలుత ఐసిసితో పంచుకుంది. తర్వాత మిగిలిన దేశాలకు పంపించి వారి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నాక ప్రపంచకప్ ఫైనల్ షెడ్యూలును ఐసిసి ప్రకటించింద.ఇ మొత్తం పదిజట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలో ఇప్పటికే 8జట్లు నేరుగా అర్హత సాధించాయి. ప్రస్తుతం జింబాబ్వే వేదికగాజరుగుతున్న క్వాలిఫయర్స్ లో తొలిరెండు స్థానాల్లో నిలిచిన జట్లు కూడా టోర్నీకి అర్హత సాధిస్తాయి. ఐసిసి విడుదలచేసిన షెడ్యూలుప్రకారం వన్డే వరల్డ్‌కప్ 2019ఫైనల్‌లో ఆడినజట్లమధ్య మ్యాచ్‌తో అక్టోబరు ఐదున ప్రారంభం అవుతుంది.
అక్టోబరు ఐదున డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్ రన్నరప్ జట్టు న్యూజిలాండ్ ఈమ్యాచ్‌లో ఆడతాయి. ఈమ్యాచ్తోపాటు నవంబరు 19న జరిగే ఫైనల్‌మ్యాచ్‌కు కూడా అహ్మదాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. సెమిఫైనల్ మ్యాచ్‌లు ముంబై కోల్‌కత్తా వేదికగాజరుగుతాయి.
టోర్నీ మొత్తంరౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఉంటుంది. ఒకజట్టు మిగతా తొమ్మిది టీమ్‌లతో లీగ్‌దశలో తలపడుతుంది.లీగ్‌దశ మ ఉగిసేసరికి టాప్ ఫోర్‌లోనిఇచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్‌దశలో చివరిమ్యాచ్‌నవంబరు 12న ఇంగ్లండ్, పాకిస్థాన్‌జట్లమధ్య ఉంటుంది. ప్రపంచకప్‌లో మూడు మ్యాచ్లకు హైదరాబాద్ ఉప్పల్‌స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగా తొలిమ్యాచ్ ద్వారా భారత జట్టు కప్ వేటను ప్రారంభించనుది. చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో అక్టోబరు 15న టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగానే ఈమ్యాచ్‌జరుగుతుంది.



## స్పెషల్ ఒలింపిక్స్‌లో భారత్‌కు 202 పతకాలు

**బెర్లిన్:** స్పెషల్ ఒలింపిక్స్ వరల్డ్‌గేమ్స్‌లో భారత్‌జట్టు ఏకంగా 202 పతకాలతో ముగించింది. వీటిలో 76 స్వర్ణపతకాలు, 75 రజత పతకాలు, 51 కాంస్యపతకాలున్నాయి. బుద్ధిమాంద్యంతోబాధపడుతున్నవారిని ప్రోత్సహించేందుకు స్పెషల్ ఒలింపిక్స్ పేరిట క్రీడలు నిర్వహిస్తారు. ఓవరాల్‌గా భారత్ నుంచి 198 మంది క్రీడాకారులు బరిలోకి దిగారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి గుజ్జల అలివేలమ్మ, మహిళల టేబుల్‌టెన్నిస్ డి3 కేటగిరీ సింగిలన్స్‌లోను, డి02 డబుల్స్‌లో స్వర్ణపతకాలుసాధించింది. బ్యాడ్మింటన్ సింగిల్స్ డబ్ల్యు-7కేగిరీలో దూదేకుల షమీలా కాంస్యపతకం సాధించింది.

## ధోనీని కలవడమే నాకు మధురక్షణాలు: యశస్వీజైస్వాల్

**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ధోనీకి ఉన్న క్రేజ్ ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. కుదిరితే జీవితంలో ఆతడితో ఒక్కసారయినా ఫోటో దిగాలని ఎంతోమంది అభిమానులు కోరుకుంటారు. అభిమానులేకాకుండా చాలామంది యువక్రికెటర్లుకూడా ఇలాగే అనుకుంటారని అన్నాడు. ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున యశస్వీజైస్వాల్‌కూడా ఈ కోవకే చెందుతాడు. ధోనీని తొలిసారి కలిసినపుడు ప్రత్యేక అనుభూతిని పొందానని, ఆయనను కలవడం తన జీవితంలో ఒక మధుర క్షణమని యశస్వీజైస్వాల్ అన్నారు. ధోనీని కలవడం నాజీవితంలో ఒక గొప్ప మధురక్షణమని ఆయనను అంత దగ్గరనుంచి చూడటం అదే తొలిసారి అన్నాడు. క్రికెట్ షాట్లు ఆడుతూనే ఉండాలని,మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని చెప్పాడని, మనపై మనకు నమ్మకం ఉండాలన్నాడు. ఇవిసాధారణ విషయాలే అయితే నిజజీవితంలో అమలుచేయడం చాలా కష్టం. చాలా ఓపిక కావాలి. ఏంచేయాలో దానిగురించి మాత్రమే ఆలోచిస్తానని ఇతర విషయాలగురించి పెద్దగా ఆలోచించనని అన్నాడు.

# భారత్ ఆడే వన్డేమ్యాచ్‌లు ఇవే!



**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్ అభిమానుల ఎదురుచూపులకు తెరదించుతూ భారత్ వేదికగాజరగనున్న వన్డే వరల్డ్‌కప్‌షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. ఈమేరకు అక్టోబరు ఐదునుంచి నవంబరు 19వరకూ మెగా టోర్నీ జరగనుంది. పదిజట్లు పాల్గొనే ఈ టోర్నీలో ఒక్కోజట్టు తొమ్మిది టీమ్‌లతో తలపడుతుంది. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌తో టీమిండియా ప్రపంచకప్ వేటనుప్రారంభించనుంది. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియం వేదికగా మ్యాచ్ జరగనుంది. ఇక భారత్ చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో మ్యాచ్ అక్టోబరు 15న జరుగుతుంది. భారత్ ఆడే అన్ని మ్యాచ్లఉ మధ్యాహ్నం రెండు గంటలకుప్రారంభం అవుతాయి. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో చేపాక్ స్టేడియంలోను11న ఆఫ్ఘనిస్థాన్‌తో ఢిల్లీ అరున్‌జైట్లీ స్టేడియంలోను, 15న భారత్ పాకిస్థాన్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోను జరుగుతుంది. ఇక 19న బంగ్లాదేశ్‌తో పూణెలోను, 22న న్యూజిలాండ్‌తో ధర్మశాలతోను, 29న ఇంగ్లండ్‌తో లక్నోలోని ఏకనా క్రికెట్‌స్టేడియంలోను, నవంబరు2న క్వాలిఫయర్2 జట్టుతో ముంబయి వాంఖడే స్టేడియంలోను జరుగుతాయి. నవంబరు ఐదున భారత్ దక్షిణాఫ్రికాతో కోల్‌కత్తా ఈడెన్‌గార్డెన్స్‌లో మ్యాచ్ ఆడుతుంది. అలాగే క్వాలిఫయర్‌వన్ టీమ్‌తో చిన్నస్వామిస్టేడియం బెంగళూరులోను జరుగుతుందని బిసిసిఐ వెల్లడించింది.

## పాక్ కెప్టెన్ పుట్టినరోజునే భారత్‌పాక్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో భారత్ ఆడే మ్యాచ్‌కు ఒక ప్రత్యేకత కూడా ఉంది. అహ్మదాబాద్ మోడీ స్టేడియంలో దాయాదిని ఢీకొట్టేందకు టీమిండియా సిద్ధం అవుతోంది. అక్టోబరు 15వ తేదీ ఈమ్యాచ్‌జరుగుతుంది. అదేరోజు పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ పుట్టినరోజు. ఆరోజుజరిగే మ్యాచ్ ఎలాగైనా గెలిచి తమ కెప్టెన్‌కు బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వాలని పాకిస్థాన్ టీమ్ మొత్తం భావిస్తుందనడంలో సందేహంలేదు. దానికితోడు మోడీ స్టేడియం ఎక్కువగా బ్యాటర్లకు పేసర్లకు అనుకూలంగా ఉంటుంది. పాక్‌పేస్ బ్యాటర్‌గురించి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. షాహీన్ అఫ్రిది, నసీమ్‌షా, హారీస్ రవూఫ్ వంటి పేసర్లతో పాక్‌బౌలింగ్‌యూనిట్ బలంగా ఉంది. అహ్మదాబాద్‌లో ఎదుర్కొనడం అంత సులువేమీ కాదు. అహ్మదాబాద్‌లో పాక్‌రికార్డుకూడా మెరుగ్గా ఉంది. ఇక్కడ పాక్‌జట్టు కేవలం ఒకే ఒక్కమ్యాచ్ ఆడింది. 2005 ఏప్రిల్ 12న ఈ మ్యాచ్లఓభారత జట్టు భారీ స్కోరుచేసినా గెలవలేకపోయింది. ఈమ్యాచ్‌ను 48ఓవర్లకు కుదిస్తే భారత్‌తొలుత బ్యాటింగ్ చేసింది. సచిన్ టెండూల్కర్ 123పరుగులుచేసాడు. దీనితో భారత్ జట్టు 315 పరుగులు చేసింది. అయితే పాక్‌జట్టులో టాపార్డర్‌తోపాటు కెప్టెన్ ఇంజమామ్ ఉల్‌హక్ అద్భుతంగా రాణించాడు. అందరూ సమిష్టిగా బ్యాటింగ్‌చేయడంతో ఈ మ్యాచ్‌పాక్ మూడు వికెట్ల తేడాతో గెలిచింది.

# క్వాలిఫయర్ మ్యాచ్‌లకే ఉప్పల్ పరిమితం!

### టీమిండియా మ్యాచ్‌లేకపోవడంపై ఫ్యాన్స్ ఆగ్రహం




**హైదరాబాద్:** ఐసిసివన్డే వరల్డ్‌కప్ పోటీలు పది స్టేడియంలు ఎంపిక చేసినా హైదరాబాద్‌లోని ఉప్పల్‌స్టేడియంలో ఒక్కమ్యాచ్‌ను కూడా ఆడించకపోవడంపై స్థానిక ఫ్యాన్స్ గుర్రుగా ఉన్నారు. హైదరాబాద్ మినహాయించి దేశంలోని అన్ని స్టేడియాల్లో టీమిండియా మ్యాచ్లకు అవకాశాలు కల్పించిన బిసిసిఐ ఉప్పల్‌స్టేడియాన్ని మాత్రం విస్మరించిందిఖ. మొత్తం పది స్టేడియాలు ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. అహ్మదాబాద్, ధర్మశాల, ఢిల్లీ, చెన్నై, లక్నో, పూణె, బెంగళూరు, ముంబయి, కోల్‌కత్తాలుంటే వీటిలో హైదరాబాద్‌మినహా ప్రతిస్టేడియంలో టీమిండియా మ్యాచ్ ఉంది. ఒక్కోస్టేడియంలో నాలుగుమ్యాచ్‌లు జరగుతాయి. కొన్నింటిలో అంతకంటే ఎక్కువే జరగనున్నాయి. హైదరాబాద్‌లోమాత్రంమూడు మ్యాచ్లఏ నిర్వహిస్తారు. అవికూడా క్వాలిఫయర్స్ టీమ్‌తోనే. అక్టోబరు ఐదునుంచి 19వరకూ టోర్నీ జరుగుతున్నది. హైదరాబాద్‌లో అక్టోబరు ఆరున పాకిస్థాన్‌టీమ్ క్వాలిఫయర్‌వన్‌తో తలపడుతుంది. 12న పాకిస్థాన్ క్వాలిఫయర్2తోను, తొమ్మిదిన న్యూజిలాండ్ జట్టు క్వాలిఫయర్‌వన్‌తోను జరుగుతాయి. ఉప్పల్‌స్టేడియంలోజరిగే మ్యాచ్‌లు కేవలం క్వాలిఫయర్ టీమ్స్‌వే. అనామక మ్యాచ్‌లన్నింటినీ ఉప్పల్‌కు తరలించి కీలకమ్యాచ్‌లు ఇతరస్టేడియంలో ఆడించడంపై బిసిసిఐపై హైదరాబాద్ ఫ్యాన్స్ ధ్వజమెత్తుతున్నారు. మొత్తం 45 లీగ్‌మ్యాచ్‌లు, రెండు సెమీఫైనల్, ఒక ఫైనల్‌మ్యాచ్ ఉంటే హైదరాబాద్‌కుకేవలం మూడు క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఇవ్వడంపై ఫ్యాన్స్ ఆగ్రహంతోఉన్నారు. టీమిండియా ఆడే మ్యాచ్‌లు ఉప్పల్‌కు కేటాయించకపోవడంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అటు మొహాలిస్టేడియంలోమ్యాచ్‌లు లేకపోవడంపై పంజాబ్‌క్రీడామంత్రి గుర్మీత్‌సింగ్ ఆగ్రహం వ్యక్తంచేసారు. రాజకీయంగానే మొహాలిస్టేడియంను విస్మరించారని ఆయన ఆరోపించారు.


# స్వార్థ ప్రయోజనాల కోసమే హిండెన్‌బర్గ్ నివేదిక: అదానీ

**న్యూఢిల్లీ, జూన్ 27:** అదానీ గ్రూప్ సంస్థలపై అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ ఐదు నెలల కిందట వెలువరించిన నివేదిక సంచలనం సృష్టించిన విషయం విదితమే. మోసపూరిత లావాదేవీలు, స్టాక్ ధరల తారుమారు వంటి అవకతవకలకు అదానీ గ్రూప్ సంస్థలు పాల్పడ్డాయంటూ అందులో ఆ సంస్థ ఆరోపించింది. దీంతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనం అవ్వడమే కాకుండా రాజకీయంగానూ దుమారం రేగింది. ఈ నేపథ్యంలో హిండెన్‌బర్గ్ నివేదికపై గౌతమ్ అదానీ తాజాగా స్పందించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంస్థ ప్రతిష్టను దెబ్బ తీయడానికి తప్పుడు సమాచారాన్ని హిండెన్‌బర్గ్ నివేదించిందని దుయ్యబట్టారు. ఈ మేరకు వాటాదారులకు ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. 'దేశంలోనే అతిపెద్ద ఫాలో ఆన్ పబ్లిక్ (ఎఫ్‌పిఒ)కు వెళుతున్న వేళ అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ నివేదిక వెలువరించింది. సంస్థను అప్రతిష్ట పాల్జేసేందుకు తప్పుడు, చౌకబారు ఆరోపణలు చేసింది. ఈ నివేదికతో అదానీ గ్రూప్ కంపెనీ స్టాక్ ధరలు ప్రభావితం అయ్యాయి. ఎఫ్‌పిఒను అర్ధాంతరంగా ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఇన్వెస్టర్లకు సొమ్మును తిరిగిచ్చేశాం. షార్ట్ సెల్లర్ నివేదికతో కంపెనీ అనేక ప్రతికూల పరిణామాలూ ఎదుర్కోవాల్సి వచ్చింది' అని వార్షిక నివేదికలో అదానీ పేర్కొన్నారు. అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం షార్ట్ సెల్లర్ చేసిన ఆరోపణలను కంపెనీ సమర్థంగా తిప్పికొట్టింది. సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ కూడా గ్రూప్ కంపెనీలు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని తేల్చింది. కమిటీ సమర్పించిన నివేదిక ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడానికి దోహదపడింది. కంపెనీ వెల్లడించిన వివరాల్లోగానీ, నియంత్రణ పరమైన లోపాలుగానీ లేవని వెల్లడించిందని అదానీ పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో సెబి నివేదికను సమర్పించబోతోందని, ఈ విషయంలోనూ పూర్తి విశ్వాసంతో ఉన్నామని పేర్కొన్నారు. జనవరి 24న హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడిన తర్వాత అదానీ గ్రూప్ కంపెనీలు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న విషయం విదితమే. ఆతర్వాత కోలుకున్నప్పటికీ, మునుపటి మార్కెట్ విలువను ఇప్పటికీ అందుకోలేకపోయాయి. తాజాగా అదానీ గ్రూప్‌లో భారీగా పెట్టుబడులు పెట్టిన అమెరికాకు చెందిన సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి ఆ దేశ నియంత్రణ సంస్థలు సమాచారాన్ని కోరాయన్న వార్తలతో గత వారం అదానీ గ్రూప్ స్టాక్స్ మరోసారి నష్టాలు చవిచూశాయి.



## జులై 1న హెచ్‌డిఎఫ్‌సి ట్విన్స్ విలీనం

**న్యూఢిల్లీ, జూన్ 27:** ప్రైవేట్ రంగానికి చెందిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో మార్టిగేజ్ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి విలీనానికి తేదీ ఖరారైంది. జులై 1 నుంచి ఈ విలీనం అమల్లోకి రానుందని హెచ్‌డిఎఫ్‌సి చైర్మన్ దీపక్ పరేఖ్ తెలిపారు. జూన్ 30న ఇరు సంస్థల బోర్డులు సమావేశమై విలీనానికి ఆమోదం తెలపనున్నట్లు పరేఖ్ తెలిపారు. అలాగే హెచ్‌డిఎఫ్‌సి స్టాక్ డీలిస్టింగ్ ప్రక్రియ జులై 13 నుంచి ప్రారంభమవుతుందని హెచ్‌డిఎఫ్‌సి వైస్ చైర్మన్, సిఇఒ కెకె మిస్త్రీ విలేకరులకు వెల్లడించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సి విలీనానికి గతేడాది ఏప్రిల్ 4న బీజం పడింది. తర్వాత ఈ విలీనానికి సెబి, సిసిఐ, ఆర్‌బిఐ సహా ఇతర నియంత్రణ సంస్థలు ఆమోదం తెలిపాయి. కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద విలీనం అయిన దీని విలువ 40 బిలియన్ డాలర్లు. విలీన అనంతరం ఇరు సంస్థల ఆస్తుల విలువ రూ.18 లక్షల కోట్లకు చేరనుంది. విలీనం అనంతరం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సికి 41 శాతం వాటా ఉంటుంది. హెచ్‌డి ఎఫ్‌సికి చెందిన ప్రతి 25 షేర్లకు గాను హెచ్‌డి ఎఫ్‌సి షేర్‌హోల్డర్లకు 42 షేర్లు చొప్పున లభిస్తాయి. విలీన సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుగా కొనసాగుతుంది.




## చిన్న సంస్థల కోసం వినూత్న బీమా పథకాలు

**ముంబై, జూన్ 27:** జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ ఐసిఐసిఐ లాంబార్డ్ తాజాగా చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్‌ఎంఇ) కోసం మూడు వినూత్న బీమా పథకాలను ప్రవేశపెట్టింది. ఎంఎస్‌ఎంఇ సురక్షా కవచ్ పాలసీ, ప్రాపర్టీ ఆల్ రిస్క్ (పిఎఆర్) పాలసీ, ఐ-సెలెక్ట్ లయబిలిటీ పాలసీ వీటిలో ఉన్నాయి. అంత ర్జాతీయ ఎంఎస్‌ఎంఇ దినోత్సవం సందర్భంగా వీటిని ప్రవేశ పెట్టినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ మంత్రి తెలిపారు. సురక్షా కవచ్ పాలసీ, విపత్తుల నుంచి వాటిల్లే ఆస్తి నష్టాన్ని భర్తీ చేస్తుందని, ప్రమాదాల వల్ల జరిగే ఆస్తి నష్టాల కోసం పిఎఆర్ కవరేజీ ఉపయోగపడు తుందని వివరించారు. ఆభరణాల వంటి విలువైన వాటికి ఐ-సెలెక్ట్ లయబిలిటీతో అదనపు కవరేజీ పొందవచ్చని పేర్కొన్నారు.



## యాక్సిస్ నుంచి నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్

**ముంబై, జూన్ 27:** యాక్సిస్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తాజాగా నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఇది జూన్ 27న ప్రారంభమై జులై 11తో ముగుస్తుంది. కనీసం రూ.5వేలు నుంచి ఇందులో ఇన్వెస్ట్ చేయొచ్చని సంస్థ సిఇఒ బి.గోప్‌కుమార్ తెలిపారు. నిఫ్టీ ఐటి టిఆర్ఐ దీనికి ప్రామాణికంగా ఉంటుందని వివరించారు. ఈ ఫండ్ ద్వారా సేకరించే నిధులను ఐటి సూచీలోని స్టాక్స్‌లో దాదాపు అదే నిష్పత్తి కింద ఇన్వెస్ట్ చేయనున్నట్లు చెప్పారు. తదనుగుణంగా ఇందులో సిప్, ఎస్‌టిపి, ఏక మొత్తంగా ఇన్వెస్ట్ చేయొచ్చని చెప్పారు. అన్ని వ్యాపారాల్లోనూ టెక్నాలజీ కీలకంగా మారుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఐటి రంగానికి మరింత డిమాండ్ ఉండగలదని, తదనుగుణంగా మరింత మెరుగైన రాబడులు అందుకోవడానికి ఆస్కారం ఉందని గోప్‌కుమార్ తెలిపారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, చివరి వరకు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంకు స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. హెచ్‌డిఎఫ్‌సి విలీనం జులై 1 నుంచి అమల్లోకి వస్తుందన్న ప్రకటన దీనికి కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 446.03 పాయింట్లు పుంజుకొని 63,416.03 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 126.20 పాయింట్లు పెరిగి 18,817.40 పాయింట్ల వద్ద నిలిచింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# వాణిజ్యం

## టాటా టెక్నాలజీస్ ఐపిఒకు లైన్ క్లియర్..

**ముంబై, జూన్ 27:** దాదాపు 20యేళ్ల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లోకి టాటా గ్రూప్ తన కంపెనీని ఐపిఒ ఫ్లోటింగ్ కోసం తీసుకొస్తోంది. దీంతో ఈ కంపెనీ షేర్ల కోసం అనేక మంది ఇన్వెస్టర్లు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒకు మార్కెట్ రెగ్యులేటర్ సెబి ఆమోదం తెలపడంతో ఇన్వెస్టర్ల ఎదురుచూపులకు బ్రేక్ పడింది. రెండు దశాబ్దాల తర్వాత టాటా గ్రూప్ నుంచి వస్తున్న మొదటి పబ్లిక్ ఇష్యూ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రమోటర్లుగా ఉన్న టాటా మోటార్స్ తన 81.13 మిలియన్ షేర్లను, ఆల్ఫా టిసి హోల్డింగ్స్ తన 9.72 మిలియన్ల షేర్లతో పాటు టాటా కేపిటల్‌కు చెందిన 4.86 మిలియన్ల షేర్లను విక్రయిస్తున్నాయి. ఐపిఒ ద్వారా మొత్తం 95.71 మిలియన్ షేర్ల విక్రయం ఒఎఫ్ఎస్ రూపంలో జరుగుతోంది. ఇందులో మెజారిటీ వాటా అంటే 74.69 శాతాన్ని టాటా మోటార్స్ హోల్డ్ చేస్తోంది. ఈ ఐపిఒకు జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, బఫ్ఎ సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఇదే సమయంలో సెబి మరో రెండు కంపెనీల ఐపిఒలకు కూడా ఆమోదం తెలిపింది. ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, గాంధార్ ఆయిల్ రిఫైనరీ లిమిటెడ్ కూడా తమ ఐపిఒలను మార్కెట్లోకి ప్రవేశపెట్టడానికి అనుమతి లభించింది. ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ మార్చిలో సెబీకి డ్రాఫ్ట్ డాక్యుమెంట్లను రీఫైల్ చేసింది. ఈ క్రమంలో తన ఐపిఒ నిధుల సమీకరణ లక్ష్యాన్ని రూ.1,600 కోట్ల నుంచి రూ.1,200 కోట్లకు తగ్గించింది. ఇందులో రూ.750 కోట్ల తాజా ఇష్యూ ఉంటుండగా, 450 కోట్ల రూపాయలు ఆఫర్ ఫర్ సేల్ ఉంటుందని వెల్లడించింది.




## అధిక పెన్షన్ దరఖాస్తుకు మరోసారి గడువు పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 27:** అధిక పెన్షన్ ఎంచుకునేందుకు దరఖాస్తు గడువును రిటైర్‌మెంట్ ఫండ్ బాడీ ఇపిఎఫ్ఒ మరోసారి పొడిగించింది. గతంలో మే 3 నుంచి జూన్ 26 వరకు సమయం ఇవ్వగా, ఇప్పుడు జులై 11 వరకు అవకాశం కల్పించింది. ఇలా జరగడం ఇది రెండోసారి కావడంతో, మరో దఫా పొడిగింపు ఉండకపోవచ్చని భావిస్తున్నారు. అర్హులైన పింఛన్ దారులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని పరిష్కరించుకునేందుకు 15 రోజుల పాటు చివరి అవకాశం ఇస్తున్నట్లు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్‌గా నిర్ణయించింది. కెవైసి అప్‌డేషన్‌లో సమస్య కారణంగా ఆప్షన్-జాయింట్ ఆప్షన్ ధృవీకరణలో ఇబ్బంది తలెత్తితే ఏమి చేయాలో ఇపిఎఫ్ఒ సంస్థ వెల్లడించింది. అర్హతగల బాధిత పెన్షనర్ పరిష్కారం కోసం వెంటనే ఇపిఎఫ్ఐజిఎంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. అనంతరం కంప్లైంట్‌కు సంబంధించి రికార్డు నమోదవుతుందని ప్రకటించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.